## పరిశుద్ధ గ్రంథ ప్రవచనములో ఇశ్రాయేలు

**యూ**దా జనాంగము గురించి బైబిల్ ప్రవచనము ఏమి చెబుతుంతో సంక్షిప్తంగా డా॥ డేవిడ్ రీగన్ గారు ప్రస్తావించారు. 20వ శతాబ్ధం ప్రారంభానికి ముందు నాలుగు ప్రవచనాలు ఎలా నెరవేరాయో ఆ శతాబ్దం కాలములో మిగిలి ఏడు ప్రవచనాలు పాక్షికంగా లేదా సంపూర్ణంగా ఎలా నెరవేరాయో ఆయన చూపించారు. ప్రస్తుతము మరియు ప్రభువు వెయ్యేండ్ల పాలన మధ్యకాలంలో ఇంకా నెరవేరవలసియున్న వివిధ ప్రవచనాలను ఆయన తర్వాత ప్రస్తావించారు.

యూదా జనాంగానికి దేవుని వాగ్దానాల నెరవేర్పు నేటి క్రైస్తవులకు ఎంత ప్రాముఖ్యమో వారికి ప్రోత్సాహకరముగా ఎలాగు పనిచేయగలవో వివరిస్తూ ఆయన పుస్తకమును ముగించారు.

యూదా జనాంగము వారి మాతృభూమి హక్కులకొరకు డా॥ రీగన్ గారు తన జీవితకాలము పోరాడారు. యూదా వ్యతిరేక ఆలోచనలను ఆయన బహిరంగంగా విమర్శించారు. అమెరికా మెస్సియా యూదా కూటమి చేత ఆయన గౌరవప్రదమైన మెస్సియా రబ్బీగా 2016లో అభిషేకించబడ్డారు.

డా॥ డేవిడ్ రీగన్ గారు ల్యాంబ్ & లైన్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు మరియు ప్రవచనములో క్రీస్తు అని పిలువబడే వారాంతపు టి.వి. కార్యక్రమాన్ని ఆయన నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమమును అనేక జాతీయ నెట్‌వర్క్లలో ప్రసారము చేయబడి అమెరికాలోని లక్షలాది గృహాల్లో అందుబాటులో ఉన్నాయి. అది మాత్రమే కాకుండా ఉపగ్రహాలద్వారా ప్రపంచయావత్తు ఈ కార్యక్రమము ప్రసారము చేయబడుతుంది.



డా॥ డేవిడ్ ఆర్. రీగన్

**REVIVAL LITERATURE FELLOWSHIP**
Post Box 513, Frazer Town, Bangalore - 560 005. South India
Phone: (080) 2547 4673, E-mail : revivalmails@gmail.com

పరిశుద్ధ గ్రంథ ప్రవచనములో ఇశ్రాయేలు గతము - ప్రస్తుతము - భవిష్యము



# పరిశుద్ధ గ్రంథ ప్రవచనములో ఇశ్రాయేలు

## గతము, ప్రస్తుతము, భవిష్యము

డా॥ డేవిడ్ ఆర్. రీగన్

**రివైవల్ లిటరేచర్ ఫెలోషిప్**
పోస్ట్.బాక్స్-513, బెంగళూరు- 560 005, ఇండియా.
ఫోన్ : 080-25474673
Eamil : revivalmails@gmail.com

# Israel in Bible Prophecy

Past, Present & Future

© Lamb and Lion Ministries,
Texas, United States of America.

*Author*
***Dr. David R. Reagan***

*Published with permission by :*
**REVIVAL LITERATURE FELLOWSHIP**
Post Box - 513, Bangalore - 560 005. India.
Phone : 080-2547 4673
E-mail: revivalmails@gmail.com

First Edition : Telugu, January 2019, 1000 Copies

PRINTED AT: Radiant Printers, Bangalore

విషయసూచిక

నాంది ........................................................ 7
ప్రారంభం ........................................................ 9

**1. భాగము : గతం**

అధ్యాయం -1 ........................................................ 23
ప్రపంచ వ్యాప్తంగా యూదులు చెదరిపోవుట
అధ్యాయం -2 ........................................................ 39
కనికరం లేకుండా యూదులు హింసించబడుట
అధ్యాయం -3 ........................................................ 53
అద్భుతమైన యూదుల రక్షణ
అధ్యాయం -4 ........................................................ 65
ఇశ్రాయేలు దేశం నాశనమగుట

**2వ భాగము : వర్తమానము**

అధ్యాయం -5 ........................................................ 77
యూదులు సమకూర్చబడుట
అధ్యాయం -6 ........................................................ 87
ఇశ్రాయేలు దేశం తిరిగి ఏర్పరచబడుట
అధ్యాయం -7 ........................................................ 103
హెబ్రీ భాషయొక్క పునరుజ్జీవం
అధ్యాయం -8 ........................................................ 121
ఇశ్రాయేలు దేశ పునరుద్ధరించబడుట
అధ్యాయం -09 ........................................................ 129
ఇశ్రాయేలు సైన్యం పునరుద్ధరించబడుట
అధ్యాయం -10 ........................................................ 143
యెరూషలేము నగరమును తిరిగి స్వాధీనపరచుకొనుట
అధ్యాయం - 11 ........................................................ 151
ప్రపంచ రాజకీయాలు ఇశ్రాయేలు వైపు చూడటం

## 3వ భాగము : భవిష్యత్

అధ్యాయం -12 ........................................................ 171
ఇశ్రాయేలు యొక్క విమోచన
తుది పలుకులు
ప్రస్తావనలు
రచయితను గూర్చి

**పటములు :**

సొలోమోను తరువాత యూదుల ఉత్తర, దక్షిణ రాజ్యాలు ........ 19
1917లోని పాలస్తీనా ................................................ 88
1922 బ్రిటీషు వారిచే విభజింపబడిన పాలస్తీనా ................ 89
1947 ఐక్యరాజ్యసమితి ప్రణాళిక.................................. 91
అబ్రాహాము వాగ్దాన దేశము ......................................... 154



# ద్వితీయోపదేశకాండం 4:27-31

27) మరియు యెహోవా జనములలో మిమ్మును చెదరగగొట్టును : యెహోవా ఎక్కడికి మిమ్మును తోలివేయునో అక్కడ జనములలో మీరు కొద్దిమందే మిగిలియుందురు.

28) అక్కడ మీరు మనుష్యుల చేతి పనియైన కఱ్ఱరాతి దేవతలను పూజించెదరు: అవి చూడవు, వినవు, తినవు, వాసన చూడవు

29) అయితే అక్కడ నుండి నీ దేవుడైన యెహోవాను మీరు వెదకిన యెడల, నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను వెదుకుచున్నప్పుడు ఆయన నీకు ప్రత్యక్షమగును.

30) ఈ సంగతులన్నియు నీకు సంభవించిన తరువాత నీకు బాధ కలుగునప్పుడు అంత్యదినములలో నీకు నీ దేవుడైన యెహోవావైపు తిరిగి ఆయన మాట వినిన యెడల.

31) నీ దేవుడైన యెహోవా కనికరం గల దేవుడు కనుక నిన్ను చెయ్యి విడువడు, నిన్ను నాశనము చేయడు : తాను నీ పితరులతో ప్రమాణము చేసిన నిబంధనను మరచిపోడు.

Dedicated to

**Joel Chernoff**
General Secretary
of the Messianic Jewish Alliance of America
A legendary Messianic musician
and a visionary Messianic leader

---

First Americal Edition : 2018
First Edition: Telugu, January 2019, 1000 Copies.

All rights reserved. No part of this book may be reproduced without permission from the publisher, except by a reviewer who may quote brief passages in a review. Nor may any part of this book be reproduced, stored in a retrieval system or copied by mechanical, photocopying, recording or other means, without permission from the publisher.

**Revival Literature Fellowship**
Post Box- 513, Frazer Town,
Bangalore - 560 005, India
Email: revivalmails@gmail.com

This cover painting, “Jews at the Wailing Wall”
is by Gustav Bauernfeind ( 1848-1904).

Cover Design by Trey Collich.

All scripture quotations, unless otherwise noted, are from the New American Standard Version, © 1995 by the Lockman Foundation.

Scripture references labeled “LBP” are from *The Living Bible Paraphrased* ©1971 by Tyndale House Publishers.



# నాంది

దేవుడు యూదుల యెడల తన ప్రేమను, ఆయన విశ్వాస్యత ద్వారా ఆయన ప్రవచనాలలో ఇచ్చిన వాగ్దానాలను కాలక్రమంలో నెరవేర్చుట ద్వారా తెలియపర్చాడు. ఆయన యూదులకు వారి ప్రవక్తల ద్వారా కలిగించాడు. ఈ కథ ఆయన కృప గూర్చి తెలిపే అద్భుత కథ, కావున ఇది సంఘానికి చాలా ప్రాముఖ్యమైనది.

బాధించవలసిన విషయమేమనగా – గడచిన, 2000 సంవత్సరాలు మరియు ఇప్పుడు కూడా సంఘము ఉద్ధేశ్యము యూదుల యెడల ఎలా ఉన్నది అంటే – దేవుని పిలుపు యెడల, యూదుల అవిశ్వాసాన్ని బట్టి దేవుడు వారిని విడిచిపెట్టాడు. వారి వాగ్దానాలను ఆపివేశాడు. వారి యెడల ప్రవచనాలను రద్దు చేశాడు అనే భావనలలో ఉన్నారు. దీనిని భర్తీ వేదాంతశాస్త్రం అంటారు. దీనిగూర్చి నా పుస్తకం యూదులు నిరాకరింపబడ్డారా? ప్రేమించబడ్డారా? అనే పుస్తకంలో వ్రాశాను. ఈ భర్తీ సిద్ధాంతం బైబిల్ సిద్ధాంతానికి వ్యతిరేకం.

ఈ భర్తీ సిద్ధాంతం ఏమి బోధిస్తుందంటే – పాత నిబంధన కాలంలో యూదులు దేవున్ని వారి రాజుగా నిరాకరించారు, మరియు నూతన నిబంధన కాలంలో వారు దేవుని కుమారుని మెస్సయ్యగా అంగీకరింపక నిరాకరించారు. అందుకే యూదులు దేవుడిచ్చిన ప్రవచనాలలోని వాగ్దానాలు పొందుకోవడానికి అర్హులు కారు.

ఈ వాదానికి నా జవాబు ఏమంటే మనము ఎవ్వరము కూడా దేవునికి నమ్మకస్తులము కాము మనం పాపులమై ఉండి, మరణానికి పాత్రులమైయున్నాము. దేవుడు తన కృప చూపడం ద్వారా ఆయన ఇశ్రాయేలుతో ఆయనకున్న సంబంధాన్ని

తెలియజేశాడు. ఆ కృప న్యాయమైన ప్రేమకు నిదర్శనం. దీనినిబట్టి యూదులు ఇప్పటికి దేవునికి సాక్షులుగా దేవునితో సంబంధాన్ని మనకు తెలియజేస్తున్నారు. మనం గమనించినట్లయితే మనం ఆయనకు నమ్మకంగా ఉన్నప్పుడు, ఆయన దీవించాడు, మనం నమ్మకంగా లేనప్పుడు ఆయన సరిదిద్దాడు, మరియు పశ్చాత్తాపపడినప్పుడు ఆయన క్షమించి, మన గతం మరచి మరలా దీవించడం ప్రారంభించాడు.

ఈ విషయమునే నా మునుపటి పుస్తకంలో, యూదులు నమ్మకంగా లేనప్పటికీ, ఆయన ఇచ్చిన ప్రవచనాలలోని వాగ్దానాలను నెరవేర్చాడు అని తెలియజేసాను. ఇదే (2తిమోతి 2:13)లో మనము నమ్మదగని వారమైనను, ఆయన నమ్మదగిన వాడు.

దేవుడు యూదుల పట్ల తన ప్రవచనాలలోని వాగ్దానాలను నెరవేర్చుటలో ఈ రోజువరకు ఎంత నమ్మకంగా ఉన్నాడో ఈ పుస్తకం ద్వారా తెలియపర్చాలని ఆశిస్తున్నాను. దీనినిబట్టి రాబోవు కాలంలో దేవుడు ఇశ్రాయేలు యెడల తన ప్రవచనాల నెరవేర్చుతాడని ఆశిస్తున్నాం. నెరవేరబోయే ప్రవచనాలు అద్భుతమైనవి.

ఈ పుస్తకమును చదివేటప్పుడు వెలకట్టలేని దేవుని కృప మీమీద కుమ్మరించబడునట్లు నేను ప్రార్థిస్తున్నాను. మనిషి మనస్సుతో తయారైన దేవుడు ఈ మొండి మరియు పట్టుదల గల ఈ యూదులను విడిచిపెట్టవచ్చుగాని, ఈ సర్వసృష్టికి నిజదేవుడైన వాడు ఎన్నటికి విడిచిపెట్టడు. మరియు దేవుడు యూదుల పట్ల ఇచ్చిన ప్రవచన వాగ్దానాలను మరియు సంఘ వాగ్దానాలను నెరవేర్చుటకు నమ్మకమైన వాడనిమీరు విశ్వసించాలని ఆశపడుచున్నాను.

భర్తీ సిద్ధాంతం ఇంకా మీ హృదయంలో కొంత ఉన్నా, మరియు భాషకు బోధకు వ్యర్థమైనది చేర్చేదిగా మనసులో ఉన్న ఈ పుస్తకము వాటన్నిటి నుండి మిమ్మల్ని విడిపించాలని ప్రార్థన చేస్తున్నాను. జెకర్యా 2:8లో చెప్పినట్లు "యూదులను తప్పుగా చూచిన వాడు దేవుని కనుగ్రుడ్డును ముట్టినవాడని" మాటను మన మనస్సులో ఉంచుకుందాం.

డా॥ డేవిడ్ ఆర్. రీగన్,

అలెన్, టెక్సాస్.



# ప్రారంభం

**ఈ** పుస్తకం చదువుచున్న చాలా మందికి బైబిల్ చరిత్ర మీద అదనంగా అవగాహన ఉండకపోవచ్చు అని భావించి, యూదుల ఆరంభం మరియు చరిత్రను ముందుగా కొంత వివరించాలని ఆశపడుచున్నాను.

'ఈ రాజ్యం యొక్క పుట్టుక 4,000 సంవత్సరాల క్రితం కల్దీయుల ప్రాంతమైన మధ్య ప్రాశ్చ ప్రాంతమైన ఉరు అను ప్రాంతము నుండి ప్రారంభమైనది.

అబ్రాము పిలుపు

(ఆది.కా. 12:1-3)లో దేవుడు అబ్రాము అనే మనిషిని పిలిచి తన విశ్వాసంతో తను చూపించబోయే దేశమునకు వెళ్ళమని చెప్పాడు.

12:1 యెహోవా నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్ద నుండియు, నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించబోవు దేశమునకు వెళ్ళుము.

12:2 నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు.

12:3 నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించువాని శపించెదను, భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని దేవుడు అబ్రాముతో చెప్పెను.

అబ్రాము దేవుడి పిలుపును అంగీకరించి బహుదూరం ప్రయాణించి చివరకు కానాను చేరాడు (ఇదే ఇప్పటి ఇశ్రాయేలు ప్రాంతం). ఇక్కడకు చేరిన తరువాత దేవుడు అతని పేరును అబ్రాము (ఉన్నతమైన తండ్రి నుండి అబ్రాహాము జనములకు తండ్రి)గా మార్చాడు.

# అబ్రహాము వారసులు

దేవుని వాగ్దానములు అబ్రహాము, కొంత మరియు పూర్తిగా 6సార్లు చెప్పబడినవి (ఆది.కా. 12:7; 13:14–16; 15:1–6; 17–21; 17:1–8; మరియు 22:17–18). మరియు అవి అబ్రాహాము కుమారుడైన ఇస్సాకుకు (ఆది.కా. 6:1–5), మరియు ఇస్సాకు కుమారుడైన యాకోబుకు (ఆది.కా. 28:10–15) మరల నిర్ధారించబడ్డాయి.

తరువాత దేవుడు యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు. ఇశ్రాయేలు అనగా దేవునితో పెనుగులాడిన వాడు (ఆది.కా. 35:9–12). ఇశ్రాయేలు అనే పేరు ప్రవచనాత్మక స్వభావం కలది ఎందుకనగా, యాకోబు అతని వారసులు క్రమము తప్పిన స్వభావం కలవారు. యాకోబుకుఅతని మొత్తం భార్యలకు 12మంది పిల్లలు మరియు వారసులను కలిపి ఇశ్రాయేలు సంతానం అని పిలువబడ్డారు (ద్వితీయో.కా. 1:3).

# ఈజిప్టులోనికి సంతతి చేరుట

యాకోబుకు ఇష్టమైన కుమారుడు యోసేపు, అతని అన్నలు అందరు కలిసి అతనిమీద కక్షతో అతనిని బానిసగా అమ్మివేయాలని నిర్ణయించుకుంటారు. మరియుఆ దారిలో ఐగుప్తు వెళ్ళుచున్న ఇస్మాయేలు సంతతికి అతనిని అమ్మివేసిరి మరియు అతనిని క్రూరమృగము చంపినదని వారి తండ్రిని నమ్మించారు.

ఎన్నో విచిత్రమైన పరిణామాల తరువాత, చాలా సంవత్సరాలకు యోసేపు ఐగుప్తుకు ఉన్నతాధికారిగా అనగా ఫరోకు ప్రధానమంత్రి స్థానంలో ఉంచబడ్డాడు (ఆది.కా. 41:45).

ఏడు సంత్సరాల తర్వాత యోసేపు ఐగుప్తుకు అధికారిగా మారాడు. మరియు ఐగుప్తు, మరియు మధ్య ప్రాశ్చ ప్రాంతంలోని బైబిల్ ప్రాంతాలన్నిటిలో గొప్ప కరువు సంభవించింది. ఈ కరువు గూర్చి యోసేపు ముందే ప్రవచించాడు మరియు ఐగుప్తులో 7 సంవత్సరాలకు సరిపడా ధాన్యంను నిల్వ చేశాడు. ఎప్పుడైతే యాకోబుకు ఆహారం ఐగుప్తులో దొరుకుతుందో అని తెలిసినప్పుడు ఆయన తన పిల్లలను ఆహారం కొనుటకు ఐగుప్తుకు పంపుతాడు (ఆది.కా. 42:1–13).

అయితే యోసేపు తన సహోదరులను గుర్తించి, వారు చేసిన ద్రోహాన్ని క్షమించి అందరిని ఐగుప్తుకు ఆహ్వానిస్తాడు (ఆది.కా. 45:16–19).





యోసేపు ఆహ్వానాన్ని యాకోబుకు (ఇశ్రాయేలు)కు దేవుడు ముందుగానే దర్శనములో చూపించాడు (ఆది.కా. 46:3–4).

ఆది.కా. 46:3 దేవుడు చెప్పాడు “నేనే దేవుడను, నీ తండ్రి దేవుడను, ఐగుప్తునకు వెళ్ళుటకు భయపడకుము, అక్కడ నిన్ను గొప్ప జనముగా చేసెదను”.

ఆది.కా. 46:4 “నేను ఐగుప్తునకు నీతో కూడా వచ్చెదను, అంతేకాదు నేను నిశ్చయముగా నిన్ను తిరిగి తీసుకొని వచ్చెదను, యోసేపు నీ కన్నుల మీద చెయ్యి ఉంచునని సెలవిచ్చెను.

క్రీ.పూ. 1875లో 75 సంతతి గలిగిన యాకోబు సంతతి (అపో.కా. 7:14) ఐగుప్తుకు వచ్చి అక్కడ గోషేను ప్రాంతంలో నివసించారు. ఈ ప్రాంతం నైలు నది యొక్క తూర్పు డెల్టా ప్రాంతం.

# ఐగుప్తు బానిసత్వం

నిర్గమ.కా. 1:7లో బైబిల్ చెప్తుంది. ఇశ్రాయేతీయులు బహు సంతానం గలవారై అభివృద్ధి పొంది విస్తరించి అత్యధికముగా ప్రబలిరి. వారున్న ప్రదేశము వారితో నిండియుండెను. తరువాత వచనంలోనే గొప్ప మార్పుచూస్తాం. (నిర్గమ.కా. 1:8) అప్పుడు యోసేపును ఎరుగని క్రొత్త రాజు ఐగుప్తును ఏలనారంభిచెను.

మరియు యూదుల విస్తార జనాంగమును చూచి, ఫరో వారిని శ్రమ పెట్టుటకును, వెట్టి పనులు చేయుటకును వారి మీద అధికారులను నియమించెను. (నిర్గమ.కా. 1:9–14) దేవుడు మోషే అను మనిషిని పిలిచి వారిని విమోచించక పూర్వం వారు 400 సం॥రాలు ఐగుప్తులో బహు ఘోరమైన బానిసత్వం అనుభవించారు.

దేవుడు మోషేను బలపరచి, ఫరో ముందర నిలిచి ఇశ్రాయేలు ప్రజలను పంపవలసినది కోరాడు. మోషే ద్వారా దేవుడు ఐగుప్తులో, అద్భుతమైన మరియు వైపరీత్యాలు జరిగించాడు. దానినిబట్టి ఫరో ఇశ్రాయేలు ప్రజలు వెళ్ళటానికి అంగీకరించాడు (నిర్గమ.కా. 7–11). ఆ సమయానికి ఇశ్రాయేలులో పురుషుల సంఖ్య 6,00,000కు దాటింది. మరియు పిల్లలు స్త్రీలతో కలిపి 2.5 మిలియన్లు మించిన జనాభాగా ఉన్నారు.

సుమారు క్రీ.పూ.1446లో మోషే నాయకత్వంలో, దేవుడు వాగ్దానం చేసిన కనాను దేశానికి ప్రయాణం సాగించారు. 11రోజులు (ద్వితీయో.కా. 1:2) చేయవలసిన ప్రయాణం, 40 సం॥రాలు చేశారు.

వారి ఎక్కువ ప్రయాణానికి, వారి అవిధేయత మరియు మోషేకు ఎదురు తిరుగుట వలన సంభవించింది (సంఖ్యా.కా. 14:1-4, మరియు కీర్తనలు 78:17-42). వారి అలాంటి ప్రవర్తన వలననే వారి తరం ఆ అరణ్యములోనే మరణించారు. కేవలం వారి వారసులు మాత్రమే వాగ్దాన దేశంలోనికి చేరగలిగారు (సంఖ్యా.కా. 14:26-38).

## మోషే నిబంధన

ఇశ్రాయేలు ప్రజలు ఎడారిలో ప్రయాణం చేయుచున్నప్పుడు, దేవుడు మోషేకు సీనాయి పర్వతం మీద దర్శనమిచ్చి పది ఆజ్ఞలలో కూడిన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. దేవుడు మరికొన్ని ప్రజా చట్టాలు, మరియు కర్మకాండలకు సంబంధించిన చట్టాలు, మందిరాన్ని కట్టవలసిన నియమాలు, నిబంధన మందసం నమూనా గూర్చి తెలియజేశాడు. (నిర్గమ.కా. 21:30; లేవి.కా. 1:27; సంఖ్యా.కా. 2:9; 15; 18-19; 28-30; 35-36 మరియు ద్వితీయో.కా. 5:14-27).

ఈ అరణ్యములో ఇంకొక ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే దేవుడు ఇశ్రాయేలు ప్రజలను అన్యదేశ ప్రజలందరికి సాక్షులుగా ఎన్నుకొన్నాడు. ఇంకొక రకంగా చెప్పాలంటే దేవుడు అబ్రహాము చేసిన నిబంధనను మరొకసారి నిర్ధారణ చేశాడు. ఈ నిర్ధారణ ద్వితీయో.కా. 7:6-9).

## ద్వితీయోపదేశకాండం 7:6

నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్టత జనము, నీ దేవుడైన యెహోవా భూమి మీద నున్న సమస్త జనములకంటే నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు **స్వకీయ జనముగా ఏర్పరచుకొనెను.**

ద్వితీయోపదేశకాండం 7:7

మీరు సర్వజనములకంటె విస్తార జనమని యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచుకోలేదు. సమస్త జనములకంటే మీరు లెక్కకు తక్కువే గదా.

ద్వితీయోపదేశకాండం 7:8

అయితే యెహోవా మిమ్మును ప్రేమించువాడు గనుకను, తాను మీ తండ్రులకు చేసిన ప్రమాణమును నెరవేర్చువాడు గనుకను, యెహోవా బాహుబలముచేత మిమ్మును రప్పించి దాసుల గృహములో నుండియు ఐగుప్తురాజైన ఫరో చేతిలో నుండియు మిమ్మును నడిపించెను.





ద్వితీయోపదేశకాండం 7:9

కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల అనుసరించి నడుచుకొను వారికి తన నిబంధనను స్థిరపరచువాడునువేయి తరములవరకు కృపచూపు వాడును, నమ్మదగిన దేవుడుననియు, తన్ను ద్వేషించు వారిలో ప్రతివానికి బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించు వాడనియునీవు తెలుసుకొనవలెను.

## భూమి ఉపయోగించుకొనే నిబంధన

ఇది క్రీ.పూ. 1406లో ఇశ్రాయేలు ప్రజలు యోర్దాను నది దాటి వాగ్దాన దేశానికి చేరబోవు సమయంలో, మోషే వారిని నిలిపి వారికి దేవుని న్యాయవిధులను వివరించాడు. (ద్వితీయో.కా. 5:27). ఈ సందర్భములో వారికి చాలా హెచ్చరికలు కూడా ఇచ్చాడు (ద్వితీయో.కా. 28-29).

మోషే ఈ హెచ్చరికలు ఇస్తూ, దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు వాగ్దాన దేశంగూర్చి నిత్య నిబందన ఇచ్చినప్పటికి, వారి ఆనందమ వారికి దేవుడి యెడల ఉండబోయి నమ్మకత్వం ధర్మశాస్త్రం పాటించడం మీద ఆధారపడి ఉంటుంది.

(ద్వితీయో.కా. 7:1-5)లో మోషే అన్యులు లేక కనానీయులను వివాహం చేసుకొనవద్దనియూ దానిద్వారా వారు విగ్రహారాధికలుగా మారతారని హెచ్చరించాడు. మరియు మోషే, ఎవరైతే దేవునికి విధేయులై యుంటారో, ఆయన వారి మీద దీవెనలు కురిపిస్తాడు మరియు వారి పొలములను, గర్భఫలములను, పశువుల మందలను, దుక్కిటెద్దులను, గొఱ్ఱెమేకలను దీవించునని ప్రకటించాడు (ద్వితీయో.కా. 28:1-4). మరియు వారి ముందు వారి శత్రువులు ఓడిపోతారు అని మరియు వారికి బహుఫలాభివృద్ధి చేస్తాడని, వారిని ప్రతిష్టిత జనముగా దేవుడు స్వీకరించాడనిమరియు వారికి లోకమునుండి భయంలేకుండా దేవుడు కలుగజేస్తాడని మోషే ప్రకటించాడు (ద్వితీయో.కా. 28:7-11).

మరియు మోషే, ఇశ్రాయేలు ప్రజలను కఠినంగా హెచ్చరిస్తూ, ఒకవేళ వారు దేవునికి అవిధేయులుగా ఉంటే దేవుడు వారి మీద శాపం తెస్తాడని, వారి పిల్లలు తిరుగుబాటుదారులుగా మారుతారు, వారి పంటలు పండవు, వారి పశువులు కనవు, మరియు జబ్బులతో, కరవు కాటకాలతో శత్రువుల దండయాత్రలలో నాశనము అగుతారని ప్రకటించాడు (ద్వితీయో.కా. 28:21,24,33).

మరియు (ద్వితీయో.కా. 28:59-60)లో వారు దేవుడి వైపు తిరిగి పశ్చాత్తాపంనొంది భయపడకుండిన యెడల, వారి సంతతికి దేవుడు ఆశ్చర్యమైన తెగుళ్ళను కలుగజేస్తాడని, గొప్ప తెగుళ్ళు చెడ్డ రోగములు కలుగజేస్తాడని, ఐగుప్తునకు క్షయ వ్యాధులన్ని దేవుడు కలుగజేస్తాడని మోషే హెచ్చరించాడు.

మరియు వారు పశ్చాత్తాపం నొందని యెడలను, వారిని దేశమునుండి తరిమి వేస్తానని, మరియు దేశము యీ కొన మొదలుకొని, ఆ కొనవరకును సమస్త జనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును. అక్కడ నీవైనను నీ పితరులైనను ఎరుగని కొయ్యవియు రాతివియునైన అన్యదేవతలను పూజింతువు అని హెచ్చరిచాడు.

ఈ హెచ్చరికలు ఇశ్రాయేలువారికి లేవికాండములోని వివరించాడు (లేవి 26:14-33, ద్వితీయో.కా. 26:33). ముఖ్యమైన తీర్పు ఏదనగా సమస్త జనములలోకి చెదరగొట్టబడుట.

## వాగ్దాన దేశానికి చేరుట

మోషే తరువాత అనునాయుడుగా వచ్చిన యెహోషువా నాయకత్వంలో (సైన్యాధ్యక్షుడు) ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశాన్నిచేరుకున్నారు (నిర్గమ.కా. 17:8-13). దేవుడు ఆజ్ఞల అనుసారంగా వారు జయం సాధిస్తూ కనానీయులను హతం చేశారు. ఎందుకనగా ఇశ్రాయేలు కనానీయుల అన్య ఆచారాలలో పాలిభాగస్థులుగా ఉండకుండా ఇలా చేశాడు దేవుడు (నిర్గమ.కా. 34:12-16).

ఈ విజయ పరంపర 130 సం॥ సాగిన తరువాత ఇశ్రాయేలు ప్రజలు కనానీయులను నిర్మూలించుటకును ఆపివేశారు. దీనిని కారణంగా మోషే హెచ్చరించిన విధంగా వారు కనానీయులతో వివాహ సంబంధాలు మరియు విగ్రహారాధనలో మునిగిపోయారు (న్యాయాధిపతులు 2:11-14).

న్యాయాధిపతులు 2:11

ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడు చేసి, ఐగుప్తు దేశములో నుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహూవాను విసర్జించి బయలుదేవతలను పూజించిరి.

న్యాయాధిపతులు 2:12

తమ చుట్టునుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి వాటికి నమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి.





న్యాయాధిపతులు 2:13

వారు యెహోవాను విసర్జించి బయలును అష్తారోతును పూజించిరి.

న్యాయాధిపతులు 2:14

కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద మండెను. ఆయన దోచుకొనువారి చేతికి వారిని అప్పగించెను. వారు ఇశ్రాయేలీయులను దోచుకొనిరి. ఆయన వారి చుట్టునున్నవారి శత్రువుల చేతికి వారిని అప్పగించెను గనుక వారు తమశత్రువుల యెదుట నిలువలేకపోయిరి.

దేవుడు యూదులను విడిచిపెట్టలేదు కాని వారిని సరిచేశాడు మరియు వారిని సరిచేయటానికి, వారిని విడిపించటానికి, పశ్చాత్తాపము వైపు నడిపించటాన్ని మరియు వారిని హింసించేవారినుంచి కాపాడుటకు దేవుడు న్యాయాధిపతులను దేవుడు నియమించాడు.

## న్యాయాధిపతుల కాలం

తరువాత 400 సంవత్సరాలు దేవుడు 16 గురు న్యాయాధిపతుల చేత పాలించాడు. న్యాయాధిపతుల గ్రంథంలో ఇశ్రాయేలులు ప్రవర్తన వారి స్వధర్మ త్యాగము మరియు విగ్రహారాధన గూర్చి తెలియజేస్తుంది. ఇశ్రాయేలీయులు ఇలాంటి ప్రవర్తన కలిగినప్పుడు దేవుడు పిలిస్తీయులను దేశము మీదికి పంపి వారిని జయింపజేస్తాడు. ఎప్పుడైతే ప్రజలు పశ్చాత్తాప్తులై దేవుని వైపు మరల తిరిగినప్పుడు, ఒక న్యాయాధిపతిని దేవుడు లేపి వారికి విమోచన కలుగజేస్తాడు.

ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులలో గొప్పవాడు సమూయేలు. న్యాయాధిపతుల చివరి కాలంలో ప్రజలు సమూయేలు దగ్గరికి వచ్చి, రాజుగా ఒకనిని అభిషేకించమని వేడుకొన్నారు (1సమూయేలు 8:4-9). అయితే వారు కోరుకొనే రాజు వారిని, వారి పిల్లలను భాదిస్తాడు, బానిసలుగా చూస్తాడు, చాలా సుంకములు వేస్తాడని హెచ్చరించాడు (1సమూయేలు 8:10-18). కాని ఇశ్రాయేలు ప్రజలు ఆయన మాట వినలేదు మరియు అన్ని దేశాల మాదిరిగా వారికి ఒక రాజు కావలసినదిగా కోరుకున్నారు (1సమూయేలు 8:19-20).

ఇశ్రాయేలు దేశానికి ఒక రాజు ఉండటం అనేది దేవుడు ప్రణాళికలో ఒక భాగమే (ఆది.కా. 49:8-12)లో యాకోబు, యూదా గోత్రములో నుంచి ఒక రాజు పాలిస్తాడని ప్రవచించాడు. మరియు ద్వితీయోపదేశకాండం 17:14-20లో

ధర్మశాస్త్రంలో రాజు యొక్క భాద్యతలు చెప్పబడినవి. అయితే ఇశ్రాయేలు ప్రజలతో సమస్య ఏమిటంటే వారు దేవుడు రాజు ఇవ్వకముందే సరికాని సమయంలో మరియు వ్యతిరేక ఉద్దేశ్యముతో రాజును కోరుకున్నారు. దేవుడు ఇశ్రాయేలు దేశం దేవుడు మహిమపరచే దేశంగా ఉండాలని ఆశించాడు. కాని ఇశ్రాయేలు ప్రజలు వేరేది కోరుకున్నారు.

## రాజుల పాలన

ఇశ్రాయేలు ప్రజలు ఆశించిన విధంగానే ఒక రాజును వారి కొరకు ఏర్పరిచాడు. ఆయన ఒక అందమైన మరియు ఆ ప్రాంతములో అందరికంటే పెద్దతల మరియు ఎత్తైన వాడైన సౌలును రాజుగా ఎన్నిక చేశాడు. సౌలు తప్పైన గోత్రమైన బెన్యామీను గోత్రికుడు. మరియు అతని స్వభావములో చాలా అవలక్షణాలు ఉన్నాయి. అతడు అసూయ ఆత్మ కలిగినవాడు, మరియు తరచుగా నిరాశకు గురి అయ్యేవాడు మరియు దేవుని సంప్రదించకుండా దురుసుగా ప్రవర్తించే మనస్తత్వం కలవాడు.

మరియు సౌలు యుద్ధములలో అపజయము పొందుచూ, దేవుని చట్టాలు అతిక్రమిస్తూ, బయలు ఆత్మల, చనిపోయిన ఆత్మల వైపు మరలుచూ యుద్ధ భూమిలో తన ఖడ్గముతో తానే హతము చేసుకున్నాడు (1సమూయేలు31:1-4).

## ఐక్య రాజ్యము

సౌలు తరువాత ఆ స్థానం దావీదుకు ఇవ్వబడింది. ఇతనిని దేవుడే సౌలు తరువాత రాజుగా చేయడానికి దేవుడు సిద్ధపరచాడు. అయితే దేవుడు దావీదును అతని బాహ్య శరీరమును చూచి గాదు గాని అతని హృదయ స్థితినిబట్టి నిర్ణయించాడు (1సమూయేలు 16:7). దావీదును సమూయేలు అభిషేకించాడు (1సమూయేలు 16:13). సౌలు మరణ సమయానికి దావీదు ఎదురుచూస్తున్న రాజు మరియు సరియైన యూదా గోత్రమునకు చెందినవారు. దావీదు క్రీ.పూ. 1010లో రాజుగా గొప్ప యోధుడే గాక ఆయన ఇశ్రాయేలు 12 గోత్రాలను ఐక్యపరచినవాడు.

దావీదు యొక్క గొప్ప విజయము ఏదనగా యెబూసీయుల ఆదీనములో ఉన్న యెరూషలేము నగరమును గెలిచి స్వాధీనపరచుకొనుట (2 సమూయేలు 5:6-7). మరియు ఇంకొక గొప్ప విజయము ఏదనగా మోరియా పర్వతమును





కొనుట (2సమూయేలు 24:18-24). ఈ పర్వతం యెరూషలేముకు ఉత్తరమున ఉన్నది.

ఆ కొండ మీదికి నిబంధన మందసం తెచ్చుట ద్వారా ఆ కొండను ప్రార్థన స్థలంగా మార్చారు (2సమూయేలు 6:12-19). ఆ మందసాన్ని ఆ కొండమీద చిన్న గుడారములో ఉంచారు. అక్కడ దినమెళ్ళ ఆరాధన జరుగుతుంది (1దినవృ 16:37).

దావీదు యెరూషలేము నగరము చుట్టూ ఉన్న అన్నీ గోత్రాలను ఐక్యపరచటములో సఫలమయ్యాడు, మరియు ఆ నగరము ఆధ్యాత్మిక, రాజకీయ రాజధానిగా మారింది.

దావీదు, ఆ గుడారములో మందసం దగ్గర, దేవునికి స్థిరమైన దేవాలయము నిర్మించాలని ధృడంగా ఆశించాడు. కాని దేవుడు ఆ నిర్ణయం అంగీకరించలేదు ఎందుకనగా దావీదు యుద్ధములు చేసి రక్తమును ఒలికించాడు కాబట్టి (1దినవృ 28:3), ఆ ధన్యత తన కుమారుడైన సొలొమోను ఇవ్వబడినదని దేవుడు తెలిపాడు.

దావీదు 40 సం॥ పాలన చేసి మరణించాడు. ఆయన తర్వాత తన కుమారుడు సొలొమోను క్రీ.పూ. 970లో అధికారంలోకి వచ్చాడు. సొలొమోనుకు దేవుడు మహా జ్ఞానం ప్రసాదించాడు (2దినవృ 1:7-12), ఆయన ఆ జ్ఞానాన్ని మందిరం కట్టుటకు, దానిని ప్రతిష్టించుటకు ఉపయోగించాడు. ఆయన పాలన ద్వారా ఆ రాజ్యానికి గొప్ప మహిమ తెచ్చాడు (2దినవృ 9:20).

## రాజ్యము విడిపోవుట

సొలోమోను 40 సం॥రాలు పాలన చేసిన తర్వాత మరణించాడు. ఆయన తరువాత ఆయన కుమారుడు రెహబాము పాలనకు వచ్చాడు. యెరోబాము దుర్మార్గతనుబట్టి ఇశ్రాయేలు ప్రజలు ఆయన మీద తిరుగుబాటు చేశారు (2దినవృ 10).

ఆ ప్రజలే తిరుగుబాటు నాయకుడైన యెరోబాము వైపు తిరిగారు. ఈ యెరోబాము ఉత్తరము వైపు ఉన్న 10 గోత్రాలను ఇశ్రాయేలు రాజ్యముగా మార్చాడు దాని యొక్క రాజధాని 'సమేరియా' అనే మధ్య కొండ ప్రదేశం.

రెహబాముకు రెండు గోత్రాలు, ధక్షిణమున యూదా బెన్యామీను గోత్రాలు మిగిలినవి... ఆ రాజ్యం యూదా రాజ్యంగా మారింది దాని రాజధాని యెరూషలేము.

దావీదు, మరియు సొలోమోను యొక్క రాజ్యం రెండు రాజ్యాలు చీలి 280 సం॥రాలు ఉన్నాయి. క్రీ.పూ. 722లో ఉత్తర ఇశ్రాయేలును సిరియన్‌లు సొంతం చేసుకున్నారు

ఈ సంఘటన నుండి, మొదటి అధ్యాయంలో యూదులు ప్రపంచంలో చెల్లా చెదురు అయి విస్తరించుట ప్రారంభమవుతుంది.

## పుస్తకంలోని భాగాలు

ముందు ముందు క్రీ.పూ. 722 సంవత్సరం నుండి 20వ శతాబ్దంలో ఆరంభంవరకు యూదులకు సంబంధించిన 4 ప్రవచనాలను చూస్తాం. తరువాత 7 ప్రవచనాలు 20వ శతాబ్ద కాలంలో చూస్తాం. ఇంకా అంత్యకాలంలో యూదుల యెడల నెరవేర్చవలసిన ప్రవచనాలు చాలా ఉన్నాయి. ఈ ప్రవచన దృశ్యమైన బైబిల్ ప్రవచనాలలో ఇశ్రాయేలు మిమ్మును ఉత్తేజపరిచేదిగాను, ఆధ్యాత్మికంగా మిమ్మల్ని అభివృద్ధి చేసేదిగాను ఉంటుంది.

ఈ పుస్తకం చరిత్రలో దేవుడి సార్వభౌమాధికారాన్ని, ఆయన వాగ్దానాలపట్ల ఆయన నమ్మకత్వాన్ని, ఆయన ఓర్పును, ఆయన ప్రేమతత్వాన్ని, ఆయన అమూల్యమైన కృపను మనం చూస్తాం.








**సొలోమోను తరువాత యూదుల ఉత్తర, దక్షిణ రాజ్యాలు**

# 1. భాగము

## గతం

# అధ్యాయం - 1
# ప్రపంచ వ్యాప్తంగా యూదులు చెదరిపోవుట

**వా**గ్దాన దేశాన్ని చేరబోయే ముందు, ఇశ్రాయేలు ప్రజలు అరణ్యములో సంచారము చేయుచుండగా, ఈ వాగ్దాన దేశం ఇశ్రాయేలు ప్రజలకు నిత్య స్వాస్థ్యంగా ఇవ్వబడినది అనియు, ఈ వాగ్దాన దేశం ఆనందము వారు దేవుడికి నమ్మకంగా ఉన్నంత వరకే ఉంటుందని మోషే చేత దేవుడు చెప్పించాడు.

మరియు ఇశ్రాయేలు ప్రజలకు హెచ్చరిక చేస్తూ "వారు కనుక దేవుని చట్టాన్ని ఉల్లంఘిస్తే, వారిని సరిచేయటానికి ప్రవక్తలను పంపిస్తాడని, వారు ప్రవక్తలను కూడా లక్ష్యపెట్టని సమక్షంలో వారి మీద తీర్పులు వస్తాయని తెలియజేసాడు.

విషాదకరమైన విషయం ఏమంటే, ఎప్పుడైతే ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశాన్ని చేరారో, ఊహించిన విధంగానే వారి నేత్రాలు దేవుడి నుంచి దూరంగా వెళ్ళి, కనానీయులతో వివాహ సంబంధాలు, దారితప్పి విగ్రహారాధన వైపు మరల్చబడ్డారు.

మోషేతో హెచ్చరించిన విధంగా దేవుడు, దేవుని ప్రవక్తలను వారిని పశ్చాత్తాపము వైపు నడిపించటానికి తీర్పులను పంపించారు.

## ఇశ్రాయేలుకు ప్రవక్తలు

ఉత్తర ఇశ్రాయేలు రాజ్యము యొక్క 70 సం॥రాల చరిత్రలో హఠాత్తుగా మనకు ఎలీషా ప్రవక్త కనిపిస్తాడు. ఎలీషా చెడ్డ రాజైన ఆహాబు, యెజెబేలు వారిని ఎదుర్కొంటాడు. 1రాజులు 18:21లో దేశం మొత్తాన్ని పశ్చాత్తాపపడవలసినదిగా బోధిస్తూ, ఎన్నాళ్ళు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనకు అనుసరించుడి,బయలు దేవుడైతే వానిని అనుసరించుడి అని ప్రకటన చేశాడు.

అయినప్పటికీ అధికారులు మరియు ఇశ్రాయేలుప్రజలు దేవునివైపు తిరగక, పశ్చాత్తాపము వైపు నడవలేదు, అయినప్పటికి దేవుడు ఓర్పుతో హెచ్చరిక చేస్తున్నాడు.

అయితే దేవుడు ఒక అసాధారణమైన పశువుల కాపరియైన వ్యక్తిని యూదాలోని తెకోవా గ్రామంలో నుంచి పిలిచియున్నాడు, ఇది దేవుడు కర్మేల్‌లోని పశువుల కాపరిని పిలువటమంటే, అమెరికా దేశ అధ్యక్షుడికి ప్రవచన సందేశం ఇవ్వడానికి కెనడా నుంచి పిలవటం.

ఆయనపేరు ఆమోసు. ఈయన చదువులేని వాడయినప్పటి, ఇతనుభయము లేనివాడు మరియు దేవునికి నమ్మకమైన దాసుడు. ఆయన ఇశ్రాయేలీయుల తిరుగుబాటును వివరిస్తున్నాడు (ఆమోసు 2:6–8).

ఆమోసు 2:6

యెహోవా సెలవిచ్చునదేమనగా, ఇశ్రాయేలు మూడుసార్లు, నాలుగు సార్లుచేసిన దోషములనుబట్టి నేను తప్పకుండ దానిని శిక్షింతును, ఏలయనగా ద్రవ్యముకై దాని జనులు నీతిమంతులను అమ్మివేయుదురు. పాదరక్షలకొరకై బీదవారిని అమ్మివేయుదురు.

ఆమోసు 2:7

దరిద్రుల నోటిలో మన్ను వేయుటకు బహు ఆశపడుదురు, దీనుల త్రోవకు అడ్డము వచ్చెదరు. తండ్రియు కుమారుడు ఒకే దానిని కూడి నా పరిశుద్ధ నామమును అవమానపరుచుదురు.

ఆమోసు 2:8

తాకట్టుగా ఉంచబడిన బట్టలను అప్పగింపక వాటిని పరచుకొని బలిపీఠములన్నిటి యొద్ద పండుకొందురు. జుల్మానా సొమ్ముతో కొనిన ద్రాక్షారసమును తమదేవుని మందిరంలోనే పానము చేయుదురు.

మరియు ఆమోసు అక్కడి పాపులను, ఆశపోతులైన స్త్రీలను, బలసిన బాషాను ఆవులు అనటానికి కూడా సందేహములేదు (ఆమోసు 4:1).

ఆమోసు ప్రవక్త, ఆ ప్రాంతములో విస్తరించిన భక్తిపరమైన వేషదారణ విషయమైవిచారణ వ్యక్తం చేశాడు. మరియు వారు భక్తి తెలిసి కూడా అన్యులవల్లే పేదల యెడల సామాజిక న్యాయం చూపించని అన్యులవలె జీవిస్తున్నారని ప్రజలకు తెలియజేశాడు.





మరియు, కరవు, క్షామము, తెగులు, మిడుతలు, చీడలు, అంటురోగాలు యుద్ధాలలో ఓటములు దేవుడు కలుగజేస్తాడని ఆమోసు వారికి గుర్తు చేశాడు (ఆమోసు 4:6–11). మరియు ఈ రాజ్యము దేవుని మీద తిరుగుబాటుతో ఉంది. దీనిని భూమిమీద ఉండకుండా నాశనం చేస్తాడని ఆమోసు ఇశ్రాయేలు ప్రజలకు తెలియజేశాడు (ఆమోసు 9:8).

# ఇశ్రాయేలు యొక్క చివరి ప్రవక్త

ఎంత హెచ్చరించినా ఆ ఇశ్రాయేలు ప్రజలు ఆలకించలేదు. అందుకే దేవుడు వారిలో నుంచే ఒక ప్రవక్తను లేపాడు. ఆయన పేరే హోషేయా. ఆయన ఆ రాజ్యం నాశనమవకమునుపు 20 సంవత్సరాలు, పశ్చాత్తాపపడమని హెచ్చరించాడు. హోషేయా, ఆమోసు వలె తన దైవ ప్రేరణతో ఇశ్రాయేలు పాపాలును ఎదుర్కొన్నాడు. హోషేయా 4:1–3లో ఇలా ప్రారంభించాడు.

హోషేయా 4:1

ఇశ్రాయేలు వారలారా, యెహోవా మాట ఆలకించుడి. సత్యమును కనికరమును దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట చూచి, యెహోవా దేశ నివాసులతో వాజ్యమాడుచుండెను.

హోషేయా 4:2

అబద్ధ సాక్ష్యము పలుకుటయు అబద్ధమాడుటయు, హత్య చేయుటయు, దొంగలించుటయు, వ్యభిచరించుటయు వాడుకయ్యెను. జనులు కన్నము వేసెదరు, మానక నరహత్య చేసెదరు.

హోషేయా 4:3

కాబట్టి దేశము ప్రలాపించుచున్నది, దాని పశువులును, ఆకాశపక్షులును, కాపురస్తులందరును క్షీణించుచున్నారు, సముద్ర మత్స్యములు కూడా గతించి పోవుచున్నవి. హోషేయా విగ్రహారాధనను గూర్చిదృష్టి ఉంచి వారు చేసేది 'వ్యభిచార ఆత్మ" అని తెలియజేశాడు (హోషేయా 4:12; 9:1). ఆమోసు ప్రవక్తవలె ఈయన కూడా ఆధ్యాత్మిక కపటత్వాన్ని ఖండిస్తూ "నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహనబలులకంటే దేవుని గూర్చిన జ్ఞానము నాకు ఇష్టమైనదని ప్రకటించాడు (హోషేయా 6:6).

హెూషెయా తన సహోదరుల దేవుడైన యెహోవావైపు తిరగమని వేడుకున్నాడు (హెూషెయా 14:1). మరియు వారు అలా చెయ్యపోతే, అష్షూరు వారి చేత వారి రాజ్యము నాశనము చేయబడుతుందని హెచ్చరించాడు (హెూషేయా 11:5-6). మరియు వారిని వారే నిర్మూలనం చేసుకొనుచున్నారని కూడా హెచ్చరించాడు (హెూషెయా 13:9).

ఇలా ఉండగా, యూదాలో దేవుడు తన రాజ్యమునకు యెషయా అనే ప్రవక్తను పిలుచుకున్నాడు. ఆయన ఇశ్రాయేలుకు ఈ విధంగా హెచ్చరించాడు.

యెషయా త్రాగుబోతుకు ఎఫ్రాయిమీయుల అతిశయ కిరీటమునకు శ్రమ వాడిపోవుచున్న పుష్పము వంటివారి సుందర భూషణమునకు శ్రమ ద్రాక్షారసము (ఇశ్రాయేలు) వలన కూలిపోయిన వారి ఫలవంతమైన లోయ, తలమీదనున్న కిరీటమునకు (సమరయ) శ్రమ అని ఎలుగెత్తి ప్రకటించాడు (యెషయా 28:1). మరియు దేవుడు బలపరాక్రమము గల ఒకడిని లేపి ఈ రాజ్యమును నాశనం చేస్తాడని ప్రకటించాడు (యెషయా 28:2). దీని గురించే యెషయా 10:5లో అష్షూరు వారిని గూర్చి తెలియజేస్తూ నాదండము, నా దుడ్డుకర్ర నా ఉగ్రత వారి చేతిలో ఉన్నది అని చెప్పాడు (యెషయా 10:5).

ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇశ్రాయేలు రాజ్యం యొక్క నాశనము గూర్చి మొదట రాజైన యరోబాము కాలంలో ఉన్న ప్రవక్త అప్పుడే ఇశ్రాయేలు నాశనం గూర్చి ప్రవచించాడు (1రాజులు 14:15)లో ఇశ్రాయేలు వారు దేవతాస్థంబములను నిలిపి యెహోవాకు కోపము పుట్టించియున్నారు. కనుక నీయందు రెల్లు అల్లాడునట్లు, యెహోవా ఇశ్రాయేలు వారిని మొత్తి, ఒకడు వేరును పెళ్ళగించినట్లు, వారి పితరులకు తాను ఇచ్చిన ఈ మంచి దేశములో నుండి వారిని పెల్లగించి వారిని యూఫ్రటీసు అవతలకు చెదరగొట్టును (అషేరా అనే దేవతకు గుర్తుగా స్థంబములను నిలబెట్టారు).

## ఇశ్రాయేలు నాశనమగుట

ప్రవక్తల విన్నపములు, హెచ్చరికలు ఇశ్రాయేలు ప్రజలు పెడచెవిన పెట్టారు దాని పర్యవసానంగా క్రీ.పూ. 722లో అష్షూరులు ఇశ్రాయేలు రాజ్యంను నాశనం చేశారు. ఈ అష్షూరు రాజ్యం 208 సంవత్సరములు కొనసాగింది. దానిని పాలించిన 19 రోజులలో ఒక్కడు దేవుని ముందు నీతిమంతుడుగా లేడు.





ఇశ్రాయేలు పతనానికి గల కారణాలు 2వ రాజులు 17వ అధ్యాయంలో చెప్పబడ్డాయి. వాటిలో యెత్తైన కొండలన్నిటి మీదనేమి, సకలమైన పచ్చని వృక్షముల క్రిందనేమి, అంతట విగ్రహములను నిలువబెట్టి దేవతా స్థంబములను నిలిపారు (10వ వచనం), ఉన్నత స్థలములలో దూపము వేశారు (11వ వచనం).

వారు విగ్రహములను పూజించారు (12వ వచనం), వారు పోత విగ్రహములైన రెండు దూడలను చేసి దేవత స్థంబములను నిలిపి, ఆకాశ సమూహమునకు నమస్కరించి బయలు దేవతకు పూజించిరి (16వ వచనం). మరియు వారి కుమారులు, కుమార్తెలను అగ్నిగుండం దాటించి శకునమునకును, చిల్లంగి తనమునకును వాడుక చేశారు (17వ వచనం).

ఇశ్రాయేలు రాజ్యమును అష్షూరు గెలుచుట ద్వితీయోపదేశకాండం 28:63-64 ప్రకారం యూదులు చెదరిపోవుటకు ఆరంభము. పది యూదా గోత్ర ప్రజలు అష్షూరు నుండి చైనా మరియు భారతదేశమునకు చెదరిపాయారు.

## యూదా రాజ్యము

సొలోమోను కుమారుడు రెహబాము నీతిమంతుడైన వారసుడిగా, దక్షిణ యూదా రాజ్యమునకు వచ్చాడు కాని అతను కూడా ధర్మము తప్పిపోయాడు. అతని కుమారుడు అబేయాము కూడా అతని తండ్రి అడుగుజాడలలోనే నడిచాడు.

ఇది ఈ రాజ్యపాలన 20 సం॥రాలు జరిగిన తరువాత ఆసా అను మంచి రాజు రాజ్యపాలనకు వచ్చెను. ఈయన 41 సంవత్సరాలు పాలన చేసెను. తరువాత ఆయన కుమారుడు న్యాయవంతుడైన యెహోషాపాతు 25 సంవత్సరాలు పాలన చేశాడు.

రాజుల కాలంలో పాలనలో ఎత్తు పల్లాలు ఉన్నా, యూదా సమాజం క్రమంగా ఆధ్యాత్మిక చీకటివైపు దిగజారిపోయింది. ఇది చాలా దు:ఖించవలసిన కథే. ఎందుకంటే యూదా దేశంలాగా ఆశీర్వదించబడిన దేశం ఒకటి కూడా లేదు. దేవుడు యూదా ప్రజలను దీవించి, న్యాయమైన రాజలను వారికిఇచ్చాడు. ఇంకా ప్రాముఖ్యమైన విషయం ఏమంటే షెకినా మహిమ ఎల్లప్పుడు యెరూషలేము మందరిము మీద ఉండేది. కాని యూదా ప్రజలు వారి దృష్టి దేవుని మీద నుంచి మరల్చి, గర్వాంధులై చాలా పాపములకు బానిసలుగా మారారు.

# యూదా ప్రవక్తలు

యూదా ప్రజల యొక్క మత భ్రష్టత్వాన్ని గూర్చి ముందుగా మాట్లాడిన ప్రవక్త యోవేలు. యూదా రాజ్యం 150 సంవత్సరాల పాలనలో రాజైన ఉజ్జీయా (క్రీ.పూ. 783-732) కాలంలో ఈ ప్రవక్త వెలుగులోకి వచ్చాడు. ఇది ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు పతనానికి ముందు.

యూదా రాజ్యములో మిడతల దండు దాడివలన రాజ్యంలో పంట అంతా నాశనమైనది. రాజ్యం కరువుతో నిండిపోయింది. యోవేలు బోధన చాలా శక్తిగలది. అయితే యోవేలు యూదా ప్రజలు పశ్చాత్తాపమువైపు నడవకపోతే; మిడతల దాడి నాశనము కంటే ఇంకా చాలా తెగులు దేవుడా తెప్పిస్తాడని ప్రకటించాడు. మరియు మిడతల కన్నా గొప్ప సైన్యం గొప్ప నష్టం కలిగించడానికి రాబోవుచుందని హెచ్చరించాడు.

యోవేలు దేవుని పక్షముగా యూదా ప్రజలను ఇప్పటికైన వారు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దు:ఖించుచు మన:పూర్వముగా దేవుని యొద్దకు రండి అనియు వారి వస్త్రములు గాక హృదయములను చింపుకొని దేవుని వైపు తిరగమని ఎలుగెత్తి చాటాడు.

# యెషయా సందేశము

క్రీ.పూ. 732లో రాజైన ఉజ్జీయా మరణించిన సంవత్సరమున, దేవుడు యెషయా యూదా ప్రవక్తగా పిలిచాడు (యెషయా 6:1). యెషయాకు మొదటి బాధ్యతగా యూదా రాజ్య వివరాలు క్రోడీకరించమని దేవుడు తెలియజేశాడు.

యెషయా 5వ అధ్యాయంలో ఈ విషయాలు కనపడతాయి. అవి చాలా ఆందోళన కరమైనవి. వీటిలో అధర్మం, దురాశ, ఆనందం కోరుకోవడం, దైవదూషణ, వక్రమార్గము, జ్ఞానమునుబట్టి గర్వము, అతివ్యామోహము, రాజకీయ అవినీతి (యెషయా 5:7-23). ఈ చిట్టా ఒక నీతి రాజు 52 సంవత్సరాల పాలన తర్వాత తయారు చేయబడింది.

ఈ ఆధ్యాత్మిక కాలుష్య పరిణామాలు యెషయా (యెషయా 5:24)లో ఎవరైతే దేవుని ధర్మశాస్త్రమును నిర్లక్ష్యపెట్టుదురో, పరిశుద్ధ దేవుని వాక్యము తృణీకరించెదరో వారు అగ్నిజ్వాల కొయ్యకాలును కాల్చివేయునట్లు ఎండిన గడ్డి మంటలో





భస్మమగునట్లు వారి వేరు కుళ్ళిపోవును వారి పువ్వు ధూళివలె పైకి ఎగిరి పోవును.

యూదా వారి పాపములకు ఏమిజరుగుతుందో యెషయా చెప్పలేదుగాని ఇశ్రాయేలుకు ఏమి జరిగిందో తెలియజేశాడు (యెషయా 10:11) "షోమ్రోనునకును దాని విగ్రహములకును నేను చేసినట్లు, యెరూషలేమునకును దాని విగ్రహములకు చేయబోదునా? అనెను. మరియు బబులోను, యూదా రాజ్యమును నాశనం చేస్తుందని ప్రవచిస్తూ వారిని గూర్చి ప్రతిష్ఠితులైన వారని, పరాక్రమశాలులు అని యెషయా 13:3లో తెలియజేశాడు.

# యిర్మీయా సందేశము

క్రీ.పూ. 722 యషయా ప్రవక్త చనిపోయిన 75 సం॥రాల తరువాత దేవుడు అతని స్థానములో యిర్మీయా ప్రవక్తను పిలిచాడు. దేవుడు యెషయాకు మాదిరిగా, యూదారాజ్యం పాపముల విషయాలను క్రోడీకరించమని యిర్మీయాకు తెలిపాడు (యిర్మీయా 5:1-2).

యిర్మీయా తయారు చేసిన పట్టిక, యెషయా చేసిన విషయాలు ఒకేరకంగా ఉన్నాయి (యిర్మీయా 5:10). క్రొత్తగా మతసంబంధమైన అవినీతిని గూర్చి యిర్మీయా తెలిపాడు. అది ఘోరమైన భయంకరకార్యము దేశములో జరుగుచున్నది. ప్రవక్తలు అబద్ద ప్రవచనములు పలికెదరు, యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు (యెషయా 5:30-31).

యిర్మీయా నివేదికలో 3 వివరణాత్మక సారాంశ ప్రకటనలు ఉన్నాయి.

1. రాతి కంటే వారి ముఖములను కఠినము చేసుకొన్నారు (యిర్మీయా 5:3)
2. ఈ జనులు తిరుగుబాటును మరియు ద్రోహము చేయు మనస్సుకలవారు (యిర్మీయా 5:23).
3. వారు ఏ మాత్రము సిగ్గుపడరు యిర్మీయా 6:15

యిర్మీయా యూదా ప్రజలకు, పశ్చాత్తాపము వైపు మరలమని పిలుపునిచ్చాడు. మరియు సంభవించబోవు నాశనము గూర్చి హెచ్చరించాడు. ఆయన తన పరిచర్యను యెరూషలేము దేవాలయములో ప్రసంగముతో ప్రారంభించెను. మరియు ప్రవక్త యూదా ప్రజలు తమ పద్ధతులు మార్చుకోవలసినదిగా వారి విధానాలను మార్చుకోవలసినదిగా లేకపోతే మందిరము నాశనమగుతుందని హెచ్చరించాడు (యిర్మీయా 7:1-7).

ఆయన వారిని తీవ్రమైన ప్రశ్నలు వేశాడు (యిర్మీయా 7:9-10).

యిర్మీయా 7:9

ఇదేమి? మీరు జార చోరక్రియలను నరహత్యను చేయుచు, అబద్ధ సాక్ష్యము పలుకుచూ, బయలునకు దూపము వేయుచు, మీరెరుగని దేవతలను అనుసరించుచున్నారే.

యిర్మీయా 7:10

అయిననునానామము పెట్టబడిన మందిరములోనికి వచ్చి నా సన్నిధి నిలుచుచూ విడుదల నొందియున్నామని మీరుచెప్పుదురు. ఈ హేయక్రియలన్నియు జరిగించుటకేనా మీరు విడుదల నొందితిరి?

మతపెద్దలు యిర్మీయా మీద, ధౌర్జన్యముచేసి, యిర్మీయా మందిరంలోకి అడుగు పెట్టకుండా నిర్భంధించిరి మరియు ప్రజలు యిర్మీయాను గేలిచేస్తూ ఈ షెకీనా మహిమ ఉన్నా ఈ మందిరమును ఎవరు నాశనము చేయలేరని భావించారు (యిర్మీయా 7:4).

అయినప్పటికీ యిర్మీయా తన హెచ్చరికలు, పశ్చాత్తాపుకై పిలుపు ఆ ప్రజలకు చెపుచూనే ఉన్నాడు. అయినా యూదా ప్రజలు వారి విరోధమైన పద్ధతులను మార్చుకోలేదు. మరియు యిర్మీయా తన సహోదరుల చేత దాడి చేయబడ్డాడు (యిర్మీయా 12:6). జైలులో వేయబడ్డాడు (యిర్మీయా 37:18). యిర్మీయాను కొట్టి బొండలో ఆయనను వేసారు (యిర్మీయా 20:1-2). మరియు చంపుతామని బెదిరిస్తూనే ఉన్నారు (యిర్మీయా 38:4).

యిర్మీయా తన హెచ్చరికల యెడల స్పష్టంగా ఉన్నాడు (యిర్మీయా 20:4-5).

యిర్మీయా 20:4

యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు నీకును నీ స్నేహితులందరికిని నీవే భయకారణముగా ఉండునట్లు చేయుచున్నాను. నీవు చూచుచుండగా వారుతమ శత్రువుల ఖడ్గము చేత కూలెదరు, మరియు యూదా వారినందరిని బబులోను రాజు చేతికి అప్పగింతును. అతడు వారిని చెఅపట్టి బబులోనుకు తీసికొని పోవును. ఖడ్గము చేత వారిని హతము చేయును.

యిర్మీయా 20:5

ఈ పట్టణములోని ఐశ్వర్యమంతము దానికి వచ్చిన లాభమంతయు దాని అమూల్యమైన వస్తువులన్నియు, యూదా రాజుల నిధులన్నియు నేనప్పగింతును.





వారి శత్రువుల చేతికే వాటి నప్పగింతును, శత్రువుల వాటిని దోచుకొని పట్టుకొని బబులోనికి తీసుకొనిపోవుదురు.

యిర్మీయా యూదా రాజ్యము బబులోనుచే నాశనమగుతుంది అనేవిషయమేకాక, వారందరు చెఱకు వెళ్తారని, ఆ చెర 70 సం॥రాలు ఉంటుందని యిర్మీయా25:11-12 లో తెలిపాడు. ఈ హెచ్చరికలు అన్నిటిని యూదా ప్రజలు పెడచెవిన పెట్టారు. అదే విషయం యిర్మీయా (యిర్మీయా 17:23)లో అయితే వారు వినకపోయిరి, చెవిని పెట్టకపోయిరి, వినకుండను, బోధనొందకుండను మొండికి తిరిగిరి.

## బబులోనుచే నాశనము చేయబడుట

కావున దేవుడు బబులోనును ఆయన యుద్ధ సమూహముగా (యిర్మీయా51:20) పంపాడు. వారు మందిరమును నాశనము చేసారు మరియు యెరూషలేమును నాశనము చేసారు. యెరూషలేము ప్రజలలో ఎక్కువ మంది ప్రజలు చంపబడ్డారు. బందీలుగా చేయబడ్డారు మరియు దేశము నుంచి వెళ్ళగొట్టబడ్డారు. మిగిలిన వారిలో, తప్పించుకొనగలిగిన వారు, మరియు ఎవరైతే మిగిలిపోయారో వారు ఐగుప్తుకు పారిపోవుటకు సిద్ధమయ్యారు (యిర్మీయా 43:1-7).

యెరూషలేము ఆక్రమణ, యూదా రాజ్య నాశనము మట్టి రెండు బాధాకరమైన వాక్యాలు మనకు (2దినవృ 36:15-16)లో కనిపిస్తాయి.

2దినవృత్తాంతాలు 36:15

వారి పితరుల దేవుడైన యెహోవా తన జనులయందును, తన నివాస స్థలమునందును కటాక్షము గలవాడై వారి యొద్దకు తన దూతల ద్వారా వర్తమానము పంపుచూ వచ్చెను.

2దినవృత్తాంతాలు 36:16

అయినను వారు దేవుని దూతలను ఎగతాళిచేయుచు, ఆయన వాక్యములను తృణీకరించుచు ఆయన ప్రవక్తలను హింసించు రాగా, నివారింపశక్యము కాకుండా యెహొవా కోపము ఆయన జనుల మీదికి వచ్చెను.

బబులోను ఆక్రమణ (క్రీ.పూ. 608-538) అనేది రెండవ అతిపెద్ద యూదుల చెదురుబాటుగా బబులోను నుండి ఐగుప్తుకు వెళ్ళారు. 70 సం॥రాల తర్వాత

పర్షియా రాజైన సైరన్, యూదులను సొంత దేశములోనికి రావటానికి అవకాశం కల్పించినా, ఎక్కువ శాతం ప్రజలు బబులోనులో ఉండిపోయారు.

## యూదుల విస్తృత వ్యాప్తి

క్రీ.పూ. మొదటి శతాబ్దము, యేసు ప్రభువు రాకమునుపు ఒక గ్రీకు భౌగోళ శాస్త్రవేత్త అయిన స్ట్రాటో ఇలా ప్రకటించాడు...మీరు ప్రపంచములో నాగరికత కలిగిన ఏ ప్రాంతమునకు వెళ్ళిన యూదుడు మీకు కనిపిస్తాడు అని ప్రకటించాడు.

యేసు ప్రభువు వచ్చిన క్రీ.శ. 1వ శతాబ్దం నాటికి, పండితుల ప్రకారం 5 మిలియన్లు యూదులు ప్రవాసులుగా జీవిస్తున్నారని లెక్కకట్టారు. ఒక్క ఐగుప్తు పట్టణము అయిన అలెగ్జాండ్రియాలో 40 శాతం అనగా 1 మిలియను యూదులు ఉన్నారు.

యూదుల విస్తృత వ్యాప్తి గూర్చి క్రీస్తు శకం 1 శతాబ్దములో కొత్త నిబంధనలో పేర్కొనబడి ఉన్నది. క్రీస్తు శకం 30లో పెంతెకోస్తు దినం రోజున ఆ పండగ దినాలలో పేతురు బోధించిన సమయములో ఆయా ప్రాంతాలలో ప్రవాసులుగా ఉన్న యూదుల వేల కొలది యెరూషలేముకు వచ్చారు (అపో.కా. 2:9-11).

అపొస్తలులకార్యములు 2:9

వలస వచ్చిన యూదులు పార్థీయులు, మాదీయులు, ఎలోమీయులు, మెసొపొతేమియ, యూదయ, కప్పదొకియ, పొంతు ఆసియ, ఫ్రుగియ పంఫులిమా మరియు ఐగుప్తు అను దేశముయందలి వారు.

అపొస్తలులకార్యములు 2:10

కురనే దగ్గర లిబియ ప్రాంతములందు కాపురమున్నవారు, రోమా నుండి పరవాసులుగా వచ్చిన వారు, యూదులు, యూదామత ప్రవిస్టులు.

అపొస్తలులకార్యములు 2:11

క్రేతీయులు, అరబీయులు.

మరియు క్రొత్తనిబంధన యోహాను సువార్త 7:35 గ్రీకు దేశస్థులలో చెదరిపోయిన యూదుల గూర్చి వ్రాయబడి ఉంది. మరియు యాకోబు 1:1లో అన్యదేశములందు చెదరియున్న పండ్రెండు గోత్రముల వారికి అని వ్రాయబడి ఉంది. మరియు పేతురు మొదట రాసిన పత్రికలలో 1పేతురు 1:1-2లో పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అనే దేశములలో చెదరిన యూదుల గూర్చి వ్రాయబడింది.





అపొస్తలకార్యాలు 8వ అధ్యాయంలో ఐతిమిపీయుడైన నపుంసకుడి కథ వ్రాయబడి ఉంది. అతడు నల్లజాతి యూదుడు, దేవున్ని ఆరాధంచటానికి యెరూషలేమువచ్చాడు. అతని తిరుగు ప్రయాణములో సువార్తికుడైన ఫిలిప్పు అతనికి తెరపడి సువార్త ప్రకటించాడు. ఆ నపుంసకుడు యేసుక్రీస్తును రక్షకుడిగా అంగీకరించి బాప్తీస్మము పొంది సంతోషముతో వెళ్ళాడు. ఇతనే క్రైస్తవునిగా మారిన మొదట ఆఫ్రికా వ్యక్తి (అపో.కా. 8:26-40).

## రోమన్ల చేత నాశనమగుట

క్రీ.పూ. 63లో యూదా రోమన్ల సంరక్షణలో ఉండేది, అదే క్రీ.శ. 6 వచ్చేసరికి అది రోమాలో ఒక భాగంగా మారిపోయింది. రోమీయుల పాలనచాలా కఠినంగా ఉంటుంది. యూదులమీద ఎక్కువ పన్నులు వేసేవారు. యూదుల మతం అన్నా వారి ఆచారాలపై చిన్న చూపు ఉండేది. రోమీయులు ప్రధాన యాజకుని నియమించుటలో కలిగించుకొనుట యూదులకు ఆగ్రహం తీసుకొని వచ్చింది. మరియు దీని వలన రోమా సహకారులు ఎన్నుకొనబడ్డారు.

క్రీస్తు శకం 66లో రోమీయుల ధనసంబంధమైన దోపిడి, యూదా మతం వలన హద్దులేని చులకన స్వభావం, అన్యులపై పక్షపాత దోరణి యూదులలో తిరుగుబాటును తీసుకొచ్చింది.

ఈ తిరుగుబాటు కారణంగా రోమా సైన్యము యెరూషలేమును స్వాదీనం చేసుకుంది. 5 నెలల ద్వారా మందిరం గోడల అతిక్రమణ మరియు క్రమంగా నగరాన్ని, మందిరాన్ని నాశనము చేసారు. ఈ భాగంలో వేలమంది నివాసులు చంపబడ్డారు.

ఇంత గొప్ప పరిణామం కూడా యూదులు ఎదిరించే ఆత్మను అణచలేక పోయింది. యాభై రెండు సంవత్సరాల తర్వాత యూదులు గొర్రెల్లా తిరుగుబాటు చేశారు. ఇది 3 సంవత్సరాలు పాటు సాగింది (క్రీ.వ. 132-135).

ఈ పోరాటమే రోమీయులపై చివరి పోరాటము, రోమా చక్రవర్తి అయినహాడ్రియన్ దారుణంగా స్పందించాడు. రోమన్ చరిత్రకారుడైన కాసియన్ డిమో ప్రకారం క్రీ.శ. 150-235 వరకు దాదాపు 580,000 యూదులు చంపబడ్డారు. 50 బలమైన పట్టణాలు, 985 గ్రామాలు నేలమట్టమయినాయి? ఎవరైతే బ్రతికి మిగిలిఉన్నారో వారందరు బానిసలుగా అమ్మబడ్డారు.

అదియే కాక అడ్రెయన్ రాజు యూదులను యెరూషలేము నగరములోనికి నిషేధించాడు. తిషా బి ఆయ్ అనే రోజు (రెండు మందిరముల కూల్చి వేత గుర్తుగా రోధన చేసే రోజు) మాత్రం వారిని అనుమతించేవారు. మరియు యెరూషలేము పేరును ఆలియా కాపటోలినా (అది అతని ఇంటిపేరు ఆలియస్ మరియు వారి ముగ్గురు దేవతల పేర్లు జూపిటర్, జునో, మెనర్వ) మీదు మార్చాడు. మరియు యూదా స్వస్థలాన్ని యూదా నుంచి సిరియా పాలస్తీనా మార్చాడు (పాలస్తీన్ అదే యూదుల శత్రువులైన ఫిలిస్తీయుల లాటిన్ పేరు)".

## ప్రపంచ వ్యాప్తంగా చెదిరిపోవుట

యూదా సామ్రాజ్య పతనం అవగానే యూదులు ప్రపంచ వ్యాప్తంగా చెదిరిపోయారు. కొంత మంది యూదులు మాత్రమే స్వస్థలంలోగలలియ, టబరియా ప్రాంతాలలో నిలిచిపోయారు. ఎక్కువ శాతం మంది కొత్త దేశాలకు చెదిరిపోయారు. ఇది అంత కూడా వేల సంవత్సరాల ముందు దేవుని ప్రవక్తలుచే చెప్పించిన ప్రవచన నెరవేర్పు.

యూదు చరిత్ర కారుడు జోసెఫస్ ప్రకారం, క్రీ.శ. మొదటి శతాబ్దం ముగిసే సరికి, యూదులు సాంప్రదాయాల, మూలాలులేని గ్రీకు గాని అనాగరిక రాజ్యాలు లేవు.

మధ్య కాలంలో (క్రీ.శ. 400 నుండి 1400)లలో 4 గుర్తింపదగిన వలస యూదుల సమూహములు కనపబడతాయి.

1. అస్కెనాజి యూదులు మధ్య, తూర్పు ఐరోపాకు చెందినవాడు.
2. సెపార్డిక్ యూదుల ఇబేరియన్ ద్వీపకల్పం (పోర్చుగల్ మరియు స్పెయిన్).
3. మిజ్రాహి యూదులు పర్షియాకి చెందినవారు.
4. ఆనుసిమ్ యూదులు వీరు క్రైస్తవులుగా గాని ఇస్లాం తీసుకోవటానికి ఒత్తిడికి గురిచేయబడిన వారు వీరిని క్రిప్టో-యూదుల అని కూడా అంటారు.

ఈ నాలుగు సమూహాలుఒక దానికి ఒకటి దూరంగా ఉండుటవలన వారు, ఎవరికి వారు ప్రత్యేకమైన ఆరాధనా విధానం, భాష మరియు దుస్తులు ఏర్పరచుకొన్నారు. అయితే సమాజ మందిరము యొక్క భాష హెబ్రీ భాష. అది





వారి సాధారణ సంభాషణలో ఉంటుంది. అసెకనాసి వారు జర్మని, హెబ్రూ కలిపి యాదిష్ భాషను ఏర్పాటు చేసుకున్నారు. సెపార్టిక్ తెగ వారు స్పానిష్ మరియు హిబ్రూలను కలిపి లాడినోను తయారు చేసుకున్నారు.

1942లో యూదులు స్పెయిన్‌ను పంపివేయబడినప్పుడు, సెపార్టిక్ వారు ఉత్తర అమెరికా, ఓట్టామాన్ సామ్రాజ్యానికి వలస వెళ్ళారు. వారిలో కొంత మంది లాటిన్ అమెరికాకు వలస వెళ్ళారు.

ఓట్టమాన్ సామ్రాజ్యంలోని, వారు, ముస్లిం ప్రజలు ఉండే ప్రాంతములో ఉండే వారు కనుక వారికి మిజ్రాహి యూదులు అని పేరు వచ్చింది. వారు ఒక జుడియో - అరబిక్ భాషను తయారు చేసుకున్నారు.

5వ శతాబ్దం నుండి 11వ శతాబ్దం వరకు 600 సం॥రాలు బబులోను ప్రధాన వలస ప్రాంతంగా ఉండేది. 11వ శతాబ్దంలో ఈ వలసలు స్పెయిన్, ఫ్రాన్స్, రైనిలాండ్‌కు జరిగాయి, 15వ శతాబ్దం వరకు వారు అచ్చటే ఉన్నారు. అక్కడ నుంచి, బహిష్కరణలు, ఆశ్రయమిచ్చు పరిస్థితులను బట్టి యూదులు పోలాండ్ మరియు అట్టమాన్ సామ్రాజ్యంకు వలస వెళ్ళారు.

19వ శతాబ్దంలో, వలసలో ఉన్న యూదులు ఎక్కువ శాతం పడమట అర్ధభాగానికి, దక్షిణ అమెరికాకి వలసలు వెళ్ళారు. 1840 మరియు 1939 మధ్యకాలంలో ఉత్తర, దక్షిణ అమెరికాలో యూదులు జనాభా1.1% నుండి 33.1% పెరిగింది. అదే కాలంలో ప్రపంచ యూదుల జనాభా 4.5 మిలియన్ నుండి 16.7 మిలియన్లకు పెరిగింది.

## యూదుల గణాంకాలు

నాజీలు హోలోకాస్ట్‌లో 6 మిలియన్లు యూదులు మరణించారు. 1.5 మిలియన్ల చిన్న పిల్లలు చంపబడ్డారు. ఈ పరిమాణం బట్టి 10 మిలియన్ల యూదుల జనాభా తగ్గింది. అప్పటి నుంచి వారి జనాభా 14 మిలియన్లకు పెరిగింది. దానిలో 6.5 మిలియన్ యూదులు తిరిగి స్థాపించబడిన ఇశ్రాయేలు రాష్ట్రంలో నివసిస్తున్నారు.

రోమా లెక్కలు ప్రకార, మొదటి శతాబ్దంలో 8 నుంచి 10 మిలియన్ యూదులు ఉన్నారు. ఈ కాలంలో చైనా జనాబా 30 మిలియన్ల నుండి 1 బలియన్‌కు పెరిగారు. ఈ పెరుగుదల గణాంకాలనుబట్టి ఇప్పుడు 400 నుండి 500 మిలియన్లకు యూదుల జీవించి ఉండాలని అంచనా గాని 2000 సం॥రాల పూర్వము కన్నా

ఇప్పుడు కేవలం 4 మిలియన్ల మాత్రమే ఎక్కువగా ఉన్నారు. ఇది ద్వితీయో.కా. 4:27లోని ప్రవచన నెరవేర్పు.

ద్వితీయోపదేశకాండం 4:27 మరియు యెహోవా జనములలో మిమ్మును చెదరగొట్టును. యెహోవా ఎక్కడికి మిమ్మును తోలివుయునో అక్కడి జనములలో మీరు కొద్దిమందే మిగిలియుందురు.

# ప్రవచనాల నెరవేర్పు

యూదులను దేవుడు హెచ్చరించినట్లు ఎప్పుడైతే వారు దేవుడికి విధేయతగా ఉండరో వారు ప్రపంచమంతా చెదరివేయబడతారు అని చెప్పినట్లే జరిగింది మరియు 2వ అధ్యాయంలో వారు ఎక్కడికి వెళ్ళినా వారు భయంకరంగా హింసించబడ్డారు ఇది కూడా ద్వితీయో.కా. 28:65-67 ప్రవచన నెరవేర్పు.

ద్వితీయోపదేశకాండం 28:65

ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు. నీ అరికాలికి విశ్రాంతి కలుగదు. అక్కడ యెహోవా హృదయకంపమును, నేత్ర క్షీణతయు, మనో వేదనము నీకు కలుగును.

ద్వితీయోపదేశకాండం 28:66

నీకు ఎల్లప్పుడు ప్రాణభయము కలిగియుందువు. నీవు రేయింబవళ్ళు భయపడుదువు.

ద్వితీయోపదేశకాండం 28:67

నీ ప్రాణము నీకు దక్కునను నమ్మకము నీకేమియు ఉండదు. నీ హృదయంలో పుట్టు భయము చేతను, నీ కన్ను చూచు వాటి చేతను, ఉదయమున అయ్యో ఎప్పుడు సాయంకాలమగునా అనియు, సాయంకాలమునా అయ్యో ఎప్పుడు ఉదయమగునా అనియు అనుకొందువు.

ఈ ప్రవాసులుగా ఉన్నా యూదులు ఇంకా బ్రతికి యుండటం అనేది కూడా (యిర్మీయా 30:11)లోని ప్రవచన నెరవేర్పు.

యిర్మీయా 30:11

యెహోవా వాక్కు ఇదే - నిన్ను రక్షించుటకు నేను నీకు తోడైయున్నాను, నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని, నేను సమూల నాశనము చేసెదను గాని నిన్నుసమూల నాశనము చేయను. అయితే ఏ మాత్రము నిర్దోషిగా ఎంచకుండానే నిన్ను మితంగా శిక్షించుదును.





యూదులను దేవుడు ఆశ్చర్యంగా ఎలా బ్రతికించాడో 3వ అధ్యాయంలో చూస్తాం.

# అమెరికాకు హెచ్చరిక

నేను నా పుస్తకం "అమెరికా ద బ్యూటిఫుల్"లో ఎన్నోసార్లు చెప్పిన విషయం చెప్పాలి అనుకుంటున్నాను. నేను పాతయూదా ప్రవచనాత్మకంగా అమెరికా అని నేను నమ్ముచున్నాను.

యూదా రాజ్యము వలె అమెరికాను కూడా దేవుడు, గొప్ప నాయకులతో స్వతంత్ర్యముతో, సమృద్ధితో ఆశీర్వదించాడు. ఇంకా ముఖ్యంగా యూదా రాజ్యంవలె మన (అమెరికా) దేశం కూడా దేవుని వాక్యంనుబట్టి ఏర్పరచబడింది. యూదాను ఆలయంలో ఆయన ప్రత్యక్షత ఉంచి దీవించాడో అలాగే అమెరికాని కూడా ప్రపంచానికి సువార్త అందించం ద్వారా దీవించాడు.

అన్ని ఆశీర్వాదాలు పొంది కూడా యూదావలె, మనము కూడా గర్వము, మత భ్రష్టత్వముతో, తిరుగుబాటుతో ప్రవర్తించాము. మరియూ యూదాకు వలె అమెరికాకు కూడా 9/11 తీర్పులు మరియు డేవిడ్ విల్కిన్సన్ అనేక ప్రవక్తల ద్వారా మాట్లాడుతూ పశ్చాత్తాప పడవలసినదిగా హెచ్చరిస్తూనే ఉన్నాడు.

యూదా ప్రజలు ఎలాగైతే హెచ్చరికలను అపహాస్యం చేసి దేవుడు మా మందిరంలో ఉన్నాడు. మా దేశాన్ని ఏ శత్రువు చేత నాశనం చెయ్యనీయడు అని చెప్పినట్లు అమెరికా ప్రజలు కూడా అమెరికా జెండాతో చుట్టబడిన సింహాసనం మీద దేవుడు కూర్చొని ఉంటాడు మరియు ఎప్పుడు ఈ దేశాన్ని నాశనము అవనీయుడు.

ఈ విషయములో నహూము ప్రవక్త మాటలు మనము జ్ఞాపకము చేసుకోవాలి.

నహూము 1:3

యెహోవా దీర్ఘశాంతుడు, మహాబలము గలవాడు, ఆయన దోషులను నిర్దోషులుగా ఎంచడు.

# అధ్యాయం - 2
# కనికరం లేకుండా యూదులు హింసించబడుట

**మో**షే ముందుగానే ఇశ్రాయేలు ప్రజలను హెచ్చరించాడు, వారి యొక్క అవిధేయతకు ముఖ్యమైన శిక్ష వాగ్దాన దేశాన్ని విడిచి చెదరిపోవడమే మరియు ఎక్కడకు వెళ్ళినా హింసించబడుటమే.

లేవికాండంలో మోషే ఇశ్రాయేలీయుల నిరంతర పాపాన్ని బట్టి వారు ప్రపంచం అంతా చెదరి వేయబడ్డారు. మరియు 'దేవుడు తన కత్తి దూసెదను' అని కూడా మోషే తెలియజేసాడు (లేవి.కా. 26:33). మరియు లేవి.కా. 26:36లో వారి హృదయంలో అధైర్యము పుట్టించెదను, కొట్టుకొను పోవుచున్న ఆకుచప్పుడు వారిని తరుమును.

అదే ప్రసంగంలో ద్వితీయోపదేశకాండం 28 అధ్యాయంలో వారు వారి వాగ్దాన దేశం నుండి పంపివేయబడిన తరువాత, వారి స్థితి, వారికి జరుగబోవు నిరంతర హింస గూర్చి ముందుగానే తెలుపబడింది.

ద్వితీయోపదేశకాండం 28:65

ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు. నీ అరికాలికి విశ్రాంతి కలుగదు. అక్కడ యెహోవా హృదయ కంపమున, నేత్రక్షీణతయు, మనోవేదనయు నీకు కలుగజేయును.

ద్వితీయోపదేశకాండం 28:66

నీవు ఎల్లప్పుడు ప్రాణ భయముకలిగి యుందువు. నీవు రేయింబవళ్ళు భయపడుదువు. నీ ప్రాణము నీకు దక్కునను నమ్మకము నీకేమియు ఉండదు.

ద్వితీయోపదేశకాండం 28:67

నీ హృదయములో పుట్టు భయము చేతను, నీ కన్ను చూచునా అయ్యో

సాయంకాలమగును అనియూ, సాయంకాలమున అయ్యో ఎప్పుడు ఉదయమగును అనియు అనుకొందువు.

బాధాకరంగా, యూదుల తిరుగుబాటువలన, అన్ని ప్రవచనాలు యూదుల యెడల నెరవేరి, వారు ప్రపంచ నలుమూలలు చెదరిపోయి, తీవ్రంగా హింసించబడ్డారు.

ఇంకా భయంకరమైన విషయం భర్తీ సిద్ధాంతం బోధించే క్రైస్తవులనుంచి ఇంకా ఎక్కువ హింస యూదులకు వచ్చింది.

# యూదా మత వ్యతిరేక వేదాంత శాస్త్రం

గడచిన 2,000 సంవత్సరములు, సంఘము ముఖ్యముగా, కాతలిక్, మరియు ప్రొటెస్టెంట్‌లు, యూదులు యేసుక్రీస్తును మెస్సయ్యగా నిరాకరించుట వలన, దేవుడు ఆయన ఆగ్రహం యూదుల మీద ఉంచి క్రీ.శ. 70లో ఆదేశాన్ని, మందిరమును నాశనము చేశాడని, దేవుడు తన హస్తాలను కడుక్కొన్నాడని, వారిని విడిచిపెట్టి వేశాడని భావించారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, వారు దేవుడిపైన తిరుగుబాటు చేసి, యేసుక్రీస్తును నిరాకరించుటవలన, దేవుడు ఇశ్రాయేలు స్థానములో సంఘాన్ని ఉంచాడు. మరియు ఇశ్రాయేలుకు రావలసిన దీవెనలు సంఘానికి మార్పు చేశాడు.

దీనినే భర్తీ వేదాంత శాస్త్రం అంటారు. ఇప్పటి క్రైస్తవులు దీనినే నమ్ముచూ, ఇప్పటి ఇశ్రాయేలు చరిత్రలో జరిగిన సంఘటనల వలన ఏర్పడిందే గాని, దానిలో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏమి లేదని భావిస్తారు.

మరియు ఈ అంత్యకాలములో దేవుడు యూదుల పట్ల ప్రత్యేకమైన ప్రణాళికలు ఉన్నాయంటే నమ్మరు. మరియు యూదుల పట్ల ప్రత్యేకమైన ప్రణాళికలు ఉన్నాయంటేనమ్మరు. మరియు యూదుల గూర్చి, ఇశ్రాయేలు దేశం తిరిగి స్థాపించబడుట చరిత్ర. సంఘటనలో భాగామే గాని, ఎటువంటి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలేదని భావిస్తారు.

# భర్తీ వేదాంత శాస్త్ర ఆరంభం

యూదా వ్యతిరేక సిద్ధాంతం, భర్తీ సిద్ధాంతం క్రైస్తవం ఆరంభం నుంచే మనకు కనిపిస్తుంది. సంఘం ఒక యూదు సంస్థగా ప్రారంభించబడింది అని పరిగణించినప్పుడు అది వ్యతిరేకంగా అనిపిస్తుంది. క్రైస్తవం హోదయాలోని యూదా





మెస్సయ్య అనుసరించే యూదులచే స్థాపించబడింది. అన్ని స్థాపన పత్రాలు యూదులచే రచించబడినవి.



ఈ కుడివైపున ఉన్న చిహ్నం క్రైస్తవుల పురాతన చిహ్నం. ఇది క్రైస్తవంలో యూదుల మూలాలను గూర్చి తెలియజేస్తుది. ఈ చిహ్నం కలిగిన కళాకృతులో మొదటి శతాబ్ధం కాలం నాటివి చాలా లభించినవి.

మీరు చూచినట్లయితే,బొమ్మలో చేప బొమ్మ ఉంటుంది. అది సంఘము యొక్క చిహ్నాము యూదులమూలాలను మినోరా మరియు దావీదు నక్షత్రం మనకు తెలియజేస్తుంది. చేప అనేది క్రైస్తవుల చిహ్నంగా మారటానికి కారణం, గ్రీకులో చేపకు అర్థమిచ్చే మాట ఇచ్చెస్, మరియు క్రైస్తవులు ఈ మాటకు ఐ.సి.టి.హెచ్.యు.ఎస్. అనే అక్షరాలు వాడారు అవి లెగుస్, క్రిష్టోస్, దిమోస్, హుమోస్, సోటర్ అను మాటలకు నానార్థము. దాని అర్థం యేసుక్రీస్తు దేవుని కుమారుడు మరియురక్షకుడు అని అర్థం.

మొదటి క్రైస్తవంలోని యూదుల మూలాలు ఎక్కువ కాలం నిలువలేదు. యూదయను దాటి సంఘం విస్తరించుట ఆరంభించిన తరువాత అన్యులు క్రైస్తవులుగా మారుచున్నవారికి, యూదుల మూలముగా ఉన్న క్రైస్తవము మీద ఆసక్తి లేకుండా పోయింది. ఇంకా నూతన క్రైస్తవులుగా మారిన అన్యులు నాయకులు, యూదులను క్రీస్తు హంతకులుగా చూపించటం మొదలైనది.

ఈ క్రింది ఉదాహరణలను బట్టి ఆలోచించండి.

1. అంతియోక్ యొక్క ఇగ్నేషియస్ (క్రీ.శ 50–117) –ఈయన ఎవరైతే పస్కా పండుగలో పాల్గొంటారో వారు యేసును చంపిన వారితో పాల్గొంటున్నవారని బోధించాడు.

2. జస్టిన్ మార్టిర్ (క్రీ.శ. 100–165) – ఇశ్రాయేలుతో దేవుని నిబంధన ఇకలేదని, యూదులుకు బదులుగా అన్యులు వచ్చారని ప్రకటించారు.

3. ఇరానియస్ (క్రీ.శ. 130–202) – యూదులు దేవుని కృప అనే వారసత్వం కోల్పోయారని ప్రకటించాడు.

4. టెర్టూలియన్ (క్రీ.శ. 155-230) - యేసు మరణానికి కారణమని యూదులను దూషించాడు మరియు దేవుడు యూదులను నిరాకరించాడని ప్రకటించాడు.

5. ఆరిజన్ (క్రీ.శ. 185-254) - యూదా వ్యతిరేకత సిద్ధాంతానికి ముఖ్యుడు దానికి మూలకారణం. యేసుక్రీస్తు మరణానికి మూలకారణం యూదులే అని భావన. ఎలివేరా కౌన్సిల్ (క్రీ.శ స్పెయిన్‌లో) క్రైస్తవుల యూదులతో భోజనం చేయడం యూదులను వివాహం చేసుకోవడం, యూదులను దీవించడం, సబ్బాతును పాటించడం నిషేదించారు.

నైసియా కౌన్సిల్ (క్రీ.శ. 325 టర్కెల్) :- పునరుత్థాన పండుగ అయిన మొదటి ఫలముల పండుగను ఈస్టర్‌గా మార్చారు. ఎందుకనగా యూదుల పండగలలో కలువకుండా ఉండేందుకు. కౌన్సిల్ వారు మనము అన్ని పండగలు యూదుల ఆచారాలను బట్టి పాటిస్తున్నాము. ఇక్కడ నుంచి అలాంటి పాపిష్టి వారి ఆచారాలు పాటించము అని ప్రకటించారు.

ఈసుబియన్ (క్రీ.శ. 265-339) లేఖనాలలోని దీవెనలన్ని అన్యులకోసమని శాపాలన్ని యూదులకోసమని ప్రకటించాడు. మరియు సంఘమే నిజమైన ఇశ్రాయేలు అని ప్రకటించారు.

జాన్ క్రైసోస్టమ్ క్రీ.శ. 349-407 కొన్ని వరస ప్రసంగాలు యూదులకు వ్యతిరేకంగా బోధించాడు. అవి "సమాజ మందిరము ఒక వ్యభిచార గృహం అని, ఒక నాటక స్థలమని, అది దొంగల గుహ అని, క్రూరమృగాలు ఉండే స్థలం అని, యూదులు దురాత్మ పట్టిన హంతకులు అని, వారి జారత్వము త్రాగుబోతుతనం వారికి పందిలాంటి గుణం కలవారని" మరియు యూదులు ఎప్పటికి క్షమాపణ పొందలేరని, క్రైస్తవులు యూదులను అసహ్యించుకోవాలని, మరియు యూదులు సాతాను పూజించారని మరియు అతని సత్పురుషిడిగా చూపించాడని ప్రకటించారు.

జెరోమ్ (క్రీ.శ. 347-420) యూదులు, సర్ప రూపం ధరించిన యూదులు, వారి కీర్తనలు, ప్రార్థనలు గాడిదల కూతలని, వారికి లేఖనాలు అర్థం చేసుకొనే తెలివితేటలు లేవని ప్రకటించారు.

సెయింట్ ఆగష్టీన్ (క్రీ.శ. 354-430) యూదులు మరణానికి పాత్రులు వారు సమాజ మందిరము మీద సంఘం విజయము చూడటానికి బ్రతికి ఉన్నారని ప్రకటించాడు.





# మధ్య యుగం

మధ్య యుగ కాలంలో 2 తప్పుడు భావనలు సంఘ సిద్ధాంతాలలో చేర్చబడినవి.

1. యూదులును క్రీస్తు హంతకులుగా చూడాలి. వారితో అలానే ప్రవర్తించాలి.

2. ఇశ్రాయేలు బదులుగా సంఘం వచ్చింది. దేవుడికి యూదుల యెడల ఎటువంటి భవిష్యత్ ప్రణాళికలు లేవు.

ఈ పై భావనలను, పవిత్ర యుద్ధాల తద్వారా, న్యాయ విచారణల ద్వారా పాషన్ ప్లేస్ ద్వారా, అంటువ్యాదులు, పరువు నష్టాల ద్వారా బలపరిచారు.

1095లో పోప్ అర్భన్ 2 పవిత్ర భూమిని ముస్లింల నుండి విడిపించడానికి పవిత్ర యుద్ధానికి పిలుపు ఇచ్చాడు. మొదటి లక్ష్యం యెరూషలేమును ముస్లిం చేతి నుంచి విడిపించడం, రెండవ లక్ష్యం యూదులు.

దేవుడ్ని చంపిన వాళ్ళు అనే ద్వేషం, కోపం వారి నరాలలో ఇంకిపోయింది. అబాట్ క్లన్నీ అనే అతను క్రైస్తవులు అరబ్బులతో యుద్ధాలు చేయటానికి ప్రపంచ చివరకు వెళ్ళవలసిన అవసరమేమి మన మధ్యే మహమ్మదీయులకన్నా, క్రైస్తవ మతద్రోహులు ఉన్నారు అని చెప్పారు. యూదుల భక్తి భావావేశము, దురాశ, బలహీనత కొంత మంది హింసాత్మక గుంపు వేలమందిని చంపారుమరియు వారికి మరణమా లేక మతం మారటము అనే అరుచుట తప్ప వేరే అవకాశం లేదు.

ఇది 8 పవిత్ర యుద్ధములు అనగా 9వ యుద్ధం 1271-1272 వరకు కొనసాగింది.

ఈ పాషన్ ప్లేస్ అనేవి ఈ మధ్యయుగ కాలంలో ఎక్కువగా ఉండేవి. వీటి ఉద్దేశ్యము యూదుల పట్ల విద్వేషాన్ని పెంచటం. యూదులను యేసు దేవుని కుమారుడు అని తెలిసిన రాక్షసులుగా చిత్రీకరించారు. ప్రతి చిత్రీకరణలో యేసుక్రీస్తుగా చేస్తున్న వ్యక్తికి సిలువవేయడం, నరకయాతనకు గురిచేయటం, కొమ్ములు గడ్డముక్కుతో చెడ్డవారు ఆయన శపించడం, యూదులను చెడ్డవారిగా యేసుక్రీస్తును దైవత్వముగా చిత్రీకరించేవారు.

మధ్య రాజ్య కాలంలో క్రైస్తవులు చాల కల్పిత కథలు ప్రచారం చేశారు దాని వలన యూదుల మీద ఇంకా ద్వేషం పెంచాలని అప్పుడు అందరి మధ్య యూదులు ప్రతినిధులు అని పుకారు రేపారు. అప్పట్లో ఇంకో విషయంలో అందరు క్రైస్తవులను ఒప్పించారు. అది యూదులు పస్కాబలిలో సాతాను ఆచారాలలో రక్తం కోసం

క్రైస్తవుల్ని చంపేవారిని నానుడి చేసారు. అదే తరువాత ఆచార హత్యలు అని 'బ్లడ్ లేబల్' అని వాడుకలో ఉన్నాయి. ఇంకొక పుకారు ఏమంటే అప్పట్లో యూదులు సంఘాలలో ఆరాధనలో ఇచ్చే అప్పాలను దొంగలించి వాటిని కత్తితో పొడిచి, క్రీస్తుని మరలా చంపారు అనే పుకారులు పుట్టించారు.

ప్లేగు అనే అంటువ్యాదివల్ల ఐరోపాలో 14వ శతాబ్దం అర్థభాగంలో 1/3 శాతం ప్రజలు చనిపోయారు. ఆ జబ్బుఎలా వచ్చిందో ఎవరికి తెలియదుగాని, యూదులో బావులలో విషం కలిపారని పుకారులు పుట్టించారు. ఇది అబద్దమైన చాలా మంది క్రైస్తవులు నమ్మారు. క్రైస్తవులు నమ్మటానికి కారణం ఏమంటే ఈ జబ్బు యూదులు కన్నా అన్యులలో ఎక్కువగా ప్రబలి చనిపోయారు. యూదులు బైబిల్ పరిశుభ్రత నియమాలను పాటించడం వలన వారికి ఏమి జరుగలేదు. దీని పరిణామం వలన యూదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్నారు.

60 యూదయ సముదాయములోని, వారికి కలిగిన దానిని పూర్తిగా చంపి కాబట్టి నేలమట్టం చేసారు. కొన్నిచోట్ల యూదులను హింసించి అగ్ని మంటలలో కాల్చివేశారు.

1478లో పోపు సిక్సటస్ 4, స్పెయిన్, పెర్టిలాండ్, ఇసాబెల్లాలో, బాప్తిస్మము పొందిన యూదులు ఇంకా యూదా మతమునకు నమ్మకంగా ఉంటూ న్యాయ విచారణ చట్టం తెచ్చారు. స్పెయిన్ ఈన్యా విచారణలో వేలమంది కాల్చబడ్డారు. 1492 పెర్టినండ్, స్పానిష్ యూదులను స్పెయిన్ నుండి తరిమి వేయాలని నిర్ణయం చేశాడు. అప్పుడు దరిదాపు 150,000 మంది యూదులు స్పెయిన్ విడిచి వెళ్ళిపోయారు.

## సంస్కరణ ఉధ్యమ ప్రభావం

సంస్కరణ ఉద్యమం కూడా క్రైస్తవుల దోరణిలో ఏమార్పు రాలేదు. రాకపోగా మార్టిన్ లూథర్ రచనల వలన వారిమీద ద్వేషము ఇంకా ఎక్కువ అయింది.

మొదట్లో యూదులు, రోమన్ కాథలిక్ అవినీతి వలన యేసుక్రీస్తు సువార్త నమ్మలేరు అని అనుకొన్నప్పుడు వారిమీద జాలిపడ్డాడు.

కాని యూదులు సువార్తను నిరంతరం నమ్మకపోవడం వలన వారి మీద ప్రతిహింసకు దిగాడు. 1543 "లూథర్ యూదులు వారి అబద్దాలు" అనే కరపత్రాన్ని వ్రాశాడు. ఆ కరపత్రము యూదా వ్యతిరేకమైన, దూషణలో కూడిన పత్రము, దానిలో యూదులను ఇలా సూచించారు.





- దుర్భరమైన మరియు శపించబడిన ప్రజలు
- తెలివితక్కువ పిచ్చివాళ్ళు
- దుర్భరమైన, గడ్డివారైన, జ్ఞానము లేనివారు
- దొంగలు మరియు దోపిడిదారులు
- మానవజాతిలో చుంచులువంటివారు
- బద్ధకమైన వంచకులు
- గ్రుడ్డివారు, విషపూరిత ప్రజలు

లూథరు వారిని మానవతా విలువలు, దోషులుగా చిత్రించటమే కాక వారితో ఎలా వ్యవహరించాలో కొన్ని ఆశ్చర్యకరమైన ప్రతిపాదనలు చేశాడు. అవి

1. వారి యొక్క సమాజ మందిరములు మరియు మందిరములు తగులబెట్టాలి.
2. వారి గృహములను నాశనము చేయాలి.
3. వారి తేల్మూడి రచనలు స్వాధీనపరచుకోవాలి.
4. వారి రబ్బీలను బోధించకుండ నిషేదించాలి.
5. వారి దగ్గనుండి ధనము స్వాధీనము చేసుకోవాలి.
6. వారిని నిర్భంద శ్రామికులుగా మార్చాలి.

నాజీలు అధికారమునకు వచ్చినప్పుడు, హోల్‌కాస్ట్ జరిగించినప్పుడు వారు ఆనందంగా లూథర్‌ను ఉదహరించారు. అడాల్ఫ్ హిట్లర్ 1925లో వ్రాసిన మీన్ కామ్ఫ్ పుస్తకములో మార్టిన్ లూథర్‌ను ఒక గొప్ప యుద్ద యోధుడుగా, నిజమైన రాజనీతజ్ఞుడుగా, గొప్ప సంస్కర్తగా సూచించాడు. హిట్లర్ ఒక ప్రసిద్ధ క్రైస్తవుడిగా గమనించాలి.

1924లో బెర్లిన్‌లో క్రైస్తవ సమావేశములో హిట్లర్ ప్రతిపాధించిన మాటకు అందరు నిలచి చప్పట్లు కొట్టి గౌరవించాడు. ఆయన మాట్లాడుతూ ఇప్పుడే సర్వశక్తుడైన దేవుడికి అనుగుణంగా చేస్తున్నానని నమ్ముచున్నాను. ఇప్పుడు క్రైస్తవులు చేయవలసిన ముఖ్య కర్తవ్యం ఏమిటంటే యూదులందరిని సమూలంగా లేకుండా చేయాలి.

లూథర్ గారి ప్రభావం హిట్లర్ మీద ఎలా ఉందో ఆయన ఇలా మాట్లాడుతూ తెలియజేశారు.

హిట్లర్ మాట్లాడుతూ "నా జీవితంకు మార్టిన్ లూథర్ గొప్ప ప్రేరణ.లూథర్ గొప్ప వ్యక్తి. ఆయన ఒక్క దెబ్బతో కొత్త ఉదయానికి, కొత్త శకానికి నాంది అయ్యాడు.

ఆయన యూదుల నాశనాన్ని ముందుగానే చూచాడు. మనం చేయవలసినదల్లా ఆయన పనిని ముందుకు తీసుకువెళ్ళడమే.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నూరమ్‌బర్గ్ ప్రభుత్వంలో, నాజీ అధికారి జూలియస్ స్టేచర్ తనను తాను కాచుకొనుటకు మార్టిన్ లూథర్ చెప్పినది తప్ప నేనేమి చెప్పలేదు అని చెప్పాడు.

క్రైస్తవులకు తెలియని, క్రైస్తవులకు నచ్చని భయంకరమైన సత్యం ఏమిటంటే ఈ హోల్‌కాస్ట్ అనేది 1900 సంవత్సరాల క్రైస్తవులకు ఉన్న తీవ్రమైన యూద వ్యతిరేక భావం వలన కలిగిన ఫలితం.

## కొత్త యూదు వ్యతిరేకతత్వం

హోల్‌కాస్ట్ దారుణం తర్వాత చాలా వరకు క్రైస్తవ నాయకులు యూదుల వ్యతిరేక తత్వంకొంచెం చల్లబడింది. కాని ఇప్పటికి యూదు వ్యతిరేకతత్వం అధునాతన రూపం దాల్చింది అదే యూదుల ఉద్యమం (జియోనిజం).

అనోది ఆంటి–సెమిటిజము అనేది యూదులను వాళ్ళ ఉన్న ప్రాంతమునుండి తరిమివేయడం, జియోనిజం అనేది. యూదులను వారి స్వస్థలం నుంచి తరిమి వేయడం.

యూదా వ్యతిక సిద్ధాంతం (ఆంటి–సెమిటిజమ్)మునకు ఒక మంచి ఉదాహరణ డా॥ జేమ్స్ కెనడి నాక్స దియోలాజికల్ సెమినరి వారి విడుదల చేసిన పత్రంను బట్టి అర్థం అవుతుంది. ఇది సౌవార్తిక సంఘాల వారికి ఇశ్రాయేలు యొక్క ప్రాంతం గూర్చి వ్రాసిన ఉత్తరము వంటిది. ఈ పత్రాన్ని చాలా మంది వేదాంతులు, సేవకులు, మరియు నిష్ణాతులైన ఆర్.సి. స్ప్రౌల్ వంటి వారు కూడా ఆమోదించారు.

ఈ పత్రము ముఖ్యంగా ఇశ్రాయేలు దేశముగూర్చిన బైబిల్ ప్రవచనాలు ఈ రోజు నెరవేరుచున్నాయి. మరియు దేశాన్ని (ఇశ్రాయేలు), ఈ పవిత్ర భూమి, ఈ ప్రత్యేక ప్రదేశం, దేవుడు ఒక ప్రత్యేక జాతికొరకు కోసం మాత్రమే ఉంచబడింది అని బోధించేవారిని నిందించటముతో ప్రారంభమవుతుంది. అబ్రాహాముకు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు ఒక ప్రత్యేక జాతికి మాత్రం కాదుగాని అవి యేసుక్రీస్తు యొక్క సంఘానికే (నిజ ఇశ్రాయేలు)కి మాత్రమే చెందుతాయి.

ఈ పత్రం యూదులు కోరుకుంటున్న మధ్య పాచ్య ప్రాంతాన్ని వ్యతిరేకిస్తుంది. మరియు ఈ మధ్య ప్రాంతంలోని ప్రాంతం లేక పవిత్ర భూమి ఒక ప్రత్యేక జాతికి





మాత్రమే అనేది లేఖనాల ప్రకారం సరియైనది కాదు అని తెలియజేస్తుంది. ఇంకా పాతనిబంధనలో చెప్పబడిన వాగ్దాన ప్రాంతం యెహోషువా కాలంలోనే వారికి నెరవేరింది అని నొక్కి ఈ పత్రం నొక్కి చెప్పుచుంది.

దెబ్బకు కారం పెట్టినట్లు? ఆ పత్రం ఇలా ముగుస్తుంది.

“ఇప్పటి రాజ్యమైన ఇశ్రాయేలు, యేసుక్రీస్తు రాజ్యం యొక్క ప్రవచన దేశం కాదు. మరియు యూదుల లక్షణాలతో ఒక ప్రత్యేక స్థలంబట్టి, ప్రాంతమునుబట్టి మరియు ఆచార వ్యవహారాలను బట్టి క్రీస్తు రాజ్యంను ఆశించుట వ్యర్థము.

కావున, బాధకరమైన అనైతిక సంబంధమైన, యూదుల వ్యతిరేక సిద్ధాంతం, భర్తీ వేదాంతంను గమనించాము. మరియు అది ఇప్పుడు కూడా ఆంటి–జియోనిజమ్ లాగా కొనసాగుతూ ఉంది.

## యూదుల పద్ధతి

ఇప్పటివరకు తెలుసుకున్న విషయాలనుబట్టి, యూదులకు సువార్త ప్రకటించడం ఎందుకు కష్టమో మీకు అర్థమై ఉంటుంది. చరిత్రలో యేసుక్రీస్తు నామమునుబట్టి యూదుల హింసించబడ్డారు, మరియు చంపబడ్డారు. అందుకే యూదులకు క్రైస్తవులు నిరంతర శత్రువులుగా మారిపోయారు.

యూదుల దృష్టిలో క్రైస్తవునిగా మారినవాడు ద్రోహి అని, మరియు శత్రువుతో కలిసిపోయిన వాడుగా భావిస్తారు. అందుకే క్రైస్తవులుగా మారిన వాడి యెడల సాంప్రదాయక యూదులు కఠినంగా ఉంటారు, కొన్నిసార్లు అలా మారినవాడు చనిపోయిన వాడుగా భావిస్తారు మరియు కర్మకాండలు కూడా జరిగిస్తారు.

ఈ కారణము వలనే మెస్సానిక్ యూదా ఉద్యమం అనేది ఈనాడు అద్భుతంగా ఎదుగుతుంది. 1971 ప్రారంభింపబడిన ఈ ఉద్యమయం ప్రపంచంలోని లక్షల మంది యూదులకు సువార్త ప్రకటించుటయే కాక, ప్రపంచంలో 800 సంఘాల ఏర్పడ్డాయి.

## లేఖనముల యొక్క స్పందన

పై విషయాలన్నిటి గూర్చి దేవుని వాక్యం ఏమి చెబుతుంది. ఆంటి–సెమిటిజమ్ (యూదా వ్యతిరేఖత) ను గూర్చి మనం ప్రారంభిస్తే, కీర్తనలు 129:5–8లో ‘సీయోను’ను పగబట్టిన వారందరు సిగ్గుపడెదరు, మరియు ఏ విశ్వాసి వారిని ఆశీర్వాదించదు.

యూదులు క్రీస్తు హంతకులు అనే వాదననుబట్టి దేవునివాక్యం ఎవరు యేసును చంపారో, విశిష్టంగా వారు యూదులు మాత్రమే కాదని తెలియజేస్తుంది. అపొస్తలులకార్యాలు 4:27లో యేసునకు విరోధముగా హేరోదును, పొంతి, పిలాతును, అన్యజనులతోను, ఇశ్రాయేలు ప్రజలతోను ఈ పట్టణమందునిజముగా కూడుకొనిరి. మరియు నిజముగా మనము అందరము పాపము చేసాము యేసుక్రీస్తు రక్తము మనచేతులకు అంటుకుంటుంది మరియు 1కొరింథీ 15:3లో యేసుక్రీస్తు మన పాపముల నిమిత్తం మృతిపొందెను.

యెహోషువా కాలములోనే వాగ్దాన భూమియొక్క ప్రవచనం నెరవేరింది అనే వాదనకు, యెహోషువా తరువాత చాలా కాలం తర్వాత, చాలా ఆశ్చర్యంగా దావీదు కీర్తన వ్రాస్తూ (కీర్తనలు 105:8-11) వాగ్దాన దేశము నిత్య స్వాస్థ్యముగా వారికి ఇవ్వబడింది ఈ ప్రవచనం ఇంకా నెరవేరలేదు. ఇంకొక వాస్తవ విషయమేమిటంటే ఆది.కా. 15:18-21లో చెప్పబడినట్లు యూదులు అబ్రాహాము వాగ్దాన దేశాలను అన్నిటిని స్వాధీనపరుచుకొనలేదు.

దేవుడు యూదులను నిరాకరించాడు అనే వాదనకు, కొన్ని బైబిల్ ప్రాథమిక సూత్రాలను మనము మనసులో ఉంచుకోవాలి. మొదటిదిగా యెషయా 43:10-12లో యూదులు దేవుని చేత ఎన్నుకొనబడిన ప్రజలు దేవుడుతో సంబంధానికి సాక్షిగా పిలువబడిన వారు మరియు బైబిల్ పిలుపు త్రిప్పివేయలేనది తెలియజేస్తుంది (రోమా 11:29).

రెండవదిగా భర్తీ తత్వ సిద్ధాంత వాదనకు, బైబిల్ బోధనలో ఎక్కడ వారి అవిశ్వాసాన్నీబట్టి ఎప్పుడు దేవుడు యూదులను నిరాకరించలేదు. మరియు రోమా 3వ అధ్యాయములో పౌలు నొక్కి చెప్పుచూ యేసుక్రీస్తును నిరాకరించటం వలన దేవుడు తనను చేసిన వాగ్దానాలను రద్దు చేసుకొనలేదు (రోమా 3:1-4). అదే విషయాన్ని రోమా 11:1లో అలాగైన యెడల నేనడుగుదును ఏమనగా, దేవుడు తన ప్రజలను విసర్జించెనా? ఆయన ప్రశ్నకి ఆయనే నొక్కి చెప్పి జవాబు చెప్పాడు. (రోమా 11:2)లో తాను ముందెరిగిన తన ప్రజలను దేవుడు విసర్జించలేదు.

యూదా ప్రజలు దేవుని దిద్దుబాటులో ఉన్నారన్నది నిజమే. హెబ్రీ గ్రంథాలనుబట్టి, వారి ప్రవక్తలనుబట్టి యూదులు అవిదేయతను బట్టి వారు దిద్దుబాటుకు గురి అవుతారు. కాని ఎప్పుడు సురక్షింపబడతారు. ఈ ప్రవచన వాక్యమే మనకు యిర్మీయా30:11లో కనిపిస్తుంది.





యెహోవా వాక్కు ఇదే నిన్ను రక్షించుటకునేను నీకు తోడైయున్నాను, నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని నేను సమూల నాశనము చేసెదను గాని, నిన్ను సమూల నాశనము చేయను, అయితే ఏ మాత్రమును నిర్దోషిగా ఎంచకుండానే నిన్ను మితముగా శిక్షించుదును.

దేవుడు యూదులను ప్రేమించెనుగనుక వారిని సంరక్షించెను. జెకర్యా 2:8లో దేవుడు, యూదులను ముట్టినవాడు దేవుని కనుగుడ్డు ముట్టినవాడని అందరికి దేవుడు హెచ్చరిక ప్రకటించాడు.

దేవుడు ఇశ్రాయేలు జనాంగం రక్షించటానికి గల మరియొక కారణం, దేవుడు శేషించిన యూదులకు రక్షణ అనుగ్రహించాలని కోరుకున్నాడు (యెషయా 10:20-22). ఈ వాగ్దానం పాత నిబంధనలో అన్నింటిలో మరల మరల తెలుపబడి, పౌలుద్వారా కొత్త నిబంధనలో నిర్ధారించబడింది (రోమా 9-11). జెకర్యా 12:10లో శేషించిన వారి రక్షణ గూర్చివ్రాయబడింది. జెకర్యా 12:10లో శ్రమల కాలం చివరిలో శేషించి యూదులు పశ్చాత్తాపపడి వారి హృదయాలకు మార్చుకొని, యేసును వారి మెస్సయ్యగా అంగీకరిస్తారు.

శేషించిన మరియు విశ్వసించిన యూదులు వెయ్యేండ్ల పాలనలోకి వస్తారు. యూదులు ఆ దేవుడు చేసిన వాగ్దానాలన్ని ఇశ్రాయేలు విషయంలో నెరవేరుతాయి (యెషయా 60:62). వెయ్యేండ్ల కాలంలో ఇశ్రాయేలు దేశము ప్రధాన దేశంగా ఉండి దీని ద్వారానే అన్ని దేశాలు ఆశీర్వదింపబడతాయి (జెకర్యా 8:22-23).

# కీలకమైన ప్రశ్నలు

అంత్యకాలంలో వాక్యాన్నిబట్టి ఇశ్రాయేలును గూర్చి అందరు అడిగే ప్రశ్న ఏమిటంటే, ఎందుకు తిరుగుబాటుదారులు, మూర్ఖులైన యూదులను దేవుడు ఇంకా కొనసాగిస్తున్నాడు.

వారు దేవునికి సాక్షులు అనేది సమాధానం. వారి ద్వారానే దేవుడు వెలలేని కృపను చూపించాడు. దేవుని కృప వారితోనే ఉందా! కాదు నీతో, నాతో మనందరి యెడల దేవుడు కృప చూపాడు. ఒక వేళ యూదులు యెడల దేవుడు ఒక విషయం జరిగించక పోతే, మనందరి యెడల కూడ జరిగించడు.

మనం పాపములలో ఉన్నా, ఎంత గర్వాందులుగా ఉన్నా దేవుడు మనల్ని సంరక్షిస్తున్నాడు. ఆయన మనలను ఎప్పుడు విడిచిపెట్టడు. ఈ పరిస్థితి ఇంకా

రెండు ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఒకటి అంత్యదినాలలో యూదుల పట్ల దేవుడి ప్రణాళిక ఏమిటి? శేషించిన జనాంగానికి రక్షణెలా కలుగజేస్తాడా? ఈ ప్రశ్నలకు 3వ అధ్యాయంలో సమాధానం ఇవ్వబడ్డాయి.

## ఆంటి-సెమిటిజమ్

## (యూదా మత వ్యతిరేకతపై) పట్టుతత్వం

క్రైస్తవ వక్రతనమే పాశ్చాత్యదేశాలలో యూదా మత వ్యతిరేకతకు ముఖ్య ఆధారం. కాని ఉత్తర అమెరికా, మధ్య ప్రాశ్చ ప్రాంతం, ఆసియాలో యూదా మత వ్యతిరేకతను ఇస్లాం ప్రభోధించింది. ఖురాన్ ప్రకారం యూదులు "కోతి మరియు పంది పిల్లలు". యూదులను ఒక్కసారి కూడా కలవని వాళ్ళు క్రైస్తవులు లేక ముస్లింలు కాని వాళ్ళు కూడా యూదా మతం వ్యతిరేఖత కలిగిన వారు ఉన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం జపాన్‌లో అత్యధికంగా అమ్ముడు పోయే పుస్తకాలలో పదికి అయిదు యూదామతంకు వ్యతిరేఖవ్రాసిన పుస్తకాలే. వారి వ్రాతలలో జపాను పరిస్థితులకు కారణం, "ప్రపంచ యూదుల కుట్రయే" అని వారి ఉద్దేశ్యం.

యూదా మతం ఇంత క్రూరమైన, హేతుబద్ధతలేని, నిరంతర వ్యతిరేకతకు కారణం. ఈ విషయం దేవుని అతంద్రేయ సంఘటనల సమాహారం.

సాతాను ఆవేశంలో యూదులను ద్వేషిస్తున్నారు. యూదులలోనుంచే దేవుడు బైబిల్‌ను, మెస్సయ్యను అందించటం వలన సాతాను వారిని ద్వేషిస్తున్నాడు. యూదులకుదేవుడు తాను ఏర్పరచుకున్న ప్రజలని, యూదులను సాతాను ద్వేషిస్తున్నాడు. యూదులలో జనాంగాన్ని దేవుడు రక్షిస్తానన్నాడని సాతాను ద్వేషిస్తున్నాడు. దేవుడుయూదులను ప్రేమిస్తున్నాడు గనుక, సాతాను వారిని ద్వేషిస్తున్నాడు. సాతాను నిరంతరం యూదులు గూర్చి ద్వేషాన్ని ప్రజలలో ఎప్పుడూ విషభీజాలు ప్రజలలో విత్తుచున్నాడు. సాతానుఈ లోకంలోని యూదులను అందరిని అంతము చేయాలని, దాని ద్వారా శేష జనాంగాన్ని దేవుడి రక్షించకుండా చేయాలని సాతాను కుతంత్రము. హోల్‌కాస్ట్ ద్వారా అందరిని హతము చేయాలని సాతాను చూచాడు. వాడు విఫలమైనాడు, శ్రమల కాలం అర్థకాల భాగములో మరల యూదులను అంతం చేయాలని చేస్తున్నాడు. దానిలో కూడా సాతాను అపజయం పాలవుతాడు.





## ముగింపు

దేవుడు నియంత్రణలో ఉంటాడు, సాతాను ఉండలేదు. దేవుడు తన అనంత జ్ఞానాన్నిబట్టి సాతానుపై ప్రజలను విజేతలను చేయగలడు.

యూదులు సంరక్షింపబడుతారు. మిగిలిన గొప్ప శేష జనం రక్షింపబడతారు. యూదుల యెడల ప్రవచనాలన్నీ నెరవేరబడతాయి. యూదులు బబులోను చెరలో ఉన్నప్పుడు యిర్మీయా యూదులకు రాసిన లేఖలో దేవుని వాగ్దానాలు వ్రాయబడి ఉన్నాయి. యిర్మీయా 29:11-13.

యిర్మీయా 29:11

నేను మిమ్మును గూర్చిన ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా, అవి సమాధానకమైన ఉద్ధేశ్యములే గాని హానికరమైనవి కావు. ఇదియే యెహోవా వాక్కు.

యిర్మీయా 29:13

మీరు నాకు మొఱ్ఱపెట్టుదురని మీరు నాకు ప్రార్థన చేయుచు వత్తురని, నేను మీ మనవి ఆలకింతును.

యిర్మీయా 29:13

మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేసిన యెడల మీరు నన్ను కనుగొందురు.

ఇదంతా ఎప్పుడు సంభవిస్తుంది. యిర్మీయా ఈ అద్భుత వాగ్దానాన్ని గూర్చి వ్రాస్తూ ఏ జనములలోనుండి, ఏ స్థలములలోనుంచి మిమ్మును తోలివేసితినో, అన్నింటిలోని మిమ్మును సమకూర్చిన తరువాత సంభవిస్తుందని యిర్మీయా (యిర్మీయా 29:14)లో తెలియజేసాడు.

5వ అధ్యాయంలో నాలుగు మూలల నుండి, యూదులను చేర్చబడుట వాగ్దానాల నెరవేర్పు గూర్చి తెలుపబడింది.

20వ శతాబ్దంలో ప్రారంభములో దేవుడు సంపూర్తిచేసిన 4వ ప్రవచన వాగ్దానాన్ని గూర్చి ముందు, మొదటిగా తెలుసుకుందాం.

# అధ్యాయం - 3
# అద్భుతమైన యూదుల సంరక్షణ

**నే**ను 20 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు నా ఆధ్యాత్మిక గురువు గారైన కార్ల్ కెచర్సైడ్ (1908-1989)తో, ఒక ప్రశ్నోత్తరాల సమావేశములో ఆయనను ఒకరు బైబిల్ దేవుడి దగ్గర నుంచి వచ్చినది ఒక గొప్ప ఆధారం ఏమిటి? అని అడిగారు.

ఆయన సమాధానముగా, మీ ఫోన్ బుక్లోని ఎల్లోపేజెస్ అని చెప్పాడు. దానికి మేమందరము ఆశ్చర్యపోయాము.

అయితే ఆ ప్రశ్నించిన వ్యక్తి ప్రశ్నను కొనసాగిస్తూ దాని అర్థం అడుగగా, కార్ల్ బ్యాంకుల పేర్లు చూడండి, డిపార్ట్మెంటల్ షాపుల పేర్లను చూడండి. లాయర్లు, వైద్యులు మరియు అకౌంట్ల పేర్లు చూడండి. మీరు వరుసగా యూదుల పేర్లు చూస్తారు. దేవుడు యూదులను సంరక్షిస్తానని చెప్పాడు అలానే చేశాడు.

అదే విధంగా 300 సంవత్సరాల క్రితం లూయిస్ రాజు 14 అయిన ఫ్రాన్స్ రాజు (1638-1715), బ్లెయిజ్ పాస్కల్ (1623-1662), గొప్ప క్రైస్తవ తత్వవేత్తను, దేవుడు ఉన్నాడని ఒక ఋజువు తెలుపమని అడిగాడు. మహారాజు, యూదులే ఎందుకు? అనగా కార్ల్ కిచ్చర్సైడ్ మరియు పాస్కల్ ఇద్దరు కూడా, యూదుల యెడల సంపూర్తి అయిన బైబిల్ ప్రవచనాలను గూర్చి తెలియజేస్తున్నారు. దీనిలో ప్రాముఖ్యమైనది యూదులు ప్రపంచమంతా చెదరిపోయిన, భయంకరమైన హింసనొందినా వారి గుర్తింపును నిలబెట్టుకొని, వారు ఒక దేశ ప్రజలుగా సంరక్షించబడ్డారు.

# గొప్ప అద్భుతం

యూదులు సంరక్షించబడుట అనేది ఈ చరిత్రలోనే గొప్ప అద్భుతం. ఇది చారిత్రాత్మక ఒకగొప్ప ఆశ్చర్యమును సంఘటన, దీని యొక్క ప్రత్యేకతను గమనించిన చాలా మంది వారి అభిప్రాయములు తెలియజేశాడు.

అర్నాల్డ్ టోన్‌బే (1889-1975) అనే శాస్త్రవేత్త యూదుల అసాధారణ స్వభావాన్ని గుర్తించాడు. ఏ స్టడీ ఆఫ్ హిస్టరీ (1934-1961) అనే తన 12 సంపుటాలు గల పుస్తకంలో అతడు 19 నాగరికతలు మరియు వాటి ఆరంభం, ఎదుగుదల నాశనము గూర్చి వ్రాశాడు దానిలో యూదుల నాగరికతకు ఏదీ సరిపోదు.

టోన్‌బే చివరిగా యూదులను చరిత్ర శిలాజాలుగా వర్ణించాడు, యూదుల చరిత్రలో అలా మిగిలిపోయారు గాని, మానవత్వంలో కలగలుపు అయిపోలేదు.

తామస్ న్యూటన్ (1704-1782), గొప్ప బ్రిటిషు మతబోధకుడు బైబిల్ పరిశోధకుడు మరియు బ్రిస్టల్‌కు పీఠాధిపతిగ చేసిన ఆయన, తన ప్రసంగాలలో ఇలా ప్రకటించాడు.

దేవుని విది లేక ముందు ఆలోచనకు మంచి ఉదాహరణ యూదులను సంరక్షంచుట, ఏ దేశం కూడా రక్షింపబడని విధంగా అతీంద్రియ శక్తి ద్వారా యూదులు సంరక్షింపబడ్డారు.

యూదులను రక్షించటమే కాదు వారి శత్రువులను నాశనం చేయుటలోను తక్కువైన దేవుడు కాడు. మనము గమనించినట్లయితే, ఏ రాజ్యాలైతే యూదులను, బానిసలుగా చేసుకొన్నాయో, వారిని వేదించినయో ఆ రాజ్యాలు అన్నియు నాశనము అయిపోయినాయి. ఎవరైతే యూదుల శత్రువులు వారిని భాదించారో వారికి భయంకర ముగింపు వచ్చింది, ఇది అందరికి హెచ్చరిక అనగా, ఎలాంటి కాలంలోనైనా, ఎలాంటి పరిస్థితులలోనై యూదులను నిరసించెనా, బాధించిన వారందరికి ఇదే గతి పడుతుంది.

లియో టాల్‌స్టాయ్ (1828-1910), గొప్ప రష్యన్ కవి, ఆశ్చర్యంలో యూదులు రక్షింపబడుట గూర్చిఈ విధంగా ఆయన మాటలలో తెలిపాడు.

యూదులు అంటే ఏమిటి? వీరు ఎంత విచిత్రమైన జీవులు, వీరిని, అందరు రాజులు అవమానించారు, నలుగగొట్టారు, తరిమికొట్టారు, హింసించారు, కాల్చివేశారు, ముంచి వేశారు. మరియు వారిమీద కోపము, ఉగ్రత ఉన్నా అంతకంతకి





యూదులు బ్రతకటమే గాక అభివృద్ధి పొందారు. నిత్యత్వానికి యూదులు ఒక చిహ్నం లాంటివారు. మానవ దృష్ట్యా యూదులు సంరక్షణ ఎంత విపరీతంగా జరిగిందో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ రబ్బి దోవ్ గ్రేన్ బర్గ్ (యూదుల హిస్టిక్ మూమెంట్) గారి మాటలలో..

మనం ఫరో కాలంలో ఉన్నట్లు (మోషే కాలంలో) భావించినట్లయితేఅప్పుడు ఒక మంచి వార్త మరియు మరియొక చెడ్డ వార్త ఉన్నాయి. మంచివార్త ఏంటంటే "ఇప్పుడు దేశ ప్రజలు రక్షింపబడతారు. అది ప్రపంచమునకునీతికిఆధారముగా ఉంటుంది. చెడ్డ వార్త ఏమంటే అదే ఐగుప్తు ప్రజలు కాదు. వారు ఆసరా లేని, బానిసలుగా ఉండి ఐగుప్తులో గొప్ప దేవాలయాలు కడుచున్న ఇశ్రాయేలు ప్రజలు.

ఇది పచ్చి నిజంలాంటిది. ఐగుప్తు ఫరో కాలంలో పురాతన కాలంలో చాలా గొప్ప రాజ్యము. ఇది కళలలో, విజ్ఞానశాస్త్రములో, యుద్ధ నైపుణ్యాలలో గొప్పది. కాని ఇశ్రాయేలు ప్రజలను చూస్తే వారు ఆసరా లేనివారు, బలములేనివారు, అప్పుడు రాజు పురాతన వస్తువులాగా యూదులు అంతరించుటకు చివరి దశలో ఉన్నారని భావించారు.

మార్క్ ట్వైన్ (1835-1910). ఈయన సంశయవాది, మరియు దేవుడు లేడు అనే నమ్మేవారిలో ఒకడు. ఈయన 1899లో హార్పర్ పత్రికలో వ్రాసిన వ్యాసంలో ఇలా ఉంది. ఈయనే యూదుల నిత్యత్వం గూర్చి వివరించి రాశారు. గణాంకాలు నిజం అయితే యూదులు మానవ జాతిలో ఒక శాతంలో పావు శాతం ఉంటారు. వారు పాలపుంతలోని నక్షత్ర దుమ్ములాంటివారు.

నిజంగా చెప్పాలంటే యూదులు గూర్చి వినాల్సిన గొప్ప వారేమి కాదు. కాని వారి గూర్చి విన్నాము, వారిగూర్చి ఎల్లప్పుడూ విన్నాం. అందరిలాగా ఈ ప్రపంచములో ఉన్నతమైన వారుగా ఉన్నారు. కొద్దివారైనా పెద్దవాళ్ళలో గొప్ప వారిగా ఉన్నారు.

వారికి యొక్క ప్రభావం, ప్రపంచ సాహిత్యం మీద, విజ్ఞానం, కళలు, సంగీతం, ఆర్థికం, వైద్యం, నైరూప్య అభ్యాసం మీద చాలా ఎక్కువగా ఉంది. ఈ లోకంలో అన్ని కాలంలో వారు అన్ని పరిస్థితుల మీద యుద్ధం చేశారు. అతను బంధకాలలో ఉన్నా, బాధించబడ్డాడు క్షమించబడ్డాడు.

ఐగుప్తు వారు బబులోను వారు మరియు పర్షియన్లు ఈలోకంలో ప్రకాశమానంగా వెలిగారు. కాలక్రమేణా వారు కలగా మిగిలారు. అంతం

అయిపోయారు. అలాగే గ్రీకులు, రోమలన్లకు కూడా జరిగింది. వారు వెలిగించారు, కాలిపోయారు. వారు చీకటిలో చేరారు, మాయమైపోయారు.

యూదులు వారందరిని చూశారు. వారి నుండి కాపాడుకున్నారు. వారిలో ఎప్పుటడు క్షీణత లేదు, వారిలో బలహీనత లేదు, వారు దుర్భలులుగా లేరు, వారు బలం లేనివారుగా లేదు, వారి మనస్థత్వంలో దూకుడు తగ్గలేదు. అన్ని మర్త్యమైనవి కాని యూదులు కాదు, అన్ని శక్తులు పోయినాయి కాని వారు నిలిచియున్నారు? వారి అమరత్వానికి కారణం ఏమిటి?

ట్వైన్ ప్రశ్నిస్తున్నాడు "వారి అమరత్వానికి కారణం ఏమిటి? దీనికి ఇశ్రాయేలు మొదటి ప్రధానియైన డేవిడ్ బెన్-గురియన్ (1886-1973) ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. ఇశ్రాయేలులో నీవు యధార్థవాదిగా ఉండాంటే నీవు అద్భుతాలన నమ్మాలి.

## అద్భుతముల తీవ్రత

2700 సంవత్సరాలు చెదరిపోయిన యూదులను సంరక్షించడం అద్భుతంగా ఉంది. వారు 130 దేశాలలో చెదరిపోయారు, వారు వెళ్ళిన ప్రతిదేశంలో వారు హింసించబడ్డారు. మాస్టర్స్ కాలేజ్ ప్రొఫెసర్ గారు ఈ విధంగా యూదుల గూర్చి వివరించారు. "వారి దేశాన్ని, ప్రాంతాన్ని, భాషను విడిచి పారిపోయి, మరల తిరిగి వారి పురాతన మాతృభాషతో, వారి స్వస్థలానికి వచ్చిన, చరిత్రలో ఒకే ఒక దేశం ఇశ్రాయేలు.

ఇశ్రాయేలుపై జరిగిన హింస వారు దేశం ఏర్పాటు అయిన సమయం నుంచి ప్రారంభం అయింది. ఐగుప్తు ఫరో యూదుల మగ పిల్లల్ని అందరిని చంపించేశాడు (ఆది.కా. 1:15-16). హమామ్ అనే అధికారి, రాజ్య అధికారం ద్వారా మారణహోమం చేసి పర్షియాలో ఉన్నా యూదులను చంపాలని ప్రయత్నించాడు (ఎస్తేరు 3:8-10).

అష్షురు సామ్రాజ్యం యూదుల 10 తెగలను ఓడించి వారిని ఆసియా మొత్తం ప్రాంతానికి చెదరి పోయే విధంగా చేశారు. రోమా ఆ జరిగిన యుద్ధాల వలన (క్రీ.శ. 70,135) మిగిలిన రెండు యూదా తెగులు బబులోనుకి చెదరిపోయారు.

మధ్యరాజ్య కాలంలో, యూదులు మురికి వాసాలలో తరిమివేయబడ్డారు. ఒక చిహ్నములు ధరించి బ్రతికారు. వారు హింసకు గురిచేయబడ్డారు. వారు





మంత్రకార్యములకు గురిచేయబడ్డారు. రక్తాపరాధన వలన ఆక్షేపించబడ్డారు. ఇంకా సమాజంలో జరిగే ప్రతి అశుభానికి నిందించబడ్డారు. ప్లేగు వ్యాధికి కూడా వీరే కారణమని నిందించబడ్డారు.

పవిత్ర యుద్ధాలలో చంపబడ్డారు. మతాధికారుల చేత శిక్షించబడ్డారు. నాజీల కాలంలో హోల్‌కాస్ట్ ద్వారా తుడిచి వేయబడటానికి ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ యూదులు రక్షింపబడ్డారు, వారి హింసలన్ని చరిత్రలో కలిసిపోయినవి.

ఇది ఎలా సంభవించిది? అనుకోకుండా జరిగిందా? యాదృచ్ఛికంగా జరిగిందా? మంచికి జరిగిందా? డ్రెస్ వదిలినట్లు జరిగిందా? దీని మీద చాలా సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి.

## లౌకిక సిద్ధాంతాలు

లౌకిక యూదుల సాధారణ సిద్ధాంతము ఏదనగా యూదుల మీద జరిగిన హింస వారిని బలవంతులుగా మార్చింది. వారు సంరక్షించబడటానికి అన్ని రకాల విధానాలను తెలుసుకున్నారు మరియు ఉపయోగించారు. కాని అంత శ్రమలలో హింసలలో నిలిచి సంరక్షించబడటం అంత సామాన్యమైన విషయమేమి కాదు.

మరికొన్ని లౌకిక వాదనలు బట్టి మధ్య రాజ్య కాలంలో యూదులు విద్యా అక్షరాస్యత ఎక్కువగా ఉండుట వలన, వారు వారి సంస్కృతిని నిలబెట్టుకోగలిగారు. మరియు సమాజానికి ఉపయోగపడే వారిగా ఉన్నారు. వారు బిచ్చగాళ్ళుగా కాక, లాయర్స్‌గా, వైద్యులుగా, కోశిదారుడుగా, న్యాయాధికారులుగా ఉన్నారు.

వారి విద్యా వారు ఎక్కువ దేశాలు వెళ్ళటానికి, ఒక ప్రాంతం నుంచి ఒక ప్రాంతానికి సులువుగా వెళ్ళటానికి ఉపయోగపడింది. వారి ఆర్థిక వనరులనుబట్టి వారు అన్యులులాగా ఇబ్బంది పడలేదు.

## ఆధ్యాత్మిక సిద్ధాంతాలు

ఇప్పటి వరకూ చూసిన విషయాలనే ప్రాముఖ్యమైనవి గానే, భక్తిపరులైన యూదులు, యూదుల సంరక్షణ గురించి, మంచిగా వివరించారు. ఒక రబ్బీ చెబుతూ "యూదుల సంరక్షణలో అతీంద్రియ కారణాలు ఉన్నాయి". మరొక రబ్బీ చెబుతూ "యూదుల యొక్క ప్రత్యేకమైన శక్తిని తెలుసుకోవాలనుకొన్నప్పుడు, మనము కనుగొనేదేమనగా, వారిశక్తి శారీరక శక్తికాదు, మానసిక స్వభావాలు కాదు, వారి

మాటలు కాదు, వారి నడవడి కాదుమరియు వారి యొక్క సాంప్రదాయాలు కాదు. కానీ, చెదరిపోయిన యూదా ప్రజలందరినీ కలపటానికి, కాలంతో పనిలేకుండా అయిన విషయము "తోరా" మరియు "మిజువోట్".

"తోరా" మరియు "మిజువోట్" అనేవి యూదుల ప్రజలను సంరక్షించటానికి ఉపయోగపడిన రెండు కారణాలు. "తోరా" అనగా మోషే చేత వ్రాయబడిన హీబ్రూ లేఖన మొదటి అయిదు పుస్తకాలు. దీనినే "పెంటాటాచ్" అని కూడా పిలుస్తారు. "మిజువాట్" అనగా తోరాలోని ఆజ్ఞల సమాహారము.

ఒక రబ్బీ ప్రకారం "తోరా"లో 613 "మిజువోట్"లు ఉన్నవి. వాటిలో 248 ఆజ్ఞలు అనుకూలమైన ఆజ్ఞలు. మిగిలిన 365 ఆజ్ఞలు ప్రతికూలమైన ఆజ్ఞలు (లేవి.కా. 20:26) ప్రకారం పరిశుద్ధుడైన దేవుని వలె ప్రతి మనిషి మారాలంటే, ఈ ఆజ్ఞలన్నియు ప్రాముఖ్యమైనవి.

అయితే ఈ "మిజువాట్" అంతాకూడా ప్రతిదిన జీవితంలో పాటించవలసినవి. దీనిమీద అనేక సానుకూల వ్యతిరేక భావనలున్నవి. ఉదాహరణకి (నిర్గమ.కా. 35:3) ప్రకారం "విశ్రాంతి దినమున మీరు మీ యిండ్లలో ఎక్కడను, అగ్ని రాజ బెట్టకూడదు". ఈ ఆజ్ఞ మనకు స్పష్టంగా తెలుస్తున్న "లైట్ స్విచ్ చేయుట, ఎలివేటర్‌ను వెలిగించుట" అనునవి కూడా అగ్ని రాజబెట్టటం లాంటివేనా?

## "హలాచ"

ఎన్నో సంవత్సరాలనుండి యూదు పండితులు వారి దైనందిన జీవితానికి కావలసిన "తోరా"లోని "మిజువాట్"లో నుండి కొన్ని మౌఖిక స్మృతులు తయారు కూడా అంటారు. అయితే దీనిని ఒక రకంగా చెప్పాలంటే "ప్రవర్తించే పద్ధతి" లేదా "నడువవలసిన మార్గం".

క్రీ.శ. 70లో మందిరం కూల్చబడినప్పుడు మరియు 2000 సంవత్సరాలు వారు వలన ప్రయాణాలలోనున్నప్పుడు, ప్రపంచంలోని అన్నీ కట్టుబాట్లుతో వేరు కలిసిపోయినప్పుడు ఈ "హలాచ" అనేది ఉపయోగపడింది. వారు ఈ "హలాచ"ని అనుదినము పాటించుటవలన వారు దేవునిచే ఏర్పరచబడిన వారిగా, మరియు దేవునికి ఈ ప్రపంచంలో సాక్షులుగా ఉండే విధంగా ఉపయోపడింది (ద్వితీయో 7:6-8).

"హలాచ" గురించి ఒక రబ్బీ వివరిస్తూ... "హలాచ అనేది యూదులయొక్క ఆధ్యాత్మిక వారసత్వంని అంటిపెట్టుకొనుటయే" మరియు ఇలా వివరిస్తూ"





యూదులమైన మేము మరియు మా యొక్క చెరగని, విశ్వాసం ప్రపంచ చరిత్రలో గొప్ప రాజ్యాలకంటే బలమైన విశ్వాసం.

రెండవ శతాబ్దపు యూదా పండితుడు రబ్బీ. అఖీవ (క్రీ.శ. 50-137) యూదులను గూర్చి మంచి ఉదాహరణనిచ్చాడు.

ఒక నక్క నది ఒడ్డున నడుచుకుంటూ వెళ్తూ, ఒక చేప ఒకచోట నుండి మరొక చోటునకు దూకుట చూచింది. మరియు, ఎవరినుండి నీవు పారిపోతున్నావు? అని ప్రశ్నించింది. దానికి చేప "చేపలు పట్టే జాలరి వలనుండి తప్పించుకొనుటకు" అని చెప్పింది. అందుకు నక్క "అయితే ఈ పొడినేల మీదకి వస్తే, ఇద్దరం కలిసి జీవిద్దాం"అనింది. అయితే చేప "అందరూ నిన్ను తెలివైన జంతువు అంటారు. కానీ నీవు తెలివిలేని నక్కవి. మేము జీవించే నీళ్ళలోనే మాకు ప్రమాదం వస్తే నేల మీద ఎలా బ్రతుకగలము".

ఈ ఉదాహరణ బట్టి ఆ చేపకి నీళ్ళు ఎటువంటివో యూదులకు "తోరా" అంటువంటివి. ఎప్పుడైతే తోరాను ప్రక్కనబెడతారో, యూదులు ప్రమాదంలో పడటమేకాక, గుర్తింపును కోల్పోయి వ్యర్థమైనచావు, చావవలసి వస్తుంది.

## "జ్ఞాపకశక్తి యొక్క బలము"

యూదులు వారి గుర్తింపును నిలబెట్టుకొనుటకు, మరొక ప్రముఖ కారణం వారి రబ్బీలచే రాయబడిన, "యూదుల జ్ఞాపక రచనలు" యూదుల పండుగ దినాలు, వారికి యూదుల చరిత్రలోని గొప్ప సంఘటనలను గుర్తుచేస్తాయి. మరియు ఇప్పటి మరియు జరగబోవు దేవుడిచ్చిన వాగ్ధానాలు గుర్తు చేసుకుంటారు.

ఉదాహరణకు "పస్కా" పండుగ దేవుడు యూదులను, ఐగుప్తు చెరనుండి అద్భుతంగా కాపాడిన సంఘటనలను గుర్తు చేస్తుంది. "షావోట్" అనే పండుగ (క్రైస్తవులు పెంతుకోస్తు పండుగ అంటారు). సీనాయి పర్వతము మీద మోషెకు దేవుడు ధర్మశాస్త్రంని ఇచ్చిన గుర్తుగా జరుపుకుంటారు. అన్నింటికన్నా ఆనందమైన పండుగ గుడారాల పండుగ (హెబ్రీలో - సుక్కోతు). ఇది పంటలు ఫలమిచ్చు సమయంలో జరుపుకుంటారు. ఈ సంఘటన యూదులు గుడారాలలో ఉండి, అరణ్యంలో తిరుగుతున్నప్పుడు దేవుడు వారికి చేసిన సాయంగా జరుపుకుంటారు (జెకర్యా 2:10-13). "ప్రకారం దేవుడు యూదుల మధ్య వచ్చి నివసిస్తాడు" అనే వాక్యానికి గుర్తుగా ఈ పండుగను జరిపిస్తారు.

యూదులు ఈ 7 పండుగలు ప్రతి సంవత్సరం జరుపుకొనుట ద్వారా, వారిని ఒక రాజ్యంగా దేవుడు పిలిచిన పిలుపును యూదులు, వారి హృదయాలలో ఉంచుకున్నారు. మరియు (కీర్తనలు 78) ప్రకారం దేవుడు ప్రతి సమయంలో వారిని ఎలా రక్షించారో దాన్ని కూడా జ్ఞప్తికుంచుకున్నారు. మరియు (యెషయా 2:1-4)లో దేవుడు వాగ్దానం చేసిన విధంగా, ప్రపంచంలో వారిది గొప్ప దేశంగా మారి, వారి ద్వారా అన్ని దేశాలకు, దేవుని దీవెనలు పంపబడతాయిన నమ్ముతారు.

# "ఒక సమస్య"

ఇప్పటి వరకు వచ్చిన వివరణ ప్రకారం, ఒక సమస్య ఏమిటంటే, వీటిద్వారా, యూదులు వారి గుర్తింపును ఎలా నిలబెట్టుకున్నారో, తెలుసుకున్నాం గానీ, వారు ఎలా సంరక్షింపబడినారో తెలియబడలేదు. ఇంకా నిజం చెప్పాలంటే, వారి యొక్క గుర్తింపు వలనే వారి మీద ద్వేషము, పగలు పెంచుకున్నారు. దాని పర్యవసానమే 2000 సంవత్సరాల పాటు ద్వేషము, హింస, మారణహోమం. వారి లేఖనాలు కూడా, ఎప్పుడైతే వారు నలుమూలలా చెదరివేయబడతారో ఎక్కడికి వెళతారో, వారిలో వారు కొంతమందిగా ఉంటారు, హింసించబడతారు.

ద్వితీయోపదేశకాండం 4:27

మరియు యెహోవా జనములలో మిమ్మును చెదరగొట్టును, యెహోవా ఎక్కడికి మిమ్మును తోలివేయునో అక్కడి జనములలో మీరు కొద్దిమందే మిగిలియుందురు.

ద్వితీయోపదేశకాండం 28:26

నీవు నీ దేవుడైన యెహోవా మాట వినలేదు గనుక. ఆకాశ నక్షత్రాలవలె విస్తారములైన మీరు లెక్కకు తక్కువై కొద్దిమందే మిగిలియుందురు.

రోమా గణాంకాల ప్రకారం 2000 సంవత్సరముల క్రితం 8నుండి 10 మిలియన్లలో యూదులు మాత్రమే ఈ ప్రపంచములో బ్రతికియున్నారు. కానివారు ఇప్పుడు 14 మిలియన్లుగా ఉన్నారు. కాని ఎంతమంది ఉండి ఉండాలి?

నేను మొదటి అధ్యాయంలో చెప్పినట్లు, ఆ కాలంలో చైనా జనాభా 30 మిలియన్లు నుండి 1బిలియన్‌కు పెరిగారు. యూదుల లాగానే ఆ కాలంలో అరబ్బు ప్రజలు కూడా ఆవిర్భవించారు. ఇప్పుడు అరబ్బులు 350 మిలియన్లు కంటి ఎక్కువగా ఉన్నారు. ఈ గణాంకాల ప్రకారం యూదులు, 400 నుండి 500 మిలియన్లుగా ఉండి ఉండాల్సింది.





# మరల మూల ప్రశ్న

మరలా మనం మొదలుపెట్టిన ప్రశ్న దగ్గరకు వద్దాం. యూదులు ఎలా రక్షింపబడ్డారు? దానికి ఒకటే సమాధానం "దైవికంగా".

కీర్తనలు 124 ఇలా చెబుతుంది.

1. మనుష్యులు మన మీదికి లేచినప్పుడు యెహోవా మనకు తోడైయుండని యెడల.

2. వారి ఆగ్రహము మనపైని రగులుకొనినప్పుడు.

3. యెహోవా మనకు తోడైయుండని యెడల వారు మనలను ప్రాణముతోనే మింగి వేసియుందురు.

4. జలములు మనలను ముంచివేసియుండును. ప్రవాహము మన ప్రాణముల మీదగా పొర్లి పారియుండును.

5. ప్రవాహములై ఘోషించు జలములు మన ప్రాణము మీదుగా పొర్లిపారియుండును అని ఇశ్రాయేలీయులు అందురు గాక.

6. వారి పండ్లకు మనలను వేటగా అప్పగింపని యెహోవా స్తుతినొందును గాక.

7. పక్షి తప్పించుకొనినట్లు మన ప్రాణము వేటకాండ్ర ఉరి నుండి తప్పించుకొని యున్నది. ఉరి తెంపబడెను, మనము తప్పించుకొనియున్నాము.

8. భూమ్యాకాశములను సృజించిన యెహోవా నామమువలననే మనకుసహాయం కలుగుచున్నవి.

ఈ కీర్తన మోషే నాయకత్వంతో యూదులు అరణ్యములో తిరుగుచున్నప్పుడు కాపాడిన దేవుని గూర్చి వ్రాయబడింది. ఇది దేవునికి యూదులు యెడల గల నిత్య సంబంధాన్ని సూచిస్తుంది.

121 కీర్తనలో కీర్తన కారుడు ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు అని వ్రాశాడు.

# తన ప్రజల సంరక్షణకు దేవుని ప్రణాళిక

హెబ్రీ ప్రవక్తలు దేవుడు యూదులును సంరక్షిస్తాడని ప్రగాడంగా విశ్వసించారు. దీనికి సాదృశ్యమైన ప్రవచనం యెషయా 2700 సంవత్సరాల క్రితం, యేసుక్రీస్తు జననానికి 700 సంవత్సరాల ముందు ప్రవచించారు (యెషయా 49:14-16).

యెషయా 49:14-16

14. అయితేసీయోను యెహోవా నన్ను విడిచిపెట్టియున్నాడు, ప్రభువు నన్ను మరచియున్నాడని అనుకొన్నది.

15. స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటి పిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను.

16. చూడుము నా అరచేతుల మీదనే నిన్ను చెక్కి యున్నాను.

17. ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి.

యెషయా 41:10-11లో యూదులు సంరక్షణ గూర్చి కొన్ని విషయము వివరించాడు.

యెషయా 41:10

నీవు నా దాసుడవనియు, నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటినని నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను. భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము. నేను నిన్ను బలపరతును,నీకు సహాయముచేయువాడను నేనే, నీతియను నా దక్షిణ హస్తముతోనిన్ను ఆదుకొందును.

యెషయా 41:11

నీ మీద కోపబడిన వారందరు సిగ్గుపడి, విస్మయమొదెదరు. నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు.

ఈ విధంగా యెషయా ప్రవక్త, తదనంతరం 75 సంవత్సరాల తర్వాత యిర్మీయా ప్రవక్త యూదుల సంరక్షణ గూర్చివ్రాశాడు.

యిర్మీయా 30:11

యెహోవా వాక్కు ఇదే, నిన్ను రక్షించుటకు నేను నీకు తోడైయున్నాను, నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని నేను సమూల నాశనము చేసెదను గాని, నిన్ను సమూల నాశనము చేయను, అయితే ఏ మాత్రము నిర్దోషినిగా ఎంచకుండానే నిన్ను నమితముగా శిక్షించుదును.

మరికొన్ని ప్రవచనాలు యిర్మీయా 31 అధ్యాయంలో మనం చూస్తాము.

యిర్మీయా 31:35-37

35

పగటి వెలుగుకై సూర్యుని, రాత్రి వెలుగుకై చంద్ర నక్షత్రములను నియమించువాడును, దాని తరగములు ఘోషించునట్లు సముద్రమును రేపు వాడునగు





యెహోవా ఆ మాట సెలవిచ్చుచున్నాడు సైన్యములకు అధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు.

36

ఆ నియమములు నా సన్నిధి నుండకుండ పోయిన యెడల ఇశ్రాయేలు సంతతివారు నా సన్నిధిని ఎన్నడును జనముగా ఉండకుండా పోవును ఇదే యెహోవా వాక్కు.

37

యెహోవా సెలవిచ్చునదేమనగా పైనున్న ఆకాశ వైశాల్యమును కొలుచుటయు క్రిందనున్న భూమి పునాదులను పరిశోధించుటయు శక్యమైన యెడల, ఇశ్రాయేలు సంతానము చేసిన సమస్తమును బట్టి నేను వారినందరిన తోసివేతును యెహోవా వాక్కు ఇదే.

# శాశ్వతమైన యూదులు

కాబట్టి యూదులు ఎప్పటి వరకు ఉనికిలో ఉంటారు? సూర్యుడు, ఉదయించడం అస్తమించడం ఆపివేసినప్పుడు, ఋతువులు ఆగిపోయినప్పుడు, అన్ని స్వర్గాలను మరియు మహాసముద్రాల యొక్క లోతుల అన్వేషణ ఆగిపోయినప్పుడు ఒక మాటలో చెప్పాలంటే, యూదులు ఎల్లప్పుడు ఉనికిలో ఉంటారు.

ఈ ప్రవచనాలు అన్ని నెరవేరాయని మరలా చెప్పాలా? వారు చెదరివేయ బడ్డారు, హింసించబడ్డారు, మరణకరమైన హింసలకు గురివేయబడ్డారు. హోల్‌కాస్ట్‌లో చంపబడ్డారు. ఇప్పుడు ఇశ్రాయేలులో 6.5మిలియన్లు ఉన్నారు (హోల్‌కాస్ట్‌లో చంపబడిన వారి కొంతమంది ఎక్కువ). మరియు 7.5 మిలియన్ యూదులు ఇతర దేశాలలో ఉన్నారు.

యూదులు నిలిచి యుండుట, సంరక్షింపబడుట గమనించిన తరువాత ఇది దేవుడు ఉన్నాడని ఒక గుర్తింపుమరియు బైబిల్ దేవుని వాక్యము అని తెలుస్తుంది.

బైబిల్ ప్రవచనాలలో యూదులు గూర్చి ఇంకా తెలుసుకోయేముందు, ఒకసారి ఆగి, దేవుడు యూదులకు ఇచ్చిన వాగ్దాన దేశ ప్రవచనమగూర్చి తెలుసుకుందాం.

# అధ్యాయం - 4
# ఇశ్రాయేలు దేశ నాశనము

ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశములోని చేరకమునుపే దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలు ప్రజలకు హెచ్చరికలు తెలియజేసాడు. ఈ హెచ్చరికలు ద్వితీయోపదేశకాండం 28,29వ అధ్యాయంలో వ్రాబడి ఉన్నాయి.

ఈ అద్యాయాలలో యూదులుతో దేవుని వాగ్దాన భూమి యొక్క నిబంధన గూర్చి వ్రాయబడింది. ఈ నిబంధనలో దేవుడు, యూదులకి నిత్య స్వాస్థ్యంగా వాగ్దాన భూమి ఇచ్చినప్పటికి, దానిమీద వారి ఆనందం వారు దేవుడికి విధేయతగా ఉన్నంతవరకు మాత్రమే అని తెలుపబడింది. మరియు వారి ధర్మశాస్త్ర పాటించటాన్నిబట్టి ఉంటుందని తెలుపబడింది.

## దీవెనల యొక్క నీరీక్షణ

వారు విధేయులుగా ఉంటే వాగ్దాన దేశం దీవెనలు ప్రారంభం అవుతాయి (ద్వితీయో.కా. 28:1-2).

ద్వితీయోపదేశకాండం 28:1

నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలన్నింటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనముల కంటే నిన్ను హెచ్చించును.

ద్వితీయో 28:2

నీవు నీ దేవుడైన యెహోవా మాట వినిన యెడల ఈ దీవెనలన్నియునీ మీదికి వచ్చి నీకు ప్రాప్తించును.

మోషే వీటి గురించి ఇంకా వివరించాడు. వాటిలో బహుగా పంటలు పండుట, శత్రువులను ఓడించుట,ధనాభివృద్ధి, విస్తార వర్షములు (ద్వితీయో.కా. 28:3-13).

# శాపమును గూర్చిన హెచ్చరికలు

(ద్వితీయోపదేశకాండం 28:18)లో మోషే దేవుడుకి విధేయతగా ఉండకపోతే వచ్చే శాపములను గూర్చి హెచ్చరించాడు. ఈ హెచ్చరికలు చాలా భయంకరమైనవి. అవి పట్టణములు శపించబడుట, యౌవ్వనస్తుల తిరుగుబాటు, విడాకులు, భయంకరమైన ప్రభుత్వ విధానాలు, శత్రులచే ఓడించబడటం, భయంకరమైన వ్యాధులు, పంటలు లేక కరవు, ఇతర దేశాల అధికారం మరియు ఇతర దేశాలకు చెదరిపోవటం.

ద్వితీయోపదేశకాండం 28:64-67లో వారు దేవుని మీద తిరుగుబాటు మానుకొని పశ్చాత్తాపబడకపోతే వారి మీదకు రాబోవు తీర్పు గూర్చి మోషే తెలియజేశాడు.

ద్వితీయోపదేశకాండం 28:64-67

28:64 దేశము యొక్క ఈ కొన మొదలుకొని, ఆ కొనవరకును, సమస్త జనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును. అక్కడ నీవైనను, నీ పితరులైనను ఎరుగని కొయ్యనిది, రాతివియునైన అన్య దేవతలను పూజింతువు.

ద్వితీయో 28:65

ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు. నీ అరికాలికి విశ్రాంతి కలుగదు. అక్కడ యెహోవా హృదయ కంపనమును, నేత్ర క్షీణతయు, మనో వేదనయు నీకు కలుగజేయును.

ద్వితీయో 28:66

నీకు ఎల్లప్పుడు ప్రాణభయము కలిగియుండును. నీవు రేయింబవళ్ళు భయపడుదువు. నీ ప్రాణము నీకు దక్కునను నమ్మకము నీకేమియు ఉండదు.

ద్వితీయో 28:67

నీ హృదయములో పుట్టు భయముచేతను, నీకన్ను, చూచునా అయ్యో యెప్పుడు సాయంకాలమగునా అనియు, సాయంకాలమున అయ్యో యెప్పుడు ఉదయమగునా అనియు అనుకొందువు.

సంగ్రహంగా చెప్పాలంటే ఎప్పుడైతే యూదులు దేవుని మీద తిరుగుబాటు మానరో, పశ్చాత్తాపపడరో, అప్పుడు దేవుని శిక్ష వారి మీద వస్తుంది. అప్పుడు





వారు వారి దేశం నుండి పంపివేయుడి, ప్రపంచమంతా చెదరగొట్టబడతారు మరియు వారు వెళ్ళు ప్రతిచోట హింసింపబడతారు.

# "వాగ్దానదేశము మీద ఉన్న శాపము"

(ద్వితీయోపదేశకాండము 29:22-23)లో మోషే యూదులపైకి వచ్చు శాపాలను ఊర్చి వివరించారు. వారి మీదకి తెగుళ్ళను, సంకటములను తెప్పించెదను అని చెప్పెను. మరియు ఆ దేశము గంధకము చేతను, ఉప్పుచేతను చెడిపోయి, విత్తబడకయు, దానిలో ఏదియు పుట్టకయు, దానిలో ఏ కుండలో మొలపకయు ఉండునని తెలియజేసెను.

ఈ శాపము బహు భయంకరంగానూ ఉండి వేరే దేశప్రజలు వచ్చి, యెహోవా దీనిన బట్టి ఈ దేశమును యిట్లు చేసెనో? ఈ మహాకోపాగ్నికి హేతువేమో? అని చెప్పుకొందురు (ద్వితీయోపదేశకాండం 29:24). దీనికి సమాధానం (ద్వితీయోపదేశకాండము 29:25-28)లో చెప్పబడెను.

"వారి పితరుల దేవుడైన యెహోవా, ఐగుప్తు దేశములోనుండి వారిని రప్పించిన తరువాత, ఆయన తమతో చేసిన నిబంధనను వారు నిరాకరించిది. తామెరుగని అన్యదేవతలను, ఆయన వారికి నియమింపని దేవతలను, పూజించి, వాటికి నమస్కరించిరి. కనుక ఈ గ్రంథములో వ్రాయబడిన శాపములన్నింటినీ, ఈ దేశము మీదికి తెప్పించుటకు, దాని మీద యెహోవా కోపము రగులుకొనెను. యెహోవా తన కోపోద్రేకము చేతను, అత్యాగ్రతచేతను, తమ దేశములో నుండి వారిని పెల్లగించి, నేడున్నట్లుగా వారిని వెళ్ళగొట్టి పరదేశము పాలు చేసెను".

# "నిరీక్షణ యొక్క వాగ్దానము"

యూదుల అదృష్టశాత్తు, మోషే వీరిని ఇక్కడే వదిలిపెట్టలేదు గానీ, కాని నిరీక్షణ వాక్యాలు వారికి చెప్పాడు. మోషే యూదా ప్రజలకు "మీరు ప్రపంచమంతా చెదరిపోయిన, దేవుని కనికరము ఒకరోజు మీమీదికి వచ్చి, ఆయన మిమ్మును చెరలోనుండి రప్పించును"(ద్వితీయో.కా. 30:3).

మరియు (ద్వితీయో.కా. 30:4)లో "మీలో ఎవరైన ఆకాశ దిగంతములవరకు వెళ్ళగొట్టబడినను, అక్కడనుండి నీ దేవుడైన యెహోవా, మిమ్మును సమకూర్చి అక్కడ నుండి రప్పించును".

యెహెజ్కేలు ప్రవక్త, యూదులు సమకూర్చబడినప్పుడు ఏమి జరుగుతుందో "యెహెజ్కేలు 36:34-35లో తెలియజేసెను.

"(యెహెజ్కేలు 36:34)" "మార్గస్థుల దృష్టికి పాడుగాను, నిర్జనముగాను అగుబడిన భూమి, సేద్యము చేయబడును".

"(యెహెజ్కేలు 36:35)" "పాడైన భూమి ఏదేను వనము వలె, ఆయనదియు, పాడుగానూ, నిర్జనముగానున్న ఈ పట్టణములు, నివాసులతో నిండి, ప్రాకారము గలవాడుననినయు జనులు చెప్పుదురు".

# "ప్రవచన నెరవేర్పు"

భవిష్యత్తులో నెరవేర్చబడు ప్రవచనాల సమగ్ర దృశ్యాన్ని చూద్దాం...

ఎప్పుడైతే యూదుల, యెహోషువా నాయకత్వంలో వాగ్దాన దేశాన్ని, స్వతంత్రించుకున్నారో, వారు వెంటనే దేవునికి వ్యతిరేకముగా ప్రవర్తించటం మరియు దేవుని ఆజ్ఞలకు వ్యతిరేకంగా అన్యజనులతో వివాహాలు ప్రారంభించాడు. అంతేకాకవారు తప్పుడు దేవతలను పూజించడం ప్రారంభించారు.

యూదులను పశ్చాత్తాపము వైపు నడిపించటానికి, దేవుడు ప్రవక్తలను పంపెను. వారు దేవునివైపు తిరుగకుండా, తిరుగుబాటు చేయునప్పుడు, మోషే చెప్పిన శాపాలు, వారి మీదికి పంపించారు. చివరగా మోషే ప్రవచించినట్లు, యూదులు క్రీ.పూ. 722లో ఉత్తర ఇశ్రాయేలురాజ్యంనుండి, మరియు క్రీ.పూ. 586లో దక్షిణ యూదా రాజ్యం నుండి పంపివేయబడ్డారు.

అయితే దేవుడు దక్షిణ యూదా రాజ్యపు యూదులను, బబులోను చెరకు అప్పగించాడు. అయినప్పటికీ వారు దేవునిపై తిరుగుబాటు మానలేదు. మరియు దేవుడు పంపిన మెస్సయ్యను నిరాకరించారు. వీటివల్ల దేవుడు రోమీయులచేత "క్రీస్తు శకం 70"లో యెరూషలేమును, యూదుల మందిరమును కూల్చివేయుటకు అవకాశమిచ్చాడు. దీని కారణంగా యూదులు, ప్రపంచదేశముకు చెదరగొట్టబడ్డారు. ఈ చెదరగొట్టబడుట క్రీ.శ. 132-136లో రెండవ యూదుల తిరుగుబాటు తరువాత మరీ ఎక్కువయింది.

మోషే ప్రవచన నెరవేర్పునుబట్టి యూదులు తరువాత 1800 సంవత్సరాలు ప్రపంచ నలుమూలలా చెదరగొట్టబడ్డారు మరియు ప్రవచన నెరవేర్పుగా యూదులు వారు వెళ్ళిన ప్రాంతంలో హింసించబడ్డారు, వారి వాగ్దాన దేశం నాశనం అయిపోయింది.





# "వాగ్దాన దేశము యొక్క స్వభావము"

వాగ్దానదేశము యేసుక్రీస్తు పుట్టకముందు 1400 సంవత్సరాల ముందు యూదులు వాగ్దానదేశానికి వచ్చినప్పుడు, ఎంత సమృద్ధిగా ఉండేదో, మోషే (ద్వితీయో.కా. 8:7-9)లో వివరించాడు.

(ద్వితీయోదేశకాండం 8:7) "నీ దేవుడైన యెహోవా, నిన్ను మంచి దేశములో ప్రవేశపెట్టుము. అది నీటి వాగులును, లోయలోనుండియు, కొండలలోనుండియు పారు ఊటలనూ, అగాధ జలములు గలదేశము.

ద్వితీయో 8:8 "అది గోధుమలూ, యవలు, ద్రాక్షచెట్లు, అంజూరపు చెట్లు,దానిమ్మపండ్లు గల దేశము, ఒలీవ నూనెయు, తేనియూ గల దేశము".

ద్వితీయో 8:9 "కరవు అనకుండా, నీవు ఆహారం తినుదేశము అందులో నీకు ఏ లోపము ఉండదు. అది ఇనుప రాళ్ళుగల దేశము, దాని కొండలలో నీవు రాగి త్రవ్వి తీయవచ్చును".

మరియు మోషే వాగ్దానదేశము, ఐగుప్తు ఎడారి కంటే ఎంత శ్రేష్ఠమైనదో (ద్వితీయోపదేశకాండం 11:10-11)లో అది ఆకాశ వర్షజలములనిచ్చునుఅని తెలియజేసెను. మరియు (ద్వితీయో.కా. 11:12)లో "నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడూ ఉండునని తెలియజేసెను.

మరియు యెహెజ్కేలు ప్రవక్త కొన్ని సంవత్సరాల తరువాత, ఈ దేశం గురించి రాస్తూ వారినే పాలు, తేనెలు ప్రవహించు దేశములోనికి, సకలదేశములకు ఆభరణమైన దేశములోనికి,తోడుకొని వెళ్తాదని (యెహెజ్కేలు 20:6-7,15)లో తెలియజేసాడు.

# "వాగ్దాన దేశము యొక్క నాశనము"

"యిర్మీయా ప్రవక్త ప్రవచించిన విధంగా, ఈ అద్భుత దేశము, పాడు దిబ్బలుగాను నక్కలుకు చోటుగానూ, నివాసిలేని పాడు స్థలాలుగా మారిపోయెను" (యిర్మీయా9:11). వర్షాలు తగ్గిపోవును, చెట్లు కొట్టివేయబడెను, స్థలము క్రమముగా క్షయానికి గురయ్యింది. ఎక్కువ భూమి అవక్షేపం అవటం వలన, చిత్తడినేలలు తయారు అయ్యాయి. వీటి వలన ప్రజలకు "మలేరియా" వంటి జబ్బులు వచ్చి,వారు వ్యవసాయం చేసిన పొలాలను, ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్ళిపోయారు.

ఆ ప్రాంతము అసహ్యంగా మారిపోయింది. గడిచిన 1800 సంవత్సరాలలో యూదులు ఆ ప్రాంతమును విడిచి వెళ్ళిపోయారు. ఎవరూ దానిని కోరుకోలేదు. మరియు ఆదేశము దేనికి పనికిరాని ఎడారిలా మారిపోయింది. మరియు యెరూషలేము జబ్బుల నిలయంగా మారింది. 19వ శతాబ్దపు ఆరంభంలో ఈ ప్రాంతాన్ని అందరూ విడిచి పెట్టారు. కొంతమంది క్రైస్తవ తీర్థయాత్రికులు మాత్రమేవచ్చారు. ఉదాహరణకి రష్యావారు ఈ పవిత్ర నగరానికివచ్చి చనిపోయేవారు.

నా గ్రంథాలయంలో 19వ శతాబ్దంలో ఈ వాగ్దాన దేశమును గూర్చి వ్రాయబడిన పుస్తకాలు చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని ఉదాహరణలు కింద ఇవ్వబడినవి.

## "1855"

1855లో అమెరికా వైద్యుడైన జోసాథన్, మెస్సి ఈ పవిత్రదేశాన్ని అంతా తిరిగి 1859లో "ఎ జర్నీ టూ ఈజిప్ట్ అండ్ పాలస్తీన" (రోమీయులు ఇశ్రాయేలుకు పాలస్తీనా అని పేరు పెట్టారు. 19వ శతాబ్దంలో కూడా ఆ పేరుతోనే పిలువబడుతుంది).

డాక్టరు మెస్సీ గారు వ్రాస్తూ ప్రస్తుతం దావీదు కాలం దాటిన 3000 సంవత్సరాల తరువాత ఈ దేశము క్రూర మృగాలకు, దేశదిమ్మరులకు ఎరగా మారిపోయెను. అయితే నివాసులుగా ఉన్నవారు, వారి అవసరాల నిమిత్తం మాత్రమే పండించే వారు. అధికంగా పండినదంతా దేశదిమ్మరులు తీసుకెళ్ళేవారు. మిగిలినదంతా తర్కీ వారు దోచుకుపోయే వారు. ఈ తర్కీ అన్నది కూడా వాగ్దాన దేశంకి ఒక శాపం లాంటిది. 1516లో తుర్కులైన హెూటోమన్ సామ్రాజ్యం వారు వాగ్దాన దేశాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరియు వారి అసమర్థ మరియు అవినీతిని బట్టి వెంటనే చెడ్డపేరు తెచ్చుకున్నారు.

## "1867"

12 సంవత్సరాల తరువాత మార్క్ ట్వెయిన్ పాలస్తీనాను దర్శించాడు. ఆయన అప్పుడు సాన్ ఫ్రాన్సిస్కో పత్రికా విలేకరి. ఆయన 1869 "ద ఇన్నోసెక్ట్స్ అచ్చాడ్" అనే పుస్తకం వ్రాశాడు. ఆ పుస్తకం అతనిని గొప్పవాడిని చేసింది. ఆయన పాలస్తీనాను కురుపుపట్టిన, దిగంబరమైన చెట్లు లేని ప్రాంతంగా వివరించాడు.





"ట్వయిన్" గలిలయ సముద్ర ప్రాంతం గూర్చి వివరిస్తూ అక్కడ ఒక్క ఐక్యమైన గ్రామం కూడా లేదని, అక్కడ 2 లేదా 3 దేశదిమ్మరుల గుడారాలు మాత్రమే ఉండేవని, ఒక్క స్థిరమైన నివాసి కూడా లేడని వ్రాశాడు. ఒకడు ఒక 10 మైళ్ళు నడిచినా, ఆ చుట్టు ప్రక్కలా పదిమంది కూడా కనిపించరు. ఆయన బైబిల్ ప్రవచనాన్ని సూచిస్తూ... "నేను మీ దేశమును పాడుచేసిన తరువాత, దానిలో కాపురముండు మీ శత్రువులు, దాని చూచి ఆశ్చర్యపడుదురు" (లేవి.కా. 26:32). ఈ వాగ్దానం ఈ ప్రాంతానికి చక్కగా సరిపోయింది.

మార్క్ ట్వయిన్ చెప్పిన ఈ ప్రవచన నెరవేర్పు విశేషమైనది. ఎందుకనగా ఆయన విశ్వాసికాదు. దీనిని ఆయన మాటలు చేరుస్తూ 'ఏ మనుషుడునూ ఇక్కడ నిలువలేదు (ఎడారిలో) మరియు ఇక్కడ ప్రవచనం నెరవేరబడలేదని కూడా ఎవరూ కాదనలేదు".

మరియు "జఃబ్రిల్" అదే ప్రాంతం గూర్చి (క్రైస్తవులు దీనిని ఆర్మగెడాన్ అంటారు) మార్క ట్వెయిన్ రాస్తూ, ఇక్కడ జీవితానికి ఎటువంటి కృపకూడా దొరకని ప్రాంతంగా వ్రాశాడు. మరియు "సమేరియోర్" అనే ఎత్తైన ప్రాంతాల గూర్చి వ్రాస్తూ...

"అక్కడ ఒక చెట్టుగానీ, ఒక పొదగానీ, ఒక ఒలీవచెట్టుగానీ మరియు నాగజెమ్ము చెట్లుగానీ ఏవీ కనిపించవు. ఇది విలువలేని ఎడారి దేశము. మరియు సమేరియోర్ గూర్చి ఇంకా వ్రాస్తూ, ఒక్క ప్రకృతి దృశ్యం కూడా మన కంటికి కనబడదని వ్రాసెను. మరియు ఆ దేశాన్ని గూర్చి వ్రాస్తూ, ఆ దేశము మార్పులేని దేశమనియు అసహ్యమైన దేశమనియు, నిరీక్షణలేని దేశమనియూ మరియు విషాధభరిత దేశము అనియు మరియు గుండె చెదిరే ప్రాంతమని వ్రాశాడు".

మరియు ట్వెయిన్ 19వ శతాబ్దంలో పాలస్తీనా గూర్చి ఈ తీవ్రమైన వ్యాఖ్యలు రాశాడు. "ఈ పాలస్తీన గోనెపట్ట కట్టుకొని, బూడిదలో కూర్చోవలసిందే, ఎందుకలా అయింది? దేవుని శాపము ఈ దేశాన్ని అందంగా చేయగలదా?

## "1884"

మరియొక అమెరికా యాత్రికుడైన హెన్రీ, యం. ఫీల్డ్ పాలస్తీనా యాత్రను గూర్చి 1884లో ఒక పుస్తకం వ్రాశాడు. ఈయన చెట్లు లేకపోవుటను, పాడైపోయిన ప్రకృతి దృశ్యాన్ని గూర్చి వివరిస్తూ...

ఈ దేశము మనుషులు లేని వారి, ఇక్కడ చెట్లు లేకుండా ఇంకా ఎక్కువగా నాశనము చేయబడింది, కొండలెక్కినా ఒక్క చెట్టు కనిపించదు. ఒకవేళ ప్రభుత్వం చెట్లు మీద పన్ను వేసిందో? లేక ప్రజలు తమ వంట చెఱకు కొరకు చెట్లు అగ్ని నరికి వేస్తున్నారో? ఏది ఏమైనా, ఆ ప్రకృతిలో చెట్లే లేవు.

## "1912"

20వ శతాబ్దపు ఆరంభంలో యూదులు తమ దేశానికి తిరిగి రావటం ప్రారంభించాడు. ఆ దేశపు పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. 1912లో బ్రిటీష్ యాత్రికుడు అయినా సర్. ఫెడరిక్ ట్రేవ్స్ "ద లాండ్ దటీస్ డిసోలేటెడ్" అనే పుస్తకాన్ని వ్రాశాడు.

దానిలో యెరూషలేము గూర్చి వ్రాస్తూ...

అక్కడ చెట్లు లేవు, అక్కడక్కడ కొన్ని గచ్చ పొదలు చూస్తాము అక్కడి ప్రజలు తోపులలో, చదరమైన కట్టు ఉండే గుడిసెలలో చాక్లెట్ రంగుగల మట్టితో, పనికిరాని వాటిని కడ్డి ఇండ్లతో ఉండేవాళ్ళు.

మరియు యెరూషలేము చుట్టూ ప్రాంతము గూర్చి వ్రాస్తూ...

ఇక్కడి కొండలు గడ్డి కూడా లేకుండా ఉన్న ప్రాంతాలు. ఆయన యెరూషలేము గూర్చి వ్రాస్తూ...

"ఈ పట్టణము శ్రమ పెట్టే బండలాంటి నీడగల ప్రాంతము. ఇక్కడ కొన్ని పాలిపోయిన ఒలీవ చెట్లు, అక్కడక్కడ పచ్చదనం కనబడుతుంది. మరియు నల్లని మొద్దు చెట్లు ఉంటాయి. యెరూషలేము అంతా దుమ్ముతోనూ, సన్నపు రాయి వ్యర్థాలతో నిండి ఉంది".

"ట్రీవ్స్" బెత్లేహేముగురించి వివరిస్తూ...

"ఇది ఒక కాంతి విహీన నగరమని, కొండల శిఖరాన ఇండ్లున్నవి అని, ఎండు ఎముకలవలె కనుపడే ప్రాంతమని వ్రాశాడు" అదే విధంగా నజరేతు గూర్చి వ్రాస్తూ...

"ఇది ఎండిన, క్రూరమైన, చెట్లులేని ప్రాంతము మరియు భూమి మీద సీన ప్రాంతం'' అని వ్రాశాడు. గలిలయ ప్రాంతం గూర్చి వ్రాస్తూ...'' ఇది నిషేధించబడినదని వ్రాశాడు.





టైబీరియాలోని మురికి పట్టణాల గురించి వ్రాస్తూ... అవి హీనమైన, కంపు కొట్టు ప్రాంతాలనే మరియు ధృడమైన చుంచులు ఉండే ప్రాంతమని వ్రాశాడు.

## "1924"

1920 మధ్య భాగంలో "పాలస్తీన బంజరు, రాళ్ళతో మరియు విడిచిపెట్టబడిన ప్రాంతం" అని "ఒలీనర్. సి. డాల్విన్" అనే ఆయనే "రాంబ్లెస్ ఇన్ స్క్రిప్చరల్ లాండ్స్" అనే పుస్తకంలో రాశాడు. ఆయన యెరూషలేము గురించి వ్రాస్తూ...

"అక్కడి వీధులు ఇరుకైనవి, మురికిగా ఉండే వీధులని, అక్కడి కట్టడాలు ఆకర్షణ లేకుండా మొద్దుగా ఉండేవని వ్రాశాడు".

## ఒక విచిత్రమైన అద్భుతం

అమెరికా సాంప్రదాయ యూదా రబ్బీ అయిన "మేనాచమ్. కోహెన్" 2007లో ఒక పుస్తకాన్ని వ్రాశాడు. ఆయన వ్రాస్తూ... గడచిన 1800 సంవత్సరాలలో దేవుడు పాలస్తీనాలో జరిగించిన అద్భుతమేమనగా వర్షం కురవకపోవుట. దీనినే అతను మరలా జరిగే అద్భుతం అన్నాడు. ఈ కరవుకు కారణం ద్వితీయోపదేశకాండం 28వ అధ్యాయంలో ఉన్న ప్రవచన నెరవేర్పే! "దేవుడైన యెహోవా నీ దేశపు వర్షమును, ధూళిగా, బుగ్గిగానూ చేయును". మరియు మరొక ప్రవచనము (ద్వితీయోపదేశకాండము 28:38)లో "విస్తారమైన విత్తనములు పొలములోనికి తీసికొనిపోయి, కొంచెమే ఇంటికి తెచ్చుకొందురు. ఏలయనగా మిడతలు దానిని తీసివేయును" మరియు (ద్వితీయోపదేశకాండం 28:42)లో "మిడుతల దండు నీ చెట్లన్నంటినీ, నీ భూమిపంటను ఆక్రమించును. దీనితో పాటుగా రబ్బీకోహెన్ ప్రకారం మరలా జరిగే అద్భుతానికి కారణం యూదులస్వభూమిని, అన్యులు వచ్చి ఆక్రమించకుండా చూడటమే. మరొక మాటలో చెప్పాలంటే, దేవుడే ఆ ప్రాంతాన్ని నాశనం చేశాడు. ఎందుకనగా అంత్యకాలంలో మరలా దానిని యూదుల కప్పగంచటానికి మరియు అది పునరుద్ధరించబడుటకు.

## "పాలస్తీన అద్భుతం"

20వ శతాబ్దంలో ప్రారంభంలో ఉన్నచిత్రాలనుబట్టి, మరియు ఇప్పటి వరకూ వ్రాసిన పత్రాలను బట్టి, పాలస్తీనా నాశనమైనప్పటికీ పాలస్తీనీయులు ఆదేశం ఎప్పుడూ

పాడవ్వలేదని అబద్ధం చెబుతున్నారు. మరియు యూదులే తమ స్థలాన్ని దోచుకున్నారని 1900వ సంవత్సరం నుండి తిరిగి వస్తున్నారని అంటారు.

ఇవన్నియూ కట్టుకథలే! యూదులు ఏ స్థలాన్ని ఎవరి నుంచి దొంగిలలేదు. దేవుడు యూదులకు ఆ స్థలాన్ని నిత్య స్వాస్థ్యంగా ఇచ్చినా గాని, వారు మరలా ఆ ప్రాంతానికి తిరిగి వచ్చేటప్పుడు ఆ ప్రాంతాన్ని కొనుక్కున్నారు. ఆ స్థలాన్ని “ఆ స్థలాన్ని కొన్న యూదులుని చూచి అరబ్‌లు నవ్వుకున్నారు. అరబ్‌లు యూదులు కొన్ని ఆ చిత్తడి నేలలను (మలేరియా కలిగించేదేలను) ఆ ఎండిపోయిన చెట్లనుబట్టి యూదులను పిచ్చివారిగా చూశారు. దేవుడు యూదులకు ఇచ్చిన వాగ్దానం “దేవుడు ఆ స్థలాన్ని పునరుద్ధరించి దానిని ఏదేను వనముగా, యూదులు తిరిగి వచ్చినప్పుడు చేస్తాడనే ప్రనవచనం తెలియక అలా ఆలోచించారు (యెహెజ్కేలు 36:35).

ఇప్పుడు 20వ శతాబ్దంలో యూదుల యెడల సంపూర్తి అయిన 7 ప్రవచనాల వైపు మన దృష్టి సారిద్దాం.



# 2వ భాగము

# వర్తమానము

# అధ్యాయం - 5
# యూదులు సమకూర్చబడుట

దేవునికి యూదా ప్రజల యెడలనున్న ప్రేమను తెలిపే ఉదాహరణలు మరియు ప్రవచనములు 20వ శతాబ్దంలో కనిపిస్తాయి.

నేను 20వ శతాబ్దకాలాన్ని గమనించినప్పుడు, ఎన్నో గొప్ప సంగతులను బట్టి ఆశ్చర్యపడినను ఈ సమయంలో దేవుడు "హబక్కూకు"తో మాట్లాడిన వాక్యాన్ని చూద్దాం.

హబక్కు 1:5

"అన్యజనులలో జరుగునది చూడుడి, ఆలోచించుడి, కేవలము విస్మయము నొందుడి. మీ దినములలో నేనొక కార్యము జరిగింతును, ఆలాగు జరుగునని ఒకడు మీకు తెలిపినను, మీరు తనిని నమ్మకుందురు.

గడచిన 1900 సంవత్సరాలలో చూడని గొప్పకార్యాలు 20వ శతాబ్దాలలో చూడగలం. ఈ శతాబ్దంలో బైబిలు దృష్ట్యా మరియు బైబిలు ప్రవచనాల దృష్ట్యా ఏవి ముఖ్య సంఘటనలని అనుకుంటున్నారు.

ప్రపంచ యుద్ధాలు 1 మరియు 2?

గొప్ప మాంద్యం?

అంతరిక్ష ప్రయాణం?

సామ్యవాదం కుప్పకూలడం?

ఐరోపా అంతా ఐక్యమగుట?

ఇస్లామ్ పునరుద్ధానం?

బైబిల్ దృక్పథంలో పైవేవి సమాధానాలు కావు. అయితే 20వ శతాబ్దంలో పైన చెప్పి విషయాలకన్నా, ప్రాముఖ్యమైన విషయమేమిటంటే, చెదరిపోయిన యూదులందరూ తమస్వంత దేశానికి తిరిగి రావడం.

నేను ఈ విషయాన్ని అతియోశక్తితో చెప్పెనని మీరు అనుకోవచ్చు. అయితే నన్ను నిరూపించనివ్వండి.

## "దీనికి సంబంధమైన ప్రవచనాలు"

యూదులు అపనమ్మకంలో ఉండినప్పటికి, చెదరిపోయిన యూదులు చేర్చబడుటను గూర్చి ప్రవచనాలు బైబిల్‌లో ఉన్నాయి. ఇంకా నిజం చెప్పాటంటే వారు అపనమ్మకంగా ఉండి కూడా తిరిగి చేర్చబడుట అనేది ఒక ఫలవంతమైన ప్రవచనము.

ఒక మూడు ప్రాముఖ్యమైన ప్రవచనాలను చూద్దాం. అందులో మతి పోగొట్టే ప్రవచనం యిర్మీయా 16లో ఉంది.

యిర్మీయా 16:14

యెహోవా సెలవిచ్చు మాట ఏదనగా నేను వారి పితరులకిచ్చిన దేశమునకు వారిని మరల రప్పించెదను. గనుక రాబోవు దినములలో ఐగుప్తు దేశములో నుండి ఇశ్రాయేలీయులను రప్పించిన యెహోవా జీవముతోడని ఇక మీదట 16:15 అనక ఉత్తర దేశంలో నుండియు ఆయన వారిని తరిమిన దేశములన్నింటిలో నుండియు ఇశ్రాయేలీయులను రప్పించిన యెహోవా జీవము తోడని జనులు ప్రమాణము చేయుదురు.

ఇదే ప్రవచనం యధాతథంగా యిర్మీయా 23:7-8లో మరల చెప్పబడింది. మనం యూదా మతముగూర్చి తెలుసుకోకుండా పై వచనములను మెచ్చుకోలేము.

యూదులు మోషే నాయకత్వంలో వారి పితరులను ఐగుప్తు చెరనుండి విడిపించటమే గొప్ప అద్భుతంగా పరిగణిస్తారు.

అయితే ఒక రోజు రాబోతుంది. ఆ రోజు యూదులు వారి యొక్క చరిత్రను తిరిగి చూచుకొని, వారిని ప్రపంచ నలుదిక్కుల నుండి దేవుడు తిరిగి రప్పించుట అనేది ఐగుప్తు చెరనుండి వారిని రప్పించిన దానికన్నా, గొప్ప అద్భుతం అని పరిగణిస్తారు. ఈ సంఘటన 1890లో ప్రారంభమై, ఇప్పటి వరకు జరుగుతూ ఉంది. మరొక మాటలో చెప్పాలంటే 20వ శతాబ్దంలో జరిగిన ఏర్పరచబడటం అనేది ఆదికాండంలో జరిగిన సంఘటనను మరుగుచేస్తుంది.





దీని అర్థమేమనగా నీకు, నాకు ఈలాంటి గొప్ప అద్భుతాన్ని చూసే అవకాశం దొరికింది. అయితే సాధారణ క్రైస్తవులకు, బైబిలు ప్రవచన అవగాహన లేక, ఇది ఒక గొప్ప సంఘటనగా అనిపించదు. దేవుడు యూదుల యెడల ప్రవచనాలు, ముగింపుజేశాడని భావన. అందుకే వారు ఈ యూదులు సమకూర్చబడటాన్ని చరిత్రలో ఒక సంఘటనగా చూస్తారు.

రెండవ ప్రవచనంగా యెషయా 11వ అధ్యాయంలో చూద్దాం.

యెషయా 11:10

"ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును. ఆయన విశ్రమ స్థలము ప్రభావము గలదగును".

యెషయా 11:11

"ఆ దినమున శేషించు తన ప్రజల శేషమును, అష్షూరులోనుండియు, ఐగుప్తులోనుండియు, పత్రోసులో నుండియు, కూషులోనుండియు, ఏలాములో నుండియు, షీనారులో నుండియు, హమాతులోనుండియు, సముద్ర ద్వీపములోనుండియు, విడిపించి రప్పించుటకు యెహోవా రెండవ మారు తన చెయ్యి చాచును".

యెషయా 11:12స

"జనములను పిలుచుటకు ఆయన యొక్క ధ్వజమును నిలువబెట్టును, భ్రష్టులైపోయిన ఇశ్రాయేలీయులను పోగు చేయును, భూమియొక్క నాలుగు దిగంతములనుండి చెదరిపోయిన యూదా వారిని సమకూర్చును".

అయితే ఈ ప్రవచనము యేసుక్రీస్తు పుట్టుకమునుపు 530 సంవత్సరాల ముందు బబులోను నుంచి యూదులు తీసుకునరాబడిన ప్రవచనమని అసత్యంగా బోధించారు. కానీ, అది నిజంగాదు. ఈ పై బైబిలు భాగంలో రెండవసారి తిరిగి రప్పించుట (బబులోను నుంచి రప్పించుట మొదటిది) అదే కాకుండ, ఈ భాగంలో "సముద్ర ద్వీపములోనుండి" రప్పించునని (దీనిని హెబ్రీలో ప్రపంచం మొత్తంనుంచని అర్థం". మరియు 12వ వచనం ప్రకారం భూమియొక్క నాలుగు దిగంతములనుండి సమకూర్చుననియు" అనే వచనములో "చెదరిపోయిన యూదా నుండి యూదులను" సమకూర్చబడతారని వ్రాయబడింది. బబులోను నుంచి సమకూర్చబడి వారు యూదాలోని యూదులు.

మూడవ ప్రవచనం యెహెజ్కేలు 37వ అధ్యాయంలో కనిపిస్తుంది. ఈ ప్రవచనంలో ఇది ఎండిన ఎముకల లోయను సంబంధించిన ప్రవచనం. ఈ ప్రవక్తని ఎండిన ఎముకలలోయలో నిలబెట్టి, ఎండిన ఎముకలకు బోధించమని అన్నాడు. ఆయన ఆలాగున బోధించాడు. జీవాత్మవారిలోకి ప్రవేశించగా, వారు సజీవులై లేచి, లెక్కించ శక్యముగాని, మహాసైన్యముగా నిలిచిరి" (యెహెజ్కేలు 37:10).

ఈ సంఘటనను గూర్చి యెహెజ్కేలుకు దేవుడు వివరిస్తూ యెహెజ్కేలు 37:11

అప్పుడు ఆయన నాతో ఇట్లనెను. "నరపుత్రుడా, ఈ ఎముకలు ఇశ్రాయేలీయు లందరినీ సూచించుచున్నవి. వారు మన ఎముకలు ఎండిపోయెను, మన ఆశ విఫలమాయెను మనము నాశనమైపోతిమని అనుకున్నారు".

37:12

కాబట్టి ప్రవచనమెత్తి వారితో ఇట్లనుము "ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా, ప్రజలారా, మీరున్న సమాధులను నేను తెరిచెదను, సమాధులలోనుండి మిమ్మును బయటకు రప్పించి, ఇశ్రాయేలు దేశములోనికి తోడుకొని వచ్చెదను".

ఇది యొక సాదృశ్య దర్శన ప్రవచనం. ఎండిన ఎముకలు చెదరిపోయిన యూదులను సూచించుచున్నది. వారికి "మరలా చేర్చబడుతామనే ఆశలేకుండా ఉన్నారు". మరియు సమాధులలోనుండి బయటకురప్పించుట అనేది చెదరిపోయిన దేశములలోనుండి యూదులను రప్పించుటకు సూచనగా ఉన్నది.

ఈ వివరణకి బరోసాగా దేవుడు తరువాత అధ్యాయంలో ఇలా చెప్తారు.

యెహెజ్కేలు 37:21

ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా ఏయే అన్యజనులలో ఇశ్రాయేలీయులు చెదరిపోయిరో ఆయా అన్యజనులలోనుండి వారిని రక్షించి, వారు ఎచ్చెటెచ్చట ఉన్నారో అచ్చట నుంచి వారిని సమకూర్చి వారి స్వదేశములోనికి తోడుకొని వచ్చి.

37:22 వారికమీదట ఎన్నటికిని రెండు జనములుగాను, రెండు రాజ్యములుగాను ఉండకుండునట్లు ఆ దేశములో ఇశ్రాయేలీయులు పర్వతముల మీద వారిని ఏకముగా చేసెదను.





ఇంకా ఈ దేవునికి యూదులు ఎట్లు ఇంక ఏ ప్రణాళిక లేదుమరియు పై ప్రవచనాలు అన్నియు యూదులు బబులోను చెఱలోనుండి తిరిగి వచ్చినప్పుడు నెరవేరినవే అని వాదించేవారి కొరకు ఇవి ఆ ప్రవచనాలు కావు.

ఈ అధ్యాయం అంతా కూడా అంత్యకాలమునకు సంబంధించినది. (21వ వచనములో) "ఆయా దేశాలనుంచి" యూదులను రప్పించెదను అనేది ఒక్క బబులోను నుంచి మాత్రమే కాదు.

(19వ వచనంలో) ఈ జనులు సమకూర్చబడుట అనియు ఇశ్రాయేలు, యూదా యూదులు ఒకటిగా సమకూర్చబడుడి (23వ వచనంలో) వారిని రక్షించి వారిని పవిత్ర పరిచెదను అప్పుడు వారు నా జనులగుదురు".

## డ్రైపస్ వ్యవహారం

ఈ ప్రవచనముల నెరవేర్పు 19వ శతాబ్దములో హంగేరి యూదుడు అయిన దియేడోడ్ హెర్జల్ (1860-1904) కాలంలో ప్రారంభం అయినాయి. ఈయన వియన్నెస్ జర్నలిస్ట్‌లో పని చేస్తున్న మేధావి. ఈ కాలంలో ఓడ్రపస్ వ్యవహారం ఫ్రాన్స్‌లో జరిగింది.

ఆల్ఫ్రెడ్ డ్రైపస్ (1859-1935) అనే యువకుడు ఫ్రెంచి సైన్యంలో ఫిరంగులకు సంబంధించిన అధికారి అతను అన్యాయంగా రాజద్రోహం కేసులో ఇరికించబడ్డాడు. ఈ సంఘటన 1886లో జ్యూయిష్ ఫ్రాన్స్ అనే పుస్తకం ప్రచురించబడినప్పుడు, మరియు యూదుల వ్యతిరేకత సాగుచున్నప్పుడు జరిగింది. ఎడోర్ట డ్రోమెంట్ (1844-1977). యూదుల పట్ల క్రూరస్వభావం కలిగిన ఈ రచయిత ఫ్రాన్సులో యూదుల పాత్ర గూర్చి వారిని అక్కడ నుంచి పంపివేయాలని తెలియజేసాడు. ఆ దశాబ్ద చివరికల్లా ఆ పుస్తకం 150 ప్రచురణలు జరిగి గొప్ప జన సమ్మతమైన పుస్తకంగా మారింది.

డ్రైపస్ మీద ఎప్పుడైతే రాజద్రోహం కేసు పెట్టబడిందో పత్రికలు అన్నియూ ఇది డ్రోమెంట్‌యూదుల వ్యతిరేక కేసులుగా ప్రచారం చేశాయి. ఇది ప్రజలలో ఒక వెర్రిగా వ్యాపించింది.

## హెర్జెల్ దూరదృష్టి

హెర్జెల్ తన వార పత్రిక వాజ్యము దృష్ట్యా పారిస్ వెళ్ళాడు. ఆయన అక్కడకు చేరిప్పుడు పారిస్ ప్రజలు "యూదులను చంపండి" అనే కేకలు చూచి విభ్రాంతి

చెందాడు. తరువాత పండుగ సమయంలో యూదులు, ఐగుప్తు సమాజంతో కలిసి పోకుండా ఉండుట గమనించాడు. మరియు యూదులు ఎప్పటికి కలువరని భావించాడు. మరియు యూదులు మీదకు బహు హింస రాబోవుతుందని గ్రహించాడు.

ఈ గ్రహింపును బట్టి హెర్జెల్ 1896 'జ్యూయిష్ స్టేట్' అనే రాజకీయ పుస్తకాన్ని వ్రాసి ప్రచురించాడు. ఆ పుస్తకంలో ఆయన "యూదులు తమ స్వదేశానికి తిరిగి వెళ్ళాలని, తను స్వంత దేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని వ్రాశాడు. యూదా వ్యతిరేకత తగ్గాలంటే ఇదే మార్గం అని తెలియజేశాడు. ఆయన పుస్తకంలో నీవు ఆశిస్తే అది కలగా మిగలదు" అనే మాట ప్రాచుర్యం పొందింది.

ఈ పుస్తకం ప్రపంచంలో ఉన్న యూదులలో ఒక ఆలోచనను రేకెత్తించింది. దీని కారణంగా 1897లో స్విజ్జర్లాండ్‌లోని, బెసిల్‌లో మొదటి యూదులు కాంగ్రెస్ ఏర్పాటు చేయబడింది. ఆ కార్యక్రమంలో హెర్జెల్ జరగబోవు 50 సం॥రాలలో యూదుల రాజ్యం ఏర్పాటు అవుతుందని అతని డైరీలో వ్రాసుకున్నాడు. ఆయన మాట నెరవేరి ప్రవచన నెరవేర్పుగా, 1947లో 50 సంవత్సరాల తరువాత, యూదులకు ఒకరాజ్యం ఉండాలని ఐక్యరాజ్య సమితిలో ఓటు వేయటం జరిగింది.

హెర్జెల్ పిలుపువలన జరిగిన మరియొక సంఘటన యూదులచే పిలువబడే 'ఎలిహాస్'. వీరు ఐరోపా వారి ఆస్తులన్నీ వారి స్వదేశమైన పాలస్తీనాకు తరలించడం ఇలా చేయడం వారి మార్గదర్శకంగా మరియు యూదుల బలంగా స్థిరపడుటకు ఉపయోగపడింది.

## మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావం

మొదటి ప్రపంచ యుద్ధం వలన ఒక ప్రాముఖ్యమైన అభివృద్ధి జరిగింది. జర్మన్‌కు తుర్కులైన ఓట్‌మన్ సామ్రాజ్యం వారు మిత్ర రాజ్యంగా ఉండేవారు. ఈ సామ్రాజ్యం మధ్య ప్రాశ్చాన్ని తన ఆదీనంలో ఉంచుకొని ఉంది. ఎప్పుడైతే జర్మన్లు యుద్ధం ఓడిపోవడంతో, తుర్కులు కూడా వారితో వెళ్ళిపోయారు. మిగిలిన మిత్ర రాజ్యాలు ఓటోమన్ రాజ్యాన్ని పంచుకొన్నారు.

బ్రిటిష్ వారికి పాలస్తీనా అనగా ఇశ్రాయేలు మరియు జోర్డాన్ కలిసియున్న ప్రాంతాన్ని అప్పగించబడింది. తరువాత నవంబరు 1917లో బ్రిటిష్ బాల్‌పోర్ తీర్మానించారు. మరియు తీర్మానంలో పాలస్తీనీలను యూదుల రాష్ట్రంగా ఏర్పాటు చేసే విధంగా అనుకూలంగా తీర్మానం చేశారు.





## తిరిగి రావటానికి ప్రేరణ

ఇవి జరిగినప్పటికి, యూదులలో తిరిగి రావాలనే ఉత్సాహం కనిపించలేదు. మధ్య ప్రాశ్చంలో హింసలు పరిణామాలు కూడా యూదులను వారి స్వదేశమునకు వచ్చే విధంగా ప్రేరేపించలేదు, వారి యూదా మతం మీద వ్యతిరేకతకూడా వారిని ప్రేరేపించలేదు.

మొదటి ప్రపంచ యుద్ధం వారికి యూదులకు దేశాన్ని ఇచ్చింది. కాని, రెండవ ప్రపంచయుద్ధం హోలోకాస్ట్ ఘటనలు జరిగిన తర్వాత గాని యూదులలో తిరిగి రావాలనే తీర్మానాలు కలుగలేదు.

హోలోకాస్ట్ తర్వాత యూదులు మరలా ఇలా జరగకూడదు, మరల ఇలా జరగకూడదనే నినాధములో, మా దేశమునకు మేము వెళ్ళి, మమ్మల్ని మేమే పరిపాలన చేసుకుంటాం అని ప్రకటించారు.

1900లో కేవలం 40,000 యూదులు పాలస్తీనాలో ఉన్నారు. రెండవ ప్రపంచయుద్ధం తరువాత 6,00,000 మంది పైగా యూదులు తిరిగివచ్చారు.

## తిరిగివచ్చుటకు ప్రధాన కారణాలు

యూదులు తిరిగి వచ్చుటకు జరిగిన తరువాత రెండు కారణాలు, సూయాజ్ యుద్ధం 1956 మరియు 1967లో జరిగిన 6రోజుల యుద్ధం.

సూయాజ్ యుద్ధం తరువాత ఐగుప్తు నుంచి దరిదాపు మొత్తం యూదుల్ని పంపివేశారు. తరువాత 6 రోజుల యుద్ధం తర్వాత అరబ్బులు కూడా అలానే చేసారు.

ఈ కారణం వలన ప్రాశ్చంలోని అరబ్ దేశాలనుండి, 8,00,000 యూదులు బలవంతంగా పంపివేయబడ్డారు. 1948లో మధ్య ప్రాశ్చ ప్రాంతమైన అరబ్బు దేశంలో 8,51,000 మంది యూదులు ఉండగా 30 సంవత్సరాల తరువాత అనగా 1978లో అక్కడ కేవలం 31,000 మంది మిగిలిపోయారు.

కాని యూదులు ఎక్కువ జనాభా తిరిగి రాలేక పోవటానికి కారణం. చాలామంది యూదులు సోవియట్ యూనియన్ చెఱలో ఉన్నారు. రష్యా వారు యూదులను అసహ్యించుకొనేవారు. మరియు వారిని పాలేర్లులాగా వాడుకొంటూ వారిని పంపించటానికి ఇష్టపడేవారు కారు. వారిని వారి దేశ సమస్యలకు యూదులే కారణంగా చూసేవారు.

అయితే రష్యాలోని యూదులు మరల తిరిగి వస్తారని బైబిల్ ప్రవచనం మనకు తెలియజేస్తుంది. ఈ ప్రవచనం యెషయా 43లో ఉంటుంది.

యెషయా 43:4

దేవుడు ఇలా చెప్పాడు అని ప్రవక్త చెబుతూ "నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి, నేను నిన్ను ప్రేమించుచున్నాను...

యెషయా 43:5

భయపడకుము నేను నీకు తోడైయున్నాను తూర్పునుండి నీ సంతానమును తెప్పించెదను, పడమటి నుండి నిన్ను సమకూర్చి రప్పించెదను.

యెషయా 43:6

అప్పగించమని ఉత్తర దిక్కుకు ఆజ్ఞ ఇచ్చెదను బిగబట్టవద్దని దక్షిణ దిక్కుకు ఆజ్ఞ ఇచ్చెదను. దూరములనుండి నా కుమారులను, భూదిగంతములనుండి నా కుమార్తెలను తప్పించుము...

ప్రవచనమును గమనించినట్లయితే, యూదులు తూర్పు మరియు పడమర నుండి స్వేచ్ఛగా వస్తారనియు కాని ఉత్తరం వారి కొరకు ప్రపంచం అడగాలనియూ వ్రాయబడింది. ఈ దిక్కులన్నియు కూడా యెరూషలేమునుండి తెలుపబడినవి. ప్రాముఖ్యమైన ఉత్తరమున ఉన్న ప్రదేశం రష్యా. మరియు ప్రవచనం ప్రకారం ప్రపంచం మొత్తము "వారిని బిగబట్టవద్దు" అని దక్షిణమునకు చెప్పాలి దాని అర్థం ఇప్పుడు చూద్దాం.

అయితే మొదట ఉత్తరం గూర్చి చూద్దాం. ప్రవచన నెరవేర్పులో బాగంగా 1990లో రష్యా ముక్కలు అవటానికి సిద్ధంగా ఉంది. ప్రపంచం అంతా యూదులను ఇశ్రాయేలుకు వెళ్ళేందుకు అనుమతించాలని రష్యాను కోరారు. 1990 రష్యా ప్రధాని మైఖేల్ గోర్బచేవ్, యూదులు వెళ్ళటానికి మార్గం తెరిచారు.

దీని కారణంగా వరదలాగా యూదులు ఇశ్రాయేలుకు చేరారు. రెండు సంవత్సరాలలో దరిద్రపు400,000 మంది రష్యా యూదులు ఇశ్రాయేలుకు చేరారు. వారు సరాసరి నెలకు 16,000 మంది వలస వెళ్ళారు. ఇది అమెరికా 27 మిలియన్ల అరబ్బులను కలుపుకునే అంతకు సమానం.

ఆశ్చర్యంగా వలసలుగా ఇవన్నీ తెలిసి వచ్చారు, అవి

- వారి విలువైన వాటిని విడిచిపెట్టి వచ్చారు.
- వారు హిబ్రూ నేర్చుకోవలసిన అవసరత ఉందని తెలుసు.





- వారు సాధారణమైన గృహాలలో నివసించాలి.
- వారు సైనికుల సేవను భరించాలి.
- వారు నిరుద్యోగతను ఎదుర్కొనాలి.
- వారు చాలా ఎక్కువ పన్నులు కట్టాలి
- వారికి తీవ్రవాదులతో, మరియు యుద్ధాలను ఎదుర్కొనాలి.

ఇశ్రాయేలులో నివసించాలంటే పైవన్నీ భరించాలని వారికి తెలుసు. అన్ని కష్టాలు తెలిసి వారు వచ్చారు. వారు ఎందుకు వచ్చారు? ఎందుకు వస్తున్నారంటే? యూదులు హృదయాలలో దేవుడు సీయోను మార్గమును ఉంచాడు. వారిని ఆయన తిరిగి రావటానికి ప్రేరేపించాడు. కీర్తనలు 84:5లో "నీవలన బలమునొందు మనుష్యులు ధన్యులు యాత్ర చేయు మార్గము వారికి అతి ప్రియములు".

## సొలొమోను కార్యం

20వ శతాబ్ద మధ్యకాలంలో దక్షిణ యెరూషలేములో ఎక్కువశాతం ఇతియోపియా నుంచి వచ్చిన నల్ల యూదులు ఉన్నారు. వీరి మూలము గూర్చి ఎవరికి తెలియదు కాని చాలా ఉహాగానాల ప్రకారం సొలొమోను మరియు షేబా రాణికి సంబంధంవలన అని భావిస్తారు. (2దినవృ 9) దీనికి బైబిలు ఆధారం లేదు. కాని వారి ప్రస్తావన క్రొత్త నిబంధనలో అపొస్తలులకార్యాలు 8 అధ్యాయంలో ఒక ఐతియోపియ యూదుడు, పండుగను ఆచరించుటకు యెరూషలేము వస్తాడు, మరియు అతడు తిరిగి ఆఫ్రికా వెళ్ళేటప్పుడు సువార్తికుడు ఫిలిప్పు ద్వారా క్రైస్తవుడుగా మారతాడు అనే వివరణ ఉంది.

1980లో ఐతియోపియా యూదులకు వారి యూదుల స్వదేశమునకు రావాలనే ప్రేరణ ఎక్కువైంది. అందుకు వారు వేలకొలది అడిస్ అబాబకు వలస వెళ్ళి అక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నివాసముండి, వారందరిని ఇశ్రాయేలు వెళ్ళటానికి విమాన సౌకర్యాలు కల్పించ వలసినదిగా ఇశ్రాయేలు వెళ్ళటానికి విమాన సౌకర్యాలు కల్పించలవలసినదిగా ఆ ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఆ ప్రభుత్వము మొండిగా వారి కోరికను నిరాకరించింది.. ఇది యెషయా 43:6 దక్షిణ దిక్కున వారిని బిగబట్టెదరు అనే ప్రవచన నెరవేర్పు.

1991లో అక్కడ ప్రభుత్వంలో అంతరయుద్ధం మొదలైంది. ఆ కాలంలో సంయుక్త రాష్ట్రాలు మరియు ఇశ్రాయేలు, ఈ దేశ మిలటరీ అధికారులు లంచములు

ఇచ్చాయి. దాని కారణంగా ఆ ప్రభుత్వము వారు వలస వెళ్ళటానికి 48 గం॥ సమయం ఇచ్చింది.

ఆ విమాన యాత్ర అద్భుతమైనది. 36 గం॥లలో సమయములోనే 14,500 మంది ఐతియోపియా యూదులు, మొత్తం యూదులు40 విమానాలలో టెక్ అవిల్‌కు చేరుకున్నారు. ఒకానొక సమయంలో 28 విమానాలు మాత్రమే ఉన్నాయి. కాని ప్రపంచ రికార్డులుగా 350 మంది పట్టే ఎల్ అయ్ బోయింగ్ 747 విమానంలో 1086 మంది ప్రయాణించారు. దీనికి కారణం ఆ విమానములో సీట్లన్ని తీసివేయబడ్డాయి. ఐతియోపా వారు చాలా బరువు తక్కువగా ఉంటారు మరియు వారికి ఏ సామానులు లేవు. అయితే ఆ విమానం టెల్ అవివ్ చేరే వరకు, ఆ విమానంలో 1088 మంది అంటే కనీసం ఇద్దరు పిల్లలు విమానం ప్రమాదంలో పుట్టేవారు.

ఈ పరిస్థితులు నేను పత్రికలలో చదివినప్పుడు నాకు యిర్మీయా 31:8 ప్రవచనం జ్ఞాపకము వచ్చింది. దానిలో "ఉత్తరదేశము నుండియు, నేను వారిని రప్పించుచున్నాను, గ్రుడ్డి వారినేమి, కుంటివారినేమి గర్భినులనేమి, ప్రసవించు స్త్రీలనేమి, భూదిగంతముల నుండి అందరిని సమకూర్చుచున్నాను, మహా సంఘమై వారిక్కడికి తిరిగి వచ్చెదరు.

ఈరోజు హోలోకాస్ట్ చనిపోయినంత మంది సరాసరి 6 మిలియన్ల యూదులు వారి స్వస్థలంలోకి చేర్చబడ్డారు. ఇంకా వస్తూనే ఉన్నారు.

## ప్రయోజనం

చెదరిపోయిన 2000 సంవత్సరాల తర్వాత దేవుడు యూదులను సమకూర్చుతున్నాడు.

ఎందుకనగా దేవుడు వాగ్దానమేదనగా శేషించిన యూదులను యుగసమాప్తికి ముందు రక్షణకై యూదులను సమకూర్చుతాడు అనే వాగ్దాన నెరవేర్పు (జెకర్యా 12:10; యెషయా 10:20–23; రోమా 9:27). లేఖనాల ప్రకారం దేవుని ప్రవచన నెరవేర్పుకు దేవునికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. వాటిగూర్చి ఈ పుస్తకంలోని 3వ భాగంలో చూస్తాం.

యూదులందరు తిరిగి చేర్చబడుట వలన, వారికి సొంత రాజ్యం కావాలనే ఏర్పరచుకోవాలనే కోరిక వారికి కలిగింది. వారి ఆ కోరికే అద్భుతమైన ప్రవచన నెరవేర్పు. దానిలో సంయుక్త రాష్ట్రాల పాత్ర చాలా ఉంది. దాని గూర్చి 6వ అధ్యాయంలో చూస్తాం.



# అధ్యాయం - 6
# ఇశ్రాయేలు దేశం తిరిగి ఏర్పరచబడుట

**2008**లో ఇశ్రాయేలు దేశం 60వ స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంది. ఇది మే 8వ తేదిన (యూదుల క్యాలండర్‌లో ఇయర్ 5న) జరుపుకుంది.

1948లో వెయర్ 5 మే 14న వచ్చింది. ఈ రోజే డేవిడ్ బెన్ గురియన్ ఒక టెల్ అవివ్‌లో చిన్న మ్యూజియంలో 200 మంది ముందు ఇశ్రాయేలు స్వతంత్రమును ప్రకటించాడు. ఆ సమయంలో ఫొటోగ్రాఫర్ మాత్రమే ఉన్నాడు.

ఇశ్రాయేలును గుర్తించిన మొదటి దేశం అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఇశ్రాయేలు స్వతంత్రం ప్రకటించిన 11 నిమిషాలకే సంయుక్త రాష్ట్రాల రాష్ట్రపతి హారి.ఎస్. ట్రూమాన్ గుర్తింపు ప్రకటన చేశాడు. అమెరికా గుర్తింపు ఇశ్రాయేలు మనుగడకు చాలా దోహదమైనది. ఎందుకు అంత తొందరగా అమెరికా రాష్ట్రపతి అలా నిర్ణయం ప్రకటించాడు? ఈ మధ్య కాలంలో దాని వివరణ తెలిసింది.

## అంతర్జాతీయ రంగం సిద్ధం

ముందుగా నేపథ్యాన్ని చూద్దాం. ముందు అధ్యాయంలో 1917 నవంబర్‌లో బ్రిటిష్ వారు ఇచ్చిన బాల్‌పోర్ తీర్మానాన్ని చూశాం. ఈ తీర్మానం ప్రకారం యూదులు వారి స్వస్థలానికి మరలి వచ్చి వారి దేశాన్ని తయారు చేసుకుంటారని యూద నాయకులు భావించాడు.




**1917లో పాలస్తీనా**

అప్పటి కాలానికి పాలస్తీనా 45,000 కి.మీ విస్తీర్ణం కలిగి ఇశ్రాయేలు జోర్డాన్ ప్రాంతాలు ఒకటిగా కలిగిఉంది.

బాల్‌పోల్ తీర్మానానికి ముందు 1922లో బ్రిటిష్ వారు 2/3 పాలస్తీనాకి అరబ్బులకిస్తానన్నారు. ఎందుకనగా వారి ఆయిల్ కొరకు దీనివలన పాలస్తీనాను ట్రాన్స్ జోర్డాన్ అని పేరు వచ్చింది.

బ్రిటీష్ వారు అరబ్బులను శాంతింపజేసే విధానంలో ఒక చిన్న ప్రాంతం 10,000 మైలు ప్రాంతం యూదులకు మిగిలింది. ఇది మిచిగన్ సరస్సు లేక న్యూ జెర్సీ నగరం కన్నా చిన్న స్థలం.

## లీగ్ ఆఫ్ నేషన్స్ ఆదేశం

దాని తరువాత లీగ్ ఆఫ్ నేషన్స్, పాలస్తీనా మిగిలినది బ్రిటన్‌కు అప్పగించారు. అయితే స్వంత ప్రభుత్వము ఏర్పాటు చేసే విధంగా బ్రిటిష్ వారు పాలించారు. అయితే చూస్తూ బ్రిటిషు వారు యూదులు, అరబ్బులు, భూమి గొడవలలో ఇరుక్కుపోయారు.








**1922లో పాలస్తీనా యొక్క బ్రిటీష్ విభజన**

గొడవలు పెరిగి, ఎక్కువమంది బ్రిటిషు సైనికులు మరణించారు. అందునుబట్టి బ్రిటిషు ప్రజలు వారి ప్రభుత్వంపై ఈ గొడవ నుంచి బయటపడవలసినదిగా ఒత్తిడి చేశారు. 1946 అధికారపక్ష నేత విన్‌స్టన్ చర్చిల్ ఈ లీగ్ ఆఫ్ నేషన్స్ ఆదేశం నుంచి బయటకు రావలసినదిగా ఒత్తిడి చేశాడు. మరియు ఆయన "మనం యూదుల వాగ్దానాలను తీర్చలేకపోతే మనం ఆ ప్రాంతాన్ని సంయుక్త రాష్ట్రాల పాదాల దగ్గరపెట్టి మనం బయటకు వచ్చేయాలి అని ప్రకటించాడు.

అదే సమయంలో 1946 అక్టోబర్‌లో రాష్ట్రపతి ట్రూమాన్ అనుకూలమై యూదుల రాష్ట్రాన్ని పాలస్తీనా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పరిస్థితిని బట్టి రాష్ట్రపతి ఆ నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎలక్షన్లకొరకు ప్రతిపాదించిందని భావించారు.

## సమస్యను ఐక్యరాజ్య సమితికి అప్పగించుట

బ్రిటిషు ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ (1946-1951), ఈ ప్రజల ఒత్తిడినబట్టి 1947 ఫిబ్రవరి 18న ప్రధానమంత్రి ప్రతినిధి ఇలా ప్రకటించాడు. యూదులు మరియు అరబ్బుల మధ్య ఏ ఆదేశమును ఇవ్వడానికి మాకు ఎటువంటి

అధికారము లేదు. వారి మధ్య పాల్గొనటానికి భాగస్వామ్యులు కూడా మాకు లేరు. మాకు మిగిలిన ఒకే ఒక దారి, దీని తీర్పును ఐక్యరాజ్య సమితికి అప్పగించటం.

బ్రిటిషు వారి ఈ తతంగం అంతా కుట్రతో కూడి ప్రజలను మెప్పించటానికి చేసింది. ఈ ఆదేశంను తీసివేసి అన్ని ఓటులు దీనికి వ్యతిరేకంగా ఉంటాయని ఎవరు భావించలేదు. అయితే రష్యా వారు వారి మిత్ర రాజ్యాలు అరబ్బులు, వద్దకావలసిన ఓట్లు ఉన్నాయి. వాటి ద్వారా ఆ ప్రాంతం విడగొట్టకుండా చేసుకోవచ్చు అనుకున్నారు. అరబ్బులు మొత్తం ప్రాంతం వారు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు.

బ్రిటిషు ప్రకటన కారణంగా ఐక్యరాజ్య సమితిలోని జనరల్ అసెంబ్లీ ఒక ప్రత్యేక సమావేశము పెట్టారు. దానిపేరు పాలస్తీనా ప్రశ్న? ఈ సమావేశము న్యూయార్క్‌లో ఫ్లషింగ్ మెడోస్‌లో 1947 ఏప్రిల్ 28నుండి మే 15 వరకు జరిగింది.

ఈ ప్రత్యేక సమావేశం వలన రెండు విషయాలలో అభివృద్ధి జరిగింది. మొదటిగా జనరల్ అసెంబ్లీ 11 మంది సభ్యులతో ఒక విచారణ కమీటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాని పేరు ది యునైటెడ్ నేషన్స్ స్పెషల్ కమిటీ ఆన్‌పాలస్తీనా (యు.యన్.యస్.సి.ఓ.పి). దీని యొక్క ముఖ్య లక్ష్యము పాలస్తీనా సమస్యను సమగ్రంగా పరిశోధించి ఒక పరిష్కారము ఇవ్వటం.

రెండవ అభివృద్ధి రష్యా రాయబారి ఆంద్రి గ్రొయ్యేకో ద్వారా ఆశ్చర్యమైన పిడుగులాంటి దౌత్య ప్రకటన ఆయన ప్రకటనలో పాలస్తీనా ఆ దేశాలన్నీ దివాలు తీశాయి. కావున యూదులు వారి స్వంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రకటించారు.

రష్యా ఇలాంటి ప్రకటన ఎందుకు చేసిందో ఈ రోజుకీ రహస్యమే. రష్యా వారి ఆలోచన ప్రకారం బ్రిటిష్ మధ్య ప్రాశ్చీనం నుండి వెనక్కు పంపాలని ఆలోచన మరియు దీనివలన అరబ్బుల రాజ్యాధికారం పెరుగుతుందని, తరువాత ఆ బలహీన అరబ్‌దేశం రష్యా మీద ఆధారపడుతుందని భావించి ఉండవచ్చు. ఏది ఏమైన ఇది బ్రిటిషు వారికి గట్టి దెబ్బ. వారు విషయం చాలా దూరం వచ్చిందని దానికి ఇంకా ఏదో పరిష్కారం చేయాలనే భావనను రష్యా కలిగించింది.

## ఐక్యరాజ్య సమితి పరిష్కారం

1947 ఆగష్టులో యు.యన్.యస్.సి.ఓ.పి. నివేదికను విడుదల చేశారు. ఆ కమిటీ ఆ బ్రిటిషు ఆదేశాలను త్వరగా తీసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానం





చేశారు. (789 ఓట్లు ఒకరు ఓటుకు వినియోగించుకోలేదు). మరియు పాలస్తీనాను అరబ్ మరియు యూదుల దేశాలుగా విడగొట్టాలని నిర్ణయం చేశారు. మరియు వారికి ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. యూదులు అయిష్టంగానే ఆ నివేదనకు ఆమోదం తెలిపారు. మరియు అరబ్బులు ఆగ్రహంగా వ్యతిరేకించారు. మరియు ఐక్యరాజ్య సమితికి ఒప్పుకుంటే యుద్ధాలు జరుగుతాయని బెదిరించారు.

యు.యన్.యస్.సి.ఓ.పి. నివేదిక ప్రకారం అరబ్ రాష్ట్రంలో 3 ప్రాంతాలు ఉంటాయి. అందులో గాజా స్ట్రిప్, సెంట్రల్ హైలాండ్స్ ఆఫ్ యూదా మరియు సమరియా మరియు పడమటి గలలియా ప్రాంతం.




**యు.యన్. విభజన ప్రణాళిక 1947**

ఈ మూడు ప్రాంతాలు ఇశ్రాయేలుకు ఇచ్చిన ప్రాంతములకు పాములాగా పెనవేసుకొనే ప్రాంతాలుగా ఉంటాయి. ఇశ్రాయేలు ప్రాంతాలు తూర్పు గలెలియా, కోస్టల్ ప్లెన్, నెగేవ్ ఎడారి.

అరబ్బు ప్రాంతం 4,500 మైళ్ళ విస్తీర్ణం ఉండి 840,000 మంది అరబ్బులు, 10,000 మంది యూదులకు కలిగి ఉంది. అదే యూదులు రాష్ట్రం 5,500 మైళ్ళు ఉండి 5,38,000 మంది యూదులు మరియు 397,000 అరబ్బుల జనాభా కలిగియుంది. యెరూషలేమును మరియు బెత్లెహేమును అంతర్జాతీయం చేశారు. ఈ రెండు పట్టణాలలో యూదులు, అరబ్బులు సమానంగా 1,00,000 మంది జనాభా ఉంటారు.

1947 నవంబర్ 29న ఐక్యరాజ్య సమితి ఓటు ద్వారా యు.యన్.యస్.సి.ఓ.పి. సిఫార్సులను ద్వారా యూదా మరియు అరబ్బు రాజ్యాలను ఏర్పాటు చేయటాన్ని అంగీకరించింది. దీనికి సానుకూలంగా అమెరికా, రష్యాతో కలిపి 33 దేశాలు ఓటు వేశాయి. 13 ఓట్లు వ్యతిరేకంగా ఓటు వేశాయి. వాటిలో 11 ముస్లిం దేశాలు ఉన్నాయి. దాని 10 దేశాలు ఓటు వినియోగించుకోలేదు. వాటిలో బ్రిటను కూడా ఉంది. ఈ తీర్మానానికి 2/3 ఓటింగ్ అవసరం. 2 ఓట్లు ఎక్కువగానే ఈ తీర్మానం అంగీకరించబడింది. లాటిన్ అమెరికా దేశాలు వాటిలో క్యూబా తప్ప అన్ని కూడా తీర్మానానికి సానుకూలంగా ఓటు వేశాయి.

ప్రపంచ నలుమూలలా ఉన్న యూదులు ఆనందభరితులు అయ్యారు. కాని యూదులు నాయకులకు తెలుసు ఇంకా యుద్ధం ముగియలేదని అరబ్బులు వణకుతో ఉన్నారు. మరియు యూదులు దేశ విభజన సంబంధించి ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉండే విధంగా ఒక ప్రజా సంబంధాల ప్రచార మీటింగ్ ఏర్పాటు చేశారు.

## ఐక్యరాజ్య సమితి ఓటింగ్‌కు ప్రతిస్పందన

1947 డిసెంబర్‌లో శ్వేతసౌధానికి, పాలస్తీనాకు సంబంధించి 1,00,000 ఉత్తరాలు, టెలిగ్రాములు వచ్చాయి. అయితే ఇంకా ఒత్తిడి కూడా చేరడం వలన రాష్ట్రపతి ట్రూమాన్ అతని సహాయకులకు ఉత్తరం వ్రాశాడు. "ఆ ఉత్తరంలో అతను" ఇశ్రాయేలు ప్రజలకు ఒక యెషయాను, క్రైస్తవులకు ఒక పౌలును మరియు ఇస్మాయేలు సంతతికి స్వర్ణపాలన ఆ దేవుడు ఇవ్వాలని నేను కోరుకొనుచున్నాను అని వ్రాశాడు.





డిసెంబర్ 3న బ్రిటిషు వారు 1948 మే 15న ఏర్పాటు చేసిన లీగ్ ఆఫ్ నేషన్స్ ఆదేశాలను ఉపసంహరించుకొంటున్నామని ప్రకటించారు. ఆ రోజునే అరబ్బులు మా హక్కులకొరకు మేము పోట్లాడతామని ప్రకటించారు.

బ్రిటిష్ ప్రకటన మరియు అరబ్బుల ఆగ్రహ ప్రకటన వలన అమెరికా యొక్క స్థానము దేశ విభజన విషయంలో సందిగ్ధంలో పడింది. ఈ పరిస్థితుల ప్రభావం అమెరికా రాజ్య మరియు రక్షణ విభాగాలకు చింతగా మారింది.

ఆ సమయంలో రక్షణ ప్రధాన అధికారి అయిన జేమ్స్ పారిస్టల్ మరియు అతి సహా అధికారులతో రాష్ట్రపతి ట్రూమన్‌ఉ వారికి సౌది యొక్క ఆయిల్ అవసరతను గూర్చి గుర్తుచేశాడు.

అయితే రాష్ట్రపతి సమాధానంగా "ఈ పరిస్థితిని ఆయిల్ దృష్టిలో కాక న్యాయ దృష్టిలో సంభాషించమని తెలియజేశాడు. మరియు పారిస్టర్ తన దృష్టిలో అరబ్బులు యూదులను సముద్రంలో తోసివేయాలని తెలియజేశాడు.

రాష్ట్ర పరిపాలనలో ఎక్కువ అరబ్బులు ఉండటం వలన వారి నుంచి ఒత్తిడి పెరిగింది. మరియు వారు దేశ విభజనకు క్రొత్త ప్రణాళికలు తయారు చేస్తున్నారు. మరియు వారి ప్రకారం లీగ్ ఆఫ్ నేషన్స్ ఆదేశమునకు బదులుగా ఐక్యరాజ్య సమితి ధర్మకర్తత్వం క్రిందికి తీసుకురావాలని 1948 కొత్త సంవత్సరం వచ్చేసరికి శ్వేతసౌదమును, చిరిగిన ఫ్యాంట్ మనుషులుగా పిలువబడే రాష్ట్ర పరిపాలన మధ్య ఒత్తిడి బాగా పెరిగిపోయింది.

రాష్ట్రపతి రాష్ట్రపాలన శాఖ మీద దిక్కారం ఉన్నా దాని అధ్యక్షుడు జనరల్ జార్జ్ సి మార్షల్ ఆయన యూదా రాజ్య స్థాపనకు వ్యతిరేకం అయినప్పటికీ ఆయన మీద ఎటువంటి ఉల్లంగన లేదు. రాష్ట్రపతి మార్షల్‌ను బాగా అభిమానిస్తాడు. ట్రూమన్ పాలన విభాగంలో మార్షల్ మంచి పేరున్నవాడు. యూరప్ పునర్‌నిర్మాణం కొరకు మార్షల్ ఏర్పరచి "మార్షల్‌ప్లాన్" ఐరోపాకు ప్రాణదాయని వంటిది. మార్షల్ యొక్క అత్యున్నత నాయకత్వంనుబట్టి 1947 టైమ్ మ్యాగజైన్ మ్యాన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎన్నికయ్యాడు. మార్షల్ ప్రకారం పాలస్తీనా, ఐక్యరాజ్యసమితి క్రింద ఏక రాజ్యంగా ఉండాలని భావించాడు.

రాష్ట్రపతి ట్రూమన్ పాలన విభాగంలో ఆయన సలహాదారులు ఇద్దరు మాత్రమే దేశ విభజనకు మద్దతుగా ఉన్నారు. వారు డేవిడ్ నైల్స్, క్లార్క్ క్లిఫోర్ట్. నైల్సు అనే అతను యూదుడు, రూజ్‌వెల్ట్ గారి అనునాయుల ఇద్దరిలో ఒకడు. నైల్సు అల్ప

సంఖ్యాక ప్రజల పాలన విషయమై రాష్ట్రపతికి సలహాదారుగా ఉన్నారు. నైల్స్ యూదుడు కాబట్టి స్వతహాగా హోల్‌కాస్ట్ నుంచి బయటపడిన యూదుల స్థితిని చూచి జాలి ఉంటుంది. ఇంకొక ప్రక్క క్లిప్‌పోర్ట్ ఆయన చదివిన బైబిల్ మరియు వారి చరిత్రనుబట్టి ఇశ్రాయేలుకు మద్దతుగా ఉండే వ్యక్తి. ఈయన ఆ ప్రాంతం యూదులుకు చెందినది అని గట్టిగా నమ్మేవాడు. నైల్స్, శ్వేతసౌధం మరియు వాషింగ్‌టన్‌లో జరిగే సమాచారాన్ని యూదుల నాయకులకు తెలియజేసేవాడు. క్లిప్‌పోర్ట్ యూదా దేశ ఏర్పాటుకొరకు రాష్ట్రపతిని ఉత్సాహపరస్తూ ఉండేవాడు.

ఎప్పుడైతే యూదులు నాయకులకు వారి రాజ్య స్థాపనకు టైపన్ పాలనలో వాళ్ళు అడ్డు వస్తున్నారని తెలిసినప్పుడు వారికి ప్రముఖుడైన చైమ్ వైజ్‌మాన్ (1874-1952)ను రాష్ట్రపతిని కలవటానికి వాషింగ్టన్ డి.సి.కి.పంపేవారు.

## కీలకమైన ఇద్దరి యూదుల స్వరాలు

డా॥ లైజ్‌మాన్ ఒక రష్యా యూదుడు ఆయన ఇంగ్లాండ్‌కువలసవచ్చి రసాయన శాస్త్ర ఆచార్యుడుగా స్థిరపడ్డాడు. మొదటి ప్రపంచయుద్ధ కాలంలో బాంబుల తయారిలో ఉపయోగించే కృత్రిమ ఎసిటోను కనుగొన్నారు అది వారికి ఉపయోగపడింది. ఈ చరిత్రకారుల ప్రకారం ఈ బ్రిటిషు యుద్ధ ప్రభావంవలననే బాల్‌పోల్ తీర్మానం వచ్చింది అని భావిస్తారు. వైజ్‌మాన్ రెండుసార్లు యూదా సంఘాని అధ్యక్షునిగా పనిచేశారు (1921-1931 మరియు 1935-1946).

ఆయనకు అంతపేరున్న గాని ఆయన వాషింగ్‌టన్ డి.సి. 1948 మార్చిలో వచ్చినప్పుడు రాష్ట్రపతి ట్యూమన్ కలవటానికి అంగీకరించలేదు. దీనికి కారణం శ్వేతసౌధం మీద యూదుల వత్తిడి మరియు తెలివితేటలు లేని అమెరికా రబ్బీల మీద కోపంతో ఆయన కలవటానికి ఇష్టపడలేదు. అదేకాక దానికి ముందుగానే రాష్ట్రపతి ట్రూమన్, వైజ్‌మాన్‌ని అంతకముందు నవంబర్‌లో కలిసారు, మరియు యూదా రాజ్యస్థాపనకు సహకారం ఇస్తానని చెప్పారు.

ఈ కష్టకాలంలో రాష్ట్రపతి ట్రూమన్ స్నేహితుడు మరియు అతని పూర్వ వ్యాపార భాగస్వామి ఎడ్డీ జాకబ్‌సన్ ఈ విషయంలో కల్పించుకొన్నాడు. జాకబ్‌సన్ మరియు రాష్ట్రపతి పుంద్వం, కాన్సాస్ సిటిలో 1919 నుండి 1922 వరకు కలిసి బట్టలు వ్యాపారం చేశాడు. ట్రూమాన్ ఇంత నిజమైన స్నేహితుడు లేడని ఆయన జ్ఞాపకాలలో వ్రాసుకున్నారు.





జాకబ్‌సన్ ఒక యూదుడు, యూదామతం కాదు వారి కష్టాలుబట్టి యూదుల యెడల ప్రేమకలిగినవాడు. ఎప్పుడైతే ట్రూమాన్, వైజ్‌మ్యాన్‌తో కలవటానికి నిరాకరించాడో వెంటనే జాకబ్‌సన్ వాషింగ్‌టన్ డి.సి.కి వెళ్ళితన మనసు మార్చుకో వలసినదిగా ట్రూమాన్‌ను ఒప్పించాడు. ట్రూమాన్ ఒప్పుకున్నాడు. "ఇన్ ఆల్ మై వాషింగ్‌టన్" పుస్తకంలో ట్రూమాన్ "నా స్నేహితుడు తన కోసం నన్నేమి అడగడు" అని వ్రాసుకొన్నాడు.

జాకబ్‌సన్ యొక్క తీవ్రమైన విజ్ఞప్తిబట్టి రికార్డులో లేకుండా ట్రూమాన్ మార్చి 18న డా॥ వైజ్‌మాన్‌నుకలవటానికి అంగీకరించాడు. వారు ఒక గంట సంభాషించుకున్నారు. మరియొకసారి ట్రూమాన్ యూదా రాజ్య స్థాపనకు తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చాడు.

## దౌత్య భూకంపం

తరువాత రోజే రాష్ట్రపాలన శాఖ రాష్ట్రపతిని గ్రుడ్డిగా ప్రక్కనబెట్టి ఐక్యరాజ్య సమితికి అమెరికా రాయబారి అయిన వారెన్ ఆస్టిన్ "అమెరికా దేశ విభజనను ఒప్పుకోక ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వంకు అనుకూలంగా ఉంది అని ప్రకటించాడు. దీనిమీద కోపంతో ట్రూమాన్ ఆయన డైరీలో ఇలా రాసుకున్నాడు. "ఈ రోజు రాష్ట్రపాలనశాఖ నా పాలస్థీనా పాలసీని తిరగవేసింది. ఈ విషయం నేను పేపరు చూసిన తరువాత తెలిసింది, ఇది నరకం కాదా? నేను ఇప్పుడు ఒక అబద్ధికుడిగా రెండు నాలికలవాడిగా మిగిలిపోయాను నా జీవితంలో ఇలా ఎప్పుడు జరగలేదు.

ట్రూమాన్ మహా కోపానికి కారణం ఆస్టిన్ యొక్క ప్రసంగం ముందు తనకు చూపించమన్నాడు. రాష్ట్రపాలన శాఖ ఈ ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు. ఇంకా బాధాకారణమైన విషయం ఏమంటే రాష్ట్రపతి బహిరంగంగా ఆస్టిన్‌ను నిరాకరించలేని దుస్థితి. అలా చేస్తే విదేశాంగ విధానం ఇతని అధికారంలో లేనట్లు అవుతుంది. ఈ పరిస్థితులను బట్టి ట్రూమాన్ ఇలా వ్రాశాడు.

చాలామంది అధికారులు వారే విధానాలు తయారు చేసి వారే ప్రభుత్వాన్ని నడుపుచున్నట్లు ఫీలవుతారు. గెలిచిన అధికారులను తాత్కాలిక నాయకులుగా చూస్తారు. ప్రతి రాష్ట్రపతి ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాడు. ఈ అధికారులను రాష్ట్రపతి విధానంను అధిగమించకుండా ఎలా చెయ్యాలి?

ఎడ్డీజాకబ్‌సన్ మరల శ్వేతసౌధానికి ఏప్రిల్ 11న వచ్చి రాష్ట్రపాలన శాఖ వచ్చిన ప్రకటనను మార్చమని రాష్ట్రపతిని అడగటానికి వచ్చాడు. అయితే రాష్ట్రపతి "నేను దేశ విభజనకు కట్టుబడి ఉన్నానని మరియు నూతన యూదా రాజ్యం గుర్తింపుకు సహాయం చేస్తానని గట్టిగా హామీ ఇచ్చాడు.

## చివరి ప్రయత్నం

విభజనకు వ్యతిరేకులైన అధికారులు రాష్ట్రపతి మనస్సును మార్చాలనే భావనతో అధ్యక్షుడు మార్షల్ కలిసి మే 12న శ్వేతసౌధానికి రాష్ట్రపతిని కలవటానికి వెళ్ళారు. ఆ సమయంలో రాష్ట్రపతి ట్రూమాన్‌తో పాటు, అతని సహాయకులు, మరియు డేవిడ్ నైల్స్ మరియు క్లార్క్ క్లిఫోర్డ్‌కూడా ఉన్నారు. ఆ సమావేశం ప్రధాన కార్యదర్శి మార్సల్ సహాయులతో ప్రదర్శనతో ప్రారంభం అయ్యింది. ఆయన రాష్ట్రపాలన శాఖ యొక్కనిర్ణయమైన ఐక్యరాజ్య సమితి ధర్మకతృత్వం గూర్చి తెలియజేశాడు.

తరువాత అధ్యక్షుడు ఆయన తయారు చేసిన పేపరును చదవమని క్లార్క్ క్లిఫోర్డ్‌కి తెలియజేశాడు. ఆ పేపరులో ఇశ్రాయేలుకు ప్రత్యేక దేశంగా గుర్తించుట హోల్‌కాస్ట్‌లాంటి సంఘటనల దృష్ట్యా ఒక మానవత్వం యొక్క చర్యగా చూడాలని చెప్పాడు. మరియు అతను బాల్‌పోర్ట్ తీర్మానం గూర్చి ద్వితీయోపదేశకాండం యొక్క వచనాలు బట్టి యూదుల కోరికను తెలియజేశాడు.

మార్షల్ ఆగ్రహపడి క్లిప్‌పోర్ట్ ఒక రాజకీయ పావు అని మరియు ఆయన వాదనలు రాజకీయ లబ్ధికొరకు అని మరియు రాబోవు ఎన్నికలలో యూదులు ఓట్లు అధ్యక్షుడికే వేయించాలనే ఉద్దేశ్యం అని అన్నాడు. ఇంకా కోపబడి క్లిప్‌పోర్ట్ ఇక్కడ ఎందుకు ఉన్నాడు అని అడిగాడు. దానికి ట్రూమాన్ నేనే అతనిని ఉండమన్నాను అని సౌమ్యంగా సమాధానం చెప్పాడు.

క్లిప్‌పోర్ట్ కొనసాగించాడు ఆయన ప్రసంగం ముగిసిన తరువాత దానికి ఖండనగా లోవిట్ ప్రసంగించాడు. "యూదుల ప్రత్యేకదేశంగా గుర్తించడం అమెరికా వారికి ఒక ధౌర్భాగ్యమైనదనియు ఇది రాబోయే ఎన్నికలకోసమే చేశారని అనిపిస్తుందని వాదించాడు.

ఆ సమయంలో మార్షల్ ట్రూమాన్ వైపు చూస్తూ, ఒక వేళ అధ్యక్షుడు క్లిప్‌పోర్ట్ సలహా పాటిస్తే నేను వారికి వ్యతిరేకంగా ఓటు వెయ్యవలసి వస్తుందని తెలియజేశాడు.





ఇది అందరి ముందు అధ్యక్షుడి యెడల అసమ్మతి తెలియజేయడం ఆ గది అంతా నిశ్శబ్దంతో నిండిపోయింది. అందరూ అదిరిపోయారు. క్లిప్‌పోర్ట్ దీనిని "భయంకరమైన నిశ్శబ్దం" అని అన్నాడు. ట్రూమాన్ ఎలాంటి భావోద్వేగం ప్రదర్శించలేదు. చివరిగా అందరు ఈ విషయాన్ని విడిచిపెట్టడం మంచిదని భావించాడు.

## చివరి నిర్ణయం

రెండు రోజుల తర్వాత శుక్రవారం డిసెంబర్ 14న స్వతంత్రం ప్రకటించే రోజున రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మార్షల్ అధ్యక్షుడ్ని పిలిచి దేశ గుర్తింపు తాను అంగీకరించను గాని, కాని బహిరంగంగా వ్యతిరేకించను అని తెలియజేశాడు.

ఈ తీర్మానము సా॥6:00 గం॥లకు నిర్ణయించబడింది. నిర్ణయించబడిన 11 నిమిషాల తరువాత అధ్యక్షుని సలహాదారు చార్లిరోజ్ అమెరికా డీ పాక్టో గుర్తింపు ఇశ్రాయేలుకు ఇస్తుందని తెలియజేశాడు. ఈ విధంగా ఇశ్రాయేలును గుర్తించిన మొదటి దేశం అమెరికా.

ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రాతినిధ్యం అయోమయంగా మారింది. మార్షల్ తన డేన్ ఆఫ్ అఫైర్స్ ప్రాతినిధ్యంను డీన్ అచ్చిసన్‌కు అప్పగించాడు. చాలా మంది రాష్ట్రపాలన శాఖ వారు మార్షల్‌ను విరమణ చేయమన్నారు. కాని మార్షల్ అంగీకరించలేదు మరియు ఆయన రాజ్యాంగం ప్రకారం నిర్ణయం తీసుకునే అధికారం అధ్యక్షుడుకు ఉందని తెలియజేశాడు. మరియు క్లార్క్ క్లిపోర్ట్ గురించి మాట్లాడటానికి నిరాకరించాడు.

## తరువాత పరిణామం

మే 15న బ్రిటిషు పరిశీలనా అధికారి పాలస్తీనా నుండి యెరూషలేము నుంచి వెళ్ళిపోయారు. తరువాత రోజు తాత్కాలిక ఇశ్రాయేలు ప్రభుత్వమునకు మొదటి అధ్యక్షుడిగా డా॥ చైమ్ వైజ్‌మన్‌ను ఎన్నుకుంది.

అప్పుడే తయారవుతున్న యూదు రాష్ట్రం మీదికి 5 అరబ్బు దేశాలు యుద్ధానికి వచ్చి ఆదిలోనే నాశనము చేయాలని నిర్ణయించుకున్నాయి. మూడువైపుల నుంచి అంటే ఐగుప్తు, ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్, సిరియా మరియు లెబనాన్ సైన్యాలతో దాడి చేశాయి.

ఈ సంఘటన యెషయా ద్వారా చెప్పబడిన ప్రవచన నెరవేర్పుగా జరిగింది. (యెషయా 66:7-8)లో యూదారాజ్యం ఒకరోజులో పుడుతుంది. అది పుట్టగానే పురిటినొప్పులు ప్రారంభమవుతాయి. ఈ నిప్పులు, ఒక యుద్ధం తరువాత మరియొక యుద్ధంగా ఇప్పటికి జరుగుతూనే ఉన్నవి.

1948 నవంబర్‌లో మరల ఎన్నికలలో ట్రూమాన్ గెలిచినప్పుడు ఇశ్రాయేలు రబ్బీ, ఇస్సాక్ హలివి హెర్జోగ్ అధ్యక్షున్ని కలిసి "ట్రూమాన్‌తో 2000 సంవత్సరాల తర్వాత ఇశ్రాయేలు పునర్మించబడటానికి దేవుడు నిన్ను నీ తల్లి గర్భంలో జనియింపజేశాడు.

1951 మే నెలలో ఇశ్రాయేలు ప్రధాని దేవడ్ బెన్ గురియన్ అమెరికా అధ్యక్షుడిని శ్వేతసౌధంలో కలిసి చేసిన సహాయమునకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ప్రధాని చివరిగా అధ్యక్షుడ్ని 1952 న్యూయార్క్ హొటల్‌లో కలిసారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఈ విషయం గూర్చి తెలియజేస్తూ ట్రూమాన్‌తో ఇలా చెప్పాను. ఒక విదేశీయుడిగా అమెరికా చరిత్రలో మీ స్థానం నాకు తెలియదు గాని ఆయన సహాయం మా లక్ష్యాల యెడల ఆయన దయాహృదయం మరియు నూతనంగా దేశాన్ని గుర్తించటంలో ఆయన ధైర్యం ఆయన దృఢమైన సహాయం వలన ఆయన యూదుల చరిత్రలో అమరుడిగా నిలిచిపోతారు. ఈ మాట నేను అన్నప్పుడు అధ్యక్షుడు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆ కళ్ళతో ఆయన నాకు గుడ్‌బై చెప్పారు. తరువాత ఆయన కరస్పాండెంట్ వచ్చిమిమ్మల్ని కలిసినప్పుడు కళ్లళ్ళో నీళ్ళు ఎందుకు ఉన్నాయి అని నన్ను అడిగారు?

## ప్రేరణలు

ట్రూమాన్ ప్రేరణల యెడల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్షల్ యొక్క ఆలోచనలు సరియైనవేనా? పాలస్థీనా గూర్చిన అధ్యక్షుడి ఆలోచనలు రాజకీయ మైనవా?

పరిస్థితులను గమనిస్తే ఇశ్రాయేలులో కన్నా న్యూయార్క్ నగరంలోనే యూదులు ఎక్కువగా ఉన్నారు. అధ్యక్షుడు అప్పుడు కొన్ని రాజకీయ ఇబ్బందులలో ఉన్నాడు. ఆయన ప్రజాధరణ తక్కువగా ఉండి మరియు ఆయనపార్టీ మూడు విధాలుగా చీలి ఉంది. దక్షిణ కరోలినా సెనేటర్‌అయిన స్ట్రోమ్‌దర్మండ్,డెక్సిక్రాట్ పార్టీ వైపు వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నాడు. దీని వలన దక్షిణ రాష్ట్రాలను అధ్యక్షుడి నుండి దూరంగా పోయే ప్రమాదం ఉంది.





మాజీ ఎఫ్.డి.ఆర్. అధ్యక్షుడు వ్యవసాయ కార్యదర్శి అయిన హెన్రి వాలస్, ప్రోగ్రెసివ్ పార్టీ దావరా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నాడు. ఇది ప్రజాస్వామ్య వాదులకు మంచిగా ఉండబోతుంది.

ఇన్ని రాజకీయ కారణాలు ఉన్నప్పటికీ ట్రూమాన్ నిర్ణయం అనేది ఆయన జీవితంలోని విలువలు మరియు క్రైస్తవ విశ్వాసముబట్టి జరిగింది. ఆయన మంచి చదువరి. ఆయన రెండు సార్లు బైబిల్ చదివిన తరువాత స్కూలు వెళ్ళడం ప్రారంభించాడని చాలా సార్లు తెలిపాడు. ఆయన యూదుల చరిత్రను హృదయంతో తెలుసుకున్నాడు. బైబిల్ ప్రకారం వారి వాగ్దాన దేశం కోరుకోవటానికి అర్థం చేసుకున్నాడు.

ఆయన హృదయం 1943 ఏప్రిల్‌లో ఆయన మిస్సోరి కాంగ్రెస్ సెనేటర్‌గా చేయునప్పుడు జరిగిన సంఘటన బట్టితెలిసింది. ఐరోపాలో యూదుల మరణం గూర్చి ఆయన చికాగోలో చికాగో స్టేడియంలో జరిగి ర్యాలిలో ప్రసంగించాడు. అక్కడ ఎటువంటి రాజకీయ లబ్ది ఉండదు కాని ట్రూమాన్ అక్కడకు వెళ్ళాడు. అక్కడ గొప్ప భావావేశముతో మాట్లాడాడు.

ఆయన హిట్లర్‌ను "పిచ్చివాడు"గా అభివర్ణించాడు. యూదుల సహాయం చేయని కారణంగా ఆయన బహిరంగంగా అధ్యక్షుడి రూజ్‌వెల్ట్‌ను విమర్శించాడు. ఎఫ్.డి.ఆర్. గూర్చి మాట్లాడుతూ ఫోర్ ఫ్రీడమ్ ఉపన్యాసములో ట్రూమాన్ ఫోర్ ఫ్రీడమ్ గూర్చి మాట్లాడగానే సరిపోదు. ఇప్పుడు పని జరిగించాల్సిన సమయం. ఆ నాజీ జంతువుల మీద ఇంకా అనుమానపడవలసిన అవసరం లేదు. వారు యూరప్‌లో క్రమంగా యూదులను చంపారు. యూదులను మాత్రమే కాదు చాలా మంది అమాయక ప్రజలను చంపారు.

అదే విషయం సామెతలు 21:1లో "యెహోవా చేతిలో రాజు హృదయం నీటి కాలువల వలె యున్నది. ఆయన తన చిత్త వృత్తి చొప్పున దాని త్రిప్పును.

హారీ ట్రూఆన్ యూదు రాజ్యం ఏర్పాటు చేయటానికి సేవచేసిన సహాయం మరియు త్వరిత గుర్తింపు ఇవ్వటం అనే కథ" ఇది దేవుడు ఒక మనిషి బైబిల్ ప్రవచనం నెరవేర్పుగా ఒక చరిత్ర సృష్టించే నిర్ణయం చేసే వాడిగా చేస్తాడో దానికి మంచి ఉదాహరణ.

మొదటిగా ట్రూమాన్ లేఖనాల మీద పట్టు ఉంది. మరియు యూదుల చరిత్రను బాగా తెలిసినవాడు. ఆయన మొదటి ప్రపంచ యుద్ధకాలంలో సైన్యంలో

ఒక యూదుడుతో పరిచయమయి ఆయన మంచి స్నేహితుడు మరియు వ్యాపార భాగస్వామిగా మారాడు. మరియు హోల్‌కాస్ట్ ఘటనను బట్టి బాగా చలించిపోయాడు.

ఎప్పుడైతే పాలస్థీనాకొరకు నిర్ణయం చేయవలసిన సమయం వచ్చిందో అతని ఇద్దరి సలహాదారులు నమ్మకమైన ఇశ్రాయేలు మద్దతుదారులు మరియు ఇశ్రాయేలుకు వ్యతిరేఖమైన వారి హృదయాలను కూడా దేవుడు తీశాడు. ఆయనే ప్రధానాధికారి జార్జ్ మార్షల్ చివరి నిమిషంలో ఇతను అధ్యక్షుని నిర్ణయంతో ఏకీభవించాడు.

ఎడ్డీ, జాకబ్‌సన్ పాత్రను ఎలా వివరించగలం? అది అద్భుతం. అతను ఒక సామాన్య షాపులో గుమస్తా అతనిని ట్రూమాన్ జీవితంలో సరైన సమయంలో నిర్ణయం చేయించటానికి దేవుడు వాడుకున్నాడు.

బైబిల్ ప్రకారం దేవుడు అబ్రాహాములో ఒక వాగ్దానం చేశాడు. ఎవరైతే యూదులను దీవిస్తాడో, వారిని దేవుడు దీవిస్తాడు. ఎవడు యూదులను శపిస్తాడో వాడు శపించబడతాడు (ఆది.కా. 12:3). చరిత్ర అంతలో దేవుడు ఆ వాగ్దానానికి కట్టుబడియున్నాడు.

మే 1948లో అధ్యక్షులు హారి.ఎస్.ట్రూమాన్ యూదులను గొప్పగా దీవించాడు. నవంబర్‌లో దేవుడు ప్రతిఫలంగా అమెరికా చరిత్ర ఎన్నడు లేని విధంగా విజయాన్ని దయజేశాడు.

## దేశ పునర్‌నిర్మాణానికి సంబంధించిన ప్రవచనాలు

ఇశ్రాయేలు మరల ఏర్పరచబడుట అనేది బైబిల్ యొక్క అంత్య కాల ప్రవచనాలలో చాలా ముఖ్యమైనది. దీనిని బట్టే మనము మెస్సయ్య రాకడ సమయంలో ఉన్నామని అర్థమవుతుంది.

(జెకర్యా 8)లో జెకర్యా ప్రవక్త ఈ రోజును ముందే ఊహించాడు. యూదులు తిరిగి చేర్చబడతారని మరియు యెరూషలేమును మరల స్వాధీన పరచుకుంటారని ప్రకటించాడు.

మరియు ఆ కాలానికి వారి రాజ్యం దేవునిచే బలపరచబడి దావీదు గొలియాతు మీద ఎలా విజయం సాధించాడో అలానే వీరు వారి శత్రువుల మీద విజయం సాధిస్తారని చెప్పాడు.

యెహెజ్కేలు కూడా అంత్య కాలంలో ఇశ్రాయేలు పరిస్థితి ఎలా ఉంటుందో ప్రవచించాడు. ఆయన యూదులు సమకూర్చబడతారనియు మరల దేశాన్ని





సంపాధించుకుంటారనియు వారు గొప్ప సైన్యముగా ఉంటారని (యెహెజ్కేలు 37:1-10) ప్రవచించాడు. మరియు పునరుద్ధరించబడిన రాజ్యము ఇశ్రాయేలు అనబడును అని సియోను లేక యూదా అని కానట్లు కొందరు ఊహించినట్టుగా...

కాని దేశ పునర్ నిర్మాణంను గూర్చి నాకు ఇష్టమైన ప్రవచనం యెషయా 66:7-8లో అలంకారంగా వ్రాయబడింది.

యెషయా 66:7

ప్రసవ వేదన పడకమునుపు ఆమె పిల్లలను కనినది, నొప్పులు తగలకమునుపు మగపిల్లను కనినది.

యెషయా 66:8

అట్టి వార్త యెవరు విని యుండిరి? అట్టి సంగతులు ఎవరు చూచితిరి? ఒక జనమును కనుటకు ఒకనాటి ప్రసవ వేదన చాలునా? ఒక్క నిమిషములో ఒక జనము జన్మించునా? సీయోనుకు ప్రసవ వేదన కలుగగానే ఆమె బిడ్డలను కనెను.

ఎంత గొప్ప ప్రవచనము దీని ప్రకారం దేశం ఒక రోజులో పుడుతుంది. ఆ పురిటి నొప్పులు కొనసాగుతాయి. ఖచ్చితంగా అలానే జరిగింది. ఆ దినము 1948, మే 14 ప్రకటించబడింది. తరువాత రోజే పురిటినొప్పుల ప్రారంభం అయినాయి. ఈ కొత్త దేశం మీదికి తరువాత రోజే 5 అరబ్బు దేశాలు యుద్ధం ప్రకటించాయి. ఆ పురిటినొప్పులు ఇప్పటికి కొనసాగుతూ ఉన్నాయి.

# అధ్యాయం - 7
# హెబ్రీ భాష యొక్క పునరుజ్జీవం

**చా**లా సంవత్సరాలుగా నేను యాత్రికులను పరిశుద్ధ పట్టణం యాత్రకు తీసుకెళ్తూ ఉంటాను. వెళ్ళిన ప్రతిసారి యెరూషలేములో మృత సముద్ర గ్రంథపు చుట్టల మ్యూజియంకు తప్పక వెళతాను. దీనిలో ప్రధాన ఆకర్షణ గాజు బాక్స్‌లో పెట్టబడిన యెషయా గ్రంథపు చుట్ట.

సాధారణంగా అందరిని ఆ గ్రంథపు చుట్ట దగ్గరకు తీసుకెళ్ళాను. దానియొక్క ప్రాధాన్యతను తెలియజేస్తాను. మిగతా మ్యూజియం చూపించటానికి తీసుకువెళ్లాను. ఒక సంవత్సరం తరువాత నేను కొందరిని మ్యూజియంకు తెచ్చి ఆ యెషయా గ్రంథపు చుట్టలు దాటి వెళ్తుండగా, హఠాత్తుగా పెద్దగా హిబ్రూ భాషలో ఎవరో మాట్లాడం వినబడింది. ఎవరా అని తిరిగి చూడగానే అతడు 13 సంవత్సరాల కుర్రవాడు, అతడు వారి తల్లిదండ్రులతో ఉన్నాడు. ఆ పిల్లవాడు గ్రంథపు చుట్టవైపు చూపిస్తూ చదువుచున్నాడు. నేను అతను బార్‌మిట్స్‌లు కోసం అభ్యాసం చేస్తున్నాడు అనుకున్నాను. ఆ పండగలో లేఖనాలు చదువుట ఒక భాగం.

ఆ యౌవ్వనస్థుడిని వింటున్నప్పుడు నేను ఒక అద్భుతాన్ని చూసాను. నాకు తెలిసి ఈ వయస్సులో ఉన్న గ్రీకు అబ్బాయి గ్రీకు రచనలైన హోమర్ (8వ శతాబ్దపు) చదవలేడు. మరియు అమెరికా బాబు లేక బ్రిటిషు బాలుడు బ్రిటన్ చాసర్ (14వ శతాబ్దం) చదవలేరు. కాని ఈ అబ్బాయి 2,000 సంవత్సరాల నాటి హిబ్రూను చదువుచున్నాడు.

అది ఎలా సాధ్యం అయింది? బైబిల్ హెబ్రీ భాష గతించిపోయి మరల పునరుజ్జీవింపబడింది. అది ఈ రోజు ఇశ్రాయేలు దేశ భాషగా ఉంది.

# హెబ్రీ భాష యొక్క మరణం

నా కథలోకి వెళ్ళిపోతున్నాను. దానిని ముందు బైబిల్ కాలంలోకి ఒకసారి మనం వెళదాం.

యూదుల ప్రపంచమంతా చెదరిపోయి కొన్ని శతాబ్దాల వరకు వారు వారి భాష మాట్లాడలేదు. ఐరోపా ఉన్నవారు జర్మన్ భాషను, హెబ్రీ భాషలో కలిపి మెద్దిష్ అనే కొత్త భాషను తయారు చేసుకున్నారు. మరియు మెటిటేరియన్ ప్రాంతములో ఉన్న ప్రజలు స్పానిష్‌తో హెబ్రీ భాషను కలిపి లాడినో అనే క్రొత్త భాషను తయారు చేసుకున్నారు.

తోరా చదివే సమాజ మందిరములలో మాత్రమే హెబ్రీ భాష పరిమితమైనది. 20వ శతాబ్ద ప్రారంభ సమయమునకు చాలా మంది యూదులు తోరా అర్థం చేసుకోలేని పరిస్థితిలో లేరు. ఇది అన్యుడు క్యాథలిక్ పూజకు హాజరైన విధానంగా తయారైంది.

కాని అంతా ఆశ్చర్యంగా మారిపోయింది. ఆ క్రమంలో అంత్యకాలపు ప్రాముఖ్యమైన ప్రవచన నెరవేర్పు ప్రారంభమైనది.

# కీలకమైన ప్రవచనం

హెబ్రీ భాష పునరుద్ధరనకు సంబంధించిన అతి ప్రాముఖ్యమైన ప్రవచనం జెఫన్యా 3:9 నేను ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటాను.

“అప్పుడు జనులందరు యెహోవా నామమునుబట్టి ఏక మనస్కులై న్యూ ఇంటర్‌నేషనల్ తర్జుమాలో వారి మాటలకు పరిశుద్ధపరుస్తాడని, ఇంగ్లిష్ ట్రాన్స్‌మిషన్ తర్జుమాలో నేను ప్రజలను మాటలను పరిశుద్ధంగా మారుస్తానని మరియు లివింగ్ బైబిల్ పారాఫ్రేబిస్ తర్జుమాలో నేను తిరిగి వచ్చే ప్రజలందరి భాషను హెబ్రీ భాషగా మారుస్తాను దాని అందరు దేవుడిని హెబ్రీ భాషలో దేవున్ని ఆరాధిస్తారు.

అన్ని తర్జుమాలలో ప్రపంచంలో చెదరిన యూదు ప్రజల మరల చేర్చబడి వారందరు ఒక భాషలో అనగా బైబిల్ హెబ్రూ భాషలో మాట్లాడతారని అర్థాన్ని తెలియజేస్తున్నాయి. అందరు బైబిల్ హెబ్రీ మాట్లాడటం వెయ్యేండ్ల పాలనలో





జరుగుతుందా లేదా శాశ్వతరాజ్యంలో మాట్లాతారో లేఖనాలలో ఖచ్చితంగా తెలుపబడలేదు.

ఉదాహరణకు యెషయా 19:18లో వెయ్యేండ్ల పాలనలో కనాను భాషతో మాటలాడుచూ యెహోవా వారిమని ప్రమాణము చేయు 5 పట్టణములు ఐగుప్తులో ఉండును. మరియు జెఫన్యా 3:9లో చెప్పిన మన కీలకమైన ప్రవచనం (జెఫన్యా 3:8)లో దేవుడు తన ఉగ్రతను కుమ్మరించుట వలన జరిగింది. అయితే శ్రమల కాలం గూర్చి మాట్లాడాలంటే వెయ్యేండ్ల పాలనకు ముందే ఒక ప్రాపంచిక భాషే ఏర్పరచబడి ఉంటుంది.

మరియు జెకర్యా 8:23 ప్రకారం వెయ్యేండ్ల పాలనలో ఆయా భాషలు మాటలాడు అన్యజనులలో ఏడేసిమంది యొక యూదుని చెంగుపట్టుకొని దేవుడు మీకు తోడుగా ఉన్నాడు అని అంటారు. దీనినిబట్టి అన్ని దేశాల భాషలు వెయ్యేండ్ల కాలంలో నిలిచియుంటాయి. ఒకే భాషగా మారటం అనేది నిత్యత్వంలోనే సంభవిస్తుంది.

కాని, దేవుడు చేసిన అద్భుతాలలో మరియు జెఫన్యా 3:9లోని ప్రవచన నేర్పు ఈ బైబిల్ హిబ్రూ భాష పునరుద్ధరణ. దీనినిబట్టి చూస్తే ఇలా అతి ప్రాచీనమైన నూతన దేశాలలో పునరుద్ధరించబడింది అనటానికి ఒక హిబ్రూ భాష ఉదాహరణ ప్రపంచంలో ఏ భాష ఇలా పునరుద్ధరించబడలేదు. ప్రాచీన భాషను ఇప్పుడి నూతన దేశాలలో హిబ్రూ మాట్లాడే భాషగా మారటం నిజంగా ఒక చరిత్రే.

# కీలకమైన వ్యక్తి

హిబ్రూ భాష పునరుద్ధరణ యొక్క అంకురార్పన 1858లో లూధియానాలోని ఒక సాంప్రదాయక యూదుల కుటుంబంలో జన్మించిన ఒక బాబు ద్వారా జరిగింది. ఈ ప్రాంతం అప్పటిలో రష్యాలో ఉంది. అతని పేరు ఎలియేజర్ మేచ్చక్ పెర్ల్‌మాన్. ఎలియేజర్ 5 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు అతని తండ్రి క్షయవ్యాధితో చనిపోయాడు. కొన్ని సంవత్సరాల తరువాత ఆ బాబు వారి అమ్మయొక్క ఒక ధనవంతుడైన బంధువు వద్దకు పంపబడ్డాడు. అతడు ఒక కఠినమైన యజమాని ఆ బాలుడుకి 13 సంవత్సరాలు రాగానే బార్ మిజ్వ జరిగింది మరియు అతనిని బెలారస్‌లోని యెశివాకు (రబ్బీము శిక్షణ పాఠశాలకు) పంపబడ్డారు. అక్కడ ఈ బాలుడుపైన ఒక యౌవ్వనస్థుడైన రబ్బీ ప్రభావంపడింది. ఈ రబ్బీ యూదా జ్ఞానోదయ ఉద్యమములో ముఖ్యమైనవాడు.

# ఒక కీలకమైన ఉపాధ్యాయుడు

ఒక రోజు ఒక రబ్బీ ఎలియేజరును క్లాస్ అయిపోయిన తరువాత ఉండమన్నాడు. అందరు పిల్లలు వెళ్ళిపోయిన తరువాత రబ్బీ ఒక పుస్తకాన్ని అతనికి ఇచ్చి గట్టిగా చదవమన్నాడు. అది రాబిన్ క్రూనో యొక్క హెబ్రీ అనువాదం. దానిని చూచి ఎలియేజర్ ఆశ్చర్యపోయాడు ఇది 1872లో జరిగిన సంఘటన.

ఎలియేజర్ ఆశ్చర్యానికి కారణం అప్పట్లో సాంప్రదాయక యూదుల ప్రకారం హెబ్రీభాష పరిశుద్ధమైన భాషగా యెంచేవారు మరియు అది సమాజమందిరంలో మరియు రబ్బీయుల రచనలతో మాత్రమే వాడేవారు. సాధారణ ఉపయోగాన్ని దేవుని వ్యతిరేకముగా మరియు దైవ దూషణగా భావించేవారు. ఒక రకంగా ఇది యూదా మతం మీద దాడిగా భావించేవారు.

అయితే ఎలియేజర్ హెబ్రీను ప్రార్థనా భాషగా మాత్రమే తెలుసు, దానిని సాధారణంగా కూడా వాడవచ్చని కూడా తెలుసుకున్నాడు. దీనినిబట్టి హెబ్రీ సాధారణ వాడుక భాషగా మార్చాలని నిర్ణయించుకొన్నాడు. ఆయన జీవన చరమాంకంలో ఇలా వ్రాసుకొన్నాడు. "ఎప్పుడైతే రాబిన్‌సన్ క్రూస్ హెబ్రీ పుస్తకాన్ని చూసానో అప్పటి నుండి ఆ భాష జీవంగల భాష అని నమ్మి ఆ భాషను ప్రేమించాను ఆ ప్రేమ నాలో భాషపట్ల ఆరని మంటను రేకెత్తించింది".

# కీలకమైన సందర్భం

ఎలియేజర్ మద్దిష్ భాషలో మాట్లాడుతూ పెద్దవాడయ్యాడు. అతను అత్యంత ప్రతిభావంతుడు. అతడు 3 సంవత్సరముల వయస్సులోనే హెబ్రీ లేఖనాలు, ప్రార్థనా పుస్తకాలు చదివేవాడు. కాని అది రోజు వారు మాట్లాడే భాషగా మాత్రం లేదు. దానికి కారణం అది పవిత్రమైనది అనే నమ్మకం ఒక్కటే గాదు గాని, ఆ భాషలో ఇప్పటి సంభాషనకు సరిపడినన్ని మాటలు లేవు.

గణాంకాల ప్రకారం 1880లో 50 శాతం మంది మగ యూదులు మాత్రమే సమాజ మందిరంలో చెప్పే హెబ్రీని అర్థం చేసుకోగలిగేవారు. ఒక 20శాతం మంది మాత్రమే హెబ్రీ చదవడం వ్రాయటం వచ్చినవారు. ఆ కాలంలో యూదా కవి యెహోవా లిబి గోర్డాన్ (1830–1892) వ్రాస్తూ "బహుగా నేనే చివరి సీయోను కవిని మీరే చివరి చదువరులు" ఆయన హెబ్రీ సాధారణ వాడుక భాషగా లేక రచనా భాషగా మారాలనుకొనే వారిలో ఒకడు.





హెబ్రీ భాష వాడుక తక్కువగా వాడటం వలన అది నేర్పులేని భాషగా మారిపోయింది. ఎలియేజర్ జీవిత చరిత్ర వ్రాసిన వారిలో కొందరు ఇలా వ్రాశారు.

యువ రచయితలు మద్దిష్ భాషలో వ్రాయటానికి ఇష్టపడుచున్నారు. లేక మంచి కళాత్మకంగా ఉండే ఐరోపా భాషలలో రచనలు చేయటానికి ఇష్టపడుచున్నారు. దీనికి వ్యతిరేఖంగా హెబ్రీ భాష ఎండిన, కఠినమైన మరియు ఒట్టి భాషగా పరిశోధికులు చూస్తున్నారు. అనుదిన వాడకంలో ఎవరు హెబ్రీ వాడలేదు. అయితే సాంప్రదాయక యూదులు ఈ భాష మాటలాడకపోవటానికి అర్థం ఉది. అది ఈ పరిశుద్ధ బాషకు ఎక్కడ తప్పుగా వాడతామోనని భయం కలవారు ఉదా:- "ఆ చెత్తను తీసివేయి"

మోషే లిలిన్‌బ్లమ్ (1843–1910) ఎలియేజర్‌కు రాబిన్సన్ క్రూస్ హెబ్రీ పరిచయం చేసిన సమయంలో ఆయన హెబ్రీ శాఖాధిపతిగా ఉన్నాడు. మరియు రాబోవు భాష గూర్చి దిక్కుతోచక ఉన్నాడు. ఆయన ఒక పత్రికలో వ్రాస్తూ "హిబ్రూ భాష సమయం అయిపోయింది. దానికి ఇక ఏ ఉద్దేశ్యం లేదు. దానికి యూదుల జీవితంలో ఏ పని లేదు".

# కీలకమైన కుటుంబం

ఎప్పుడైతే ఎలియేజర్ యూద భాష పునరుజ్జీవం కోసం ఆలోచనలో ఉన్నాడని తెలిసిందో వారి మామయ్య ఎలియేజర్ యెషియా నుంచి తీసివేసి అతనిని వదిలివేశాడు. ఎలియేజరు ఏమి చేయాలో తెలియక చివరకు రష్యాలో ఒక సమాజ మందిరంలో ఉన్నాడు. అక్కడ ఎలియేజరు సాల్మన్ జోనా అనే గొప్ప వ్యక్తిని కనుగొన్నాడు. మరియు ఆయన ఎలియేజర్‌ను తన కుటుంబంతో ఉండవలసినదిగా ఆహ్వానించాడు. జోనా ఒక పెద్ద విస్కీ వ్యాపారి. ఆయనకు ఆరుగురు పిల్లలు, పెద్దమ్మాయి దెబోరాకు 18 సంవత్సరాలు.

తరువాత రెండు సంవత్సరాలు ఎలియేజరు ఆ కుటుంబంతో జీవించాడు. దెబోరా అతనికి ఫ్రెంచ్, జర్మన్, రష్యా భాషలు నేర్పించింది. ఆ సమయంలో దెబోరా అంటే అతనికి అభిమానం కలిగింది.

ఎలియేజరు 16 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు అతనిని దత్తత తీసుకొన్న తండ్రి అతనికి లాటివా స్కూలులో చదివించాలని అనుకొన్నాడు. దీనితో ఎలియేజరు ఈ కుటుంబంతో సంబంధం తెగిపోలేదు.

ఒక ముఖ్య విషయమేమంటే జోనా వారి కుటుంబంతో ఉండేటప్పుడు ఎలియేజరుకు తరుచుగా దగ్గు వచ్చేది.

# కీలకమైన సంఘట

ఎలియేజరు ఆ స్కూలు చదువు అతని జీవితంలో ఒక కీలక ఘట్టము. ఆ సమయంలో అతనికి జాతీయత అనునది తెలుపబడింది. ఆయన దానికి ఉన్మాది అయిపోయాడు.

1877లో బాల్కన్స్‌ను విడిపించటానికి రష్యా ఓటోమన్ సామ్రాజ్యం మత యద్ధం చేసింది. జాతీయత అనే దానికి అర్థం "ప్రతీ దేశానికి ఒక రాజ్యం". ఇదే యుద్ధకారణం మరియు దీనివలనే మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది.

ఈ బాల్కన్స్ యుద్ధం ద్వారానే యూదులకు కూడా ఒక దేశం కావాలనే ఆలోచన ఎలియేజరుకు వచ్చింది. అన్ని దేశాలకు లాగా యూదులకు ఒక దేశం ఉండాలని అతను భావించాడు. ఆయన దానిని వివరిస్తూ...

బల్గేరియన్ల స్థితి మరియు వారి భవిష్యత్ స్వేచ్ఛనుగూర్చి ఆ పత్రాలను గంటలకొద్ది చదువుచున్నప్పుడు ఒక మెరుపువలె నా ముందు ఒక కాంతి కనపడింది. మరియు నాకు ఇశ్రాయేలును మరియు మీ పితరుల భాషను పునరుద్ధరించు అనే స్వరం వినపడింది. అప్పటినుంచి నా బలము సమయం ఇశ్రాయేలును మరియు పితరుల భాషను పునరుద్ధరించటం మీద పెట్టాను.

# ఒక కీలకమైన నిర్ధారణ

1878, 20 సంవత్సరములలో వయసులో ఎలియేజరు వైద్యశాస్త్రము చదువుటకు పారిస్ వచ్చాడు. కాని తన మనసంతా పాలస్థీనా అని పిలువబడే తన స్వంత దేశం మీద ఉంది. అతని కోరిక అంతా హిబ్రూ భాషను సాధారంగా మాట్లాడే భాషలా వాడటం మీదే.

కాని దగ్గు వలన అతని ఆశలు అడియాశలు అయినాయి. అతను వైద్యుడిని కలిసినప్పుడు క్షయ రోగము వచ్చినదనే భయంకరమైన విషయం ఆయనకు తెలియబడింది.

అప్పుడు వెంటనే దెబోరాకు ఉత్తరం వ్రాస్తూ నేను మరణానికి అప్పగించబడిన వ్యక్తిలాగా ఉన్నాను మరియు అందువలననే రాత్రింబవళ్ళు నిద్రాహారాలు లేకుండా





యూదుల వారి పితరుల దేశానికి తిరిగి రావలసిన అవసరత గూర్చి కారణములు వ్రాస్తున్నాను. తరువాత తన గొప్ప తాపత్రయము గూర్చి వివరిస్తూ...

మనకు మన సొంత రాజ్యం, రాజ్యపాలన కావాలంటే మనల్ని అందరిని ఒకటి చేసే భాష ఉండాలని నేను నిర్ణయించుకున్నాను. ఆ భాష హెబ్రీ భాష అంటే రబ్బీలు మరియు పరిశోధకులు వాడే హెబ్రీ కాదు. మన దైనందిన జీవింలో వాడే హెబ్రీ భాష మరణించిన ఆ భాషను మరల బ్రతికించుట అంత సులువు కూడా కాదు.

ఆ ఉత్తరంను ముగిస్తూ తన లక్ష్యంను వ్రాశాడు. "రోజులు తక్కువగా ఉన్నాయి చేయవలసింది చాలా ఉన్నది".

తను దెబోరాకు వ్రాసిన తరువాత ఉత్తరంలో బెన్ యెహూదా అని సంతకం పెట్టాడు. దానిగూర్చి వివరిస్తూ "కొత్త సంతకం పెట్టానని ఆశ్చరపోవద్దు. అది నా రచనలన్నిటికి ఆ పేరు ఉంటుంది. రాబోవు రోజుల్లో అసలు పేరు పెడతాను.

అతని క్రొత్త పేరుకు రెండు అర్థాలు ఉన్నాయి. అతని తండ్రి పెట్టిన పేరు లైబ్. యెహూదాకు అది మద్దీష్‌లో అర్థం, మరియు బెన్-యెహూదా అంటే యెహూదా కుమారుడు అని, కాని యెహూదా అంటే హెబ్రీలో యూదా అని, అయితే కొత్తపేరు యూదా కుమారుడు అని అంటే పితరుల దేశ కుమారుడు అని అర్థం.

# కీలకమైన వ్యాసము

బెన్-యెహూదా 21 సంవత్సరంలోనే అనగా 1879లో పేరున్న వియన్నా పత్రికలో "బర్నింగ్ క్వశ్చన్" అనే వ్యాసం ప్రచురితమైనది. దానిని ఆ సంపాదకుడు "వైటీ క్వచ్చన్"గా మార్చాడు. ఈ వ్యాసం యూదులు వారు స్వంత రాజ్యానికి తిరిగి రావాలని పిలిచే ఒక ప్రకటనలాంటిది.

ఆ వ్యాసంలో బెన్-యహూదా హెబ్రీ భాష దైనందిన మాట్లాడే భాషగా మారాలని ప్రకటించిన మొదటి వ్యక్తి. ఆ వ్యాసం వ్రాస్తూ ఆయన జాతీయత అనే పదానికి లైమిట్ అనే క్రొత్త హెబ్రీ పదం కనుగొన్నాడు. ఆ వ్యాసంకు ఆయన ఎలియేజర్ -బెన్-యెహూదా అని సంతకం చేశాడు.

సాంప్రదాయక యూదులు ఇతని మీద ఆగ్రహించారు మరియు ఇతనిని ఒక అన్యస్తుడని మరియు పరిశుద్ధ భాషను ఎలా దైనందిక భాషగా మార్చాలనుకొనే

సిగ్గుమాలిన వాడని అన్నారు. అయితే బెన్-యహూదా బెదిరిపోలేదు. అతన్ని నిందించిన వారికొరకు “మనం ఇంకా పాఠాలు నేర్చుకోలేదు” అనే వ్యాసం రాశాడు.

ఆ వ్యాసంలో యూదులలో గల రాజకీయ మరియు తత్వశాస్త్ర పరమైన విభాగాలను గూర్చి వ్రాస్తూ, వారందరు ఒకటి అవ్వాలని తెలిపాడు. ఆయన వ్రాస్తూ మన కళ్ళు అన్ని నిశీతంగా ఉన్నాయి. కాని మనం చూడలేకపోతున్నప్పుడు మనం ఒకటి అవ్వకపోతే అంతం దగ్గరగా ఉంది. మన ప్రజల విమోచనకు అంతం దగ్గరలో ఉంటుంది. అయితే వారిని ఆయన ఒక ప్రశ్న వేశాడు. ఏ విషయం మనలను అందరిని ఐక్యం చేస్తుంది? దానికి జవాబు “మరలా ఇశ్రాయేలుకు వారి పునరావాసంగా చేసుకోవటమే.”

# కీలకమైన ఆవిష్కరణ

1880 బెన్-యెహూదా తన డాక్టరు సలహా ప్రకారం ఉత్తర ఆఫ్రికాలోని అల్జీర్స్ ప్రాంతములో ఉంటే తన ఆరోగ్యంకు ఆ ప్రాంతం సరిపోతుందని భావించాడు అది నిజమైంది.

కాని అక్కడ జరిగిన గొప్ప విషయం ఏమిటంటే – బెన్-యెహూదా కనుగొన్న భాషాపరమైన ఆవిష్కరణలు. అయితే ఇతనికి ఆ ప్రాంతంలో హెబ్రీ మాట్లాడే సెపార్టిక్ యూదులు కలిసారు. వారు మధ్యధరా సముద్ర తీర ప్రాంతంలో ఉంటారు. వారి హెబ్రీ భాష ఉచ్చారణకు, ఆస్కనాజిక్ వారి హెబ్రీ ఉచ్చారణకు చాలా తేడా ఉంది. వారి ఉచ్చారణ ఇతనికి అర్థంకాలేదు. ఇతని ఉచ్చారణ వారికి అర్థంకాలేదు. అయితే ఇతను వారి ఉచ్చారణ బాగా అవగాహన చేశాడు. అది అతనికి బాగా నచ్చింది. అది చాలా స్వాభావికంగా, సంగీతపరంగా పదాలకు మరియు చెవులకు శ్రావ్యంగా ఉంది. దీనినిబట్టి ఈ సెపార్టిక్ హెబ్రీ బైబిల్ సమయానికి దగ్గరగా ఉందని నిర్ధారించాడు. ఆ రోజు నుంచి అదే బోధించడం ప్రారంభించాడు.

### కీలక ప్రదేశం

ఉత్తర ఆఫ్రికాలోని వాతావరణం బెన్-యెహూదా ఆరోగ్యంకు బాగా సరిపోయింది. అయితే క్షయ కారణంగా తను చనిపోవలసి వస్తే, తను తన స్వంత దేశంలో చనిపోవాలని నిర్ణయించుకొని పాలస్తీనా వెళ్ళి యెరూషలేములో నివసించాలని నిర్ణయించుకొన్నాడు.





జబ్బులో ఒక వ్యక్తి ఈ నిర్ణయం నమ్మరానిదిగా అనిపిస్తుంది. ఎందుకంటే పాలస్తీనా అనేది ఉపయోగములేని భూమి అక్కడ చాలా కష్టాలు ఉన్నాయి. యెరూషలేము జబ్బులకు నిలయం అక్కడ మురుగు అంతా రోడ్డులమీదే పారుతుంది.

అక్కడకు బయలుదేరక మునుపు బెన్-యెహూదా దెబోరాను వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు సాల్మన్ జోనాకు ఉత్తరం వ్రాశాడు. ఎందుకంటే ఆ ప్రాంతంలో కష్టాలు పరిస్థితులు వలన జబ్బులు వలన చనిపోయే అవకాశం ఉంది. ఈ ఉత్తరం వ్రాసే ముందు 7 సంవత్సరాలనుండి వారు కలువలేదు. అయితే దెబోరా ఉత్తరం వ్రాస్తూ వివాహము త్వరగా చేసుకుందామని తెలియజేసింది. ఆమె బైబిల్‌లో రూతు మరియు నయోమి వలె ఉండటానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసింది.

కైరోలో 1881లో వారు వివాహం చేసుకున్నారు. అప్పటికి ఆమెకి 27 సంవత్సరాలు అతనికి 23 సంవత్సరాలు. మరియు ఆమె పేరు దెబోరాకు బదులు హెబ్రీ పేరు దెవోరాగా మార్చాలని నిర్ణయించుకున్నారు. మరియు వారు హెబ్రీ తప్ప వేరే భాష మాట్లాడకూడదని కూడా నిర్ణయించుకున్నారు. దెబోరాకు కొంచెము హెబ్రీ వచ్చిన దైనందిక మాటలు హెబ్రీలో లేకపోయినా ఆమె ఒప్పుకుంది. దీనివలన వారి మధ్య సంజ్ఞలు హావభావాలతో వారు కొన్ని సంవత్సరాలు మాట్లాడుకున్నారు.

వారు వెంటనే 1881లో పాలస్తీనాలోని జప్పా పోర్చుకు చేరుకున్నారు. అక్కడనుంచి వారు యెరూషలేముకు వెళ్ళారు. అక్కడ వారు 41 సంవత్సరాలు ఉన్నారు. చాలా సంవత్సరాల తర్వాత తనకు రెండు విషయాలలో విచారణ ఉందని వ్రాశాడు. అవి ఓదార్చలేనివి అని వాటిలో ఒకటి తాను యెరూషలేములో పుట్టకబోవటం మరియు తన పుట్టగానే మొదటిగా హెబ్రీలో మాట్లాడకపోవటం.

# కీలకమైన పట్టణం

రోమీయుల చేత బయటకు బహిస్కారము చేయబడి 2000 సంవత్సరాలు వారు ప్రవాసులు తిరుగుచున్న కాలమంతా వారు పస్కాబలి పండగ వచ్చే సంవత్సరం యెరూషలేము చేసుకుంటాం అనే ప్రార్థన చేశారు. ఆ ప్రార్థనకు దేవుడు ఎలియేజరు మరియు దెబోరా యెడల దేవుడు సమాధానం దయచేశాడు. అయితే ఎలా యెషయా 62:3లో చెప్పినట్లు “నీవు యెహోవా చేతిలో భూషణ కిరీటం గాను ఉందువు”

మరియు యెషయా 62:7 "లోకమంతట దానిని ప్రసిద్ధి కలుగజేయుటకు" లేఖనములలో చెప్పినట్లుగా లేదు.

దానికి బదులుగా వారికి ఎలాగైతే హెచ్చరించారో అలానే ఉంది. యెరూషలేము 25,000 మంది జనాభా గలిగిన చిన్న పట్టణము మరియు వారందరు మురికిలో జీవిస్తున్నారు. యూదులు వారిలో సగం మంది ఉన్నారు. వారు వంకర సందులలో ఒకరికి ఒకరు సంబంధం లేకుండా ఉన్నారు. యెహూదా యొక్క ముఖ్య నిరాశ ఏమంటే – అక్కడ వారు లాడినో, మద్దిష్, అరబిష్ మరియు రష్యన్ భాషలు మాట్లాడుచున్నారు కాని –ఒక్కరు కూడా హిబ్రూ మాట్లాడుటలేదు.

మొదట వారు సాంప్రదాయక యూదులులా షెపార్టిక్ యూదులలా వస్త్రధారణతో సబ్బాత్, సమాజ మందిరంలో కోషార్ చట్టాలను పాటిస్తూ ఉన్నారు. కాని దాని వల్ల ఏ ఉపయోగం కనిపించలేదు. కాని ఒక యూదునిగా హెబ్రీ భాషను పునరుద్ధరించే లక్ష్యంగా ముందుకు సాగాడు. దాని పర్యవసానంగా సాంప్రదాయక యూదులు ముఖ్యంగా ఆష్నాజిస్ (ఐరోపా యూదులు) వీరిని బహిస్కరించారు.

దీని కారణంగా బెన్–యెహూదా మరియు ఆయన భార్య వీరు మరల ఐరోపా వారిలాగా మరియు వస్త్రధారణకు మారారు. దీనికి అనుగుణంగా బెన్–యెహూదా తన రింగుల జుట్టును కత్తిరించి, పిల్లి గడ్డంలా గడ్డం చేసుకొని అంగీని తీసివేసి సూట్ డ్రస్‌లలోకి మారిపోయారు. దీనివలన సాంప్రదాయక యూదుల దృష్టిలో వారు అన్యులులాగా మారారు.

బెన్–యెహూదా తన కోరిక మీద దృష్టి సారించాడు. తన యొక్క లక్ష్యంను పెద్ద బోర్డు మీద రాజుకున్నారు (రోజులు తక్కువ చెయ్యవలసినది చాలా గొప్ప ఉండి). ఆయనకు ఎదురుగా గోడకు దానిని వ్రేలాడదీశాడు. తను నిలిచి ఉండే బల్ల ఎదురు దానిని నిలిపాడు (దాని వలన తన నిలబడతానని వాదించేవాడు). అలా దాని ముందు నిలుచనే రోజుకి 15 నుండి 19 గంటలు పనిచేసేవాడు.

## కీలకమైన ప్రణాళిక

బెన్–యెహూదా ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా,ధృడముగా, క్రమముగా చేయాలని యెరూషలేము రాగానే నిర్ణయించుకొన్నాడు. ఆ ప్రణాళికలోని కొన్ని అంశాలు.





- ప్రతి గృహంలో హెబ్రీ భాష మాట్లాడే విధంగా ప్రోత్సహించటం.
- ఒక హెబ్రీ పత్రికను ప్రారంభించి, వార్తలు హెబ్రీలు ప్రచురించడం మరియు క్రొత్త హెబ్రీ పదాలు కనిపెట్టడం.
- పాఠశాలలో హిబ్రూ బోధించటం మరియు మాట్లాడే విధంగా చేయటం.
- ప్రతిరోజు వాడుకకు హెబ్రీ నిఘంటువును తయారు చేయటం.

## గృహంలో హెబ్రీ భాష

గృహంలో హెబ్రీ మాట్లాడాలి అనే ప్రణాళిక బెన్–యెహూదా మొదట తన గృహం ద్వారా ప్రారంభించాడు. తన ఇంట్లో హెబ్రీ తప్ప వేరే భాష మాట్లాడకూడదని నియమం పెట్టారు. దీని ద్వారా వారి కుటుంబం అందరికి మార్గదర్శకంగా ఉండాలని భావించాడు. తరువాత దెవోరా గర్భం దాల్చింది. అప్పుడు అతను ఆమెకు పుట్టబోయే బిడ్డ 2000 సంవత్సరాల తరువాత పుట్టబోయే నిజమైన హెబ్రీ బిడ్డ అని ఆ బిడ్డ బైబిల్ హెబ్రీ మాత్రమే వింటాడని ప్రకటించాడు. దీని ప్రకారం తోటి పిల్లలు ఉండరు. ఇంట్లో అంతే ఏకాంతవాసము.

తన స్నేహితుల ఇతని మూఢభక్తిని చూసి ఆశ్చర్యపోయారు. ఇలా అయితే పిల్లవాడు మూగవాడు గాని లేక వెదవగాని మారిపోతాడని, తను మనస్సు మార్చుకోమని బెన్–యెహూదాని బ్రతిమాటాడారు కాని బెన్–యెహూదా చలించలేదు.

1882లో దెవోరా మొదటి పిల్లవాడికి జన్మనిచ్చింది. ఆ పిల్లవాడికి బెన్–జియోన్ బెన్–యెహూదా అని పేరు పెట్టారు. దాని అర్థం సీయోను కుమారుడు మరియు యూదా కుమారుడని. బెన్–యెహూదా తాను వాగ్దానం చేసుకున్నట్లు ఆ పిల్లవాడిని ప్రత్యేకంగా వేరుపరచి అతను ఏ భాష వినకుండా పెంచాడు.

పిల్లవాడిని అలా పెంచటాన్ని స్నేహితులు మరియు బంధువులు వ్యతిరేకించారు. బెన్–జియోన్ మాట్లాడతానికి 4 సంవత్సరాలు వరకు అందరి వేదింపులు భరించారు. తరువాత ఆ పిల్లవాడి 4వ పుట్టినరోజు ఆ బాబు అబ్బా (తండ్రి) అనే మాట పలికాడు. అక్కడనుండి ఆ బాబు ఆ తండ్రిలాగా మాట్లాడాడు అతను కూడా ఇంట్లో వాటికి కొత్త పేర్లు పెట్టడం ప్రారంభించాడు.

# హెబ్రీ పత్రిక

యెరూషలేము చేరగానే బెన్–యెహూదా క్రొత్త పత్రికను ప్రారంభించాడు. అది అతని ప్రణాళికలో భాగంలో మాత్రమే కాక, తను జీవించుటకు కావలసిన ఆదాయం కొరకు సామాన్య జనానికి ఈ పత్రిక బాగా నిచ్చింది. వారు అంతకు ముందు హెబ్రీలో ఇలాంటి పత్రిక చూడలేదు. పాలస్థీనాలోని గ్రామాలలో ప్రజలు దీనిని బాగా ఇష్టపడ్డారు. కాని సాంప్రదాయవాదులు దీనిని నాశనం చేయాలని చాలాసార్లు ప్రయత్నించారు.

పత్రిక ప్రచురణలో భాగంగా బెన్–యెహూదా చాలా క్రొత్త పదాలు కనుగొన్నాడు. అతనికి 'పత్రిక'కు పేరుకు గల పదం వెదకటం యెరూషలేములో 'మిశ్చవ్–మెట్' అనే పదం వాడేవారు. దాని అర్థం 'ఆ కాలపు ఉత్తరము' బెన్–యెహూదాకు ఈ పదం మోటుగా అనిపించింది. కావున అతను 'కాలము' అనే హిబ్రూ పదాన్ని తీసుకొని దానిలో మార్పులు చేసి 'ఇట్టన్' అనే మాటను పేరుతో ప్రారంభించాడు. అది అందరికి చాలా అమోదయోగ్యమైనది.

అతను సైనికుడు, విమానం, ఆటలు, బొమ్మలు, ఐస్‌క్రీమ్, జెల్లి, ఆమ్లెట్, రుమాలు, కందువ, సైకిలు ఇలాంటి వందల మాటలకుఈ హెబ్రీ మాటలు తయారు చేయవలసి ఉంది.

కొన్నిసార్లు కొన్ని క్రొత్త పదాలు నిరాకరించబడ్డాయి. అలాంటి ఒక మాట టోమాటో కొరకు వాడబడింది. సాధారణంగా అక్కడి వారు దాని అగ్భానిట్ అని పిలిచేవారు. దాని అర్థ: తీవ్రంగా ప్రేమించుట. బెన్–యహూదా ఆ మాట సరియైనది కాదుగా భావించి 'బడురా' అనే పదం వాడాడు. కాని హెబ్రీ మాట్లాడే వారు అగ్భానిట్ తానే సంతృప్తిచెందారు.

బెన్–యెహూదా స్వచ్ఛతావాది. అతను టెలిగ్రాఫ్ అనే పదాన్ని భాష్యాంతరేకంగా మార్చలేదు. అతను కనిపెట్టే ప్రతిపదం హెబ్రీ మూల అర్థం నుంచే తయారు చేయబడింది.

# వ్యతిరేకత

వ్యతిరేకుల చర్యలకు బెన్–యెహూదా ఎప్పుడు క్రుంగిపోలేదు. సాంప్రదాయ వాదులు, వారి పరిశుద్ధ భాషను వాడుక భాష చేస్తున్న అతనిమీద చాలా అడ్డంకులు కలుగజేశారు.





ఒకానొక సమయంలో ఆస్కనాజిక్ నాయకులు, ఆట్టామన్ పాలకుల దగ్గరకు వెళ్ళి బెన్–యెహూదా మీద ద్రోహం నేరం మోపారు. వారు పత్రికలో ఒక భాగాన్ని తప్పుగా వక్రీకరించి కేసు వేశారు. దానివలన అతను అరెస్టు చేయబడి, తీర్పు తీర్చబడి, నేరము చేసినవానిగా మోపబడ్డాడు. తరువాత జామీను మీద విడిపించబడ్డాడు. మరియు పత్రికను నిలిపివేశారు. ఈ ప్రమాద పరిస్థితినుంచి అతని బారోన్ ఎడ్‌మండ్ డే రోతిషీల్ట్ (1845–1934) అనే ఫ్రెంచ్ ఫిలాంత్రఫిస్ట్, ఈయన యూదా ఉద్యమకర్త, లాయర్లకు, న్యాయమూర్తికి లంచాలు ఇచ్చి బెన్–యెహూదాను కాపాడాడు. ఈ చట్టపరమైన సంక్షోభంలో ఆస్కనాజిక్ నాయకులు, బెన్–యహూదా కుటుంబాన్ని వెలివేశారు.

లౌకిక యూదులు అంత ఆగ్రహంగా లేరు గాని కఠినంగా యధావిధిగా ఉన్నారు. దానికి కారణం ఈ విషయం పట్ల వారికి ఆసక్తి లేకపోవడమే.

మరియు 1890 మరియు 20వ శతాబ్దం మొదటి భాగంలో యూదా ఉద్యమకర్తలు తరువాత మానవతావాదులుగా, సామ్యవాదులుగా, కమ్యూనిష్టుగా, నాస్తిక వాదులుగా మరియు అతీంద్రయ శక్తులు లేవు అనే వారిగా మారిపోయారు. వారికి బైబిల్ హిబ్రూ మాట్లాడలనే ఆసక్తి వారికి లేదు.

జియోనిజం (యూదావాదం)కు మూల పురుషుడు దియోడోర్ హెర్జిల్ (1860–1940) వీరికి ఒక మంచి ఉదాహరణ. ఈయన లౌకిక వాది. ఈయన ప్రకారం హెబ్రీ అసాధ్యమైనది అని దానికన్నా జర్మన్ సులువైనది అని తెలియజేశాడు. మరికొందరు యూదులు మద్దిష్‌ను సమర్థించారు.

హెర్జిల్ అంటే బెన్–యెహుదా ఎక్కువ ఆరాధనా భావం ఉండేది. ఆయనను కలువటానికి చాలా సార్లు ప్రయాణాలు చేశాడు. కాని ఆయనను కలువలేకపోయాడు. జర్మన్ అధికారి అయిన క్రైజర్ విల్‌హెల్మ్ 2 పరిశుద్ధ నగరం దర్శనానికి 1898లో పాలస్తీనా వచ్చినప్పుడు ఆయనను కలవటానికి అవకాశం దొరికింది. అయితే హెర్జెల్ ఈ విషయం మీద ఎటువంటి ఆసక్తి చూపలేదు. ఆ సాయంత్రం హెర్జిల్ తన డైరీలో ఇలా వ్రాసుకున్నాడు.

ఒక మూఢభక్తి కలిగిన ఒకనిని కలిసాను. మన పోరాటంలో భాగంగా హెబ్రీ భాషను మన దేశ భాషగా గుర్తించాలని నన్ను ఒప్పించడానికి ప్రయత్నించాడు. ఇది హాస్యస్పదమైన విషయం.

# నమ్మకమైన ఇద్దరు భార్యలు

ఎన్నో శ్రమలు కష్టనష్టాలను ఓర్చి కష్టసాధ్యమైన యుద్ధము జయించుటలో ఉన్న బెన్-యెహూదాకు అతని ఇద్దరు భార్యలు సహకారం మాటలతో చెప్పలేనిది.

దెబోరా ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. మరియు అతనికి పత్రిక సంపాదకత్వంలో తోడుగా ఉంది. ఆమె తన తోటి పొరుగువారి నుంచి తిరస్కారము పొందింది. మరియు అందరికి ఆహారం అందించే అంత ధనము కూడా వారికి లేకుండా ఉండేది. అయిన బెన్-యహూదా ఆమెను "ఈ రెండు వేల సంవత్సరాలలో మొదటి హెబ్రీ తల్లిగా చెప్పేవాడు. దానికి కారణం హెబ్రీ భాషను మాత్రమే మాట్లాడే బిడ్డకు జన్మనిచ్చిన మొదటి తల్లి ఆమె".

దెవోరాకు తన భర్త క్షయవ్యాధి సోకి 37 సంవత్సరముల వయస్సులోనే 1891లో హఠాత్తుగా మరణించింది. బెన్-యెహుదా ఆమె గౌరవార్థం ఒక వారం తరువాత పత్రికలో యిర్మీయా 2:2ను ఉదహరించాడు. "అరణ్యములోను, విత్తనములు వేయదగని దేశములోను, నీవు చూపిన అనురాగమును నీ వైవాహిక ప్రేమను నేను జ్ఞాపకము చేసుకొన్నాను.

బెన్-యెహూదా దు:ఖం రెండు నెలల తరువాత వారి ముగ్గురు పిల్లలు చనిపోయినప్పుడు రెండింతలు అయ్యింది. అప్పటికి అతనికి 33 సంవత్సరాలు. అతనికి ఎంతో ఓదార్పు అవసరమైనది.

మరలా సహాయం జోనా కుటుంబం నుంచి వచ్చింది. దెవోరా చనిపోక ముందు తన సహోదరి పౌలాకు తన భర్తకు భార్యగా ఉండాలని ఉత్తరం వ్రాసింది. దీనిని చూసి సాల్మన్ జోనా, మరియు అతని భార్యకు ఇది వారి మరియొక కూతురి మరణ పత్రంలాగా అనిపించి భయపడ్డారు. ఆమె అక్కలాగా పౌలా కూడా భయపడలేదు. ఆమెకూడా బెన్-యెహుదాను ఇష్టపడింది.

మరియు ఆమె తన అక్క స్థానం భర్తీ చేయటమే కాకుండా తన గొప్ప కార్యంలో భాగస్థురాలు అయ్యింది. ఆమెకు అప్పటికి కేవలం 19 సంవత్సరాలే.

ఆమెతో పాటు వారి కుటుంబం అంతా యెరూషలేముకు తన నివాసం మార్చుకున్నారు.

పౌలా బెన్-యెహుదా ఉత్తరం వ్రాస్తూ తన అక్కలాగే తను కూడా తన పేరు మార్చుకోవాలనుకొంటున్నానని కావున హెబ్రీ పేర్లు తనకు పంపించమని





వ్రాసింది. బెన్-యెహూదా కొన్ని హెబ్రీ పేర్లు ఆమెకు పంపించమని వ్రాసింది. ఆమె హమ్దా అనే పేరును ఎన్నుకొంది. అది బాగా ఉందని కాదు గాని దానిని హెబ్రీ అర్థంనుబట్టి ఎన్నుకొన్నది. హమ్దా అనగా ప్రియమైన మరియు పోషించబడినది".

దెవోరా లాగానే హమ్దా కూడా అతనికి మంచి నమ్మకమైనదానిగా మంచి వనరుగా మద్దతుదారిగా, సహాయకురాలిగా ఉంది. ఆమె తన 30 సంవత్సరాలలో (1892-1922) ఆమె ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చింది. ఆమె ఐరోపాకు చాలా ప్రయాణాలు చేసి వారి రచనలకు వారి పరిశోధనలకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చింది. వారి నిఘంటువు ముద్రణకు ఒక ప్రముఖమైన జర్మన్ ప్రచురణకర్త సిద్ధపరిచింది కూడా ఈమె.

# హెబ్రీ నిఘంటువు

బెన్-యహూదా గొప్ప విజయం. హెబ్రీ భాషలో నిఘంటువును తయారు చేయటమే ఈ పనిలో ముందుగా అతను నిఘంటువుకు కొత్త పదాన్ని కనుగొనటమే. ప్రజలు అప్పటి వరకు సెఫర్‌మిలిమ్ అనగా (పదాల పుస్తకం) అని వాడేవారు. దానిని ఇతను మిలన్‌గా పేరు మార్చాడు. బెన్-యెహూదా తను జీవితకాలంలో ఎక్కువశాతం మరుగునపడిన హెబ్రీ పదాలను వెతకటంలోనే సాగింది. మరియు ఆయన ఆ మాటల మూలాలు వాటి వాడుక మరియు సంవత్సరాలుగా వాటిలో మార్పు ఎలా వచ్చిందో వాటి గూర్చి వెతికాడు.

ఆయన ఐరోపాలో మధ్య ప్రాశ్చ దేశాలలో అన్ని గ్రంథాలయాలను దర్శించాడు. మరియు మొదటి ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా వెళ్ళినప్పుడు తురుష్కుల హింసనుంచి తప్పించుకున్నాడు. ఆ దేశంలో గ్రంథాలయాలను చూడటానికి 4 సంవత్సరాలు ఉన్నాడు. ఆ గ్రంథాలయాలు ఎక్కువగా ఆ దేశంలో ఈశాన్యంలో ఉన్నాయి.

1914లో అతను పాలస్తీనా పారిపోయే లోపే 4,50,000 పత్రాలు సంగ్రహించాడు. మరియు వాటి అన్నిటిని కట్టగట్టి యెరూషలేములోని అమెరికా దౌత్యకార్యాలంలో జాగ్రత్తకొరకు ఉంచాడు. ఈ పత్రాలను ఈ రెండువేల సంవత్సరాలలో 40,000 పుస్తకాలను నుంచి సంగ్రహించాడు.

ఆయన మనం ఊహించిన నిఘంటువును కాదు గాని, ఒక విజ్ఞాన సర్వస్వముగా (ఎన్‌సైక్లోపీడియా)గా చేయాలనుకున్నారు. ఫ్రెంచ్, జర్మని, ఇంగ్లిషులో పదాలన్నిటి అర్థాలును హెబ్రీలో వివరణ ఇచ్చాడు. మరియు మాటలు మూలాలను కనుగొనటమే గాక, దానికి సంబంధించిన పదాలను కనుగొన్నాడు. ఆయన అన్ని పదాలకు వ్యతిరేఖ పదాలు, నానార్థాలను కూడా తయారు చేశాడు. గడచిన సంవత్సరాలలో మాటల అర్థాలు ఎలా మారుతూ వచ్చిందో కనుగొన్నాడు. మాటలలో వాక్యాలలో పదాలను ఎలా వాడాలో అద్భుతంగా వివరించాడు. ఉదాహరణకు లో అనగా 'కాదు' అని అర్థం. దీనికి 335 వ్యక్తీకరణలు ఇచ్చాడు. మరియు కెన్ అనగా "అవును" అని అర్థం. దీనికి 210 వ్యక్తీకరణలు ఇచ్చాడు.

1908 మొట్టమొదటి ప్రచురణలో అలిప్, బేత్ అనే పదాలు మాత్రమే ఉన్నాయి. హెబ్రీలో 22 అక్షరాలు ఉన్నాయి. ఒక మాటకు చివర వాటిని ఉపయోగిస్తే ఐదు రకాల అర్థాలు ఇస్తాయి.

## బెన్-యెహూదా విజయం

1917 నాటికి చనిపోయిన హెబ్రీ భాషను బతికించే స్థాయికి నిఘంటువు చేరింది. మరియు ఆయన తన లక్ష్యాన్ని ఇలా మార్చి వ్రాసుకొన్నారు. "నా దినం చాలా పెద్దది, నా పని దీవించబడింది".

తరువాత సంవత్సరం అతని కల నెరవేరింది. బ్రిటిషు వారు యుద్ధం తరువాత పాలస్థీనాను యూదుల దేశంగా ఇస్తామని బాల్‌ఫోర్ తీర్మానాన్ని నవంబర్ నెలలో జారీ చేశారు. తరువాత నెలలో 400 సంవత్సరాల తురిష్కుల పాలన నుండి విడిపించి అనుబంధ బలగాలతో నింపబడింది. ఈ సంఘటనలను బెన్-యెహూదా వివరిస్తూ కీర్తనలు 126ను ఉటంకిస్తూ సీయోను బంధకాల నుంచి దేవుడు విడిపించినప్పుడు అది కలవలె ఉంది.

1921 బ్రిటిషు ప్రభుత్వం పాలస్థీనా అధికార భాషలుగా ఇంగ్లిషు, అరబ్, హెబ్రీను ప్రకటించినప్పుడు ఇంకా గొప్ప విజయం చేకూరింది. ప్రపంచంలో ఎక్కడైన ఉండే విధంగా హీబ్రూలో తపాలా స్టాంపులు ముద్రించబడ్డాయి.

1922, డిసెంబర్ 14న ఆయన చివరి పదం నెపెష్ అనగా ఆత్మ అనే పదాన్ని ముగించాడు. తరువాత రోజు శుక్రవారం సబ్బాతు రోజు మరియు హనుక్కా రెండోరోజు. ఆ రోజు అతను తన భర్తకు తను శ్వాస తీసుకో అనే పదం గూర్చి





పనిచేస్తున్నానని తెలియజేశాడు. మరియు దేవుడు ఆ వాక్యం దేవుడిచ్చిన వాక్యంగా తీసుకొని సబ్బాతు రోజు విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

తరువాత రాజు అతను తనకు ఇష్టమైన యెరూషలేము నగరమంతా తిరిగి చూశాడు. ఇంటికి తిరిగి వచ్చిన తరువాత అతను పాలిపోయి, శ్వాస తీసుకోవడం కష్టం అయింది. ఆయనను సోఫా మీద పడుకోబెట్టారు. తన భార్య వైద్యులకు పిలుపు పంపింది. కొద్దిసేపట్లోనే ఆ వార్త ఆ పట్టణమంతా పాకిపోయింది, ఇల్లంతా వైద్యులతో, అధికారులతో, స్నేహితులతో నిండిపోయింది.

బెన్-యెహూదా కోమాలోకి వెళ్ళినట్లుగా ఉన్నాడు, తరువాత తన కనురెప్పలు పైకి లేపి రూమంతా చూసి "హెబ్రీ మాట్లాడండి" అని పలికాడు. తరువాత తన భార్యను పిలిచినప్పుడు, ఆమె ఎలా ఉంది అని అడిగినప్పుడు ఆయన హెబ్రీలోనే నాకు విశ్రాంతి అని పలికాడు. అదే అతని చివరి మాటలు అప్పటికి ఆయనకు 64 సంవత్సరాల వయస్సు.

## ప్రస్తుత హెబ్రీ భాష

బెన్-యెహూదా భార్య, హమ్‌దా తన కుమారుడు ఈహుద్, ఇద్దరు, భాషా విజ్ఞాన నిపుణులుతో కలిసి పనిచేసి నిఘంటువును సంపూర్తి చేశారు. అది 17 సంపుటాలుగా ఆమె వయసు 78 సంవత్సరాల వయస్సులో 1951లో చనిపోయిన తరువాత 1958లో నిఘంటువు సంపూర్తి అయ్యింది.

నిఘంటువు కూర్పులో బెన్-యెహూదా కొత్త పదాలు కనుగొనటానికి భాష వాడే విధానాన్ని గమనించటానికి కొంత భాషా పండితులు అవసరత ఉందని గుర్తించాడు. మరియు క్రమంగా నిఘంటువు నవీకరించే అవసరత ఉందని గ్రహించాడు. అందుకనే 1890లో హెబ్రీ లాంగ్వేజ్ అనే కమిటిని స్థాపించాడు. ఇది ఇప్పటికి ఇది హిబ్రూ అకాడమీలాగా హెబ్రీ యూనివర్సిటీ జెరుషలేములో ఉంది. ఇక్కడ ప్రతి సంవత్సరం 2000 కొత్త హిబ్రూ పదాలు కనబడతాయి.

బెన్-యెహూదా ఆయన జీవిత కాలంలో ఒక మంచి బోధనా విధానం తయారు చేశాడు. దీనిలో హెబ్రీ భాష మాత్రమే వాడతారు. ఇది ఎంత ప్రభావవంతమైనదంటే బెన్-యెహూదా రెండవ భార్య ఈ భాషని ఆరు నెలలో నేర్చుకుంది. ఇప్పుడు ఈ విధానాన్ని 'ఫుల్పన్ స్కూల్స్' అనే పేరుతో ఇప్పటికి

వాడుచున్నారు. ఇశ్రాయేలులో ఇప్పుడు దరిదాపు 220 స్కూళ్ళు 25,000 విద్యార్థులకు భోదన అందిస్తున్నాయి. వీటిలో ఎక్కువగా వలసలు ఉంటారు.

ఇప్పుడు దాదాపు 200 పుస్తక ప్రచురణకర్తలు ఇశ్రాయేలులో ఉన్నారు. వీరు ప్రతి సంవత్సరం 5నుండి 150 పుస్తకాలు హెబ్రీ భాషలో ప్రచురిస్తున్నారు. ఎన్.వై. ఆగ్నన్ (1880–1970)కు హెబ్రీలో వ్రాసిన నవలలకు రచనా విభాగంలో 1966లో నోబెల్ బహుమతి ప్రధానం చెయ్యబడింది.

2013 నాటికి 9 మిలియన్లు మంది ప్రపంచ వ్యాప్తంగా హెబ్రీ మాట్లాడే వారు ఉన్నారు. వారి 7 మిలియన్ల మంది అనర్గళంగా హెబ్రీ మాట్లాడగలరు.

## ముగింపు

బెన్-యెహూదా యొక్క సమాధి యెరూషలేములో ఓలీవల తోట క్రింది వాలులో ఉంది. ఆయన సమాధి రాయి మీద ఇలా వ్రాసి ఉంది.

ఎలియేజర్ బెన్-యెహూదా హెబ్రీ భాషకు పునరుద్ధరించిన గొప్ప హెబ్రీ నిఘంటువును తయారు చేసినవాడు. బాల్ఫూర్ తీర్పున వచ్చిన 6 సంవత్సరాల తరువాత కేస్లవ్ 26వ రోజున యెరూషలేములో మరణించాడు.

అతని జీవితంలోకి ఒకసారి చూస్తే, హెబ్రీ భాషకు పునరుద్దరించి సాధారణ భాషగా వాడుక భాషకు మార్చటం గొప్ప అద్భుతం కాదుగాని 6 నెలలో చనిపోతాడు అనిన అతనిని 44 సంవత్సరాలు దేవుడు కాపాడటమే గొప్ప అద్భుతం.

క్రొత్త ఇశ్రాయేలు దాని స్వంత భాషతో ఏర్పడటానికి ఒక గొప్ప మార్గదర్శకుడు ఎలియేజర్-బెన్-యెహూదా. ఈయతో పాటు చాలా మంది గొప్ప వారు ఈ దేశాన్ని గొప్ప ఆవాసయోగ్యముగా మార్చారు. వారి కథలు తరువాత అధ్యాయంలో చూద్దాం.



# అధ్యాయం - 8
# ఇశ్రాయేలు దేశ పునరుద్ధరణ

**4**వ అధ్యాయంలో చూచినట్లు యూదులు 1890 తమ స్వదేశానికి తిరిగి వచ్చుచున్నప్పుడు వారు పాలు తేనెలు పారే దేశంగా వారి దేశం లేదు. దాని బదులుగా నిర్మాణుష్యమైన వ్యర్థమైన ప్రదేశము, చిత్తడి ప్రదేశాంతో, మలేరియాలో మరియు ప్లేగు కలిగించే ప్రాంతంగా ఉంది. ఈ ప్రాంతంకొరకు అక్కడ ఉండే ప్రజలకు చాలా ఎక్కువగా ధనమిచ్చి ఆ స్థలాన్ని యూదులుకొన్నారు. (అక్కడి వారు వారిని వారు సిరియన్లు లేక తుర్కులుగా అనుకుంటున్నవారు). వారు వీరిని చూసి చాలా అవహేళన చేశారు.

కాని దేవుడు యూదులు వారి వాగ్దాన దేశానికి తిరిగి వచ్చునప్పుడు వారిదేశాన్ని, పునరుద్ధరించి, నిర్మాణుశ్య ప్రాంతాన్ని ఫలవంతమైనదిగా చేస్తానని వాగ్దానం ఇచ్చాడు.

## ప్రవచన వాగ్దానాలు

యెషయా ముందుగానే ఈ విషయం ప్రవచించాడు (యెషయా 51:3)లో యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు. దాని పాడైన స్థలములన్నింటిని ఆదరించి, దాని అరణ్య స్థలములను ఏదెనువలె చేయుచున్నాడు. దాని యెడారి భూములు యెహోవా తోటవలెనగునట్లు చేయుచున్నాడు. మరియు దాని కొనసాగింపుగా యెషయా "ఆనందము సంతోషములును, కృతజ్ఞతా స్తుతియు, సంగీత గానమును దానిలో వినబడును (యెషయా 51:3).

యెషయా అరణ్యములను మరల పెరుగించుట గూర్చి, ఎడారిలో నేటి సదుపాయాల గూర్చి ప్రత్యేకంగా ప్రవచించాడు. ఆయన యెషయా 41:18-19లో

41:18 చెట్లులేని మెట్టలుమీద నేను నదులను పారజేసెదను లోయల మధ్యను, ఊటలను ఉబుకజేసెదను, అరణ్యమును నీటి మడుగుగాను ఎండిన నేలలను నీటి బుగ్గలుగాను చేసెదను.

"నేను అరణ్యములో దేవదారు వృక్షమును, తుమ్మచెట్లను, గొంజిచెట్లను, తైలవృక్షమును నాటించెదను. అడవిలో తమాల వృక్షములను, సరళవృక్షములను నేరేడి వృక్షములను నాటెదను.

దేవుడు ఏ ఉద్దేశ్యంతో ఇది జరిగించాడు? యెషయా ప్రకారం "యూదులు ఇది చూచి యెహోవా హస్తము ఈ కార్యము చేసెనని, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు ఇది కలుగజేసెనని తెలుసుకోవాలని (యెషయా 41:18).

ఇశ్రాయేలు పునరుద్ధరణ గూర్చిన చాలా ప్రాముఖ్యమైన ప్రవచనము మనకు యెహెజ్కేలు 36:8-12. అక్కడ దేవుడు ప్రవక్తకు విశేషంగా ఇశ్రాయేలు దేశం గూర్చిన ప్రవచనం తెలియజేశాడు.

యెహెజ్కేలు 36:8-12

"ఓ ఇశ్రాయేలు పర్వతములారా, యిక కొంత కాలమునకు ఇశ్రాయేలీయులగు నా జనులు వచ్చెదరు. మీరు చిగురుపెట్టి వారికొరకు మీ ఫలములు ఫలించుదరు".

యెహెజ్కేలు 36:9 "నేను మీ పక్షముననున్నాను, నేను మీ తట్టు తిరుగగా వారు దున్నబడి విత్తబడుదురు".

యెహెజ్కేలు 36:10 "మీ మీద మానవజాతిని అనగా ఇశ్రాయేలీయులందరికి విస్తరింపజేసెదను, నా పట్టణములకు నివాసులు వత్తురు, పాడైపోయిన పట్టణములు మరలా కట్టబడును".

యెహెజ్కేలు 36:11 "మీ మీద మనుష్యులను పశువులను విస్తరింపజేసెదను. అవి వస్తిరించి అభివృద్ధి నొందును, పూర్వమున్నట్లు మిమ్మును నివాస స్థలముగా చేసి మునుపటి కంటే అధిక మేలు మీకు కలుగజేసెదను. అప్పుడు నేను యెహోవానైయున్నానని మీరు తెలిసికొందురు".

యెహెజ్కేలు 36:12 ''మానవ జాతిని, అనగా నా జనులగు ఇశ్రాయేలీయులను నేను మీలో సంచారము చేయించెదను, వారు నిన్ను స్వతంత్రించుకొందురు. మీరిక మీదట వారిని ప్రతహీనులుగా చేయక, వారికి స్వాస్థ్యమగుదురు.





(యెహెజ్కేలు 36:34-35) ఇశ్రాయేలు పునరుద్ధరణకు సంభవించిన ప్రవచనాలు అద్భుతంగా ఉంటాయి.

యెహెజ్కేలు 36:34-35

"మార్గస్తుల దృష్టికి పాడుగాను, నిర్జనముగాను అగుపడిన భూమి సేద్యము చేయబడును".

36:35

పాడైన భూమి ఏదేను వనము వలె ఆయెననియు, పాడుగాను, నిర్జనముగానున్న పట్టణములు, నివాసులతో నిండి ప్రాకారములు గలవాడెననియు జనులు చెప్పుదురు.

ఏదేను వనము వలె నుండును, యెషయా, యెహెజ్కేలు ఇద్దరు ఒకే రకంగా, యూదులు మరియు అన్యుల యెహోవా మాట ఇచ్చాడు దానిని నెరవేర్చాడు అని తెలుసుకొందురు.

# దేశాన్ని మరల పొందటం

1990లో యూదా ప్రజలు వారి స్వదేశానికి వచ్చిన క్రమంలో వారు కోటలులాంటి సంఘాలను ఏర్పరచుకున్నాడు. అవి కిబ్జుట్స్ లేక మోస్సవ్ వీరందరు కలిసికట్టుగా ఉండి అరబ్బులనుంచి రక్షించుకొనేవారు.

మార్గదర్శకులు వారి పనిని త్వరగానే ప్రారంభించి, చిత్తడి నేలలను సరిచేసి మలేరియా దోమల నిర్మూలన చేశారు. యూకలిప్టస్ చెట్లను ఆస్ట్రేలియా దేశం నుంచి వారి పరిధిలో చిత్తడి నేలల దగ్గర నాటారు. అవి ఎక్కువ నీటిని పీల్చుకుంటాయి. కావున వాటిని నాటారు. అవి ఇంకా సరిపోనప్పుడు ఆ చిత్తడి నేలలోని నీరు సముద్రములో చేరే విధంగా కాలువలు త్రవ్వారు.

అదే సమయంలో మేధావులు అడవులను పెంచటం ప్రారంభించారు. ఇది చాలా అత్యవసరమైన పని ఎందుకనగా గలలీయా సముద్ర దక్షిణ భాగమున ఉన్న చెట్లన్నీ నరికివేయబడ్డాయి. గలెలియ ఉత్తరభాగాన 15,000 చెట్లు మాత్రమే మిగిలాయి.

మిలటరీ అవసరాల కొరకు ఈ చెట్లు నరకబడ్డాయి. వేటకొరకు కొన్ని అడవులు కాల్చబడ్డాయి. తుర్కులు రైలు ఇంజన్లు కొరకు 20వ శతాబ్దం ఆరంభంలో అడవులను కొట్టివేసారు. ఇంకా విచిత్ర విషయం ఏమంటే చెట్ల మీద పన్ను

వేయబడ్డాయి. మరియు ఎక్కువ చెట్లు నరికిన వారికి ప్రోత్సాహాలు ఇవ్వబడినవి. దాని ద్వారా పన్నులు తప్పించుకోవటానికి చెట్లు నరికించారు.

# జె.యన్.యఫ్. (జ్యూయిష్ నేషనల్ ఫండ్)

జ్యూయిష్ నేషనల్ ఫండ్ అనే సంస్థ యూదుల దేశ పునరుద్ధరణలో ముఖ్య పాత్ర పోషించింది. ఇది 1901లో స్విజ్జర్లాండ్‌లో 5వ యూదా కాంగ్రెస్ సభలో ఏర్పాటు చేయబడింది. దీని ముఖ్యలక్ష్యం యూదులు కోసం స్థలం సంపాధించి అభివృద్ధి చేయటం.

జె.యన్.యఫ్ ధనవంతుల దాతలనుండి దానాలు కోరటమే గాక, యూదులు ప్రతి గృహములో నుంచి చందాలు వసూలు చేసింది. 'బ్లూ బాక్స్' అనే పేరుతో రెండు ప్రపంచ యుద్ధములు కాలములలో మిలియన్ ఇలాంటి బాక్స్‌లు యూదుల కుటుంబాల మధ్య సరఫరా చేయబడ్డాయి (1920-1940). జె.యన్.యఫ్. రంగురంగుల స్టాంపులు అమ్మికూడా ధనము చేకూర్చుకుంది.

1903 జె.యన్.యఫ్. మొదటిగా హదీరా, అనే మధ్యధరా సముద్ర తీర ప్రాంతములో 50 ఎకరాలు కొన్నది. ఇది టెల్ అవివ్‌కు 25 మైళ్ళ దూరంలో ఉంది. టెల్ అవివ్ అనే నూతన నగరము ఇది 1909లో నిర్మించింది. 1927 నాటికి జె.యన్.యఫ్ 50 సంఘాలతో 50,000 ఎకరాలను కొన్నది. మే 1948 నాటికి 231,290 ఎకరాల స్థలాన్ని కొన్నది. జె.యన్.యఫ్. కార్యాలు 21 శతాబ్దంలో అద్భుతంగా జరిగినవి. ఈ సంస్థ మొత్తం ఇశ్రాయేలులో 13 శాతం భూమి కలిగి ఉంది. ఈ సంస్థ మొత్తం 180 ఆనకట్టలు, జలాశయాలు మరియు 25,000 ఎకరాల భూమిని అభివృద్ధి చేశారు. మరియు 1000 పైగా ఉధ్యాన వనాలు ఏర్పాటు చేశారు.

# అడవులను తిరిగిపెంచటం

అడవులను తిరిగి అభివృద్ధి చేయటం అనేది జె.యన్.యఫ్. చరిత్రలలో ఎక్కువ సాధించిన విజయం. బైబిల్ కొన్నిసార్లు వారికి దిక్సూచిగా ఉంది. ఉదాహరణకు ఈ అడవులను తిరిగిపెంచుట అనేది బైబిల్‌లో అబ్రహాము నెగేవ్ ఎడారిలో, బయెర్షబా వద్ద ఈతచెట్టులను నాటించిన సందర్భాన్ని గుర్తు చేసుకొని అడవులను పెంచారు. తరువాత అబ్రహాము నడిపింపులో ఆ ప్రాంతంలో 2 మిలియన్ల చెట్లు నాటబడ్డాయి. ఈ చెట్లవలననే ఆ ప్రాంతంలో వర్షపాతం వృద్ధి చెందింది.





20వ శతాబ్దములో జె.యన్.యఫ్. 240 మిలియన్లు చెట్లు నాటించటమే దాని అత్యున్నత విజయం (నేను అందులో 100 చెట్లు నాటాను). ప్రపంచంలో 21వ శతాబ్దంలో చెట్లపెంపకంలో ఇశ్రాయేలు 2వ దేశం.

ఎక్కువ చెట్లు నాటుట వలన నేల కోత శాతం తగ్గిపోయింది. మరియు వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరిగింది. మరియు పక్షులు మరియు జంతువులకు నివాసయోగ్యంగా మారింది.

# నీటి సంరక్షణ

ఇశ్రాయేలు దేశ పునరుద్ధరణలో నీటి సంరక్షణ మరియు సరఫరా ముఖ్యపాత్ర పోషించింది. ముఖ్య అవసరత ఏమంటే గలలీయ ఉత్తరాన ఉన్న నీటిని దక్షిణాన ఉన్న పట్టణాలకు మరియు తీర దక్షిణాన ఉన్న నెగెవ్ ఎడారిలోని సరఫరా చేయటం 1953లో గలలియా సముద్రము నుండి నెగివ్ ఎడారి వరకు నీటిని తీసుకు వెళ్ళటానికి, పెద్దపైపులు, కాలువలు, సొరంగములు, జలాశయాలు, పెద్దపెద్ద నీటిని పంపే కేంద్రాల ద్వారా సరఫరా చేశారు.

జాతీయ నీటి సరఫరా 1964లో ప్రారంభమైనది. దీనిలో భాగం 80శాతం నీరు వ్యవసాయానికి మరియు 20 శాతం నీరు తాగునీటికి కేటాయించబడ్డాయి.

మరొక్క ప్రాముఖ్యమైన విషయం బిందుసేద్య పద్ధతిని కనుగొనుట. ఈ పద్ధతిలో అనువైన పైపుల ద్వారా భూమిలో నుంచి పంపి, వాటికి చేసిన చిన్న రంధ్రాల ద్వారా చెట్టు యొక్క మొదళ్ళలో నీళ్ళుపడే విధంగా చేస్తారు. దీనివలన నీరు సరఫరా చేసినప్పుడు, నీళ్ళు చల్లినప్పుడు, నీరు ఆవిరైన విధంగా పై విధానంలో అవ్వదు.

తరువాత సంవత్సరాలలో వలసల సంఖ్య విపరీతంగా పెరిగింది. దాని నీటి అవసరత ఎక్కువ అయింది. ఒక దశాబ్దం తరువాత 2008లో నీటి కొరత ఎక్కువ అయింది. ఇశ్రాయేలు ప్రాముఖ్యంగా మంచి నీరు ఇచ్చే గలలీయ నీళ్ళు అడుగంటినాయి. దానివలన సముద్ర నీటిశాతం పెరిగి సంపూర్ణము గలలీయా సరస్సు పూర్తిగా నాశనం అవుతుంది.

నీటి వాడకం మీద ఆంక్షలు వేయబడ్డాయి. మరియు తక్కువ నీరు వాడే స్నానాల గదులు, తక్కువ నీరు నిచ్చే షవర్లు దేశం అంతా బిగించబడ్డాయి. మరియు నీటి శుద్ధీకరణ వలన వచ్చిన 86 శాతం వాడిన నీటిని సరఫరా చేయటం జరిగింది.

ప్రపంచంలో 19 శాతం శుద్ధీకరించే స్పెయిన్ దేశం తరువాత ఇశ్రాయేలు 2వ దేశంగా మారింది.

2009లో సముద్ర నీటిని మంచి నీటిగా మార్చే డీశాలినైజేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయటం, ఇశ్రాయేలు చరిత్రలో నీటి వినయోగ విషయంలో గొప్ప మలుపు. మొదటి కేంద్రం మధ్యదరా సముద్ర తీరంలో ఆస్కలెనాన్ వద్ద 2005లో ఏర్పాటు చేయబడింది. ఇది టెల్ అవివ్‌కు దక్షిణంగా 30 మైళ్ళ దూరంలో ఉంది.

టెల్ అవివ్‌కు 25 మైళ్ళ దూరంలోని తీరంలో హదేరా వద్ద 2009లో రెండవ కేంద్రం ఏర్పాటు చేయబడింది. టెల్ అవివ్‌కు దక్షిణాన 10 మైళ్ళ దూరంలో 2013 ప్రపంచంలో అతిపెద్దదైన సోరిక్ ప్లాంట్ (కేంద్రం) ఏర్పాటు చేయటమైనది. ఇక్కడ ప్రతి గంటకు 7 మిలియన్ గాలన్ల నీరు శుద్ధీకరించబడతాయి.

డీ శాలినైజేషన్ వల్ల అక్కడ సంవత్సరానికి 785 మిలియన్ల క్యూబిక్ అడుగుల నీళ్ళు పొందుతున్నారు. ఇది 55% శాతం దేశం అవసరతను తీరుస్తుంది.

# వ్యవసాయం

ఈ పునరుద్ధరణ చర్యలు అద్భుతం. 20 శతాబ్ద ఆరంబంలో నిర్మాణుష్యంగా ఉన్న భూమి ఇప్పుడు మధ్య ప్రాశ్చాదేశాలకు రొట్టెల గంపలుగా మారింది. ఇప్పుడు ఈ దేశం వ్యవసాయంగా స్వయం సమృద్ధి సాధించింది. కాని గింజ ధాన్యాలను మాత్రం దిగుమతి చేసుకుంటుంది. ఈ దేశం వ్యవసాయ ఉత్పత్తులను అరబ్బు, మధ్యప్రాశ్చ, ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తుంది.

సాధారణంగా అందరు యూదులు ఆర్థిక విషయంలో గొప్పగా అభివృద్ధి సాధించారు అనుకుంటారు. కాని నూతన యూదులు మాత్రం వ్యవసాయంలో, సైన్యములో, సాంకేతిక పరిజ్ఞానములో అద్భుతంగా రాణిస్తున్నారు. ఆ దేశములో భిన్నమైన భూములు, వాతావరణ పరిస్థితులు మరియు పునరుద్ధరణ పనుల కారణంగా ఇశ్రాయేలు యెక్కువ రకాల పంటలు పండిస్తున్నారు. పంటలలో గోధుమలు, మొక్కజొన్న, జొన్న, ప్రత్తి మరియు పండ్లు, కూరగాయల విభాగంలో నిమ్మ, కివి పండ్లు, అవకాడో పండు, దానిమ్మ, మామిడి మరియు ద్రాక్ష. వీటితో పాటు టమోటాలు, దోసకాయలు, మిరియాలు, గుమ్మడికాయలు మరియు ఖర్జూరా పండ్లు ఈ దేశంలో సాధారణంగా పండిస్తారు. మరియు ఉప ఉష్ణమండలాలలో అరటికాయలు, ఖర్జూరములు మరియు ఉత్తర కొండలలో ఆపిల్స్, బెర్రి పండ్లు పండిస్తారు.





ఇశ్రాయేలు పాలడైరీ కేంద్రాలలో ప్రపంచములో ప్రతి జంతువు ఇచ్చే పాల కన్నా ఇక్కడికి పాలు వస్తాయి. మరియు నిమ్మ జాతికి చెందిన ఆరంజ్, ద్రాక్ష, సంత్ర, వంటి పంటలను పండిచటంలో ప్రపంచములో ముందు స్థానములో ఉంది. మరియు ఎక్కువ కాలం మన్నే వ్యాపార టమోటాల రకాలు ఇశ్రాయేలులో కనుగొనబడ్డాయి. అన్ని రకాల వ్యవసాయం పరిశోధన మరియు అభివృద్ధిలో ఇశ్రాయేలు అగ్రస్థానంలో ఉంది.

ఇశ్రాయేలు ఎగుమతికొరకు ఎన్నో రకాల పువ్వులను పండిస్తుంది. ఈ దేశం కెన్యా మరియు నెదర్లాండులను అధిగమిస్తూ ప్రపంచంలో 5% పూలను పండిస్తుంది.

పంటలను పండించటం, సేకరించటం, ప్యాకేజీ విషయంలో ఎంత అభివృద్ధి చెందారంటే, పంట పండిన రెండురోజులలోనే, సమశీతల విమానాల ద్వారా ఐరోపాకు ఎగుమతి చేయగలుగుచున్నారు.

ఇప్పుడు దేశంలో 55శాతం ఉన్న నెగెవ్ ఎడారిని హరితంగా మార్చటానికి దృష్టి ఉంచారు. ఇప్పుడు నెగెవ్‌లో సంవత్సరానికి ఒక అంగుల వర్షాన్ని సంరక్షించే పద్ధతిని కనుగొన్నారు.

ఉప్పు నీటిలో పెరిగే జన్యుపరమైన నూతన మొక్కలు, ఎడారులలో పెరిగే విధంగా కనుగొన్నారు. మరియు వేడికి తట్టుకొనే బంగాళదుపంలను తయారు చేశారు. ఇవి ఎడారులలో మరియు ఉప్పునీటిలో కూడా బ్రతుకుతాయి.

ఈ అభివృద్ధిని బట్టి అర మిలియన్ ప్రజలు ఇప్పుడు ఎడారిలో జీవనము సాగిస్తూ ఉన్నారు. 250 వ్యవసాయ ప్రాంతాలు అభివృద్ధి అయినాయి. మరియు ఈ మధ్యనే అమెరికన్ సొసైటీ ఫర్ హార్టీకల్చర్ సైన్సు ఇశ్రాయేలు యొక్క ఎడారి వ్యవసాయ సాంకేతికం గడిచిన 1000 సంవత్సరాలలో చాలా ప్రాముఖ్యమైనది అని ప్రకటించింది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఇశ్రాయేలు వ్యవసాయ శాస్త్రవేత్తలు, 54 దేశాలలోని వ్యవసాయదారులకు శిక్షణ ఇస్తున్నారు.

అయితే ఇశ్రాయేలు విషయంలో దేశ పునరుద్ధరణ మరియు వ్వయసాయ అభివృద్ధిలో చాలా ఆశ్చర్య విషయం ఏమంటే ఎప్పుడు ఇశ్రాయేలు దేశాన్ని నిందించే అమెరికా "ఇశ్రాయేలు ప్రపంచములోనే వ్యవసాయ సమృద్ధి దేశము" అని ప్రకటించటం జరిగింది.

# ప్రవచన నెరవేర్పు

ఇంకా అంత్యదినాలలో ఇశ్రాయేలు పునరుద్ధరణ గూర్చి యెహెజ్కేలు ఇచ్చిన ప్రవచనం మీద అనుమానంగా ఉందా? అయితే ఒకసారి యెహెజ్కేలు 36:34-35 చదువుదాం.

36:34

పాడైన భూమిని ఏదేను వనమువలె ఆయెననియు, పాడుగా, నిర్జనముగా ఉన్న ఈ పట్టణములు నివాసులతో నిండి ప్రాకారములు గలవాయెననియు జనులు చెప్పుదురు.

లేకపోతే యెషయా 51:3లో ప్రవచనాన్ని గమనించండి.

యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు. దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి దాని అరణ్య స్థలములను ఏదేను వలె చేయుచున్నాడు. దాని ఎడారి భూములు యెహోవా తోట వలెనగునట్లు చేయుచున్నాడు. ఆనంద సంతోషములు, కృతజ్ఞతాస్తుతులు, సంగీత గానమును దానిలో వినబడును.

ఈ ప్రవచనాల నెరవేర్పు చూచిన తరువాత సింహాసనాశీనుడైన దేవుని ఆధీనంలో దీని చరిత్ర ఉంది అనుటలో మీకు ఇంకా ఏమైన సందేహము ఉన్నదా? మరియు ఈ అంత్యకాలంలో యూదుల యెడల ప్రత్యేక ప్రణాళిక ఉందనుటలో ఇంకా ఏమైన సందేహము ఉందా? మరియు యూదుల యెడల దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చుతాడనే విషయంలో ఇంకా ఏమైనా సందేహం ఉందా?



# అధ్యాయం - 9
# ఇశ్రాయేలు సైన్యం పునరుద్ధరించబడుట

ఇశ్రాయేలు సైన్యం పునరుద్ధరించబడుట అనేది ఇశ్రాయేలు యెడల అంత్యకాలంలో సంపూర్తి అయిన 5వ ప్రవచనము. ఇది 20వ శతాబ్దంలో సంపూర్తి అయి ఇంకా ఇప్పటికి సంపూర్తి అవుతూ ఉంది.

నేను 'పునరుద్ధరించబడుట' అనే పదం వాడటానికి కారణం, బైబిల్ కాలంలో ఇశ్రాయేలు వారు దేవుని కేంద్రంగా ఉన్నతంవరకు వారు చాలా బలీయమైన సైన్యంగా ఉన్నారు. వారు వాగ్దాన దేశములో కాలుపెట్టినప్పుడు వారు గొప్ప సైన్యముగా ఉండి వారు యెరికోను కూడా గెలిచారు. తరువాత వారు యుద్ధం తరువాత యుద్ధం గెలుస్తూ యెబూసీయుల పట్టణమునైన యెరూషలేమును జయించి వారి రాజధానిగా ఏర్పరచుకున్నారు.

వారి సైన్య విజయాలు చాల అద్భుతంగా ఉన్నాయి. ఉదాహరణకు దెబోరా మరియు బరాకు, తాబోరు కొండ దగ్గర, యెజ్రెయేలు లోయలో కనానీయుల సైన్యమును ఓడించారు. (న్యాయాధి 4) మరియు గిద్యోను కేవలం 300 మందితో మిద్యానీయులను, అమాలేకీయులను అర్ధరాత్రి దాడి చేసి ఓడించెను (న్యాయాధి 7వ అధ్యాయం).

దావీదు, సొలోమోను కాలంలో ఈ సైన్యం అంతా ఏకీకృతం చేయబడింది. సొలోమోను తరువాత రాజ్యము చీలిపోయి దక్షిణ రాజ్యమైన యూదా సైన్యములో అభివృద్ధి చెందుతూనే ఉంది. మరియు అద్భుతరీతిగా యెహోషాపాతు రాజు మోయాబీయులను, అమ్మోనీయులను చంపటానికి సైన్యమునకు ముందుగా

గాయకులను నాట్యము చేయు వారిని యెహోవాను స్తుతించువారిని పెట్టగా మరియు ఈ మాటుగాండ్రును బట్టి ఆ సైన్యము భ్రమపడి ఆ మెరుపు దాడికి చంపబడ్డారు మరియు తరిమివేయబడ్డారు (2దినవృ 20వ అధ్యాయం).

యెహెజ్కేలు ప్రవక్త ప్రవచనం ప్రకారం అంత్యకాలంలో ఇశ్రాయేలు పునరుద్ధరించబడినప్పుడు వారు "లెక్కింపశక్యము గాని మహా సైన్యముగా అవుతారని ప్రవచించాడు (యెహెజ్కేలు 37:10).

జెకర్యా ఈ విషయంలో ఇంకా ప్రత్యేకముగా ప్రవచించాడు. జెకర్యా 12:6లో దేవుడు "యూదా అధికారులను కట్టెల క్రింద నిప్పులుగాను పనల క్రింద దివిటీగాను చేతును, వారు నలుదిక్కులనున్న జనములందరిని దహించుదరు. మరియు అంత్యకాలంలో ఈ దేశము ఇంకా బలమైనదిగా మారుతుందని" వివరిస్తూ జెకర్యా 12:8లో "ఆ కాంలో దేవుడు యెరూషలేము నివాసులకు సంరక్షుడిగా నుండును. ఆ కాలములో వారిలో శక్తిహీనులు దావీదు వంటి వారుగా దావీదు సంతతివారు దేవుని వంటి వారుగాను, జనుల దృష్టికి యెహోవా దూతల వంటి వారుగాను ఉందురు.

ఈ ప్రవచనాల నెరవేర్పును నిదర్శనాలను ఇప్పుడు చూద్దాం.

# స్వతంత్రం కోసం యుద్ధం

## (నవంబర్ 1947-మార్చి1949)

1947 నవంబర్ 29న ఐక్యరాజ్య సమితి లీగ్ ఆఫ్ నేషన్స్ ఆజ్ఞను ముగిస్తున్నట్లు దాని స్థానంలో బ్రిటిషు శాసనం ప్రకారం ఆ ప్రాంతాన్ని యూదులుకు మరియు అరబ్బులకు రెండుగా విభాగిస్తున్నట్లు తీర్మానం చేసింది.

నవంబరు 1917లో బ్రిటిషు బాల్‌పోర్ తీర్మానం ప్రకారం కన్నా తక్కువ భూమి కేటాయించినప్పటికీ ప్రపంచంలోని యూదులు ఈ విషయమై చాలా ఆనందించారు. కాని పాలస్తీనా ప్రాంతం మొత్తం కోరుకుంటున్న అరబ్బులు మాత్రం ఆగ్రహం పొందారు. దాని కారణంగా తీవ్రవాదంగా అరబ్బులు, యూదులమీద యుద్ధానికి సిద్ధమయ్యారు. ఈ యుద్ధం యూదులు 1948 మే 14న స్వతంత్రం ప్రకటించుకున్న రోజు నుండి ప్రారంభమైనది.

ఆ ప్రత్యేక దినం రాగానే యూదులు క్రొత్త దేశం ఏర్పాటు చేస్తే యుద్ధం ప్రకటిస్తామని అరబ్బులు హెచ్చరికలు జారీ చేశారు. ఉదాహరణకు అరబ్బులకు





ప్రధాన కార్యదర్శి అజమ్ భాషా "ఇది నిర్మూలనా యుద్ధం. ఇది మంగోళులు మరియు దండయాత్రలో జరిగిన నరమేధంలాగానే చరిత్రలో ఈ నరమేధం ఉంటుందని ప్రకటించాడు.

అయితే వారు గొప్పగా చెప్పినట్లు జరుగవచ్చు అని యూదులు భావించారు. ఆ యుద్ధం రోజు ఇశ్రాయేలు సైన్యము యొక్క ముఖ్య అధికారి యోగేల్ యాదిన్ యూదా నాయకుడైన డేవిడ్-బెన్-గురియన్‌తో మనకు 50-50శాతం మాత్రమే అవకాశం ఉందని తెలియజేశాడు.

యూదులకు ఉన్న భయం సమర్థించదగినది ఎందుకంటే స్వతంత్రం ప్రకటించిన గంటల్లోనే 1948 మే 14న 5 అరబ్బు దేశాల (ఐగుప్తు, సిరియా, ట్రాన్స్‌జోర్డాన్, లెబనాన్ మరియు ఇరాక్). క్రొత్త దేశం మీదికి దండెత్తాయి. ఇశ్రాయేలు సైన్యం దగ్గర ఆయుధాలు లేవు. మరియు ఎక్కువ శిక్షణ లేని 30,000 మంది సైనికులు మాత్రమే ఉన్నారు. (ఇశ్రాయేలు డిఫెన్స్ లోర్స్, ఐ.డి.యఫ్. అనేది ఈ దండయాత్ర వరకు ఏర్పడలేదు).

అరబ్బు సైన్యములలో ముఖ్యంగా జోర్డాన్ వారు శిక్షణ పొంది అన్ని ఆయుధాలు కలవారు. ఐగుప్తు, ఇరాక్, సిరియాకు వాయు దళాలు ఉన్నాయి. ఐగుప్తు మరియు సిరియా యుద్ధ ట్యాంకులు ఉన్నాయి. అందరికి నూతన ఫిరంగులు ఉన్నాయి. ట్రాన్స్‌జోర్డానును బ్రిటిషు అధికారి జనరల్ జాన్ గ్లుబ్ సారధ్యంలో సాగింది.

అమెరికా ఇశ్రాయేలును కొత్తదేశంగా వెంటనే గుర్తించినప్పటికీ, ట్రూమాన్ ప్రభుత్వం నుంచి ఏ సహాయం అందలేదు, అందకపోగా, ట్రూమాన్ అమాయకంగా, రక్తపాతం జరుగుతుందనే పేరులో ఆయుధాల మీద నిషేదం విధించాడు. కాని బ్రిటిషువారు యధేచ్ఛగా ఆయుధాలను అరబ్బులకు సరఫరా చేశారు. అయితే ఇశ్రాయేలు వారు రహస్యంగా జకోస్లేవియా నుంచి కొనుక్కోవలసి వచ్చింది.

ఎన్ని అవాంతరాలు వచ్చిన ఈ పసిపాప అయిన ఇశ్రాయేలు దేశం నిలబడింది. దేశ నష్టం అతిపెద్దది. జనాభాలో 1శాతం అంటే 6,377 మంది ఇశ్రాయేలీయులు చనిపోయారు (ఇప్పటి 3 మిలియన్ల అమెరికన్లతో అది సమానం).

అయితే ఇశ్రాయేలు వారు ఐక్యరాజ్య సమితి ఇచ్చిన భూభాగంతో పాటు అరబ్బులకు ఇవ్వాలనుకున్న 60% భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. అరబ్బులు ప్రాణ నష్టం 8,000 నుండి 15,000 వరకు ఉంది. మరియు పాలస్తీనాలో 221 ప్రాంతం మాత్రమే వారికి మిగిలింది.

ఇశ్రాయేలు వారు పాత యెరూషలేము నగరమును స్వాధీనపరచుకో లేకపోయారు. అయితే యుద్ధం నమ్మలేని విధంగా జరిగి, ఇశ్రాయేలు అద్భుతంగా జయించింది.

## యాద్ మోర్థకయ్ కథ

యుద్ధ సమయంలో ఎన్నో అద్భుతాలు జరిగినాయి. ఒక సంఘటన కిబ్బుజ్ అనే దగ్గర యాద్ మోర్థకయ్ దగ్గర జరిగింది. ఈ ప్రాంతం దక్షిణ టెల్ అవివ్‌కు 36 మైళ్ళ దూరంలో గాజా ఉత్తర సరిహద్దు దగ్గర ఉంది. ఈ కిబ్బుబ్ అనే ప్రాంతం ఐగుప్తు నుండి టెల్ అవివ్‌ను కోస్తా ప్రాంతములో ఉంది.

ఐగుప్తు సైన్యము 5,000 దళాలుగా ఉంది. సగం దళాలు యెరూషలేము వైపు మిగతా 2,500 లు టెల్ అవివ్ ఉత్తరం వైపు ఉన్నాయి. రెండవది మే 19న యాద్‌మోర్థకయ్‌కు చేరుకున్నాయి. వారు ఎక్కువ ఆయుధాలు కలిగియున్నారు. ఫిరంగులు, యుద్ధ ట్యాంకులు, యుద్ధ విమానాలు కలిగియున్నాయి.

కిబ్బుజ్‌లోని పిల్లలను అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ఆడవారు మాత్రం ఐగుప్తు దాడికి సిద్ధమైయారు. వారికి 130 మంది సైనికులు (110 మంది కిబ్బుజినీయులు 20 మంటె టెల్ అవిబ్ వారు). వారు కందకాలు తవ్వి ఇసుకలో కప్పారు. వారి దగ్గర 37 రైఫిల్లు, ఒక యుద్ధ ట్యాంక్, 2 లైట్ మోటారు గన్నులు, 2 మిషిన్ గన్‌లు ఉన్నాయి.

వారు కిబ్బుజ్‌ను కాపాడుకోగలమనే విషయం వారికి తెలుసు. అయినప్పటికీ వారు ధైర్యముగా ఆత్మహత్యకు సిద్ధపడినట్టు సిద్ధపడ్డారు.

ఐగుప్తు వారు భూ పటాలములతో భయంకరంగా దాడి చేశారు. వారు, యుద్ధ ట్యాంకులతో, ఫిరంగులతో, విమాన బాంబులతో దాడి చేశారు. అయినప్పటికీ యాద్ మోర్థకయ్ 5 రోజులు వారిని అడ్డుకున్నారు. అయితే రక్షకులు చాలా చనిపోయారు, గాయపడ్డారు.

300పైగా ఐగుప్తు సైనికులు చనిపోయారు, మరియు టెల్ ఎలిల్ రక్షకులు 5 రోజులు ప్రతిఘటించారు. ఆ సమయంలో జకోస్లేవియా నుండి మిస్సెర్‌మిట్ విమానాలు వచ్చి త్వరగా నిలిచాయి. ఐగుప్తు దళాలు టెల్ అవివ్‌కు చేరకుండా మే 29న వాటిని ఉపయోగించారు.





ఎలాంటి శిక్షణలేని కొరతతో కూడిన ఆయుధాలతో కేవలం 130 మంది ఎలా ఐగుప్తు సైన్యాన్ని 5 రోజులు అడ్డుకోగలిగారు? ఎవరు దీనిని వివరించలేక పోయారు.

## 6 రోజుల యుద్ధము (జూన్ 1967)

ఐగుప్తు అధ్యక్షుడు అయిన గామెల్ అబెల్ నాసెరు 1960లో తన స్వంత అరబ్బు రాజ్యం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం చేసుకొన్నాడు. దానిలో భాగం ఇశ్రాయేలును బహిరంగంగా నిందించటం తీవ్రవాదుల దాడులు ఇశ్రాయేలు మీద చేయమని ప్రోత్సహించడం జరిగింది.

1965 నాసర్ ఇలా ప్రకటించాడు “ఆ ఇసుకతో నిండిన పాలస్తీనాలో మనం ప్రవేశించలేము కాని అక్కడ ఇసుకను రక్తంతో తడిపి మాత్రమే ప్రవేశించగలము. కొన్ని నెలల తరువాత అత్యవసర లక్ష్యం “అరబ్బు సైన్యాన్ని బలవంతం చేయటం, వారి దేశం యొక్క లక్ష్యం ఇశ్రాయేలును నిర్మూలించటం”.

1967 మే 15న నాశర్ ఐగుప్తు దళాలకు సీనాయి ఎడారివైపు నడిపించాడు. వారందరు ఇశ్రాయేలు సరిహద్దులో మోహరించబడ్డారు. మరియు ఇశ్రాయేలు మరియు ఐగుప్తు బఫర్ జోన్‌లో ఐక్యరాజ్య సమితి బలగాలను ఉప సంహరించాలని ఐక్యరాజ్య సమితికి ఆదేశమిచ్చాడు. కాని ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉండటాన్నిబట్టి అతను ఈ విధంగా ప్రకటించాడు.

ఇప్పటివరకు ఏ అంతర్జాతీయ బలం ఇశ్రాయేలును కాపాడటానికి లేదు. మేము ఇంకా ఓర్పుగా ఉండగలము. ఇక ఇప్పటి నుంచి ఐక్యరాజ్య సమితికి ఇశ్రాయేలు మీద ఫిర్యాదులు ఇవ్వము. మేము ఒకే మార్గమైన ఇశ్రాయేలు మీద యుద్ధం చేస్తాం. దాని వలన యూదాజాతిని అంతం చేస్తాం.

సిరియా సైన్యాధికారి హపెజ్ అసాద్ ఇంకా ఉత్సాహంగా సమాధానమిస్తూ మేము సిరియా సైన్యం గన్ యొక్క ట్రిగ్గర్ దగ్గర వేలుపెట్టి సిద్ధంగా ఉన్నాము. సైనికుడునైన నేను నమ్మేది. ఈ యుద్ధం ఆ దేశాన్ని నిర్మూలించే యుద్ధమే.

అంతర్జాతీయ చట్టంలో భాగంగా యుద్ధానికి సూచనగా మే 22న ఐగుప్తు టెరాన్ జలసంధిని దిగ్బంధం చేసింది. ఈ సమయం నాసర్ ప్రతి రోజు ఇశ్రాయేలును యుద్ధానికి సవాలు చేశాడు. మే 28న మేము ఇశ్రాయేలుతో ఏ మాత్రం కలిసి ఉండము అని ప్రకటన చేశాడు.

మే 30న యోర్ధాను రాజు హుస్సేను ఐగుప్తులో ఒక మిలిటరీ ఒడంబడికను చేసుకున్నారు. మరియు నాశర్ ఇలా ప్రకటించాడు.

ఐగుప్తు, జోర్డాన్, సిరియా, మరియు లెబనాను సైన్యాలు ఇశ్రాయేలును మోహరించాయి. మరియు మా వెనుక ఇరాక్, అల్జీరియా, కువైట్ మరియు సూడాన్ బలగాలు మరియు మొత్తం అరబ్బులు దేశాలు ఉన్నాయి. క్లిష్టమైన సమయం ఆసన్నమైనది ఇంకా ప్రకటనలను కాకుండా తీవ్రమైన చర్య తీసుకునే సమయం వచ్చింది.

ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఆరిఫ్ యూద్ధంలో కలిసాడు ఇలా ప్రకటించాడు. "ప్రపంచపటంలో ఇశ్రాయేలు లేకుండా చేయటమే మా లక్ష్యం".

అరబ్బుల సమర్ధవంతంగా బలగాలను సమీకరించారు. దాదాపు 465,000 బలగాలు, 2,800 యుద్ధ ట్యాంకులు, 800 యుద్ధ విమానాలు, ఇశ్రాయేలు మీద యుద్ధానికి సిద్ధంగా మోహరించి ఉన్నాయి.

## దాడి

ఎదురుదాడి జరిగే వరకు ఎదురు చూడటం ఆత్మహత్య సమానమని భావించి ప్రధానమంత్రి లెవి ఎష్కోలు, జూన్ 5న ఐగుప్తు మీద ముందస్తు దాడిని ప్రకటించారు. 12 యుద్ధ విమానాలు మినహాయించి మొత్త వైమానిక దళం ఉదయాన్నే సిద్ధమైంది. రెండు గంటల్లోపే 300 ఐగుప్తు యుద్ధ విమానాలను నాశనం చేశారు. కొన్ని గంటల తరువాత జోర్డాను మొత్తం విమానాలను మరియు సిరియా సగం విమానాలను ధ్వంసం చేసాయి.

ఈ విజయం వలన నేల మీద యుద్ధం చేసే వారిని ఆశ్చర్యంగా విజయం తథ్యం అని ఉత్సాహాన్ని ఇచ్చింది.

6 రోజుల తరువాత ఇశ్రాయేలు సైన్యం, సీనాయిని, గాజా స్ట్రిప్‌ని వెస్ట్ బ్యాంక్‌ను మరియు గొలన్ హైట్స్‌ను స్వాధీనపరచుకున్నాయి. మరి ప్రత్యేకంగా యెరూషలేము పాత పట్టణమును మరియు ఆలయంను స్వాధీనపరచుకున్నాయి.

పాత పట్టణంలోకి అడుగుపెట్టగానే ఇశ్రాయేలు సైన్యం దేవాలయంలోని పశ్చిమ గోడవద్దకు ప్రార్థన చేయటానికి చేరుకున్నాయి. మరియు స్వతంత్ర యుద్ధంలో ఈ ప్రాంతం జోర్డాన్‌కు స్వంతమైన 18 సంవత్సరాల వరకు ఏ యూదుడు ఈ మందిరంలో అడుగుపెట్టనీయలేదు.





ఇశ్రాయేలు సైనిక అధ్యక్షుడు, మరియు రబ్బీ అయిన స్లోయ్ గోరెన్ (తరువాత ప్రధాన రబ్బీ) వెంటనే గోడవద్దకు చేరాడు. అతని ఒక చేతితో తోరా చుట్ట మరియు ఒక చేతిలో కొమ్ము ఉంది. అతను కొమ్ము ఊది "మేము దేవుని పట్టణమును స్వాధీనపరచుకున్నాము. మేము యూదులు మెస్సానిక్ శకంలోకి వచ్చాము" అని ప్రకటించాడు. లేఖనాల ప్రకారం యూదులు తమ దేశానికి తిరగి వస్తారని, వారి రాజధానికి వస్తారని, తరువాత మెస్సయ్య వస్తాడని తెలుసు కాబట్టి అలా ప్రకటించాడు.

పురాతన హెబ్రీ లేఖనాలలో చెప్పినట్లు చిన్న దేశం పెద్ద పెద్ద అగాధాలను గెలిచింది. ఈ గొప్ప విజయం ఆరు రోజుల్లోనే సాధించి, ఇది చరిత్రలో గొప్ప అద్భుత యుద్దంగా చరిత్రలో మిగిలిపోయింది.

## యోమ్ కోప్పర్ యుద్ధం (1973 అక్టోబర్)

అరబ్బులు ఆశ్చర్యపడేంతంగా హఠాత్తుగా 1973లో ఐగుప్తు, సిరియా అక్టోబర్ 6న ఇశ్రాయేలు మీదికి యుద్ధం ప్రకటించింది. అది యూదుల క్యాలండర్‌లో పరిశుద్ధ దినం అయిన యోమ్ కొప్పర్.

ఐగుప్తు వారు సూయజ్ కాలువను దాటారు. ఇశ్రాయేలు వారు సంసిద్ధం అయ్యేలోపే కాలువ సరిహద్దులు దాటి, సీనాయి లోపలికి ప్రవేశించారు. అదే సమయం సిరియన్లు గోలన్ హైట్ మీద దాడి ప్రారంభించారు.

1967లో జరిగిన 6 రోజుల యుద్ధ అవమానానికి ప్రతిగా ఐగుప్తు అధ్యక్షుడు అన్వర్ సాదత్ కోరికను బట్టి ఈ యుద్ధం ప్రారంభమైనది. ఈ సదాత్ 1971,1972, మరియు 1973 సంవత్సరాలలో ఇశ్రాయేలు మీద యుద్ధం ప్రకటిస్తానని తెలిపాడు. చాలా మంది పరిశీలకులు సందేహముతోను ఉండిపోయారు. యుద్ధం ప్రారంభం అవటానికి కొన్ని గంటల ముందు ఇశ్రాయేలు సైన్య అధికారి డేవిడ్ ఎలాజర్, సైన్యమును సిద్ధం చేయాలని ముందస్తు యుద్ధం చేయాలని ప్రకటించాడు. అయితే అమెరికా అధ్యక్షుడి నుంచి సహాయం రాదని భావించిన ఇశ్రాయేలు ప్రధాని గోల్డామేయర్ ఈ ప్రతిపాధనను తిరస్కరించాడు.

అమెరికా సి.ఐ.ఎ. ఒకరోజు ముందే అధ్యక్షుడు నిక్సన్‌కు యుద్ధం జరగబోతుందని వార్త అందించారు. మరలా పాత యుద్ధంలాగానే ఈ యుద్ధంలో కూడా ఇశ్రాయేలుకు ఎన్నో ఎదురు దెబ్బలు తగిలాయి.

గోలన్‌హైట్స్‌లో 1400 సిరియా యుద్ధ ట్యాంకుల ద్వారా 180 యుద్ధ ట్యాంకులు ధ్వంసమైనవి. సూయజ్ కాలువ వెంబడి ఐగుపుత 6,00,000 మంది సైనికులు, 2,000 యుద్ధ ట్యాంకులు మరియు 550 యుద్ధ విమానాల ద్వారా 500 మంది మరియు 3 ట్యాంకుల ఇశ్రాయేలు సైన్యం మీద దాడి చేశారు.

మరియు ఈజిప్టు మరియు సిరియా యుద్ధానికి 9 అరబ్బు దేశాలు సహకారం అందించాయి. సౌది అరేబియా మరియు కువైట్ కూడా ఆర్థికపరమైన సహకారులు. ఇందులో సోవియట్ యూనియన్ యొక్క మేథాశక్తి దౌత్య సహకారం సైన్యసహకారం ఎక్కువగా అందింది.

ఈ పరిస్థితినిబట్టి ఇశ్రాయేలుకు ఎటువంటి ఆశ లేకుండా పోయింది. వారి పరిస్థితి గుడ్డివారిగా మారింది. ఈ పరిశుద్ధ దినం రోజు వారి పరిస్థితి మరి దయనీయంగా మారింది.

## ఇశ్రాయేలు విజయం

నిక్సన్ పరిపాలన నుండి గొప్ప సహాయం వలన ఇశ్రాయేలు నిలబడింది. మరియు అతని నాయకత్వం వలన యుద్ధ బలగాలను నైపుణ్యం ఉపయోగించారు.

అమెరికా నుండి 22 బిలియన్ డాలర్లు అత్యవసర సహాయం ఇశ్రాయేలుకు అందింది. అందులో 22,000 టన్నుల పరికరాలు ఉన్నాయి. ఇశ్రాయులుకు 566 విమానలతో పంపించటం జరిగింది.

ఈ సహాయాన్ని బట్టి గోలన్ హైట్స్‌లో సిరియన్లును ఎదుర్కొన్నారు. ఈ సమయంలో ఇశ్రాయేలు సైన్యాధికారి ఆరియల్ షారోన్ ఇశ్రాయేలు యుద్ధ విమానాలను సీనాయి వైపు నడిపించాడు. అదే ప్రపంచంలో అత్యధిక యుద్ధ ట్యాంకులతో జరిగిన గొప్ప యుద్ధం.

అక్టోబర్ 15న నాటికి (యుద్ధం మొదలై 9రోజులు) ఈజిప్టు యుద్ధ ట్యాంకులు నాశనమైనయి. షారోన్ ఆధ్వర్యంలో సూయజ్‌ను దాటారు. మరియు వెంటనే ఈజిప్టు 3వ సైన్యము కదలకుండా బిగించివేసి కైరోవైపు ముందుకు నడిచారు.

ఈ సమయంలో ఉత్తరం వైపు ఇశ్రాయులు సైన్యం గొలెన్ హైట్సను, హెర్మోను కొండను స్వాధీనపరచుకొని, దమాస్కస్ వైపు ముందుకు సాగారు.

ఇశ్రాయేలు సైన్యం దమాస్కస్‌కు 25 మైళ్ళ దూరంలో కైరోకు 63 మైళ్ళ దూరంలో ఉన్నప్పుడు సోవియట్ యుద్ధం ఆపవలసినదిగా ఐక్యరాజ్య సమితి మీద ఒత్తిడి తెచ్చింది.





మరోసారి ఎక్కడ ఎటువంటి అవకాశం లేదో అక్కడ మరలా ఇశ్రాయేలు తిరగి నిలబడింది.

## ఆపరేషన్ దండర్‌బోల్టు (జూలై 1976)

1976 జూన్ 27న ఎయిర్‌ఫ్రాన్స్ విమానము టెల్ అవివ్ నుంచి ప్యారిస్‌కు ప్రయాణమై ఏదేన్స్‌లో ఆగి కొంత మంది ప్రయాణికులు దిగారు. కొంత మంది ఎక్కారు. ఎక్కిన వారిలో 4గురు తీవ్రవాదులు వారిలో ఇద్దరు పాలస్తీనీయులు మరియు ఇద్దరు జర్మన్‌లు వారు విమానాన్ని హైజాక్ చేసి లిబియాలోని బెంగాజీ వైపు మరల్చి అక్కడ ఆయిల్‌తో నింపారు. అక్కడ నుంచి ఉగండలోని ఇన్ ఎంటెబి వైపు వెళ్ళారు. అక్కడ ఆ దేశ అధ్యక్షులు ఇది 'ఆమెన్' అనే అతను వారి కోసం ఎదురుచూస్తున్నాడు.

అక్కడ విమానం దిగగానే ఇంకో '4'గురు తీవ్రవాదులు వారితో కలిసారు. అప్పుడు యూదులందరిని ఒకపాడైన విమాన భవంతిలో ఉంచారు. మిగతా వారిని వదిలి వేశారు. వారు ప్యారిస్ వెళ్ళిపోయారు. ఎయిర్‌ఫ్రాన్స్ విమాన సిబ్బంది యూదులతో పాటే ఉండిపోయారు. ఆ భవంతిలో యూదులు కలిసి మరియు విమాన సిబ్బంధితో కలిపి '106' గురు ఉన్నారు.

హైజాకర్‌లు ఒక షరతును ప్రకటించారు. అదేమనగా ఇశ్రాయేలులోను మరియు ఇతర దేశాల్లో ఉన్న '53' తీవ్రవాదులును విడిచిపెట్టకపోతే 'జూలై 1' నాటికి బంధీలందర్ని చంపివేస్తామని ప్రకటించారు. ఇశ్రాయేలు ప్రభుత్వం తీవ్రవాదులతో చర్చలు కొనసాగించిస్తూనే సైన్యకార్యకలాపాలు ముమ్మరం చేసింది. దీనివల్ల తీవ్రవాదులు 'జూలై 4' వరకు గడువును పెంచారు టెల్.

'టెల్ అవేవ్' నుండి 'ఎంటెబి' వరకు '2500' మైళ్ళు ఉండటం వల్ల సైనికచర్య జరిపించడం 'ఊహే'. అయితే ఒక ప్రక్క సంప్రదింపులు జరుగుతూనే వారిని రక్షించే ప్రణాళికలు ప్రారంభించారు.

ఇక్కడ ఇశ్రాయేలుకు 'రెండు' ప్రయోజనాలు లభించినవి. దానిలో ఒకటి 'విడుదలైన ప్రయాణికులును ఇంటర్వూ చేసి తీవ్రవాదులు మరియు వారిని దిగ్బందించిన భవనాలను గురించి తెలుసుకున్నారు. మరియు ఆ పాడుబడిన బిల్డింగు ఇశ్రాయేలు కంపెనీ కట్టింది కాబట్టి దానియొక్క నమూనాను సంపాదించారు.

లెఫ్టినెంట్‌కల్నల్ జనాథర్ (యోని) నెతిన్యాహు ఈ సైన్యాన్ని నడపడానికి ఏర్పాటు చేయబడ్డాడు. ఇతను ఇశ్రాయేలు తరువాత ప్రధానమంత్రి అయిన బెంజిమెన్ నెతన్యాహునకు అన్నయ్య.

## 'ఆకస్మిక దాడి'

ఈ దాడిలో '4' సి-130 హెర్‌క్లస్ విమానాలు, 2-747 బోయింగ్ విమానాలు వాడారు. మరియు '100' సైనికుల్ని ఏర్పాటు చేసికొని వారిని జట్టులుగా విభజించారు.

యోనితోపాటు దాడిచేయడానికి '29' మంది నైపుణ్యం కలిగిన సైనికులు ఉన్నారు. ఒక జట్టును కొత్త టెర్మినల్ భవంతిని చుట్టుముట్టడానికి యుగండాల సైనికులని కదలకుండా చేయడానికి ఉంచారు. ఇంకొక జట్టును విమానాశ్రయం చుట్టూ ఉన్నా యం.ఐ.జి. విమానాలను నాశనం చేయడానికి ఏర్పాటు చేశారు. నాల్గవ జట్టును విమానాలకు ఇంధనాన్ని నింపడానికి ఏర్పాటు చేశారు. 5వ జట్టును ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడానికి అక్కడ ఖాళీ చేయించడానికి ఏర్పాటు చేస్తారు.

ఈ ప్రణాళిక జూలై '3' మధ్యాహ్నం ప్రారంభమైది. వీరి విమానాలను రాడారులు గుర్తించకుండా కేవలం 100 అడుగులు ఎత్తులోనే ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంనకు 7 గంటల 40 నిమిషాలు పట్టింది. వీరు ఒక నిమిషం ముందుగానే '1976 జూలై 4' అర్ధరాత్రి ఉగండా చేరుకున్నారు.

ఈ ఆకస్మిక దాడి అంచనాలకు మించి ఫలితం వచ్చింది. ఈ దాడి '53' నిమిషాలు మాత్రమే కొనసాగింది. ఈ దాడిలో '33 నుంచి 45' మంది యుగాండ సైనికులు మరియు 7గురు హైజాకర్లు చనిపోయారు. మరియు యం.ఐ.జి. యుద్ధ విమానాలు నాశనం చేయబడ్డాయి.

ఎదురు కాల్పుల్లో ముగ్గురు బంధీలు చనిపోయారు, 10 మంది గాయపరచబడ్డారు. మరి ఒకరిని ఆంటిబే హాస్పటల్లో చేర్చారు. మిగిలిన '102' మంది బంధీలను ఇశ్రాయేలుకు క్షేమంగా తరలించారు.

ఐదుగురు ఇశ్రాయేలీ 'కమాండోలు' గాయపడ్డారు. ఈ దాడికి నాయకుడు అయిన యోని నెతిన్యాకు ఒక్కడు చనిపోయాడు.

ఈ దాడిలో యుద్ధ ట్యాంకులను నింపడమూ, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించడమూ అంతా ఒక గంట 39 నిమిషాల్లో జరిగిపోయింది. ఈ రోజుకి





ఇలాంటి దాడి గొప్ప సైన్య ప్రణాళికకు, సైన్య సమన్వయానికి, దాన్ని అమలు చేయుట అనేది యుద్ధ చరిత్రలోనే ఒక గొప్ప ఉదాహరణగా మిగిలిపోయింది.

## "ఆపరేషన్ ఓపేరా"

1976లో ఇరాకు, ఫ్రాన్స్ నుండి "ఒసిరిస్-క్లాస్" అను 'అనురియాక్టర్'ను కొన్నది. దానికి కేటాయించిన స్థలము బాగ్ధాదుకు ఆగ్నేయముగా 10 మైళ్ళ దూరంలో ఉంది. దానికి "ఒసిర్యాక్ట్" అనే పేరు పెట్టబడింది.

ఫ్రాన్స్ ఇరాక్ ప్రకారం ఒసిర్యాక్ట్ రియాక్టర్ అనేది శాంతియుత శాస్త్ర పరిశోధనకు మాత్రమే అని తెలిపారు. కానీ ఈ ప్రాజెక్టు మీద ఇశ్రాయేలు మొదటి నుంచే అనుమానపడింది. అమెరికా మరియు ఇశ్రాయేలీయుల నిఘా విభాగం ఈ ప్రాజెక్టుని ఆపడానికి మరియు ఫ్రెంచ్ వారి ఆర్ధిక సహాయాన్ని ఆపడానికి మరియు ఫ్రాన్స్ యొక్క శాస్త్రీయ సహకారం ఆపడానికి దౌత్యపరంగా ఎన్నో ప్రయత్నాలు చేసింది. కానీ అవన్నీ విఫలమైనాయి.

'1981'లో ఇశ్రాయేలు మంత్రి మండలికి 90 కిలోల యురేనియం రాడ్లు ఫ్రాన్స్‌నుంచి వెళ్తున్నాయి అని తెలిసింది. వెంటనే ఇశ్రాయేల్ ప్రధానమంత్రి 'మెనాకీ' వెంటనే దాడి చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. దీనికి కారణం 'అనురియాక్టరు' ప్రారంభం కాకూడదని మరియు ఒకవేళ ప్రారంభమైన తరువాత దాడి జరిగితే 'బాగ్ధాద్' పరిసర ప్రాంతంలో నివసించే వారికి ఆపాయమని భావించారు.

## 'దాడి'

'1981 జూన్ 7'న ఒసిర్యాక్ట్ రియాక్టర్‌ను నాశనం చేయాలనే ప్రణాళిక ప్రారంభమైంది. దానిమీద దాడికి 8ఎఫ్-16, 200 పౌండ్ల బాంబులు, 6ఎఫ్-15 సిద్ధపరచబడ్డాయి. యుద్ధ విమానాలన్నీ 'నెగేవ్ ఎడారి' దక్షిణ భాగం నుంచి బయలుదేరాయి. అవి 'గల్ఫ్ ఆకబా' మీదుగా వెళ్ళి మరియు బోర్డాను దక్షిణ సరిహద్దు మీదుగా మరియు రాడారు గుర్తింపును తప్పించుకునే విధంగా తక్కువ ఎత్తులో సౌదీ అరేబియా గుండా వెళ్ళాయి. మధ్యాహ్నం వరకు ఇరాక్ ఆశ్చర్యంగా 2 నిమిషాలు కన్నా తక్కువ వ్యవధిలో మొత్తాన్ని నాశనం చేశారు. తరువాత అన్నీ విమానాలు ఇశ్రాయేలుకు క్షేమంగా తిరిగి వెళ్ళాయి.

యాదృచ్ఛికంగా జోర్డాన్ రాజైన 'కింగ్ హుస్సేన్' గల్ఫ్ ఆక్‌బాలో ఆ సమయంలో పడవ వివాహరయాత్రలో ఉన్నాడు. ఇశ్రాయేలు విమానాలు నెగేవ్ ఎడారిలోని దక్షిణమున ఉన్న యడ్‌జన్ ప్రాంతం నుంచి వెళ్తు ఆ రాజు యొక్క పడవ మీదగా వెళ్ళెను.

అతను వాటిని చూశాడు మరియు ఇవి ఇరాక్‌లోని ఒసిర్యాక్ట్ రియాక్టర్‌ను నాశనం చేయడానికే అని భావించాడు. అతడు వెంటనే 'అమ్మన్' ఆఫీసుకు ఫోన్ చేసి 'ఇరాక్'కి ఈ హెచ్చరిక గూర్చి తెల్పమన్నాడు. కానీ అది ఎందుచేతనో 'ఇరాక్'కు చేరలేదు.

మరియు ఈ దాడికి అరగంట ముందు ఇరాక్ విమానాలు సైనికులు అన్యూక్లియర్ ప్రాంతానికి వచ్చి మధ్యాహ్న భోజన సమయంలో రాడారులను ఆపివేసి వెళ్ళిపోయారు.

ఈ దాడికి నాయకుడైనా 'జనరల్'ను యూదులు పత్రిక 2007లో ఇంటర్వ్యూ చేశారు. వారు అడుగుతూ ఈ దాడి అద్భుతముగా ఉంది అన్నాడు. 'జనరల్' సమాధానం చేప్తూ అవునూ ఇది నిజంగానే అద్భుతం. మేము దాడి చేసిన తరువాత ఏ విమానం కూడా మా మీద దాడికి రాలేదు. ఇంకా కొన్ని ఆశ్చర్యమైన విషయాలు చెప్తూ...

'ఇంకో విషయం చెప్తాను. ఇంకో గంట, అరగంటలో ఇరాక్ నుంచి ఇశ్రాయేలు చేరతామనగా మేము 4000 అడుగుల ఎత్తులో ప్రయాణం చేస్తున్నాము. మా అధికారులు సూర్య అస్తమైన తరువాత బాంబులు ఉపయోగించాలని నిర్ణయించారు. దాని వలన 'ఇరాక్' వాళ్ళు మా మీద దాడి చేయకుండా ఉంటారని, నేను దానిని వ్యతిరేకించాను సూర్యాస్తమయం తరువాత మన విమానాలు లైటు అడ్డంగా ఉంటాయని దానివలన లక్ష్యాలు చేధించలేమని, అందుకే సూర్యాస్తమయానికి ముందుగానే బాంబులు వేయాలని నేనూ పట్టుపడ్డాను. దాని వలన సూర్యాస్తమయం జరుగుతున్నప్పుడే తిరిగి వచ్చాము.

మేమూ చాలా వేగంతో ప్రయాణం చేస్తూ వస్తున్నాము. కానీ సూర్యాస్తమయం అవ్వలేదు. నాకైతే సూర్యుడు మధ్యలోనే ఉన్నట్టు అనిపించింది.

ఆ సమయంలో పైలెట్లందరూ రేడియోలో మాట్లాడుకొని (యెహోషువ 10:12) మళ్ళించారు. "సూర్యుడా నీవు గిబియోనులో నిలువుమూ, చంద్రుడా నీవు అయ్యాలోనూ,లోయలోనూ నిలువుము.





# 'దేవుని యొక్క కాపుదల'

పైన చెప్పిన ఉదాహరణలను బట్టి దేవుని హస్తము ఇశ్రాయేలు ప్రజల యెడల ఉన్నదని చెప్పుటలో ఎటువంటి సందేహము లేదు. మరియు యూదా ప్రజలపై దాడి నుంచి కాపాడి వారికి అద్భుతమైన విజయాలు ఇచ్చాడు. ఇవన్నియూ అంత్యకాలంలో ఇశ్రాయేలీయుల యెడల బైబిలు ప్రవచనాల నెరవేర్పు.

ఇంకా రాబోవు భవిష్యత్తులో దేవుని శక్తి వారిని కాపాడుతుంది అనుటలో ఏమైనా అనుమానం ఉందా! ఈ మధ్య కాలంలో అరబ్బు, లౌకికవాదులందరూ ముషీ 'ఇస్లాం' మూల సిద్ధాంతవాదులులుగా మారిపోయారు.

వారు సిద్ధాంతం ఏమనగా యెరూషలేమును వేరుచేయాలి. ఇశ్రాయేలును నాశనం చేయాలి ఈ పరిస్థితి చాలా భయంకరమైన పరిస్తితి. ఎందుకనగా అన్ని దిక్కులు నుంచి దాడికి అవకాశాలున్నాయి. ఒకవేళ (కీర్తన 83) ఈ యుద్ధం గూర్చిన ప్రవచనం అయితే ఇశ్రాయేలు మరల అద్భుతంగా విజయం పొందుతుంది. అన్నీ అరబ్బు దేశాలను ఓడిస్తుంది. మరియు ఇవి (యెహెజ్కేలు 39:39)లో చెప్పబడినట్లుగా గోగు, మాగోగు అనే యుద్ధాలకు దారి తీసింది. ఈ యుద్ధంలో రష్యా ముస్లిమ్ దేశాలలో కలిసి ఇశ్రాయేలు మీది దాడికి వస్తుంది. మరియు దేవుని చేతిలో ఘోరపరాజయం పొందుతుంది.

# 'ఆదరణ'కు సంబంధించిన బైబిల్ వాక్యాలు'

ఇశ్రాయేలుకి ముందు ముందు కష్టాలు ఉన్నాయి. కానీ దేవుడు వారికొరకు కొన్ని అద్భుత వాగ్దానాలు ఇచ్చియున్నాడు. (కీర్తనలు 121:4)లో "ఇశ్రాయేలీయులను కాపాడువాడు కునుకడు నిదురపోడు" మరియు (యెషయా 54:17)లో "వారికి విరోధముగా రూపొందించబడిన యే ఆయుధమును వర్ధిల్లదు" (యావేలు 3:2)లో "నా భూమిని విడగొట్టడానికి చూసే వారికి తీర్పు తీరుస్తాను".

ఇంకా ఇశ్రాయేలీయుల యెడల దేవుని గొప్ప వాగ్దానం (యెషయా 41:8,16 వరకు) చెప్పబడింది.

8. నా సేవకుడవైన ఇశ్రాయేలు నేను ఏర్పరచుకొని యాకోబు స్నేహితుడైన అబ్రహాము సంతానమా,
9. భూదిగంతముల నుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలిచికొనిన వాడే

10. నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను, భయపడకుము, నేను నీ దేవుడనై యున్నాను దిగుల పడకుము, నేను నిన్ను బలపరతును, నీకు సహాయము చేయువాడను నేనే నీతి అను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకుందును.
11. నీ మీద కోపపడిన వారందరూ సిగ్గుపడి విస్మయమొందెదరు, నీతో వాదించువారు మాయమై నశించి పోవుదురు.
12. నీతో కలహించువారిని నీవు వెదకుదువు గాని వారిని కనుగొనలేక పోవుదువు. నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు అభావులగుదురు.
13. నీ దేవుడనైన యెహోవానగు నేను -భయపడకుము నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచు నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను.
14. పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి నేను నీకు సహాయము చేయుచున్నాను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే.
15. కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడిమ్రానుగా నిన్ను నియమించియున్నాను నీవుపర్వతములను నూర్చుదువు వాటిని పొడి చేయుదువు కొండలను పొట్టువలె చేయుదువు.
16. నీవు వాటిని గాలించగా గాలి వాటిని కొనిపోవును సుడిగాలి వాటిని చెదరగొట్టును. నీవు యెహోవానుబట్టి సంతోషించుదువు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి అతిశయపడుదువు.

మన దేశము ఈ దేవుడు వాగ్దానాల మీద ధ్యానం ఉంచాలి. ఈ మధ్య కాలంలో శాంతి అనుపేరుతో ఇశ్రాయేలు మీద చాలా ఒత్తిడి తెచ్చాయి. ఆ భాగంలో ఇశ్రాయేలీయుల యొక్క శత్రువులకి మనం ఉత్సాహాన్ని ఇచ్చాము. ఇలా ఇశ్రాయేలీయుల యెడల చేస్తూ ఉంటే, అది మన నాశనానికి కారణం అవుతుంది.



# అధ్యాయం - 10 యెరూషలేము నగరమును మరలా ఆక్రమించుట

**యె**రూషలేము నగరమును తిరిగి స్వాధీనపరచుకొనుట 1995 సెప్టెంబర్ 25 యూదుల ప్రత్యేక నూతన సంవత్సరం ప్రారంభమయినది. దావీదు యెరూషలేము నగరమును జయించి 3000 సంవత్సరాలు గడచిన సందర్భముగా ప్రభుత్వం ఈ సంవత్సరమును గుర్తించారు.

## నగర ప్రత్యేకత

ఈ భూమి మీద యెరూషలేము నగరమునకు ఉన్న ప్రత్యేకత ఏ నగరమునకు లేదు. మిగతా గొప్ప నగరాలు, న్యూయార్క్, లండన్, మాస్కో, పారిస్, మరియు రోమ్ ఈ నగరం ముందు దిగదుడుపే. “ఇది దేవుని పట్టణము, గొప్ప మహారాజు పట్టణము” అని ప్రకటించిన నగరాలు ఏమున్నాయి? (కీర్తనలు 48).

దేవుడు యెరూషలేమును ప్రేమించాడు. మరియు శాశ్వత పట్టణము ప్రారంభము ముందు ఆయన ఇక్కడ నివాసముండునని, ఆయన నిరంతం ఇక్కడ నివసించునని, తన పరిశుద్ధులతో ఉండునని బైబిల్ తెలియజేస్తుంది. (ప్రకటన 21:1-7). మరియు కీర్తనలు 68:16 దేవుడు సీయోను ‘తన నివాసస్థలముగా’ అక్కడ దేవుడు నిరంతరం ఉంటాడని తెలియజేస్తుంది. కీర్తనలు 132:13-14లో ఇలాంటి వాగ్దానం చూస్తాము. యెహోవా సీయోనును ఏర్పరచికొనియున్నాడు. తనకు నివాస స్థలంగా దానిని కోరుకొని యున్నాడు. ఇది నేను కోరిన స్థానము. ఇది నిత్యము నాకు విశ్రమ స్థానముగా నుండును ఇక్కడనే నేను నివసించెదను.

ఇటువంటి వాక్యాలు మీరు చదువుచున్నప్పుడు, ఎందుకు యెరూషలేము యెహెజ్కేలు 5:5లో రాజ్యముల మధ్య దేశం మరియు యెహెజ్కేలు 38:12లో భూమికి మధ్య ప్రాంతం అని చెప్పబడిందో అర్థం అవుతుంది.

యెరూషలేములోనే దేవుని కుమారుడు తన అమూల్యమైన రక్తాన్ని చిందించాడు. ఇక్కడే యేసు పరలోకానికి ఎక్కిపోయాడు. ఇక్కడికే యేసు రాజుల రాజుగా రాబోవుచున్నాడు. ఈ నగరం నుంచే యేసు అన్ని దేశాలను పాలించ బోవుచున్నాడు. సాతాను అన్ని దేశాలను కలుపుకొని దేవుడు మీద తిరుగబాటు చేస్తాడు. ఇదే ఈ ప్రపంచంలో చివరి యుద్ధము. యెరూషలేమును విమోచించి దేవుడు ఎల్లప్పుడు ఇక్కడ నివాసముంటాడు.

అందుకే బైబిల్ ప్రవచనంలో యెరూషలేముకు చాలా ప్రాముఖ్యత ఉంది.

# చరిత్రలో ఈ నగరం

బైబిల్ ప్రవచనములలో యెరూషలేమును చూడబోయే ముందు, దాని యొక్క చరిత్రను క్లుప్తంగా గమనిద్దాం.

మొట్టమొదట ఆది.కా. 14:18లో యెరూషలేము గూర్చి తెలుపబడింది. ఇక్కడ అబ్రాహాము షాలేము రాజైన మెల్కెసెదక్‌కు దశమ భాగాలు ఇచ్చినట్లు (ఇది యేసుక్రీస్తు పుట్టకముందు 2000 సంవత్సరాల క్రితం) ఇది ఖచ్చితంగా యెరూషలేము గూర్చి అని చెప్పలేము గాని, అబ్రాహాము ఆ ప్రాంతము దగ్గరగా ఉన్నాడు. దాని పేరు షాలోమ్, దీని మూల పదాన్నిబట్టే పట్టణానికి యెరూషలేము అని పేరు పెట్టబడింది.

తరువాత యెరూషలేము ఉత్తరము ఉన్న మోరియా పర్వతమునకు అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలి అర్పించడానికి తీసుకువెళ్ళాడు (ఆది.కా. 22:2). తరువాత ఆ కొండ సొలోమోను కాలంలో యెరూషలేముగా మారింది. అది మందిరంగా మారింది.

యెరూషలేము నగర పేరు మొట్టమొదటి సారిగా యెహోషువా 10:1లో తెలుపబడింది. ఆ పట్టణము రాజైన ఆదోనీసెదకు, కొందరు రాజులను కలుపుకొని యెహోషువా మీదికి యుద్ధానికి రాగా, అయ్యా లోయలో గొప్ప యుద్ధంలో సూర్యుడు నిలిచియుండగా ఆ యుద్ధాన్ని యెహోషువా గెలిచాడు. ఈ సమయంలో వారు యెరూషలేమును స్వాధీనం చేసుకోలేదు. యెహోషువా మరణం తరువాత





న్యాయాధిపతులు 1:8లో యూదా వంశస్థుల యెరూషలేమును స్వాధీనపరచుకొని, కొల్లగొట్టి పట్టణమును కాల్చి వేసిరి. న్యాయాధిపతులు 19:10లో జెబినీయులు వారి నగరాన్ని యెబూసను పేరుతో ఉంది. అది వారి పాలనలో రెండు దశాబ్దాలు ఉంది. తరువాత దీనిని గెలిచి తన రాజధానిగా చేసికున్నాడు.

ఈ నగరం దావీదుచే స్వాధీనం చేసుకున్న చరిత్ర 2సమూయేలు 5, మరియు దినవృత్తాంతాలు 11లో వ్రాయబడియున్నవి. దావీదు యూదా రాజుగా ఉన్నప్పుడు హెబ్రోను నుండి పాలించాడు. తరువాత తాను యూదా మరియు ఇశ్రాయేలుకు రాజుగా అయిన తరువాత రాజధానిని ఇంకా మధ్య ప్రాంతానికి మార్చాడు.

ఆయన ఎన్నుకొన్న పట్టణం జెబున్. అదే 2సమూయేలు 5:7 ప్రకారం అది సీయోను కోట చెప్పబడింది. దానిని జయించిన తరువాత దాని పేరును యెరూషలేముగా మార్చాడు. 2సమూయేలు 5:9 ప్రకారం దానిని దావీదు పురం అని కూడా పిలువబడింది. ఇది యేసుక్రీస్తు పుట్టకముందు 1000 సంవత్సరాల పూర్వం జరిగింది. అయితే ఇప్పటికి 3,000 సంవత్సరాల క్రితం.

# యూదుల యెరూషలేము

యేసుక్రీస్తుకు ముందు యూదుల రాజధానిని యెరూషలేమును గూర్చిన కొన్ని ప్రవచనములు.

సొలోమోను మరణం తర్వాత దావీదు రాజ్యం రెండుగా చీలిపోయింది. ఉత్తరరాజ్యాలు అయిన ఇశ్రాయేలు మొదటి నుంచి మతభ్రష్టత్వం కలిగించేదిగా ఉంది. అది విగ్రహారాధన చేసింది. తరువాత 200 సంవత్సరాలకు ఒక్క నీతిమంతుడైన రాజు కూడా దానిని పాలించలేదు.

దానికి విరుద్ధంగా దక్షిణ దేశమైన యూదా ఎంతో మంది నీతిమంతులైన రాజులతో దీవించబడింది. మరియు అది యెరూషలేమును రాజధానిగా కలిగి దీవించబడింది. మరియూ దేవుని మందిరం మీద షెఖీనా మహిమతో ఇంకా ఎక్కువగా దీవించబడింది.

ఇన్ని దీవెనలు ఉన్నప్పటికి, యూదా ప్రజలు గర్వంతో దేవుని సంబంధం నుంచి వారు ప్రక్కకు తిరిగారు. వారు దేశంగా దేవునికి ఎదురు తిరిగారు. దేవుడు దయతో వారిలో ప్రవక్తలను లేపి, పశ్చాత్తాపపడవలసినదిగా వారిని హెచ్చరించాడు. కాని వారు నిరాకరించారు. యెరూషలేము నగరము నాశనమగుతుందని ప్రవక్తలు ప్రవచించారు. మరియు వారి రాజ్యం చెఱకు వెలుతుందని ప్రవచించారు.

క్రీ.శ. 8 శతాబ్దంలో మీకా ప్రవక్త మొదటిగా ఈ ప్రవచనాలు పలికాడు. దీని తరువాత 130 సంవత్సరాలలో ఈ నగరం నిజంగా నాశనమయినది. మీకా రాజకీయ మరియు మత సంబంధమైన అవినీతి గూర్చి తెలియజేశాడు. మీకా 3:11 "వారి (యూదా) ప్రధానులు లంచము పుచ్చుకొని తీర్పు తీర్చుదురు, వారి యాజకులు కూలికి బోధించుదురు. యాజకులు ద్రవ్యము కొరకు సోది చెప్పుదురు".

మీకా వారి నగరం నాశనమగుతుందని మీరు పశ్చాత్తాపపడి తిరిగిరండని విలపించిన ప్రతీసారి వారు దురహంకారములో "దేవుడు మా మధ్యలేడా (షెకీనా మహిమ దేవాలయం మీద ఉందని), కీడు మాకు రాదని, దీనికి సమాధానముగా మీకా (మీకా 3:12)లో కాబట్టి మిమ్మునుబట్టి చేను దున్నబడునట్లు సీయోను దున్నబడును. యెరూషలేము రాళ్ళ కుప్పలగును. మందిరము ఉన్న పర్వతం అరణ్యములలోని ఉన్నత స్థలమువలె అగును".

100 సంవత్సరాల తర్వాత యెరూషలేము నాశనమగుతుందని యిర్మీయా ప్రవక్త కూడా ప్రవచించాడు. (యిర్మీయా 7:12-15) దేవుని కొరకు మాట్లాడుతూ యిర్మీయా "యెరూషలేము పాడు దిబ్బలుగాను, నక్కలకు చోటుగాను, నేను చేయుచున్నాను. యూదా పట్టణములను నివాసిలేని పాడు స్థలముగా చేయుచున్నాను.

అయితే ప్రజలు ఆయన మాటలు వినకుండా ద్రోహిగా ఆయనను భావించి చంపాలనుకున్నారు. యిర్మీయా ఆ సమయంలో మీకా ప్రవచనాన్ని గుర్తు చేశాడు. (యిర్మీయా 26:18). కాని ప్రజలు నిరాకరించారు. క్రీ.పూ. 587లో నెబుకద్నేజర్ నగరాన్ని నాశనం చేయడం ద్వారా ప్రవచనం నెరవేరింది.

## రెండవ నాశనం మరియు చెదిరిపోవటం

70 సంవత్సరాల బబులోను దాస్యము తరువాత యూదులు యెరూషలేము రావటానికి, మందరిము మరలా కట్టుకోవటానికి అవకాశం ఇవ్వబడింది.

వారు త్వరగానే దేవునితో సంబంధం విడిచివేశారు. దానివలన వారు దేవుని మందిరమును కట్టడం వదిలిపెట్టి, తమ స్వంత గృహాలను కట్టుకొనటం ప్రారంభించారు. అప్పుడు దేవుడు ఒక ప్రవక్తను పంపి, పశ్చాత్తాపపడమని, మరలా మందిరం నిర్మించమని తెలియజేశాడు.

క్రీ.పూ. 520 ఇవి చెప్పిన వాడు ప్రవక్త హగ్గయి. వారికి కలుగుచున్న నష్టాలు, ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టాలు ఇవి అన్ని కూడా దేవుని నుండి





తీర్పులని హగ్గయి తెలియజేశాడు. వారి పశ్చాత్తాపబడమని చెపుతూ హగ్గయి (హగ్గయి 1:4-5)లో "ఈ మందిరం పాడైయుండగా మీరు సరంభి వేసిన యిండ్లలో నివసించుటకు ఇది సమయమా? కాబట్టి మీ "ప్రవర్తన గూర్చి ఆలోచించుకొనుడి". ప్రజలు మనస్సు మార్చుకొని మందిరం కట్టుటకు పూనుకొన్నారు. అయితే వారిని ఉత్సాహపరచుటకు ఒక యువ ప్రవక్తను వారి యొద్దకు దేవుడు పంపించాడు. అతని పేరు జెకర్యా వారు మందిరం పని చేయుచుండగా "జెకర్యా" వెయ్యేండ్ల కాలంలో యెరూషలేము మరల తన మొదటి మహిమను పొందుకుంటుంది మరియు మెస్సయ్య వారి మధ్య నివసిస్తాడు" అనే దర్శనం తెలియజేశాడు (జెకర్యా 8).

అయితే మొదటి మందిరముతో ఈ చిన్న మందిరము పోల్చి చాలా నిరాశ పాటు అయ్యారు (ఎజ్రా 3:10-13). మరియు మరల వారు దేవుని నుంచి మరలి అన్యుల పిల్లలను వివాహం చేసుకోవడం ప్రారంభించారు (ఎజ్రా 9).

ప్రతిస్పందనగా దేవుడు వారి రాజకీయ, మత నాయకులను గద్దించడానికి, మలాకీ అనే ప్రవక్తను పంపించాడు. మరియు ఆయన వారి మధ్య ఉన్న కార్యములను నిందించాడు (మలాకీ 2:13-17). మరియు వారి దశమ భాగం ఇవ్వక పోవడం విషయాన్ని ఖండించాడు (మలాకీ 3:8-10). (మలాకీ 3:7)లో ప్రవక్త ద్వారా దేవుడు మాట్లాడుతూ "మీ పితరుల నాటి నుంచి మీరు నా కట్టడలను గైకొనక వాటిని త్రోసివేసితిరి. మీరు నాతట్టు తిరిగిన యెడల నేను మీ తట్టు తిరుగుదును.

మరలా ఇప్పుడు కూడా వారు దేవుడు తట్టు తిరగలేదు. దీనికి దేవుడు ఆశ్చర్యపడలేదు. ఎందుకంటే దానియేలు ప్రవక్తద్వారా "యూదులు ఇంకా మొండిగా మారి అవిధేయులుగా మారుతారు, దాని వలన వారి వలన ఆ నగరం మరియు మందిరము మరలా నాశనము చేయబడుతుంది" అని ముందుగానే ప్రకటించాడు. దానియేలు 9వ అధ్యాయంలో ఇశ్రాయేలుల ప్రజల భవిష్యత్ మరియు వారి రాజధాని యెరూషలేము పరిస్థితి గూర్చి అజ్ఞాత ప్రవచనం చెప్పబడింది.

గాబ్రియేల్ దేవదూత దేవుడు యూదా ప్రజల యెడల ఏ ప్రయాణమును '70'ది వారముల సమయంలో ఎలా సంపూర్తి చేయబోతున్నాడు దానియేలుకు తెలియజేశాడు (దానియేలు 9:24). మరియు యెరూషలేము పట్టణము ఎలా పునరుద్ధరించబడుతుందో మరియు బబులోను ఎలా నాశనం అవుతుందో తెలియజేశాడు.

యేసుప్రభు తన చివరి వారంలో యెరూషలేములోకి అడుగుపెట్టుట ద్వారా మొదటి 483 సంవత్సరాలు పూర్తి అయ్యాయి.

యూదులు యేసును మెస్సయ్యగా అంగీకరించకపోవడం వల్ల దానియేలు 70 గడియారం ఆగిపోయింది. (490 సంవత్సరాలు) తరువాత యేసు సిలువ మరణం తరువాత చివరి 7 సంవత్సరాలు గూర్చి ఈ పుస్తకంలోని 3వ భాగం చూస్తాము.

(దానియేలు 9:26)లో దానియేలు ప్రసంగిస్తూ "అభిషిక్తుడు నిర్మూలం చేయబడును మరియు యెరూషలేము పట్టణము దాని దేవాలయం నాశనం అగును".

## "యేసుక్రీస్తు రూఢీపరచుట"

యేసుక్రీస్తు తన చివరి వారంలో శిష్యులతో ఒలీవ కొండ మీద కూర్చొని దేవాలయం వైపు చూస్తూ దానియేలు ప్రవచనాన్ని రూఢీపరిచాడు.

ఆయన దానియేలు ప్రవచనాలు చూపిస్తూ (మత్తయి 24:10), ఆ దేవాలయం చూపిస్తూ (లూకా 21:6)లో "ఈ కట్టడములు మీరు చూచుచున్నారే వాటిలో రాతి మీద రాయి ఉండకుండ అది పడద్రోయబడు దినములు వచ్చుచున్నవని చెప్పును.

మరియు తరువాత వచనాల్లో (లూకా 21:20)లో యెరూషలేము దండ్లచేత చుట్టబడును. మరియు ఆ కాలంలో ఆ నగరములో ఉండే యూదులు గురించి చెప్తూ (లూకా 21:24)లో 'వారు కత్తివాత కూలుదురు" చరపట్టబడిన వారై సమస్తమైన అన్యజనుల మధ్యకు పోవుదురు. 40 సంవత్సరాలు తరువాత క్రీ.శ. 70లో టైటస్ అధికారంలో రోమీయులు పట్టణాన్ని దేవాలయాన్ని నాశనం చేయుట ద్వారా పై ప్రవచనాలన్నీ నెరవేరాయి.

యూదులు పట్టణంలో నుంచి బహిష్కరింపబడ్డారు.

## "అన్యుల యెరూషలేము"

యేసుప్రభువు తన అదే ప్రసంగంలో ఇంకొక ప్రవచనం గురించి తెలియజేశాడు. (లూకా 21:24)లో "అన్యజనుల కాలములు సంపూర్ణమగువరకు యెరూషలేము అన్యజనుల చేత త్రొక్కబడును. దాని ప్రకారం రోమీయులు తరువాత "బైజాన్‌టీయులు" వారి తరువాత ముస్లింలు తరువాత పవిత్ర యుద్ధాలు తరువాత మాదీయులుకు, తుర్కులు, తరువాత బ్రిటీష్ వారు, బాల్ఫానియన్లు ఏలారు.





యేసుప్రభువు ప్రవచించిన విధంగానే యెరూషలేము పట్టణము జూన్ 7-1967 వరకు అన్యుల అధికారం క్రింద ఉంది. 1897 సంవత్సరాలు తరువాత యూదులు తమ సర్వ అధికారాన్ని మరలా పొందుకున్నారు. ఆ రోజే రబ్బీయైన 'ష్లోయోగ్లోరెన్' పటమటి గోడ దగ్గరికి వెళ్ళి ఇలా పలికాడు. "మేము దేవుని పట్టణమును స్వాధీనపరచుకున్నాము. మేము యూదుల మెస్సయ్య శకానికి వచ్చేసాం!!

ఇంకొన్ని ప్రవచనములు పట్టి ఈ పట్టణం గూర్చి ఎందుకు ఈ మాటలు చెప్పబడ్డాయో వివరిస్తాయి.

## "అంత్యకాలపు యెరూషలేము"

యేసుప్రభువుకి 400 సంవత్సరాలు ముందు అంత్యకాలంలో యెరూషలేము గూర్చిన ప్రవచనాలు జెకర్యా ప్రవక్త ద్వారా దేవుడు పలికాడు. ఇవి మెస్సయ్య రెండవ రాకడకు సంబంధించినవి. ఇవి (జెకర్యా 12:1,6)లో ఉన్నవి.

- యూదులు మరల ఇశ్రాయేలుకు తిరిగి వస్తారు.
- యూదులు మరల యెరూషలేము తిరిగి వస్తారు.
- ఇశ్రాయేలు సైన్యం కట్టెల క్రింద నిప్పులుగా మారుతుంది.
- యెరూషలేము ప్రపంచ రాజకీయాలకు మూలకేంద్రం అవుతుంది.
- అన్ని దేశాలు కలిసి యెరూషలేముకు వ్యతిరేకంగా వస్తాయి.

పైనవి గమనించండి ఈ ప్రవచనాలన్నీ నెరవేరినవి, యూదులు వారి దేశానికి వారి నగరానికి వచ్చేశారు. అది చిన్న దేశమైన దాని యొక్క సైన్యము ప్రపంచంలోనే శక్తివంతమైనది. నిజంగా వారు పనల క్రింద దివిటీగా యున్నారు.

1973లో జరిగిన యుద్ధం నుంచి ఇశ్రాయేలు ప్రపంచ రాజకీయాలలో మూలకేంద్రంగా మారింది. ఎప్పుడైతే పాశ్చాత్య ఇశ్రాయేలుకు సహాయంగా వచ్చారో అరబ్బులు, ఆయిల్‌ని ఆపివేసి ప్రాశ్చాత్యులు వారి కాళ్ళ క్రిందకి వచ్చేలా చేశారు. దీని వలన పశ్చిమ యూరప్ దేశాలు వారు ఇశ్రాయేలుకు సహాయం ఆపివేసి మధ్యస్థంగా లేక యూదా దేశాన్ని నాశనం చేయుటకు అరబ్బులతో కలిసారు.

చివరి రెండు ప్రవచనాలను గమనిస్తే గడిచిన కొన్ని సంవత్సరాలలోనే అమెరికాతో సహా అన్ని దేశాలు ఇశ్రాయేలుకు వ్యతిరేకమైనవి. మరియు వారు శాంతి పేరుతో ఇశ్రాయేలును బలవంతం చేశారు. దీని ఎదుగుదల గూర్చి తరువాత అధ్యాయంలో చూద్దాం.

## 'నిరంతర వివాదం'

యేసుక్రీస్తు ప్రవచించిన విధంగా (లూకా 21:24) యెరూషలేము యూదుల చేతిలోకి వచ్చేసింది. ఇక్కడ ఆయన ప్రవచనము సగమే నెరవేరింది. యూదులు చెరపట్టినవారై అన్యజనుల కాలం సంపూర్ణం అయిన వరకు యూదులు బాధించబడుదురు. మరియు మనకు కొన్ని లేఖనాల ప్రకారం శ్రమల కాలం మరియు యేసు క్రీస్తు రెండవ రాకడ జరిగేవరకు అన్యులకాలములు సంపూర్తి అవ్వవు.

1945 డిసెంబర్ 5న డేవిడ్ బెన్ గురియన్ యెరూషలేమును ఇశ్రాయేలు రాజధానికగా ప్రకటించినప్పటికి అన్ని దేశాలు చట్టబద్దంగా దీనిని ఒప్పుకోలేదు. అందుకే వారి రాయభార కార్యాలయాలన్నీ 'టెల్ అవివ్‌లో' ఉన్నాయి.

1980 జూలైలో ఇశ్రాయేలు సెనెట్ (యెరూషలేము చట్టము" తీర్మానాన్ని తెచ్చి యెరూషలేము సంపూర్తిగా మరియు ఐక్యంగా ఇశ్రాయేలు రాజధాని అని ప్రకటించారు. కాని ప్రపంచ దేశాలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి.

మరియు ప్రకటన గ్రంథం ప్రకారం శ్రమల కాలంలో క్రీస్తు విరోధి నాయకత్వంలో అన్యులు మరల యెరూషలేమును స్వాధీనపరచుకుంటారు (ప్రకటన 13). అపొస్తలుడైన పౌలు (2 థెస్స 2:1,4)లో ఇలా ప్రవచించాడు. "శ్రమల కాలంలో క్రీస్తువిరోధి మరల కట్టిన యూదుల దేవాలయంలో కూర్చొని తనను తాను దేవుడిగా ప్రకటించుకుంటాడు.

(కీర్తనలు 122:6)లో యెరూషలేము క్షేమం కొరకు ప్రార్థించమని మనకు ఆజ్ఞ ఇవ్వబడింది. శ్రమల కాలం తరువాత శాంతికి రారాజు తిరిగివచ్చేవరకు ఈ క్షేమం రాదు. అప్పటిదాకా యెరూషలేము అన్యుల దేశాలచే హింసించబడుతూ ఉంటుంది.

శాశ్వత స్థితి మరియు వెయ్యేండ్ల కాలంలో యెరూషలేమును గూర్చిన ప్రవచనాలు చాలా ఉన్నాయి. అవి మనం 12వ అధ్యాయంలో చర్చిద్దాం.



# అధ్యాయం - 11
# "ప్రపంచ రాజకీయాలు ఇశ్రాయేలు వైపు చూచుట"

ఎటువంటి అనుమానం లేకుండా ప్రపంచంలో ఈ రోజుకి ఎక్కువగా ద్వేషింపబడుతున్న దేశం ఇశ్రాయేలు. దీనిని నేను నిర్ణయాత్మకంగా నిరూపిస్తాను. 2006లో ఏర్పడిన ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల క్యాంప్ 2006-2015 వరకు తన నివేదికను ప్రకటించింది. దాని ప్రకారం ఇశ్రాయేలు 61 సార్లు నిందించబడింది. సిరియా 15 సార్లు, ఉత్తరకొరియా '8' సార్లు మరియు 'ఇరాన్' 5సార్లు నిందించబడ్డాయి.

ఐక్యరాజ్య సమితిలో ని 193 సభ్యులలో 6 శాతం ఉన్న 11 దేశాలే నిందించబడ్డాయి. మరియు 116 తీర్మానాల్లో 53% ఇశ్రాయేలీయుల్నే లక్ష్యం చేశారు.

క్యూబా, చైనా, పాకిస్తాన్, రష్యా, సౌదీ అరేబియా, ఈజిప్తు, సోమాలియా, వెనుజులా ఇలాంటి దేశాలు భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘన చేసిన వీటిని ఒకరు కూడా నిందించలేదు. కానీ ఇశ్రాయేలీయుల్ని 61 సార్లు నిందించారు.

ఐసిస్, ఆల్కాయిదా, పతా, హమాస్, హెజ్బెల్లా మరియు ఇస్లామిక్ జీహాద్ ఇలాంటివి తీవ్రవాదుల సంస్థలను ఒక్కటిని కూడా నిందించలేదు.

కానీ ఇశ్రాయేలుని 61 సార్లు లక్ష్యం చేశారు.

ఇశ్రాయేలు ప్రజాస్వామ్యం ఎక్కువ ప్రమాణాలు వారి ప్రజలైన యూదులకు అరబ్బులకి ఇచ్చింది.

ఐనా ఇశ్రాయేలు నిందించబడింది ప్రపంచంలో ఏ అరబ్బు దేశం కూడా యూదులకు పౌరసత్వం ఇవ్వలేదు. మరియు యూదులకు గాని, క్రైస్తవులకు గాని, మత స్వేచ్ఛ ఇవ్వలేదు.

ఐనా ఇశ్రాయేలు నిందించబడింది.

దీనికి విరుద్ధంగా ఇశ్రాయేలు అరబ్బులకు పౌరసత్వం ఇచ్చి పార్లమెంటు సభ్యులుగా చేసింది. మరియు క్రైస్తవులకు, ముస్లింలకు వాక్ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం వచ్చింది.

ఐనా ఇశ్రాయేలు నిందించబడింది.

ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కౌన్సిల్ 2015 నివేదికలో ఉత్తర కొరియా, సిరియా, ఇరాన్‌కు ఒక నిందలు వచ్చాయి.

కానీ ఇశ్రాయేలుకు 4 వచ్చాయి.

ఐతే ఐక్యరాజ్య సమితిలో 98%గా ఉన్న 193 దేశాల్లో 6.9బిలియన్ల ప్రజలు గూర్చి ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల ఉల్లంఘన గూర్చి వారి తీర్మానాల్లో చెప్పబడలేదు.

కొన్నిసార్లు ఐక్యరాజ్య సమితి అవివేకమైన తీర్మానాలు కూడా ప్రవేశపెట్టింది. ఉదాహరణకు 2016లో ఐక్యరాజ్య సమితి ఇశ్రాయేలీయులలో ఆడవారి గూర్చి ప్రకటిస్తూ ఇశ్రాయేలీయులలోని గాజా సిటీలోని ఆడవాళ్ళలో 51% మంది భార్యలు వారి భర్తలచే కొట్టబడతున్నారని తెలిపింది.

భార్యలను కొట్టడం అనేది ఇస్లాం యొక్క సాంస్కృతికమైన విషయం. ఇది ఖురాన్ కూడా చెప్తుంది. (సూరా 4:34 మరియు 38:44) ఐనప్పటికి ఇశ్రాయేలు నిందించబడింది.

ఇశ్రాయేలు దేశం 263 మైళ్ళ పొడవు 71 మైళ్ళ వెడల్పు గలిగిన ప్రపంచ లోనే అతి చిన్న దేశం ఇది న్యూజర్సీ రాష్ట్రం అంత ఉంటుంది. అయితే ప్రపంచంలోని సమస్యలన్నిటికి ఈ ఇశ్రాయేలీయులే కారణం అని ఐక్యరాజ్య సమితి మాటలకు అర్థం ఉన్నదా?

## యూరప్‌లో యూదా వ్యతిరేకత

యూదుల మీద ప్రపంచము యొక్క ద్వేషము యూరప్‌లో పెరిగి అది ఇశ్రాయేలులో కూడా చేరింది. దీనిగూర్చి న్యూస్‌వీక్ పత్రికలో (అమెరికా) ఇలా ముద్రించబడింది.





హోల్‌కాస్ట్ జరిగి 70 సంవత్సరాలు దాటిన తరువాత యూదా వ్యతిరేకత యూరప్‌లో ఇంకా తీవ్రంగా పెరుగుతుంది. టీలూస్ నుంచి పారిస్ వరకు, లండన్ నుంచి బెర్లిన్ వరకు, బెర్లిన్ నుంచి కొపిన్ హాగన్ వరకు యూదులు బాధించబడ్డారు, దాడిచేయబడ్డారు, మరియు చంపబడ్డారు.

ప్యూ రిసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం 2013లో 34 నుండి 35% యూదులు హింసించబడ్డారు. మరియు యూదా వ్యతిరేకత 7 సంవత్సరాలలో ఎక్కువగా పెరిగింది. యూరప్‌లో ముఖ్యంగా గ్రీసు, ఫ్రాన్స్, బెల్జియంలో మతస్వేచ్ఛ ఉల్లంఘించబడినట్లు యూదులు చూస్తున్నారు. వారి సమాధులు విధ్వంసం చేయబడ్డాయి. వారి సమాజ మందిరాలు అపవిత్రం చేయబడ్డాయి. మరియు వారి మీద వ్యక్తిగత దాడులు పెరిగాయి, చాలా మంది చనిపోయారు కూడా.

ఫ్రాన్స్‌లో 1990 మీద 7శాతం యూదా వ్యతిరేక సంఘటనలు పెరిగాయి. 2014లో అవి రెండింతలు అయ్యాయి.

2014లో యూరప్ ఎలక్షన్లలో నిమోనాబీ పార్టీట హవా మనం ఫ్రాన్స్, గ్రీస్, హంగరీ మరియు జర్మన్‌తో చూడగలం.

యూరప్ ఇప్పటి జనాభా 742 మిలియన్లు దానిలో 1.4% మంది మాత్రమే యూదులు ఉన్నారు. దీని ప్రకారం యూదులు మొత్తం జనాభాలో 0.2% శాతం మాత్రమే ఉన్నారు. అయినప్పటికీ వారి హింస, ద్వేషము చూస్తున్నాము. మరియు యూరప్‌లోని అన్ని సమస్యలకు యూదులనే కారణమంటూ నిందిస్తున్నారు.

## సౌవార్తికులలో యూదులు యెడల వ్యతిరేకత

ఇప్పటి క్రైస్తవత్వం మరియు సౌవార్తికులలో యూదుల యెడల పెరుగుతున్న వ్యతిరేకతే మరీ కలత చెందే విధంగా ఉంది.

అంతర్జాలంలో ఒక శీర్షికపై "క్రైస్తవులు ఇశ్రాయేలుకు చేస్తున్న సహాయం మీద దాడి చేస్తున్న హానేగ్రాఫ్ మరియు బర్జ్" గారి బర్జ్, వేటన్ కాలేజ్‌లో వేదాంత శాస్త్ర ఆచార్యుడుగా ఉన్నాడు. హాండ్ హనీగ్రాఫ్ బైబిల్ రేడియో వ్యాఖ్యాతగా ఉన్నాడు. వీరిద్దరు యూదుల మీద తీవ్రమైన వ్యతిరేకత కలిగిన వారు.

2వ అధ్యాయంలో నేను చెప్పిన విషయాన్ని మరలా తెలియజేయాలి అనుకుంటున్నాను. జియోనెజమ్ అనేది కొత్త రూపము దాల్చి (ఆంటీ సెమిటసమ్) అనగా యూదా వ్యతిరేకతగా మారింది. యూదా వ్యతిరేక సిద్ధాంతం (ఆంటి

సెమిటజమ్) యూదులును వారి దేశమునుండి తరిమి వేయాలని, జియోనిజమ్ (యూదులకు వారి దేశంలో నివసించే హక్కు లేకుండా చేయాలని.

నిజంగా గమనిస్తే తరువాత ఫేజీలో ఉన్న మ్యాప్‌ను చూస్తే అబ్రాహాముకు వాగ్దానము చేసిన ప్రాంతాన్ని ఎప్పుడు యూదులు స్వాధీనం సంపూర్తిగా స్వాధీనం చేసుకోలేదు.

ఇన్ని విషయాలను బట్టి ఆంటి జియోనిష్టును మీరు ఆంటి సెమినిష్టలు అంటే ఒప్పుకోరు. ఈ ప్రశ్నకు రాజకీయ వ్యాఖ్యాత రేడియో వ్యాఖ్యాత డెన్నిస్ ప్రేగర్ సమాధానమిస్తూ ఆంటి జియోనిష్టులు యూదులకు వ్యతిరేకులు కారు. మరియు సామూహిక హత్యకు దారితీసే విధానాల న్యాయవాదము ఉన్నప్పటి వాటిని కపటంగా చిత్రీకరించారు.

ఆంటీ జియోనిజమ్ మా లక్ష్యమైతే మరియొక హోల్‌కాస్ట్ జరిగి ఉండేది. అందుకే ఈ ఆంటి–జియోనిజమ్ మరియు ఆంటి–సెమిటిజమును చూసి ప్రజలను వెర్రి వారిని చేస్తున్నారు.




**అబ్రాహాము భూ వాగ్దానము**





# క్రైస్తవ పాలస్తీనా

క్రైస్తవ పాలస్తీనా ఉద్యమమంతో ఆంటి–జియోనిజమ్ (యూదా వ్యతిరేకత) కొత్తరూపం దాల్చింది.

ఫ్రెండ్స్ ఆఫ్ ఇశ్రాయేలు డైరెక్టర్ జేమ్స్ షవర్స్ ఉద్యమము గూర్చి ఇలా వివరించాడు.

క్రైస్తవ పాలస్తీనా ప్రకారం నూతన ఇశ్రాయేలుకు బైబిల్‌తో ఎటువంటి సంబంధం లేదు. వాగ్దాన దేశంను స్వతంత్రించుకొనటం కూడా లేదు. ఇశ్రాయేలు వర్ణవివక్షతో, పాలస్తీనా అరబ్బుల ప్రాంతాన్ని స్వాధీనపరచుకోవాలనుకుంటుంది.

ఈ ఉద్యమంలో కొనసాగిన కొంతమంది గొప్ప నాయకులను చూద్దాం.

**స్టీఫెన్ సీజర్ :–** ఈయన ఇంగ్లాండ్‌లో సుర్రేలోని, క్రైస్ట్ చర్చి యొక్క ఆంగ్లికన్ మతగురువు. ఇతను దుర్మార్గమైన యూదా వ్యతిరేకత కలిగినవాడు. ఈయన క్రైస్తవ పాలస్తీనా ఉద్యమమును ఈ మధ్య వరకు నడిపించాడు. ఇశ్రాయేలు వర్ణ వివక్షణ కలదిగాను, జాతిపర ప్రక్షాళన ప్రకారం ఈ దేశం అపరాధి అని ప్రకటించాడు.

మరియు ఇశ్రాయేలును సమర్ధించే క్రైస్తవులను దోషులుగా మరియు మతభ్రష్ట ఆర్మగెడోనులుగా మరియు బైబిల్ ప్రకారం వారు జాతి ఏర్పాటు, వర్ణ వివక్ష కోసం, యుద్ధంకోసం ఉండేవారు అని తెలిపాడు.

జనవరి 2016 అతని ఫేస్‌బుక్ పేజీలో ఒక వ్యాసం ప్రచురిస్తూ “9/11 ఇది ఇశ్రాయేలు చేసింది. మరియు 9/11 ఈ చర్య వెనుక ఇశ్రాయేలు గూఢచారి సంస్థ “మొసాద్” హస్తం ఉంది అని వ్రాశాడు.

ఈ విషయం అతనిపై అధికారి ఆండ్రూ వాట్సన్ వద్దకు చేరింది. ఆయన అతనికి చివాట్లు పెడుతూ ఇశ్రాయేలు మీద వ్రాతలు ఆపమని లేకపోతేనే మతాధికారి పదవి పోతుందని బహిరంగంగా హెచ్చరించాడు. సీజర్ దానికి ఒప్పుకున్నాడు.

**గారి బర్జ్ :–** ఇతను ప్రస్బిటీరియన్ మంత్రి మరియు ఇల్లినోస్‌లో ఉన్న క్రొతనిబంధన వేటన్ కళాశాల ఆచార్యుడు. ఇతను అమెరికాలో ఈ ఉద్యమాన్ని నడిపాడు మరియు సీజర్‌లాగా ప్రపంచ నాయకుడిగా ఎదిగాడు.

**డోనాల్డ్ ఈవానర్ :–** ఇతను ప్రస్బిటేరియన్ మంత్రి చికాగోలని ఇల్లినోస్‌లో ఉన్న సెంటర్ ఫర్ మిడిలిస్టన్ స్టడీస్ నార్త్ పార్కు యూనివర్శిటీ అధిపతి.

**జాన్‌స్టర్ట్ :-** ఈయన వేదాంతి మరియు లండన్‌తోని ఎమిరిటస్ ఆఫ్ ఆల్ సౌల్ చర్చ్ మతాధిపతి.

**హ్యాంక్ హని గ్రాఫ్ :-** ఇతను క్రిష్టియన్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి అధ్యక్షుడు మరియు బైబిల్ అనేసర్ మ్యాన్ రేడియో కార్యక్రమమునకు వ్యాఖ్యాత.

**టోని క్యామ్ పోలో :-** ఈయన బాప్టిస్ట్ మినిస్టర్, కవి, పెన్సిలేవియాలోని ఈస్ట్రన్ యూనివర్శిటీలో సామాజిక శాస్త్ర ఆచార్యులు.

**లిన్నే హీబుల్ :-** ఈమె బిల్‌హెబుల్స్ స్థాపకుడు గ్రీక్ చర్చి పాస్టర్ భార్య.

2009లో కైరోస్ పాలస్తీన పత్రము ఒక గొప్ప ప్రచారం చేసింది. అదేమనగా "పాలస్తీనా దేశాన్ని ఇశ్రాయేలు ఆక్రమించుకొనుట దేవునికి వ్యతిరేకంగా మరియు మానవత్వానికి వ్యతిరేకమైన పాపం అని ప్రచారం చేశారు.

మరియు ఏ వేధాంత శాస్త్రం అది బైబిల్ మీద ఆధారపడి, చరిత్ర మీద ఆధారపడి ఆక్రమించడాన్ని న్యాయబద్ధంగా చెప్తుందో అది క్రైస్తవ బోధకాదు. అది దేవుని పేరు చెప్పి చేసే ఉగ్రవాదమే.

అందరికి తెలిసిన విషయం ఏమిటంటే దేవుని పేరు మీద పవిత్ర యుద్ధాలు చేసేది ముస్లింలే యూదులు, క్రైస్తవులు చెయ్యరు.

జాన్‌స్కాట్ ఈయన బ్రిటీస్ సౌవార్తిక నాయకుడు. ఈయన క్రైస్తవ యూదాయిజం అనేది బైబిల్ ప్రకారం క్రైస్తవ విశ్వాసానికి శాపం వంటిది అని ప్రకటించాడు.

"హ్యాంక్ హనిగ్రాఫ్" రాస్తూ క్రైస్తవ యూదుల ఆలోచనలు, ప్రవర్తనలు బైబిలు క్రైస్తవ్యానికి విరుద్ధమైనవి. బ్రిటీష్ పాత్రికేయుడైనా ఆలన్ హార్ట్, క్రైస్తవ పాలస్తీనా ఉద్యమానికి మద్ధతు తెలుపుతూ ఆయన తన వెబ్‌సైట్లో ఇలా రాసాడు. ఇశ్రాయేలు కఠినమైన యూదులకు అసలు పేరు పెట్టే సమయం ఇదే. వారు క్రొత్త నాజీలు, యూరప్ వారు మరియు అమెరికా వారు ఈ కొత్త నాజీలను ఆపకపోతే లక్షలాధి మంది పాలస్తీనులు నాశనమైపోతారు.

## "యూదుల ద్వేషానికి మూలాలు"

ఇక్కడ ఒక కీలకమైన ప్రశ్న ఉద్భవిస్తుంది. ప్రపంచ దేశాలు యూదులను, యూదా దేశాన్ని ఎందుకు ద్వేషిస్తున్నాయి?





**ఇస్లామ్ :-** ముందు ఇస్లామ్‌తో ప్రారంభిద్దాం. ఇస్లామ్ ప్రపంచం వారి పరిశుద్ధమైన పుస్తకం 'ఖురాన్' ఆజ్ఞ ప్రకారం యూదులను ద్వేషిస్తారు.

మహ్మద్ ప్రవక్త మొదటి 23 సంవత్సరాల బోధనలో యూదులు మరియు క్రైస్తవులు గూర్చి సానుకూలంగా బోధించాడు. వారిని గ్రంథ ప్రజలు అన్నాడు (సూరా 3:199). దీనివలన వీరిరువురు కొత్త మతాన్ని స్వీకరిస్తారని భావించారు. (సూరా 5:69)లో క్రైస్తవులు యూదులు గూర్చిన ఒక సానుకూల వచనం కనబడుతుంది.

ఎవరైతే 'ఖురాన్'న్ని నమ్ముతారో మరియు యూదా మతాన్ని అవలంభిస్తారో (లేఖనాలు) మరియు క్రైస్తవులు, స్వాభిమన్లు ఎవరైతే దేవున్ని నమ్ముతారో మరియు నీతిమంతులుగా ఉంటారో వారు దు:ఖించరు మరియు భయపడరు.

ఎప్పుడైతే క్రైస్తవులు, యూదులు, ఇస్లామ్‌ని వ్యతిరేకించారో మహ్మద్‌కు ఒకక్రొత్త ప్రత్యక్షత వచ్చింది. దాని ప్రకారం ఎవరైతే వారి మతాన్ని ఒప్పుకోలేదో వారిని చంపివేయాలని తెలిపాడు. దానికి సంబంధించిన 3 ఉదాహరణలు క్రింద ఇవ్వబడినవి.

1. యూదులను, క్రైస్తవులను స్నేహితులుగా చేసుకొనకూడదు. (సూరా 5:51)
2. యూదులు, క్రైస్తవులు అల్లాని ఒప్పుకునే వరకు మరియు ప్రత్యేక సుంఖాలు కట్టేవరకు వారి మీద పోరాడండి (హదీష్ సహీ ముస్లిమ్ 19:4294)
3. యూదులు, కోతులు మరియు పందులుగా మరియు తుచ్ఛమైన వారిగా మరియు నిరాకరింపబడిన వారుగా తెలుపబడ్డారు (సురా 2:65,66 మరియు 5:60).

ఇస్లాం మతం ఏ మతాన్ని ఉపేక్షించే మతమే కాదు. ఆ మతం అర్ధమే లొంగిపోవటం మరియు ఖురాన్ ఇతర మతాలను ద్వేషించమని ఆజ్ఞ ఇస్తుంది.

యూదులను క్రైస్తవులను స్నేహితులుగా చేసికోవద్దు, మీకన్నా ముందు లేఖనాలను పొందిన వారిని స్నేహితులుగా చేసుకోవద్దు. మీరు అల్లా పనిలోనే ఉండండి (సూరా 5:51,55,57).

ఎవరైతే అల్లాను ఒప్పుకొనలేదో వారికి మరణ శిక్షగాని, శిలువ మరణం గాని లేదా చేతులు మరియు పాదాలు నరికివేయటం లేక ఈ ప్రాంతం నుండి తరిమివేయటమనే శిక్షలు వేయబడతాయి (సూరా 5:33).

ఎవరైతే ముస్లింలు వారి మతం విడిచి వేరే మతం వైపు వెళ్ళారో వారి యెడల ఖురాన్ వైఖరి క్రూరంగా ఉంటుంది.

మతభ్రష్టులను మరణశిక్ష వేయాలని ఆజ్ఞ ఇస్తుంది (సూరా 9:12).

ఎవరైతే మతం మారారో వారిని చంపండి (హధిస్ 9:57).

ఈ ఆజ్ఞలన్నీ ఇప్పటికి ముస్లిం మతవాదులు పాటిస్తూ ఉన్నారు. ముస్లింలు పాలిస్తున్న ఏ దేశములో ఇప్పటికీ మతస్వేచ్ఛ లేదు. ప్రపంచ మొత్తాన్ని జయించటం అనేది ముస్లింల లక్ష్యం ఇదే ఖురాన్‌లో (సూరా 2:190–193)లో వ్రాయబడింది.

అల్లా యుద్ధ మార్గము వారిని వధించండి (అవిశ్వాసులను) వారు ఎక్కడ కనబడిన తరిమివేయండి. వారి దేవుడు అల్లా అయ్యే వరకు వారితో పోరాడండి.

అదేవిధంగా (సూరా 2:193, 8:39) ముస్లింలు ఇలా ఆజ్ఞాపించబడ్డారు.

అన్ని మతాలు నాశనమయ్యే వరకు –ముస్లింలు కానివారితో యుద్ధం చేయండి. ప్రపంచంలో ఇస్లాం మాత్రమే ఉండే వరకు యుద్ధం చేయండి.

ప్రాశ్చాత్య ముస్లింలు మాత్రం కొన్ని ఓర్చుకొని వాక్యాలను ఖురాన్ నుంచి చూపిస్తూ ఉంటారు.

వాటిలో మతంలో ఎలా బలవంతం ఉండదు (సూరా 2:256).

విశ్వాసులు (ముస్లింలకు) దగ్గరగా ఉండేవారు క్రైస్తవులే (సూరా 5:82).

అవును ఈ వచనాలు వినటానికి బాగుంటాయి. ఇస్లాం రక్షకులుగా చెప్పేవారు "రూల్ ఆఫ్ అబ్రగేషన్" ద్వారా ఖురాన్ వివరించాలి అనే సంగతి చెప్పారు. దీని ప్రకారం తరువాత ప్రత్యక్షతలు ముందు వాటికి వ్యతిరేకంగా ఉంటే మొదట కొట్టివేయబడతాయి.

ఈ పద్ధతి ఉంది, ఇలాంటి వైరుధ్యాలు ఖురాన్‌లో చాలా ఉన్నాయి. నిజానికి ఖురాన్ 193 వచనాలు కొట్టివేయబడ్డాయి. ఆ కొట్టివేయబడినవి అన్నీ క్రైస్తవులు మరియు యూదుల యెడల దయగా మాట్లాడే వచనాలే.

క్రైస్తవత్వం :– క్రైస్తవులకు ఉన్న యూదా వ్యతిరేకతను చూద్దాం. ముస్లింలు ఆ మతం ఆవిర్భవించిన 1400 సంవత్సరాల నుంచి యూదులను ద్వేషిస్తున్నారు. క్రైస్తవులైతే అది ఆవిర్భవించిన 100 సంవత్సరముల నుండి అనగా 1900 సంవత్సరాలనుండి ద్వేషిస్తున్నారు.

హాస్యాస్పదం ఏమంటే, చర్చ్ యూదులచే ప్రారంభించబడింది. రోమన్ సైనికులు కొర్నేలీ మారే వరకు చర్చ్ అంతా యూదులే ఉండేవారు. 100 సంవత్సరాల





చర్చ్ పుట్టుక తర్వాత యూదులు తిరస్కారమునకు గురియై (దేవుని హంతకులు) ఎక్కువ మంది అన్యులు చర్చిలో చేర్చబడ్డారు.

ఈ నైతిక యూదు వ్యతిరేకత గూర్చి 2వ అధ్యాయములో మనం చూచాం. జాగ్రత్తగా గమనించినట్లయితే, గతించిన సంవత్సరాలనుబట్టి యూదుల వ్యతిరేకత క్రైస్తవులనుంచే ప్రారంభమైంది. మరియు రోమన్ కాథలిక్ వారు యూదులు దేవున్ని చంపిన ప్రజలు వీరు అని వారిని నిరాకరించమని బోధించారు.

మరియు దీని గురించి చర్చ్ పత్రాలలో కూడా వ్రాయబడింది. దీని మూలంగా భర్తీ వేదాంత శాస్త్రం వచ్చింది. దీనివలన యూదులను హింసించడం, నాటకాలలో యూదులను చెడ్డవారిగా చూపించటం, ప్లేగు వ్యాధికి వీరే కారణం అనటం, వారు ప్రత్యేకమైన గుర్తుల వేసుకోవటం, మురికి వాడల్లో పంపటం జరిగింది.

యూదులు మార్టిన్ లూథర్ యొక్క సంస్కరించిన సువార్తను ఒప్పుకోకపోవటం అనగా సువార్త విశ్వాసము, కృపనుబట్టి గాని, క్రియల వలన కాదని అనే సువార్తను యూదులు నమ్మకపోవటం వలన వారిని తిరస్కరించాడు. మరియు ఆయన చివరి దశలో యూదులకు పూర్తిగా వ్యతిరేకంగా మారాడు. 1543 ఆయన ఒక పత్రిక కన్‌సర్నింగ్ జ్యూస్ అండ్ దైర్ లైస్. దీనిలో యూదులను ఏమి చేయాలో వ్రాశాడు. అదే హిట్లర్ హోల్‌కాస్ట్ పరిణామానికి ఒక పునాది అయినది.

అందువలన యూదులు ఈ హోల్‌కాస్ట్ క్రైస్తవులను ప్రేరేపణ వలన జరిగిందని నమ్ముతారు. ఇది నిజంగా క్రైస్తవుల 1900 సంవత్సరాల ద్వేషము యొక్క పర్యవసానమే.

ప్రపంచ వ్యాప్తంగా – ఇప్పటి వరకు, ఎందుకు క్రైస్తవులు, ముస్లింలు యూదులు ద్వేషిస్తారో చూశాం. కాని ఆశ్చర్యమైన విషయం ఏమిటో, క్రైస్తవులుకాని వారు, ముస్లింలు కానివారు, మరియు ఎప్పుడు వారి జీవితంలో ఒక్కసారి కూడా యూదులను కలువని వారు వారిని ద్వేషిస్తున్నారు.

ఉదాహరణకు 1980లో జపానులో యూదులు నిందిస్తూ చాలా పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. వాటి ప్రకారం జపానులోని సమస్యలకు, మరియు ప్రపంచ సమస్యలకు యూదుల కుట్రగా వ్రాసారు.

ఈ యూదుల వ్యతిరేకతను ఎలా వివరించాలి?

ఈ అన్ని రకాల యూదా వ్యతిరేకతకు, ఒకటే కారణం.

సాతాను యూదా వ్యతిరేకత సాతాను నుంచి అతీంద్రీయంగా వచ్చింది. ఎందుకనగా యూదులు కొన్ని విషయాలను బట్టి ద్వేషించాడు.

1. దేవుడు యూదులను ఆయన సాక్షులుగా ఉండుటకు పిలుచుకున్నాడు.
2. వారి ద్వారానే బైబిల్ ఇచ్చాడు.
3. వారి ద్వారానే దేవుడు ప్రపంచానికి మెస్సయ్యని ఇచ్చాడు.
4. శేషించిన జనాన్ని రక్షిస్తానని వాగ్దానమిచ్చాడు.
5. యేసు క్రీస్తు యొక్క 1000 యేండ్లు కాలంలో ఈ శేషించిన ప్రజల ద్వారా అన్నీ దేశాలను దీవిస్తానని దేవుడు వాగ్దానమిచ్చాడు.

అయితే దేవుడు తన వాగ్దానాలను సంపూర్తి కాకుండా ఉండేందుకు సైతాన్ ఈ లోకంలో ఉన్న యూదులందర్ని చంపాలని నిర్ణయించుకున్నాడు.

దాని యొక్క ఫలితమే హోలోకాస్ట్ మరియు ఈ పుస్తకంలోని 3వ భాగంలో సాతాను, శ్రమల కాలంలో క్రీస్తు విరోధితో యూదులను ఎలా నాశనం చేయాలి అనుకున్నాడో చూడొచ్చు.

## "అమెరికాతో సంబంధం"

'1948 మే'లో ఇశ్రాయేలు రాజ్యం మరల ఏర్పడిన సమయం నుండి అమెరికా ఇశ్రాయేలు మిత్రదేశంగా మరియు బలియమైన మద్దతుదారుగా ఉంది.

దీని అర్థం ఏమి ఉద్రిక్తలు లేవని కాదు. అమెరికా ప్రధాని 'ట్రూమన్' యూదా రాజ్య ఏర్పాటును గుర్తించిన తర్వాత మధ్య ప్రాశ్చంలో ఉగ్రవాదం పెరుగుతుందని నౌకలు మీద నిషేదం వేశాడు.

**ఐసెన్‌హోవర్ :-**

ఈయన మాటలతో ఇశ్రాయేల్ని మద్దతు పలికిన తెరవెనుక 1956లో జరిగిన 'సూయస్' యుద్ధంలో సీనాయి ప్రాంతం నుంచి వెనక్కి వెళ్ళి పొమ్మని ఒత్తిడి తెచ్చారు. ఇశ్రాయేలీయుల్ని, వారు వెనక్కి తగ్గకపోవడం వల్ల బెదిరించిన మొదటి అధ్యక్షుడు ఇతనే. మరియు ఇతను వారు అక్కడ నుంచి వెళ్లకపోతే '100' మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని ఆపివేస్తానని బెదిరించాడు. ఈయన ఐక్యరాజ్య సమితిలో కూడా ఈ విషయంలో కలిసిపోయాడు. మరియు ఈయన కూడా నౌకలను నిషేదించాడు.





**అధ్యక్షుడైన కెనడీ :-** ఇతను ఇశ్రాయేలును మాటలతోను, చేతలతోను బలంగా సమర్ధించినవాడు. ఈయన ఇశ్రాయేలీయులను "నిరీక్షణ కలిగిన పిల్లలుగా, ధైర్యస్తులుగల దేశంగా వర్ణించాడు. "మరియు ఇశ్రాయేలు ప్రజాస్వామ్యం అని డాలును తీసుకుని స్వేచ్ఛ అనే కత్తిని గౌరవిస్తుంది".

కెనడా నౌకలమీద నిషేదాన్ని ఎత్తివేశాడు. మరియు 1862లో అనధికార భద్రత హామీ ఇచ్చాడు. 1963లో ఇశ్రాయేలుకు నూతన ఆయుధాలు, ఎయిర్ హకు మిసైల్స్ అమ్మే విధంగా అధికారం ఇచ్చాడు.

**అధ్యక్షుడైన జాన్‌సన్ :-** ఇతను నూతన శకంలో ఇశ్రాయేలుకు గొప్ప స్నేహితులలో ఒకడు ఇతని పాలనలో అమెరికా ఇశ్రాయేలీయుల యొక్క దౌత్యమిత్రుడు మరియు ప్రథమ ఆయుధ సరఫరాదారుడుగా ఉన్నాడు.

1967లో జరిగిన ఆరురోజుల యుద్ధానికి జాన్‌సన్ బలంగా మద్ధతు ఇచ్చాడు. మరియు యుద్ధ ట్యాంకులను, యుద్ధ విమానాలను నింపడానికి ఆమోదించాడు. ఐక్యరాజ్య సమితి 242 తీర్మానాన్ని జాగ్రత్తగా గమనించాడు. 1967లో ఇశ్రాయేలుకు సురక్షితమైన గుర్తించదగిన సరిహద్దులు ఉండాలని తెలియపరిచాడు.

**'అధ్యక్షుడు నిక్సన్' :-** ఇతను యూదా వ్యతిరేకి. ఇతను యూదుల మీద భయంకరమైన ప్రకటనలు చేశాడు.

కానీ ఇశ్రాయేలు దేశం వచ్చేసరికే మధ్య ప్రాశ్చంలో ప్రజాస్వామ్య రాజ్య అవసరతను గుర్తించాడు.

1973లో జరిగిన యోంకిప్పర్ యుద్ధంలో నిక్సన్ అద్భుతంగా సహాయం చేశాడు. అరబ్బు దేశాలకి హాని కలిగించడం వల్ల రష్యాతో అపాయం ఉందని తెలిసి కూడా ఆయన ఇశ్రాయేలుకు సహాయం చేశాడు.

**'అధ్యక్షుడు ఫోర్డ్' :-** ఈయన 3 సంవత్సరాల పాలనలో (1974-77) యోంకుపుర్ యుద్ధం అప్పుడు సీనాయి నుంచి ఇశ్రాయేలీయుల్ని విడచి వెళ్ళమన్నాడు. కాని వారు వినకపోవడం వల్ల వారికి ఎఫ్-150 యుద్ధ విమానాలు, ఆయుధాలను పంపకుండా నిలిపివేశాడు.

**'అధ్యక్షుడు కార్టర్' :-** 1975లో ఈ సీనాయి విషయాన్ని ఇశ్రాయేలు, ఈజిప్టు మధ్య ఉంచి ఆయన సంధానకర్తగా ఉండి, ఇశ్రాయేలును సీనాయి నుంచి పూర్తిగా వెనక్కివెళ్ళే విధంగా చేశాయి. కాని దురదృష్టవశాత్తు ఈ మధ్య దొరికిన ఆధారాలు బట్టి కార్టర్ యూదా వెతిరేకని ఇశ్రాయేలీయుల్ని ద్వేషించువాడని తెలిసింది.

**'అధ్యక్షుడు రీగన్' :–** ఇతను అమెరికా చరిత్రలో ఇశ్రాయేలీయుల సహకారిగా ఉన్న నాయకుడు. ఇశ్రాయేలు యెడల ఈయన మాటలను బట్టి ఇతనికి గొప్ప పేరు వచ్చింది.

అయితే ఇతను కూడా ఇశ్రాయేలీయెడల కొన్ని వ్యతిరేకతలు చేశాడు. ఉదాహదరణకు 1981లో అరబ్బు వారికి ఒక అధునాతనమైన ఆయుధాలు అమ్మడం. ఇది ఇశ్రాయేలు వ్యతిరేకించేలా చేశాడు. మరియు1881లో ఇరాన్ న్యూక్లియర్ రియాక్టర్ మీద ఇశ్రాయేలు బాంబులు వేసినప్పుడు రీగన్ ఐక్యరాజ్య సమితికి మద్ధతు తెలిపాడు. మరియు ఇశ్రాయేలును నిందించాడు.

మరొక ప్రక్క 1985 నుంచి రీగన్ 3 మిలియన్ డాలర్ల విదేశ సహాయాన్ని నిధుల రూపంలో ఇశ్రాయేలుకు అందిచాడు. 1882లో ఇశ్రాయేలు లెబనాన్ మీద యుద్ధం ప్రకటించి పి.యల్.ఓ.ను దేశం నుంచి పంపివేయటానికి ప్రయత్నించి నప్పుడు రీగన్ మొదట మద్ధతు ఇచ్చాడు. తరువాత వారిని ఇశ్రాయేలీయుల్ని యుద్ధం ముగించవల్సిందిగా ఒత్తిడి తెచ్చాడు. మరియు అరాఫత్ పి.యల్.ఓ. నాయకులను తూనిషియాకు పారిపోవడానికి సహాయం చేశాడు.

ఇంకా ప్రత్యేకంగా 1988లో టెర్రరిస్టులను గుర్తించే పాలసీని మార్చేందుకు పి.యల్.ఓ. వారితో సంప్రదింపులు జరిపాడు.

అమెరికా, ఇశ్రాయేలు మధ్య సంబంధాలలో మొదటి 'బుష్' కీలక పాత్ర పోషించాడు. జార్జ్ హెచ్ డబ్ల్యూ బుష్ 1989లో అధికారంలోకి వచ్చాడు. ఆ సమయంలో ఆ రాజ్య ప్రధాన అధికారి జేమ్స్ బౌకర్ ఇశ్రాయేలీయుల యొక్క విస్తృతం కావాలని తెలిపాడు. ఇది ఇశ్రాయేలు మద్ధతుదారులకు ఆశ్చర్యం కల్పించింది.

దీనికి ఆధ్యంపోస్తూ 1998లో బుష్ తూర్పు యెరూషలేము "ఆక్రమణ ప్రాంతము" అని ప్రకటించాడు. కానీ ఆ ప్రాంతం అధికారికంగా ఇశ్రాయేలులో 1880లో చేర్చబడింది.

1991 గల్ఫ్ వార్ తరువాత ఇశ్రాయేలు మరియు అరబ్బులమధ్య పరిష్కారానికి స్పెయిన్‌లోని మ్యాడ్రిక్‌లో ఒక సదస్సు ఏర్పాటు చేశాడు. ఇశ్రాయేలు వారికి 10 బిలియన్ డాలర్ల లోనుకు ప్రపంచ బ్యాంకుల వారు హామి ఉంటారని నిబంధనతో ఇశ్రాయేలును ఈ సదస్సు రావల్సిందిగా ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో రష్యా నుంచి వలసల వల్ల ఇశ్రాయేలుకు ధనం అవసరమైంది.





ఈ మ్యాట్రిక్స్ సదస్సు 1993లో ఓస్లో అక్టార్స్‌కు పునాది అయింది. దీని వలన శాంతి ప్రక్రియకు భూమి ఇచ్చే విషయం. దీనిని బట్టి శాంతి కొరకు ఇశ్రాయేలు కొంత భూమి ఇవ్వాల్సి వచ్చేది.

**'అధ్యక్షుడు క్లింటన్' :–** ఇతను ఇశ్రాయేలుకు బలమైన స్నేహితుడని స్థానం పొందాడు. మరియు ఎక్కువ ధన సహాయం అందించాడు, మరియు శాంతి కొరకు భూమి కొనే విషయంలో ముఖ్యపాత్ర పోషించాడు. 1993 సెప్టెంబర్‌లో ఓస్లో అకార్డ్స్ తీర్మానం అప్పుడు ఈయన అధ్యక్షత వహించాడు. ఈ ఒడంబడికలో శాంతికొరకు భూమి ఇచ్చే ఉద్దేశ్యం. దీని ద్వారా యెరికో నుంచి ఇశ్రాయేలు ఉపసంహరించుకున్నారు. 1998లో అరఫత్ మరియు నెతన్యాహు మధ్య 'వేరివర్' సదస్సులో క్లింటన్ అధ్యక్షత వహించాడు. దీని వల్ల ఇశ్రాయేలు పురాతన యూదా హెబ్రోను నగరం నుంచి ఉపసంహరించుకుంది.

మరియు 2000లో అరాఫత్ ఈహుద్ బరాక్ మధ్య క్యాంపు దేవిడ్ సదస్సును ఏర్పాటు చేశారు. ఎహుద్ బరాక్ ఇశ్రాయేలు చరిత్రలో అత్యంత దాతృత్వం కల్గిన ప్రధానమంత్రి.

ఆ సదస్సులో అరాఫత్ అడిగిన అన్ని డిమాండ్స్‌కు దౌత్యపరంగా బరాక్ ఒప్పుకున్నాడు. ఇది అందరికి ఆశ్చర్యం కల్గించింది. అరాఫత్ అక్కడి నుంచి లేచిపోయి ఇశ్రాయేలుకి తిరిగి వెళ్ళిపోయి రెండవ ఇంటి రిఫరం జ్యారీ చేశారు.

దీనినిబట్టి ఈ శాంతి ప్రణాళికల మీద ఎటువంటి ఆశక్తిలేదని మరియు రెండవ పాలస్తీనా రాజ్యం ఏర్పాటు చేయడం ఇష్టం లేదని తేలిపోయింది. అతని లక్ష్యం ఇశ్రాయేలు లేకుండా చేయడం.

**జార్జ్ డబ్లూ బుష్ :–** ఈయన అధికారంలోకి రాగానే తన తండ్రిలాగా ఇశ్రాయేలు యెడల కఠిన విధానాలు పాటించనని ఇశ్రాయేలు ప్రధానమంత్రి మేరియల్ షారోనుకి తెలిపాడు. ఈ హామి ఇచ్చాడు కాని 2001లో మారిపోయి పాలస్తీనా రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాడు. అమెరికా విదేశీ విధానాన్ని బహిరంగంగా ప్రకటించింది ఇతనే.

మరియు శాంతి ప్రణాళిక భూమి ఇచ్చే విధానం బట్టి గాజాస్ట్రిప్‌ను ఇచ్చి వేయవలసిందిగా ఇశ్రాయేలు మీద బుష్ ఒత్తిడి తెచ్చాడు. అయితే 2005 వేసవిలో బుష్ ప్రధాన కార్యదర్శి 'కంటేలజెన్స రైస్' ఇది గాజా గూర్చి మాత్రమే కాదుగాని, ఇశ్రాయేలు చేసిన దానిని బట్టి ప్రతిఒక్కరు జాలి చూపిస్తున్నారు.

అధ్యక్షుడు ఒబామా :- అమెరికా చరిత్రలో ఎక్కువ ఇశ్రాయేలు వ్యతిరేకిగా మారిన అధ్యక్షుడు. అతని మొదటి ఇంటర్యూ ముస్లిమ్ నెట్‌వర్క్ అల్ అరేబియాకు ఇచ్చాడు. మరియు వెంటనే కైరో ఐగుప్తులు జూన్ 2009లో ముస్లిం దేశాలకు అప్రసిద్ధ క్షమాపణ తెలియజేశాడు.

ఆయన తన ప్రసంగంలో ఇశ్రాయేలు గూర్చి ప్రస్తావిస్తూ యూదులు హోల్‌కాస్ట్‌లో అనుభవించిన దుస్థితే ఇప్పుడు పాలస్తీనా ఇశ్రాయేలు ఆక్రమణలో అనుభవిస్తున్నారు.

ఒకనెల తరువాత జూలై 2009లో అమెరికాకుమరియు ఇశ్రాయేలుకు మధ్య "పగటి వెలుగు" వచ్చే సమయం ఆసన్నమైనది.

మార్చి 2010లో ఒబామా ఇశ్రాయేలు ప్రధానమంత్రి నెతన్యాహుతో స్వేతసౌధంలో కలిశాడు. ఇశ్రాయేలు ప్రధానమంత్రిని ఒక దొరసానిలాగా తలుపు పక్కన ఉంచి అలక్ష్యముగా నియంతలాగా ప్రవర్తించాడు. ఎటువంటి ఫోటోలు గాని, పత్రికలను గాని రానీయలేదు.

ఇశ్రాయేలును యూదుల స్థావరాలనుంచి ఉపసంహరించుకోవాలని ఒబామా డిమాండ్ చేశాడు. నెతన్యాహు విబేదించాడు. అప్పుడు అధ్యక్షుడు వారి కుటుంబంతో భోజనం చేయాలని, ప్రధానమంత్రిని అతని సహోదరులకు ఎటువంటి ఆహారము సౌకర్యాల చూడకుండా వెళ్ళిపోయాడు.

మే 2011లో అధ్యక్షుడు నేషనల్ టివి ద్వారా ఇశ్రాయేలు 1967వ సంవత్సరంలో 6రోజుల యుద్ధం నాటి హద్దులకు తిరిగి వెళ్ళాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల తర్వాత 2014, ఒబామా అధికార ప్రతినిధి మాట్లాడుతూ పాలస్తీనీయులు, ఇశ్రాయేలు రాజ్య ఏర్పాటును గుర్తించవలసిన అవసరం లేదని ఒబామా ప్రభుత్వం నిర్ణయించినదని తెలియజేశాడు.

ఒబామా తన పాలనంతలో ఇశ్రాయేలును నిందిస్తూ వారి స్థావరాలు చట్ట సమ్మతం కావని, మరియు ప్రతి సంవత్సరం 600 మిలియను డాలర్లు ప్రతి సంవత్సరం నిధిగా వారికి ఇచ్చాడు. మరియు ఆయన పదవి చివరి కాలంలో అతని వీటో అధికారంను ఉపయోగించి, ఇశ్రాయేలు స్థావరముగా ఉన్న తూర్పు యెరూషలేము దేవాలయంను పాలస్తీనులకు చెందేవిగా చేయాలని ప్రయత్నించాడు.

మన దేశానికి మంచి మిత్రుడు చరిత్ర కూడా ముగిసింది.





# సారం

మనం చూచినట్లు ఇశ్రాయేలుతో అమెరికా సంబంధములు మొదటి నుంచి అనిశ్చితిగా ఉన్నాయి.

మొదటగా అధ్యక్షుడు ట్రూమన్ దేశాన్ని గుర్తించినట్టుగానే వెంటనే నౌకలు మీద నిషిద్ధం విధించాడు. కొన్నిసార్లు ఇశ్రాయేలు దేశాన్ని ఏహ్యాభావంతో చూశారు. వారు కోరుకున్నది సాధించటానికి సహాయం అనే ఎర చూపారు. కొన్నిసార్లు బెదిరించారు.

ఇశ్రాయేలు ప్రభుత్వానికి ఒప్పుకోవటం తప్ప పెద్ద అవకాశాలు లేవు. నగ్న సత్యం ఏమంటే ఐక్యరాజ్య సమితిలో వీటో అధికారంనుబట్టి ప్రపంచము ఈ దేశం మీద పాశవిక ఆంక్షలు వేసి దేశమును నష్టం చేయాలనుకున్నాయి.

ఒబామావరకు చూస్తే రిపబ్లికన్ అధ్యక్షులు కంటే డెమోక్రట్ అధ్యక్షులు ఇశ్రాయేలు యెడల అనుకూలంగా ఉన్నారు.

1990 నుంచి ఇప్పటి వరకు మనం ఇశ్రాయేలుకు ప్రతికూలంగా ఉంది. ఇశ్రాయేలు తన ఓటమిని తనే బుజ్జగించుకునే విధంగా చేశాము. సంవత్సరం తరువాత సంవత్సరం వారి రాజధాని యెరూషలేమును గుర్తించకుండా వారిని అపహాస్యం చేశాము. ఇది యూదులకు ఎంత భయంకరమైన అవమానమో గమనించండి. ఇది ఇశ్రాయేలు వాషింగ్టన్ డి.సి.ని తమ రాజధానిగా గుర్తించక పోవటం మరియు చికాగోలో రాయబారి కార్యాలయము ప్రారంభించినట్లు ఉంటుంది.

అయినా గమనించిన వాటినిబట్టి మనమే ఇశ్రాయేలుకు మంచి స్నేహితులం. రెండవ ప్రపంచ యుద్ధం నుంచి ఇశ్రాయేలు అత్యధిక నిధులు అమెరికా నుంచి అందినవి. అమెరికా 121 బిలియన్ సహాయం అందజేసింది. దానిలో ఎక్కువ శాతం సైనిక సహకారం ఉంది.

# "భవిష్యత్తు"

అమెరికా యొక్క సహాయము లెక్కించబడుతుంది. అయితే ఇశ్రాయేలు అమెరికా మీద కాకుండా సర్వశక్తుడైన దేవుడు మీద ఆధారపడవలసిన సమయం ఆసన్నమైంది. అదే విధంగా ఇశ్రాయేలీయుల్ని హింసించినట్లయితే దేవుడు మన మీదికి ఉగ్రత పంపించే సమయం ఆసన్నమైంది.

"అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ :– ఇతను అమెరికా రాయబార కార్యాలయాన్ని యెరూషలేముకు మార్చి పాలస్తీనా దేశంలోని ఇశ్రాయేలీయుల స్థావరాలకు సహాయం చేయాలని వాగ్దానంతో ప్రారంభించాడు. ఆయన ఆ ప్రమాణం చేసి మళ్ళీ నిర్ణయం వెనక్కి తీసుకన్నాడు. మరియు ఒకరోజు హఠాత్తుగా యూదుల స్థావరాలు శాంతికి ఆటంకం అని ప్రకటించారు. మరియు తన అల్లుడైన 'బారీన్ కుష్‌నీర్'ను ఇశ్రాయేలు పాలస్తీనీయుల మధ్య శాంతి పరిష్కారం జరిగే విధంగా చర్చించడానికి నియమించాడు.

మధ్య ప్రాశ్చ్యానికి సంబంధించిన సమస్యలు ఆధ్యాత్మిక సంబంధమైనవి. అవి రాజకీయ సంబంధమైనవి కావు. అయితే ఇది రాజకీయమేనని అని త్వరలో ట్రంప్ తెలుసుకుంటాడు. ఆయన గోడ దగ్గరకి వెళ్ళినప్పుడు సహనం లేనివాడుగా మారి ఇశ్రాయేలీయుల మీద మరల ఒత్తిడి తెచ్చాడు.

అంత్యకాలపు ప్రవచనాల ప్రకారం క్రీస్తు విరోధి చర్చలకు సంధిచేసి వాటిని అమలుపరిచే వరకు ఇశ్రాయేలుకు శాంతి ఉండదు. ఒకవేళ ఉన్నా అది 3 సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. శాంతికి రాజు వచ్చేవరకు ఇశ్రాయేలు ప్రజలకు శాంతిరాదు.

## "ఓబామా చివరి శ్వాస"

2017 ఫిబ్రవరి మధ్యలో డోనాల్ట్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయబోయే ముందు వీటో అధికారంతో ఇశ్రాయేలీయుల్ని కాపాడకపోగా ఫ్రాన్స్‌లోని పారీస్ ఒక అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. దీనిలో అమెరికాతో కలిపి 70 దేశాలు పాల్గొన్నాయి. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం రెండు దేశాల ఏర్పాటును ఇశ్రాయేలుచే ఒప్పింప చేయడం.

ఈ సదస్సు ఎలుక గర్జించిన విధంగా అయింది. దీని తీర్మానాలు ప్రపంచ చట్టాలతో కట్టుబడి లేవు. అయినప్పటికి వీరందరూ వీరి కూటమి గూర్చి బైబిల్ ప్రవచనం (జెకర్యా 12:3) ప్రపంచంలోని అన్ని దేశాలు అంత్యకాలంలో ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా కూడతాయి. "సంపూర్తి అయ్యింది".





## 'విచారకరమైన విధానం'

శాంతికొరకు భూమి ఇచ్చే అనే విధానం ఇశ్రాయేలీయుల యెడల ఖచ్చితంగా ఓడిపోతుంది. దురాక్రమధారుడు ఉన్నప్పుడు బుజ్జగింపులు పని చేయవని చరిత్ర మనకు తెలియజేస్తుంది. దీనినే విన్‌స్టర్ చర్చిల్ తన మాటల్లో చెప్తూ బుజ్జగించేవాడు మొసలికి భోజనం పెడుతూ అది తనను చివరికి తింటుంది అనుకుంటాడంట.

ప్రపంచంలోని రాజకీయ నాయకులు, మానవతానాయకులు, అరబ్బుల ఇశ్రాయేలీయుల సమస్య రాజకీయంగా సంధిచేయొచ్చని మోసపోతున్నారు. నిజానికి ఇది రాజకీయ సమస్యకాదు. ఇది ఆధ్యాత్మిక సంబంధమైంది. మరియు రాజకీయ తీర్పుకు యూదా ఉంటుంది.

## 'బైబిల్ హెచ్చరికలు'

బైబిల్ ప్రకారం యూదు ప్రజలను ముట్టినవాడు దేవుని కనుగుడ్డును ముట్టిన వానితో సమానం (జెకర్యా 2:8) మరియు కీర్తన 129లో యూదులకు వ్యతిరేకంగా ఉన్నవారికి ఏ దీవెనలు రావు అని తెలియజేస్తుంది. మరియు ఆ కీర్తన ఇలా సాగుతుంది.

5. సీయోను పగవారందరూ సిగ్గుపడి వెనుకకు త్రిప్పబడుదురు గాక.
6. వారు ఇంటి మీద పెరుగు గడ్డివలె ఉందురు గాక, ఎదుగక మునుపే అది వాడిపోవును.
7. కోయువాడు తన గుప్పిలినైనను పనలు కట్టువాడు తన ఒడినైనను దానితో నింపుకొనడు.
8. దారిని పోవువారు – యెహోవా ఆశీర్వాదము నీ మీదనుండును గాక –యెహోవా నామమున మేము మిమ్ము దీవించుచున్నాము అని అనకయుందురు.

యూదులను ద్వేషించే ప్రజలకు మరియు దేశాలకు దేవుడు ఇచ్చే సూచన ఇవే.

అయితే ప్రజలు దీనిని వ్యతిరేకిస్తూ "దేవుని గౌరవాన్ని పొందడానికి యూదులు అర్హులు కారు. వారు తిరుగబడిన వారు గర్వపోతులు వారు శిక్షకు తగిన వారు".

అయితే నా జవాబు ఏమిటంటే "నీవు దేవుని ప్రేమను పొందడానికి అర్హుడవా? కాదు మనలో ఎవ్వరు కారు.

## 'దేవుని ప్రేమగలిగిన దయ'

యూదులు తిరుగుబాటు చేసిన దేవుని కృపనుబట్టి దేవుడు యూదులను ప్రేమిస్తూ ఉన్నాడు. యూదులు దేవునిచే నిజంగా ఎంచుకొనబడినవారు ఈ ప్రపంచంలో దేవునితో సంబంధం కలిగి ఆయన సాక్షులుగా ఉండుటకు పిలువబడినవారు. వారు ఇప్పటికీ అదే సామర్థ్యంతో ఉన్నారు.

వారు దేవునిపై తిరుగుబాబు చేసినా దేవుని క్రమశిక్షణలోనే ఉన్నారు. చరిత్రనుబట్టి చూస్తే నీవు దేవునికి నమ్మకంగా ఉంటే ఆయన దీవిస్తాడు. నువ్వు అపనమ్మకంగా ఉంటే ఆయన నిన్ను సరిచేస్తాడు. మరియు నీవు పశ్చాత్తాపపడితే ఆయన క్షమిస్తాడు, మరిచిపోతాడు మరల నిన్ను దీవించడం ప్రారంభిస్తాడు.

## ఏమి కృప! ఎంత దివ్యమైన కృప!

ఇదే విషయం అపొస్తలుడైన పౌలు (రోమా 11:33)లో వ్రాస్తూ "ఆహా! దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరం. ఆయన తీర్పులు శోధింప ఎంతో ఆశ్చర్యములు ఆయన మార్గములు ఎంతో అగమ్యములు.



# 3వ భాగము

# భవిష్యత్

# అధ్యాయము - 12
# ఇశ్రాయేలు యొక్క విమోచన

ఇప్పుడు మనం యూదుల యెడల భవిష్యత్తులో జరగబోవు బైబిల్ ప్రవచనాల వద్దకు వచ్చాం. మరి అవి భవిష్యత్తులో నెరవేరవలసి ఉంది. మరియు ఇంకా చాలా ప్రవచనాలు ఉన్నాయి.

ఇవి ముందు ఇశ్రాయేలు యెడల చెడ్డవార్తతో ప్రారంభం అవుతుంది. తరువాత అద్భుత విషయాలతో చెడ్డవార్తను ప్రక్కకు నెట్టివేస్తుంది. ఇశ్రాయేలు భవిష్యత్ ప్రవచనాలను రెండు మాటలలో చెప్పగలం అవి ఆగ్రహం. కీర్తి. అవి భయంకరమైన ఏడు సంవత్సరాల శ్రమలు అవి హెబ్రీ లేఖనాలలో (యిర్మీయా 30:7)లో "యాకోబు సంతతివారి ఆపదలు" అని వ్రాయబడింది. ఈ కాలాన్నే క్రైస్తవ రచనలలో 'శ్రమల కాలం'గా వ్రాయబడింది.

### 1. యుద్ధాలు మరియు విజయాలు

ఇశ్రాయేలు యుద్ధాల గూర్చి సంపూర్తి అవ్వని మొదటి ప్రవచనాలు ఇది ఇశ్రాయేలీయులకు ఏమి కొత్తకాదు. వారు 1948లో ఎప్పుడైతే కొత్త దేశంగా ఏర్పడ్డారో అప్పటి నుంచి క్రమంగా యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి.

| | |
|---|---|
| స్వతంత్ర యుద్ధం | - 1948-1949 |
| సూయజ్ యుద్ధం | - 1956 |
| ఆరు రోజుల యుద్ధం | - 1967 |
| అట్రిషన్‌యుద్ధం | - 1967-1970 |

| | |
|---|---|
| మోయ్ కప్పూర్ యుద్ధం | - 1973 |
| మొదటి లెబనాన్ యుద్ధం | - 1982 |
| మొదటి ఇంటిపాద (అరబ్బు తిరుగుబాటు | - 1987-1993 |
| రెండవ ఇంటిపాద | - 2000-2005 |
| రెండవ లెబనాన్ యుద్ధం | - 2006 |
| మొదటి గాజాయుద్ధం | - 2008-2009 |
| రెండవ గాజా యుద్ధం | - 2012 |
| మూడవ గాజా యుద్ధం | - 2014 |

ఈ నిరంతరం యుద్ధం గూర్చి యెషయా 66:7-8లో ప్రవచించబడింది. ప్రసవవేదన కలగగానే ఆమె బిడ్డలను కన్నది. అనగా కొత్తగా దేశం ఏర్పడగానే అంత్యకాలం ప్రారంభం అయింది.

మరి భవిష్యత్ సంగతి ఏమిటి?

లేఖనాల ప్రకారం రెండు గొప్ప యుద్ధాలు యూదులకొరకు ఎదురు చూస్తున్నాయి. మొదటది ఇశ్రాయేలుతో సరిహద్దు పంచుకుంటున్న అంతర్గత అరబ్బు దేశాలతో రెండవది ముస్లిం దేశాలతో కలిసి బహిర్గత దేశాలతో యుద్ధము. ఈ యుద్ధము రష్యా నేతృత్వములో జరుగుతుంది.

## కీర్తన 83లోని యుద్ధము

ఈ అరబ్బులతో జరిగే అంతర్గత యుద్ధం కీర్తన 83లో చెప్పబడింది. ఈ యుద్ధం ఇశ్రాయేలు దేశం జనముగా నుండకుండా తుడిచివేసే యుద్ధంగా చెప్పబడింది (కీర్తనలు 83:4). ఈ కీర్తనలో కలిసి యుద్ధం చేసే దేశాలు లెబానాను, సిరియా, జోర్డాను, ఈజిప్టు మరియు గాజా. ఇవన్నీ కూడా ఇశ్రాయేలుతో సరిహద్దుకు పంచుకొని ఉన్న దేశాలు.

కొంతమంది ప్రవచన నిపుణులు ఇది భవిష్యత్తులో జరగబోయే యుద్ధం అంటారు. కొంతమంది ఇది ప్రవచనం కాదని కేవలం ప్రలాపించటం అని వాదిస్తారు. కాని ఈ కీర్తన వ్రాసిన ఆసాపు ఒక ప్రవక్త (2దినవృ 29:30). బిల్లు సాలుస్ అనే రచయిత తన పుస్తకం 'ఇస్త్రాలిస్తాన్' లో ఇది అసంపూర్తి అయిన ప్రవచనం అని వాదించాడు.

కీర్తన 83లో ఈ యుద్ధం ఎలా అంతం అయిందో తెలుపదు. కాని తరువాత భాగాలు అంత్యకాలంలోని అన్ని యుద్ధాలు ఇశ్రాయేలు గెలుస్తుందని తెలుపుతాయి.





ఉదాహరణకు జెకర్యా 12:6లో అంత్యకాలం గురించి తెలుపుతూ "ఆ దినమున నేను యూదా అధికారులను కట్టె క్రింద నిప్పులుగాను, పనల క్రింద దివిటీలు గాను చేతును, వారు నలుదిక్కులనున్న జనములందరిని దహించుదురు. యెరూషలేము వారు ఇంకను తమ స్వస్థలమగు యెరూషలేములో నివసించుదురు.

జెకర్యా 8వ వచనంలో కొనసాగిస్తూ అంత్యకాలంలో ఇశ్రాయేలు గొలియాత్ మీద దావీదులాగా దావీదు సంతతివారు దేవుని వంటివారు గాను జనుల దృష్టికి యెహోవా దూతల వంటి వారుగాను ఉంటారని తెలియజేశారు. ఇవి ఇశ్రాయేలు కొత్త దేశంగా ఏర్పడిన తరువాత జరిగిన యుద్ధాలను గూర్చి తెలియజేస్తుంది.

ఇది ఎంత గొప్ప అద్భుతం! ఒకసారి ఆలోచిస్తే ఇశ్రాయేలులో యూదుల జనాభా 6.5 మిలియన్. వారిని నాశనం చేయటానికి చుట్టు ముట్టిన అరబ్బుల జనాభా 350 మిలియన్లు. అయినప్పటికీ ప్రతి యుద్ధంలో ఇశ్రాయేలు విజేతగా నిలిచింది. అది సైనిక శక్తి, మరియు దానిని సమర్ధవంతంగా ఉపయోగించుట అనేది అద్భుతం.

కావున ఇశ్రాయేలు డిఫెన్స్ ఫోర్స్ (ఐ.డి.ఎఫ్) కీర్తనలు 83 ప్రకారం విజయం సాధిస్తుంది. మరియు ఇశ్రాయేలుకు శాంతి మరియు స్థిరత్వం తెస్తుంది. అనుటలో ఎటువంటి అనుమానం లేదు. కాని ఇలాంటి విజయాలు మధ్య ప్రాశ్చంలో ఉన్న ముస్లిం దేశాలలో భీతిని కలుగజేసి వారి మిత్ర రాజ్యం రష్యాను చేరే విధంగా చేస్తుంది.

దీనికి రష్యా అత్యుత్సాహముతో ముందుకు వస్తుంది. ఎందుకంటే ఈ సాకుతో మధ్య ప్రాశ్చ దేశాలలో ఆయిల్ మరియు గ్యాస్ మీద అధికారం పొందవచ్చని ఆశ వారికి ఉంది.

## యెహెజ్కేలు 38&39లో యుద్ధము

రష్యా స్పందన బట్టి ప్రవచన ప్రకారమైన రెండవ యుద్ధం వస్తుంది. యెహెజ్కేలు 38 మరియు 39లో మాగోగు మరియు గోగు యుద్ధం గూర్చి వివరించబడింది. దీనిలో రష్యా ఇతర అన్ని ముస్లిం దేశాలతో ఇశ్రాయేలు మీద దండెత్తుతుందని తెలుపబడింది. ఈ దేశాలన్ని బహిర్గత సరిహద్దు దేశాలు. రష్యాతో కలిసి వచ్చే దేశాలు ఏవనగా ఇరాన్ (ఇరాక్ అవ్వవచ్చునేమో), ఇతియోఫియా (సూడాన్‌తో కలిపి) లిబియా (అల్జీరియా అవ్వవచ్చు), మరియు టర్కీ (యెహెజ్కేలు

38:1-6). కీర్తన 83లో చెప్పబడినట్లు ఈ దేశాలు ఏమి ఇశ్రాయేలుతో సరిహద్దు కలిగియున్న దేశాలు కావు.

ఈ మాగోగు మరియు గోగు యుద్ధం కీర్తన 83 యుద్ధం తరువాత అనగా యెహెజ్కేలు ప్రవచనము బట్టి (యెహెజ్కేలు 38:11,14). ఇశ్రాయేలు నిమ్మళంగాను, నిర్భయంగాను ఉన్నప్పుడు రష్యా దండయాత్ర జరుగుతుందని తెలియజేస్తుంది. అయితే ఇది ఖచ్చితంగా ఇప్పటి పరిస్థితికాదు. అయితే ఇప్పుడు ఇశ్రాయేలు అభద్రతా భావంతో ఉంది. దాని రక్షణ గోడ దేశానికి మధ్యలో 400 మైళ్ళు మాత్రమే ఉంది.

ఈ ముందస్తు పరిస్థితులు తప్ప మాగోగు మరియు గోగు యుద్ధం జరిగే కాలం మాత్రం ఒక రహస్యమే. చాలా మంది అభిప్రాయం ప్రకారం ఈ యుద్ధం శ్రమల కాలంముదు వస్తుందని ఊహిస్తున్నారు. మరియు క్రీస్తు విరోధి ఇశ్రాయేలుకు శాంతి ప్రసాధిస్తానని వాగ్దానమిచ్చిన తరువాత ప్రారంభం అవుతుంది అని భావిస్తున్నారు.

ఈ కాలంలో కొన్ని బలమైన వాదనలను బట్టి ఈ యుద్ధం శ్రమల కాలానికి ముందే వస్తుందని భావిస్తున్నారు. మరియు రాన్ రోడ్స్ వ్రాసిన "నార్ధన్ స్ట్రోమ్ రైజింగ్" పుస్తకంలో మాగోగు మరియు గోగు యుద్ధం శ్రమల కాలానికి 31/2 సంవత్సరాల ముందు వస్తుందని తెలుపుచున్నారు.

యెహెజ్కేలు 39:7ను వాదనను బట్టి యూదులు యుద్ధం తరువాత "ఆయుదాలను కాల్చుదురు. అవి ఏడు సంవత్సరాలు మండుతాయి". ఇది అంతా ఆయిల్‌ను స్వాధీనానికి సూచనగా ఉంది. ఇంతకముందు చాలా మంది ఈ 7 సంవత్సరాలను, 7 సంవత్సరాల శ్రమలకాలంగా భావించారు. రోడ్స్ చెప్పినట్లు అదికాదు ఎందుకనగా క్రీస్తు విరోధి తరిమి వేస్తాడు (ప్రకటన 12:13-17). దీనిని బట్టి యూదులు శ్రమల కాలంలో మొదటి 31/2 సంవత్సరాలు మాత్రమే వారి దేశంలో ఉంటారు. సమయంతో అవసరం లేకుండా ఈ మాగోగు, గోగు యుద్ధం ఇశ్రాయేలు మీద లోతైన ప్రభావం చూపుతుంది. ఐ.డి.ఎఫ్ మాత్రమే కాదు గాని దేవుడే అద్భుతరీతిగా దండెత్తిన సైనికులను భూకంపాల ద్వారా అంటురోగాల ద్వారా విపరీతమైన వర్షాలద్వారా, అగ్ని ద్వారా, గంధకాల ద్వారా, యుద్ధంలో కలవరం ద్వారా నాశనం చేస్తాడు (యెహెజ్కేలు 38:19-22 మరియు యెహెజ్కేలు 39:4-6).





ఎప్పుడైతే యూదులు ఇటువంటి అద్భుతమైన విమోచనను చూస్తారో, చాలా మంది వారి హృదయాలను దేవునివైపు త్రిప్పుతారు. ఈ విజయం అప్పుడు దేవుడు "నా ఘనత అన్యజనులు చూచెదరని (యెహెజ్కేలు 39:21) మరియు "ఆ దినము మొదలుకొని నేనే తమ దేవుడైన యెహోవానైయున్నానని ఇశ్రాయేలీయులు తెలిసుకొందురు" (యెహెజ్కేలు 39:22).

## 2. శ్రమలు మరియు బ్రతికి యుండుట

ఈ రెండు యుద్ధ విజయాలు తర్వాత ఇశ్రాయేలు నిజంగానే నిమ్మళంగా, శాంతిగా ఉండిన వెంటనే శ్రమలకాలం మొదలవుతుంది.

యూదుల దృక్పథంలో "దానియేలు 70వ వార సంవత్సరములో శ్రమలకాలం ప్రారంభమవుతుంది. ఈ పరిభాష, దానియేలు ప్రవచించిన 70 వారాల సంవత్సరములు (490 సంవత్సరములు) ఈ కాలంలో యూదులు 6 ఉద్దేశ్యాలు నెరవేర్చబడతాయి (దానియేలు 9:24). అవి.

1. తిరుగుబాటును మాన్పుటకు (మెస్సయ్యను అంగీకరించుట ద్వారా)
2. పాపము నివారణ చేయుటకు (శేషించిన వారంలో పశ్చాత్తాపం)
3. దోషము నిమిత్తం ప్రాయశ్చిత్తం (మెస్సయ్య పాపముల నిమిత్తం మరణించుట)
4. నీతిని బయలుపరచుటకు (మెస్సయ్య వెయ్యేండ్ల పాలన)
5. దర్శనం, ప్రవచనమును ముద్రించుట (మెస్సయ్యప్రవచనముల నెరవేర్పు)
6. అతి పరిశుద్ధ స్థలము అభిషేకించుట (వెయ్యేండ్ల కాల దేవాలయం కట్టుట ఆరంబం చేయుట).

ఈ పై వాటిలో మెస్సయ్య పాపాల నిమిత్తం చనిపోవడం మాత్రం సంపూర్తి అయింది. మిగతా వన్నీ నెరవేరవలసియున్నాయి. 483 సంవత్సరాల దానియేలు ప్రవచనం యేసు సిలువ మరణం వరకు నడిచింది (దానియేలు 9:26). మిగిలిన చివరి 7 సంవత్సరాల కాలంలో యూదుల యెడల దేవుని లక్ష్యాలు అన్ని నెరవేరబడతాయి.

# "ప్రవచన విరామం"

(దానియేలు 9:27)లో గాబ్రియేల్ దేవదూత ఈ ప్రవచన విరామం మొదటి ప్రవచనకాల 483 సంవత్సరాల నుండి చివరి 7 సంవత్సరాల మధ్య ఉంది అని

తెలిపింది. ఈ 70వ వార ప్రవచనం (చివరి 7 సం॥రాలు) క్రీస్తు విరోధివచ్చి ఇశ్రాయేలుతో నిబంధన చేసే వరకు ప్రారంభం అవ్వదు.

ఇది పుట్‌బాల్ మ్యాచ్‌లాంటిది. వీటిలో చివరి 4 పావు భాగాలు అనగా 15 నిమిషాలు చొప్పున గంట ప్రకారం నిర్ణయించబడతాయి. కాని చాలా ఆటలు 3 గంటలు కాని అంతకన్నా ఎక్కువ ఇచ్చే టైమ్ ఓట్లు, ఆఫ్ టైమ్‌ను బట్టి సాగుతాయి. అదే విధంగా మెస్సయ్య మరణం. అప్పుడు దేవుడు ఇశ్రాయేలు ప్రజలు మెస్సయ్యని అంగీకరించకపోవడం వలన వారిని సరిదిద్దడానికి 70 వారముల సంవత్సరములు ఇచ్చాడు. ఇప్పుడు మనం క్రీస్తు విరోధి ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నాం. దానిని బట్టి చివరి 7 సంవత్సరాలు ప్రారంభం అవుతాయి.

ఈ ఒడంబడిక ఎలా ఉంటుందో ఎవరికి తెలియదు. కొంతమంది ఆలోచన ప్రకారం ఇది ఇశ్రాయేలు మరియు చుట్టూ ఉన్న అరబ్ దేశాల మధ్య క్రీస్తు విరోధి రాయభారం నడిపి శాంతి ఒప్పందాన్ని కుదురుస్తాడు. మరియు ఇశ్రాయేలు దేవాలయం కట్టుకొనుటకు అంగీకరిస్తాడు. ఈ ఊహకు ఆధారం ఏమంటే బైబిల్ ప్రవచనాలను బట్టి ఇశ్రాయేలు తన మూడవ దేవాలయాన్ని మరల నిర్మిస్తుంది. ఈ నిర్మాణం శ్రమల కాలంలోని 7 సంవత్సరాల మధ్య కాలంలో సంపూర్తి అగుతుంది. (2 థెస్స 2:1,4 మరియు ప్రకటన 11:1-2).

## 'క్రీస్తు విరోధి'

యోహాను 5:43లో యేసుప్రభు "నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను, మీరు నన్ను అంగీకరింపరు మరియొకడు తన నామమున వచ్చిన యెడల వానిని అంగీకరింతురు. అని తెలిపిన దానిని బట్టి యూదా ప్రజలు క్రీస్తు విరోధినిబట్టి రాజకీయ కార్యాలు జరిపించుకుంటుందో మరియు అతనిని మెస్సయ్యగా స్వీకరిస్తారు.

నిజంగానే యూదా ప్రజలు క్రీస్తు విరోధిని వారి రాజకీయ రక్షకుడుగా స్వీకరిస్తారు. కానీ ఎప్పటికి వారు మెస్సయ్యగా అంగీకరించరు, ఇది లేఖనం మనకు తెలియజేస్తుంది. ప్రకటన గ్రంథంలో క్రీస్తు విరోధి శ్రమల మధ్యకాలంలో దేవాలయాన్ని మరలా కట్టడాన్ని వస్తాడు. మరియు తనని తాను దేవుడిగా ప్రకటించుకుంటాడు. వెంటనే యూదులు నిరాకరిస్తాను. అప్పుడు అతను వారిమీద దాడి చేసి వారిని నాశనం చేయాలని నిర్ణయించుకుంటాడు (ప్రకటన 12:13-14).





## '1,44,000'

లేఖనాల ప్రకారం శ్రమలకాలం ప్రారంభం అవ్వగానే ఆ 7 సంవత్సరాల కాలంలో యూదులు చాలా ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మాగోగు మరియు గోగు యుద్ధంలో దేవుడు ఇశ్రాయేలుకు అద్భుత విజయం ఇవ్వడాన్నిబట్టి చాలా మంది యూదులు వారి హృదయాలను దేవుడు మరియు మెస్సయ్య యెషువా వైపు తిప్పుతారు. మరియు 1,44,000 మందిని విమోచన కొరకు పరిశుద్ధాత్ముడు ముద్రవేస్తాడు. (ప్రకటన 7:1-8) వీరందరు దేవుని దాసులు (ప్రకటన 7:3) మరియు వీళ్ళందరు సువార్త ప్రకటనకి తమను తాము సమర్పించుకున్న సువార్తికులు. ఈ శ్రమల కాలంలో దేవుడు వారందర్ని అద్భుతంగా రక్షిస్తాడు. తరువాత వారు సీయోను కొండమీద విజయోత్సాహంలో నిలబడతారు. ఇది శ్రమలకాల ముగింపులో జరుగుతుంది (ప్రకటన 14:1-5).

## 'ఇద్దరు సాక్షులు'

శ్రమలకాలంలో యెరూషలేములో ఇద్దరూ ప్రాముఖ్యమైన దేవుని సాక్షులు మనకు కన్పిస్తారు. వారు ప్రతిదినము సువార్త ప్రకటించి ప్రపంచాన్ని పశ్చాత్తాపపడమని బోధిస్తారు. 1,44,000 మందిలాగే ఈ ఇద్దరు కూడా శ్రమలకాలం మధ్య వరకు అద్భుతంగా రక్షింపబడతారు. ఎప్పుడైతే రక్షణ వారి నుంచి తీసివేయబడుతుందో క్రీస్తు విరోధి వారిని చంపేస్తాడు. వీరెవరో గుర్తింపబడ లేదు. చాలా మంది మొదటి చర్చి ఫాదర్లు ప్రకారం వారు హానోకు, ఏలియా అని భావించారు. కానీ ఇప్పటి ప్రవచన నిపుణులు వారిరువురు చేసే అద్భుతాలనుబట్టి వారు మోషే, ఏలియాగా భావిస్తున్నారు. వారిలో ఒకరు ఖచ్చితంగా ఏలియా అని నేను నమ్ముచున్నాను. ఎందుకనగా (మలాకీ 4:5)లో "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ఏలియాను పంపిస్తాను అని చెప్పబడింది". రెండవ అతను 'హానోకు' అని నేను నమ్ముతాను. ఎందుకంటే ఏలియాలాగే 'హానోకు' కూడా మరణం చూడకుండా పరమునకు ఎత్తబడ్డాడు. 'హానోకు' ఒక అన్యుడు ఏలియా అలా కాదు. దీనినిబట్టి హానోకు ఏలియానుబట్టి ఈ ప్రపంచంలో శ్రమలకాల మొదటి భాగంలో రెండు రకాల ప్రవచన స్వరాలు వినబడతాయి. ఒకరు యూదులతో మాట్లాడుతున్నారు, ఇంకొకరు అన్యులతో మాట్లాడుతున్నారు.

# 'ఇశ్రాయేలుకు శాంతి ప్రపంచానికి మరణ హోమం'

శ్రమల కాల మొదటి అర్థభాగంలో ఇశ్రాయేలు దేశానికి శాంతి మిగతా ప్రపంచం అంతా యుద్ధంలో మునిగి ఉంటుంది. మరియు క్రీస్తువిరోధి ఉపాయము మరియు మోసంతో యూరప్‌లో అధికారానికి వచ్చును (దానియేలు 8:23-26).

యూరప్ అధికారం క్రింద 200 సంవత్సరాలు భానిసత్వం అనుసరించిన 'ఆఫ్రికా, ఆసియా, ల్యాటిన్ అమెరికా అతని అధికారాన్ని ఒప్పుకోవు'.

క్రీస్తు విరోధి ప్రపంచములో ఒకే మతం స్థాపించినప్పుడు ముస్లింలు అతనిని వ్యతిరేకిస్తాడు. దాని వలన క్రీస్తు విరోధి సైనిక బలంతో ప్రపంచానిన్న గెలవానుకుంటాడు. ప్రకటన 6వ అధ్యాయంలో చెప్పినట్లు యుద్ధం ప్రారంభం అవ్వగానే ప్రపంచంలో 1/4 వంతు ప్రజలు చనిపోయారు. ప్రకటన 8:9ని బట్టి అంత్య క్రీస్తు యుద్ధం అణుయుద్ధంగా మారి మిగిలిన వారిలో 1/3వ వంతు చనిపోతారు. శ్రమల కాలం ముందు సంఘం ఎత్తబడుటలో ప్రభువు ఒక బిలియన్ల మందిని ప్రభువు తీసుకువెళ్తే మిగిలిన 6 బిలియన్లు భూమిమీద ఉంచబడతాయి. వారిలో 1/4వ వంతు అనగా 1.5 బిలియన్ల మంది పోగా 4.5 బిలియన్లు మిగులుతారు. దాంట్లో 1/3 అనగా 1/5 బిలియన్ల ప్రజలు. కావున శ్రమలకాలమధ్య భాగంలో జనాభాలో సగం అనగా 3 బిలియన్ల మంది చనిపోతారు.

### 3. 'పశ్చాత్తాపము మరియు రక్షణ'

యేసుక్రీస్తు తన జీవిత చివరి వారంలో ఒలీవల కొండ మీద తన శిష్యులతో మాటలాడేటప్పుడు శ్రమల కాలంలోని రెండవ అర్థభాగాన్ని మహా శ్రమల కాలం అని చెప్పాడు (మత్తయి 24:21). దీనినిబట్టి చాల మంది ప్రవచన పండితులు శ్రమల కాలంలోని మొదటి అర్థభాగం శాంతియుతంగా ఉంటుంది. అయితే ప్రపంచ జనాభాలో సగంమంది శ్రమల కాల మొదటి అర్థభాగంలో చనిపోతే శ్రమలకాలంలోని మొదటి అర్థభాగం రెండవ అర్థభాగం కన్నా శాంతిగా ఎలా ఉంటుంది?

# 'యూదుల మహా శ్రమలు'

(2థెస్సలోనికలు 2:1-4)లో క్రీస్తు విరోధి యూదులు దేవాలయం కట్టడానికి యెరూషలేము వచ్చి తనను తాను దేవుడుగా ప్రకటించుకుంటాడు. అప్పుడు





యూదులు అతనిని మెస్సయ్యగా అంగీకరించకపోవడం వల్ల వారి మీద కక్షపెంచుకొని వారిని నాశనం చేయాలని ప్రయత్నిస్తాడు. (ప్రకటన 12:13-17) వారిని యెడాపెడా చంపుటవలన వారు దేవుడు వారి క్షేమంకొరకు సిద్ధపరచిన ఇప్పటి జోర్డాన్ పారిపోతారు (దానియేలు 11:41).

జెకార్య ప్రవక్త ప్రకారం ఇది ప్రపంచంలో గొప్ప మారణ హోమం. దీనిలో 2/3 వంతు యూదులు చనిపోతారు. ఈ కాలాన్నే యిర్మీయా మరియు దానియేలు అసమానమైన దు:ఖంగా వర్ణించారు (యిర్మీయా 37 మరియు దానియేలు 12:1).

(జెఫన్యా 1:14-17)లో ప్రవక్త వర్ణిస్తూ,

14. యెహోవా మహాదినము సమీపమాయెను, యెహోవా దినము సమీపమై అతి శీఘ్రముగా వచ్చుచున్నది. ఆలకించుడి యెహోవా దినము వచ్చుచున్నది, పరాక్రమశాలురు, మహారోధనము చేయుదురు.
15. ఆ దినము ఉగ్రతదినము, శ్రమయు, ఉపద్రవమును, మహానాశనమును కమ్ము దినము, అంధకారమును, గాఢాంధకారమును కొమ్ము దినము మేఘములును గాఢాంధకారమును కమ్ము దినము.
16. ఆ దినమును ప్రాకారములుగల పట్టణముల దగ్గరను, ఎత్తైన గోపురముల దగ్గరను యుద్ధ గోషణయు భాకానాధమును వినబడును.
17. జనులు యెహోవా దృష్టికి పాపము చేసిరి. కనుక నేను వారి మీదికి ఉపద్రవము రప్పింపబోవుచున్నాను. వారు గ్రుడ్డివారి వలె నడిచెదరు, వారి రక్తము దుమ్మువలె కారును, వారి మాంసము పెంటవలె పారవేయబడును.

ఈ భయంకరమైన దినాల్లో యూదు ప్రజలు (కీర్తనలు 70:1-2)లో చెప్పినట్లు ఏడుస్తారు.

1. దేవా! నన్ను విడిపించుటకు త్వరగా రమ్ము యెహోవా నా సహాయమునకు త్వరగా రమ్ము.
2. నా ప్రాణము తీయగోరు వారు సిగ్గుపడి అవమానము నొందుదురు గాక. నాకు కీడు చేయగోరు వారు వెనుకకు మళ్ళింపబడి సిగ్గునొందుదురు గాక.

క్రీస్తు విరోధి చేత యూదులను నాశనం చేయాలని సాతాను ఎందుకు ప్రోత్సహిస్తాడు? ఎందుకనగా సాతాను ఆవేశంతో ఈ క్రింది విషయములనుబట్టి యూదలును ద్వేషిస్తాడు.

- వారు దేవుడిచే ఎన్నుకొనబడిన వారు.

- యూదుల ద్వారానే దేవుడు లేఖనాలు ఇచ్చాడు.
- యూదుల ద్వారానే దేవుడు యేసు అనే మెస్సయ్యని ఇచ్చాడు.
- మరియు శేషించిన యూదా జనమంతా యేసుక్రీస్తుని ఒకరోజు మెస్సయ్యగా అంగీకరిస్తారని దేవుడు వాగ్దానం చేశాడు (యెషయా 10:22, రోమా 9:27; 11:25-27).

నేను ఇంతకు ముందు చెప్పినట్లే శేషించిన యూదులు వారి హృదయాలను ఆయన కుమారుడివైపు త్రిప్పి రక్షణ పొందుదురు అనే దేవుని వాగ్దానాన్ని నెరవేరకుండా యూదులను నాశనం చేయాలని సాతాను కోరుకున్నాడు.

## "మహా శ్రమల కాల" ఉద్దేశ్యము

ఈ మారణహోమాన్ని దేవుడు ఎందుకు అనుమతిస్తున్నాడు. దీని జవాబు జీర్ణించుకోడానికి కష్టమే. దేవుడు దీని ద్వారా రెండవ హోలోకాస్ట్ శ్రమల ద్వారా యూదా రాతి హృదయాలు దేవునివైపు త్రిప్పుకోవడానికి ఆయన కుమారున్ని మెస్సయ్యగా అంగీకరించడానికి మరియు వారు రక్షింపబడటానికి దేవుడు చేస్తున్నాడు.

(యెహెజ్కేలు 22:18-22)లో ఈ భయంకరమైన అనుభవాన్ని అలంకార భాషలో ఇలా తెలుపబడింది.

18. నరపుత్రుడా, ఇశ్రాయేలీయులు నా దృష్టికి మష్టువంటి వారైరి, అందరును కొలిమిలోని ఇత్తడియు, తగరమును, ఇనుమును, సీసమునైరి, వారు వెండి మష్టువంటి వారైరి.
19. కావున ప్రభువైన యెహోవా సెలవిచ్చినది ఏమనగా మీరందరునూ మష్టువంటి వారైతిరి. నేన మిమ్మును యెరూషలేము మధ్యను ప్రోగు చేసెదను, ఒకడు వెండియు, ఇత్తడియు, ఇనుమును, సీసమును, తగరమును ప్రోగుచేసి కొలిమిలో వేసి దాని మీద అన్ని ఊది కరిగించునట్లు.
20. నా కోపము చేతను, క్రోధము చేతను మిమ్మును ప్రోగుచేసి అక్కడ మిమ్మును కరిగింతును.
21. మిమ్మును ప్రోగుచేసి నా కోపాగ్నిని మీమీద నిశ్చయముగా మీరు దానిలో కరిగిపోవుదురు.
22. కొలిమిలో వెండికరుగునట్లు మీరు దానిలో కరిగిపోవుదురు, అప్పుడు యెహోవానైన నేను నా క్రోధమును మీమీద కుమ్మరించితినని మీరు తెలుసుకుందురు.





హెబ్రూ లేఖనాల చివరి ప్రవక్తయైన మలాకీ మెస్సయ్య గూర్చి అలంకార భాషలో మాట్లాడుతూ (మలాకీ 3:2-4).

2. అయితే ఆయన వచ్చు దినమును ఎవరు సహింపగలరు? ఆయన అగుపడగా యెవరు ఒర్వగలరు? ఆయన కంసాలి అగ్ని వంటివాడు చాకలివాని సబ్బువంటివాడు.
3. వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చొని ఉండును. లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి, బంగారములను నిర్మలము చేయు రీతిని ఆయన వారిని నిర్మూలన చేయును.
4. అప్పుడు మునుపటి దినములలో ఉండినట్లు పూర్వపు సంవత్సరములలో ఉండినట్లును, యూదావారును, యెరూషలేము నివాసులును చేయు నైవేద్యములు యెహోవాకు ఇంపుగా ఉండును.

జెకర్యా అలంకార రీతిలో ఒక వచనములోనే ఈ విషయాన్ని తెలిపాడు. ఆయన శ్రమల కాలంలో శేషించిన 1/3 యూదులు గూర్చి తెలియజేస్తూ "ఆ మూడవ భాగమును నేను అగ్నిలో నుండి వెండిని తీసి శుద్ధపరచునట్లు, శుద్ధపరతును, బంగారమును శోధించునట్లు వారిని శోధింతును" (జెకర్యా 13:9).

## 'దివ్యమైన రక్షణ దినం'

యేసుక్రీస్తు భూమిమీదికి మరలా వచ్చినప్పుడు శేషించిన యూదులు పశ్చాత్తాపము మరియు రక్షణ గూర్చి బలమైన భాషలో తెలియజేస్తూ (జెకర్యా 12:10).

10. దావీదు వారి సంతతి మీదను, యెరూషలేము నివాసుల మీదను, కరుణ నొందించు ఆత్మను, విజ్ఞాపన చేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టి ఉంచి, ఒకడు తన ఏక కుమారుని విషయమై దు:ఖించునట్లు తన జ్యేష్ఠపుత్రుని విషయమై ఒకడు ప్రలాపించునట్లు అతని విషయమై దు:ఖించుచు ప్రలాపింతురు.

తరువాత అధ్యాయంలో యూదుల పశ్చాత్తాపానికి దేవుడి స్పందనను జెకర్యా తెలియజేస్తూ (జెకర్యా 13:1) "ఆ దినమున పాపమును, అపవిత్రతను పరిహరించుటకై దావీదు సంతతి వారి కొరకును, యెరూషలేము నివాసుల కొరకును ఊట ఒకటి తీయబడును.

ఈ అద్భుతమైన రక్షణ దినము జరిగిన తరువాత దేవుడు వారివైపు చూచి ఇలా చెప్తాడని యెషయా వివరిస్తున్నాడు (యెషయా 54:7,8).

7. నిమిష మాత్రము నేను నిన్ను విసర్జించితిని, గొప్ప వాత్సల్యంతో నిన్ను సమకూర్చెదను.
8. మహోద్రేకము కలిగి నిమిషమాత్రము నీకు విముఖుడనైతిని, నిత్యమైన కృపతో నీకు వాత్సల్యం చూపుదును అని నీ విమోచకుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

### 4. 'విశ్వాసముతో తిరిగి చేర్చబడుట'

క్రైస్తవులు చెప్పే రెండవ రాకడలో (హెబ్రీ 4:28)లో యేసు భూమిమీదికి వచ్చినప్పుడు ఆయన ఈ లోకంలో శేషించిన వారిని విశ్వసించే యూదులను ఇశ్రాయేలులో సమకూర్చుతారు. ఇప్పటికీ యూదులు రెండు సార్లుగా సమకూర్చడం జరిగింది. మొదటిది బబులోను చెరనుండి ఈ చేర్చబడుట పర్షియులను యెరూషలేము వెళ్ళడానికి అనుమతిచ్చాడు. రెండవ సారిగా 'తియోడోర్ హేజిల్' దర్శనమునుబట్టి 19వ శతాబ్దంలో చివరలో 'ఆలియా' అని పిలువబడే పాలస్తీనాలో సొంత దేశాన్ని పునర్మించుకోవాలని నిర్ణయించారు. ఇది 20వ శతాబ్దం అంతా సాగింది.

## 'చివరిగా సమకూర్చబడుట'

శ్రమల తరువాత జరిగే మూడవ సమకూర్పు ప్రత్యేకంగా ఉంటుంది. ఇది సమకూర్చబడటం అనేది విశ్వాసం. దీన్ని మొట్టమొదటిగా ఇశ్రాయేలు ప్రజలు వాగ్దానదేశంలో అడుగుపెట్టబోయే ముందు మోషే ప్రవచించాడు (ద్వితీయో 30:1-5).

1. నేను నీకు వినిపించిన ఈ సంఘతులన్నియు అనగా దీవెనయు, శాపమును నీ మీదికి వచ్చిన తరువాత నీ దేవుడైన యెహోవానిన్ను వెళ్ళగొట్టించిన
2. సమస్త జనముల మధ్యను వాటిని జ్ఞాపకం చేసుకొని నీ దేవుడైన యెహోవా వైపు తిరిగి, నేడు నేను నీకు ఆజ్ఞాపించు సమస్తమును బట్టి నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను ఆయన మాట నీవును, నీ సంతతి వారును వినిన యెడల,





3. నీ దేవుడైన యెహోవా చెరలోని మిమ్మును తిరిగి రప్పించును. ఆయన మిమ్మును కరుణించి నీ దేవుడైన యెహోవా ఏ ప్రజలలోనికి మిమ్మును చెదరగొట్టెనో వారిలో నుండి తాను మిమ్మును సమకూర్చి రప్పించును.
4. మీలో ఎవరైనా ఆకాశ దిగంతములకు వెళ్ళగొట్టబడినను, అక్కడ నుండి నీ దేవుడైన యెహోవా మిమ్మును సమకూర్చి అక్కడి నుంచి రప్పించును.
5. నీ పితరులకు స్వాధీనపరచిన దేశమును నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చును. నీవు దానిని స్వాధీనపరచుకుందువు. ఆయన నీకు మేలు చేసి, నీ పితరుల కంటే నిన్ను విస్తరింపచేయును.

కొన్ని సంవత్సరాలు తరువాత యూదులను సమకూర్చే దేవుని ప్రేమను గూర్చి వివరిస్తూ (యెహెజ్కేలు 34:11-16).

11. ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా ఇదిగో నేనే ఈ గొర్రెలను వెతికి వాటిని కనుగొందును.
12. తమ గొర్రెలు చెదరిపోయినప్పుడు కాపరులు వాటిని వెదకునట్లు నేను నా గొర్రెలను వెదకి, చీకటిగల మబ్బు దినమందు ఎక్కడెక్కడికి అవి చెదరి పోయెనో అక్కడనుండి నేను వాటిని తప్పించి,
13. ఆయా జనులలో నుండి వాటిని తోడుకొని వచ్చి ఆయా దేశములలో నుండి వాటిని సమకూర్చి వాటి స్వదేశములోనికి వాటిని తెచ్చి పర్వతముల మీదను, వాగుల యొద్దను, దేశమందున్న సకలమైన కాపురపు స్థలమునందును వాటిని మోపెదను.
14. నేను మంచి మేతగల చోట వాటిని మేపెదను ఇశ్రాయేలీయుల యొక్క ఉన్నత స్థలముల మీద వాటి దొడ్డి ఏర్పడును. అక్కడ అవి మంచి దొడ్డిలో పండుకొనును, ఇశ్రాయేలు పర్వతముల మీద బలమైన మేత గల స్థలమందు అవి మేయును.
15. నేనే నా గొర్రెలను మేపి పరుండ బెట్టుదును ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.
16. తప్పిపోయిన దానిని నేను వెదకుదును, తోలివేసిన దానిని మరలా తోలుకొని వచ్చెదను, గాయపడిన దానికి కట్టు కట్టుదును, దుర్బలముగా ఉన్నదానిని బలపరచుదును, అయితే క్రొవ్విన వాటికిని బలముగల వాటికిని శిక్షయును మేతపెట్టి లయపరచెదను.

యెషయాను కనుగొన్న శేషించిన ప్రజలకు మరియు వారి స్వదేశంలో చేర్చబడిన ప్రజల ఆనందమును వివరిస్తూ (యెషయా 35:10)లో

10. "యెహోవా విమోచించిన వాడు పాటలు పాడుచూ, తిరిగి సీయోనుకు వచ్చెదరు, వారి తలల మీద నిత్యానందము ఉండును, వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు. దు:ఖమును, నిట్టూర్పును ఎగిరిపోవును.

## 5. ఆధ్మాత్మిక పున:సృష్టి

ప్రవక్తల ప్రకారం మూడవ సారి అంటే చివరిసారి సమకూర్చబడిన యూదులు యెషువా (యేసు)ను మెస్సయ్యగా అంగీకరించిన యూదులు.

మరియు మోషే ప్రకారం ఈ సమకూర్చబడటం అనేది ఎప్పటి వరకు జరుగుతుందంటే వారి దేవుడైన యెహోవా వైపు తిరిగి, పూర్ణహృదయంతోను, పూర్ణ ఆత్మతోను, ఆయన మాట వినినప్పుడు (ద్వితీయో 30:2) మరియు మోషే ప్రకారం వారి సంతతి వారి హృదయమునకు సున్నతి చేసిన తరువాత వారు చేర్చబడతారు.

మరియు యెహెజ్కేలు 36:25 ప్రకారం వారి మీద శుద్ధ జలం చల్లిన తరువాత మరియు యూదులకు విగ్రహముల వలన కలిగిన అపవిత్రత తీసివేసిన తరువాత యూదులను సమకూర్చుట జరుగును.

మరియు యెహెజ్కేలు 36:26-28లో

26. నూతన హృదయం మీకిచ్చెదను, నూతన స్వభావం మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను.

27. నా ఆత్మ మీ యందుంచి, నా కట్టడల ననుసరించు వారిని గాను నా విధులను గైకొనువారిగాను మిమ్మును చేసెదను.

28. నేను మీ పితరుల కిచ్చిన దేశములో మీరు నివసించెదరు, మీరు నా జనులై యుందురు, నేను మీ దేవుడనై యుందును.

## 6. ఒక క్రొత్త నిబంధన

ఆ సమయంలో యూదా ప్రజలు దేవునితో క్రొత్త సంబంధమును కలిగియుందురు. అది నూతన నిబంధనతో కూడినది. ఇది యేసుక్రీస్తు మరణ మప్పుడు వచ్చిన నిబంధన.

యెహెజ్కేలు ప్రకారం అది నిత్య నిబంధన (యెహెజ్కేలు 16:60). మరియు అది సమాధానార్థ నిబంధన (యెహెజ్కేలు 34:25; 37:26).





క్రొత్త నిబంధన గూర్చి యిర్మీయా ప్రవక్త వివరిస్తూ (యిర్మీయా 31:31-34).

31. ఇదిగో నేను ఇశ్రాయేలు వారితోను, యూదా వారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి. ఇదే యెహోవా వాక్కు.

32. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యిపట్టుకొనిన దినమున వారి పితరులతో నేను చేసిన నిబంధన వంటిది కాదు. నేను వారి పెనిమిటినైన వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి. యిదే యెహోవా వాక్కు.

33. ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలు వారితోను యూదా వారితోను చేయబోవు నిబంధన ఇదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను యెహోవా వాక్కు ఇదే.

34. నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు వారు మరి ఎన్నడును యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగు వారికి గాని, తమ సహోదరులకు గాని ఉపదేశం చేయరు. నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక ఎన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు. ఇదే యెహోవా వాక్కు.

## 7. వెయ్యేండ్ల పాలన & ప్రాధాన్యం

ప్రపంచములోని విశ్వాసులైన యూదులు ఇశ్రాయేలులో చేర్చబడ్డారు. ఇశ్రాయేలును ప్రపంచంలో ప్రధానదేశంగా చేసి యేసుక్రీస్తు తన వెయ్యేండ్ల పాలన ప్రారంభిస్తాడు. ఈ క్రమంలో లేఖనాలలో యూదుల గూర్చిన వాగ్దానాలను సంపూర్తి చేస్తాడు.

వారు పొందబోయే ఆశీర్వాదాలు అద్భుతమైనవి. ఆ విషయాలు యెషయా 60, 62లో వ్రాయబడి ఉంది. ఆయన వివరిస్తూ "నీకు వెలుగు వచ్చినది, లెమ్ము తేజరిల్లుము, యెహోవా మహిమ నీ మీద ఉదయించెను". మరియు యెషయా దీవెనలు గూర్చి వ్రాస్తూ

- ఇశ్రాయేలు ప్రధాన దేశంగా మారుతుంది. మరియు జనములు నీ వెలుగునకు వచ్చెదరు రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు షెకీనా మహిమ ఆ దేశం మీద నుండును (యెషయా 60:3).

- జనుల ఐశ్వర్యము నీ యొద్దకు వచ్చును (యెషయా 60:5,10,16 మరియు యెషయా 61:6).

- పరిశుద్ధ అలంకారమైన దేవాలయము వచ్చును (యెషయా 60:7,13).
- ఇశ్రాయేలు దేశము జయోత్సాహముతో మరియు శాంతితో ఉండును (యెషయా 60:11,17-18).
- లెబానాను మహిమ ఇశ్రాయేలు దేశం మరల పొందును (యెషయా 60:13).
- ప్రభువు యెరూషలేములో నివశించును అందుకే దీనిని "దేవుని పట్టణమనియు యెహోవా పట్టణమనియు" అందురు (యెషయా 60:13,14,19).
- ప్రపంచ దేశాల్లో యూదులకి గౌరవం వస్తుంది. బహుతరములకు శాశ్వత శోభాతిశయముగాను, సంతోషకారణముగాను చేసెదను (యెషయా 60:15).
- ఇశ్రాయేలు వాగ్దానము చేయబడిన దేశము (ఆది.కా. 15:18-21) మరియు ఇవి శాశ్వతంగా యూదులకు ఇవ్వబడుతుంది (యెషయా 60:21).
- యూదా ప్రజలు పూలదండను స్తుతి వస్త్రమును పొందుకుందురు (యెషయా 61:3,7,10).
- పాడైన ఇశ్రాయేలు స్థలములన్నీ మరలా కట్టబడును (యెషయా 61:4).
- యూదా ప్రజలు యెహోవా యాజకులుగా ఉందురు. మరియు దేవుని పరిచారకులు అని పిలువబడుదురు (యెషయా 61:6).
- యూదా ప్రజలు దేవుని నుంచి నిత్యనిబంధన పొందుదురు (యెషయా 61:8,9).

## 'యెరూషలేము యొక్క పున:స్థాపన'

దేవుడు యెరూషలేము గూర్చి చేసే కార్యాలను చాలా అధ్యాయాలలో వ్రాశాడు (యెషయా 62:3)లో 'ఇశ్రాయేలు యెహోవా చేతిలో భూషణ కిరీటముగా ఉందును అని మరియు ఇవి నీతి దేశంగా ఉందుననియు (యెషయా 62:2) మరియు ఈ లోకమంతా ప్రసిద్ధి పొందుననియు (యెషయా 62:7)లో రాశాడు.

మరియు యెషయా యెరూషలేముకు క్రొత్తపేరు పెట్టబడెననియు (యెషయా 62:2) కాని దాని పేరు తెల్పబడలేదు. కాని యెహెజ్కేలు ప్రవక్త ప్రకారము 'యెహోవా షమ్మా' అనగా "ప్రభువు ఉండు స్థలము" అని తెలుపబడును (యెహెజ్కేలు 48:35).





## 'ఇశ్రాయేలు యొక్క ప్రాముఖ్యత'

యెషయా ప్రకారం మెస్సయ్య రాజులకు రాజుగా మరియు ప్రభువులకు ప్రభువుగా యెరూషలేము నుండి ప్రపంచాన్ని పాలించును (యెషయా 2:1-4). యెహెజ్కేలు ప్రకారం పునరుద్ధానమైన దావీదు శరీరం ఇశ్రాయేలును పాలించును (యెహెజ్కేలు 34:23,24). దానియేలు ప్రకారము పరిశుద్ధులు మహిమపరచబడిన శరీరాలతో (యూదులు మరియు అన్యులు). ప్రపంచాన్ని మెస్సయ్యతో కలిసి పాలిస్తారు. శ్రమలకాలం తరువాత మిగిలిపోయిన అన్యులు శరీరంతో వెయ్యేండ్ల కాలంలోకి పంపబడతారు. మరియు వారు భూమిని సంతానంతో నింపుతారు (దానియేలు 7:13,14,18,27). దేవుని దీవెనలు యూదా ప్రజల ద్వారా ప్రపంచానికే అందించబడతాయి. మరియు వారికి దేవునిచే ఏర్పరచబడిన జనాలుగా గౌరవం, కీర్తి ఇవ్వబడతాయి. చరిత్ర అంతటిలో వారికి ఈ గౌరవం దూరం అయ్యింది. ఇప్పటి పరిస్థితినిబట్టి వారు అవమానపరచబడుతున్నారు, హింసించబడుతున్నారు, అన్ని మార్గాల్లో వేధించబడుతున్నారు. కాని యేసుక్రీస్తు వెయ్యేండ్ల పాలనలో వారు గౌరవించబడతారు. ఒక యూదుడు నడిచివెళ్తుంటే 10 మంది అన్యులు అతని చెంగును పట్టుకొని దేవుడు మీకు తోడుగా ఉన్నాడని సంగతి మాకు వినబడింది. కనుక మేము కూడా వత్తుమని చెప్పితిరి (జెకర్యా 8:28).

## '7. ముగింపు'

దేవుడు యూదుల యెడల ముందుగా నెరవేర్చిన ప్రవచనాలను మరియు ముందు నెరవేర్చబోవు ప్రవచనాలను గమనిస్తే దేవుడు యూదా ప్రజలయెడల ఎంత ఎక్కువ ప్రేమ కల్గిఉన్నాడో అర్థమవుతుంది.

మనిషిలాంటి మనస్సు కలిగియున్న ఏ దేవుడన్నా అయితే యూదులను ఎప్పుడో తుడిచి వేసేవాడు. నిజసృష్టికర్త కాబట్టి ఆయన వారి యెడల నిరంతర ప్రేమను చూపిస్తున్నాడు. మరియు వారు ఆయన మీద తిరుగుబాటు చేసిన ఆయన కాపాడుచున్నాడు.

ఆ ప్రేమ యూదుల యెడల మరియు అన్యుల యెడల ఆయన చూపించే నిజమైన ప్రేమ. అందరు పాపం చేసి దేవుడు మహిమను పొందలేకపోవుతున్నారు. ఆయన కుమారుడి రక్తం ద్వారా అందరికి రక్షణ లభించింది (రోమా 3:9-23).

ఏర్పరచుకోబడిన ప్రజలు అంటే వారికి వారే రక్షింపబడిన వారు కాదు వారు ఈ ప్రపంచంలో ఒక నిజ దేవుడికి సాక్షులుగా ఉండటానికి పిలువబడినవారు (ద్వితీయో 7:6-9) మరియు (యెషయా 43:10-12).

ఎప్పుడైతే యూదులు మెస్సయ్యని అంగీకరించలేదో దేవుడు వారిని సరిచేశాడు. వారు ఈ రోజుకి ఉన్నారు. వారు దేవుని నిగూఢ కృపకి ఎప్పటికి సాక్షులుగా ఉంటారు. వారు తన కుమారున్ని అంగీకరించకపోయినా దేవుడు వారిని పశ్చాత్తాపం వైపు నడిపించాడు. మరియు శేషించిన ప్రజలందర్ని రక్షించాడు. వారికి రక్షణ అనే ముద్రవేశాడు.

## 'అంత్యకాలపు ప్రణాళిక'

ఈ రోజు మనం చూస్తే దేవుడు తన అంత్యకాలపు ప్రణాళికను కార్య రూపంలోకి తెచ్చాడు.

- ఆయన వాగ్దానము చేసిన విధంగా వారికి వారి ప్రాంతాన్ని మరియు రాజధాని యెరూషలేము వారికి ఇచ్చాడు.
- ప్రవచించిన విధంగా ప్రపంచంలోని అన్నీ దేశాలను ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా చేసుకున్నాడు.
- ప్రవచించిన విధంగా శ్రమల కాలంలో వారు శుద్ధి చేయబడతారు. వారికి వచ్చే శ్రమల ద్వారా వారు తమ అంతం వరకు తోడుకురాబడతారు.
- మెస్సయ్య పరలోకం నుంచి మేఘాల్లో వచ్చినప్పుడు వారు పశ్చాత్తాపపడి "ప్రభువు పేరిట వచ్చుచు స్తుతింపబడును గాక అని ప్రలాపిస్తారు". యేసుప్రభువు తన జీవిత చివరి వారంలో శిష్యులకు బోధిస్తూ యూదులు "భరుఖ్ ఆభ బిషం ఆథోనై" అనగా "ప్రభువు పేరిట వచ్చువారు స్తుతింపబడును గాక'' అని పిలిచేవరకు తాను తిరిగిరానని తెలియజేశాడు (మత్తయి 23:39).

ఎప్పుడైతే యూదా ప్రజలు పశ్చాత్తాపముతో దేవునివైపు తిరుగుతారో ఆయన వారిని క్షమియించి అన్నీ మరచి తప్పిపోయిన కుమారుడ్ని తెచ్చినట్లు వారిని ఇంటికి తీసుకువస్తాడు. ఆయన మరలా ఒకసారి ఆయన అద్భుతమైన కృపని వారి యెడల చూపిస్తాడు. అందుకే అపొస్తలుడైన పౌలు (రోమా 11:33)లో "ఆహా, దేవుడి బుద్ధి జ్ఞానముల భాహుళ్యము ఎంతో గంభీరం. ఆయన తీర్పులు శోధింపనెంతో అసక్యములు, ఆయన మార్గములు ఎంతో అగమ్యములు అని కేకలు వేశాడు".





అదే విధంగా ఎన్నడూ లేని విధంగా విమోచింపబడిన యూదులందరు నిత్య సంతోషముతో నింపబడియున్నారు. ఆ రోజు వాళ్ళు ఇలా కేకపెడతారు (కీర్తనలు 98:1-3).

- యెహోవా ఆశ్చర్యకార్యములు చేసియున్నాడు, ఆయనను గూర్చి క్రొత్త కీర్తన పాడుడి ఆయన దక్షిణ హస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజేసి యున్నది.
- యెహోవా తన రక్షణను వెల్లడి చేసియున్నాడు. అన్యజనుల ఎదుట తన నీతిని బయలుపరచియున్నాడు.
- ఇశ్రాయేలు సంతతికి తాను చూపిన కృప విశ్వాస్యతను ఆయన జ్ఞాపకము చేసుకొని ఉన్నాడు. భూదిగంత నివాసులందరు మన దేవుడు కలుగజేసిన రక్షణను చూచితిరి.

ఈ రోజు చరిత్రలో త్వరలోనే రావాలని నా మన:పూర్వకమైన ప్రార్థన.

మరనాత (1కొరింథీ 16:22).

## 'తుది పలుకులు'

మనం దేవుడు యూదుల యెడల నెరవేర్చిన ప్రవచనములు మరియు నెరవేర్చుతున్న ప్రవచనాలను చూసిన తరువాత మనకు ఉత్పన్నమయ్యే ప్రధాన ప్రశ్న ఏమంటే ఈ 21వ శతాబ్దంలో క్రైస్తవ జీవితం జీవించుటలో ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?

సంఘమునకు ఇశ్రాయేలు యెడల అంత్యకాలంలో సంపూర్తి కావాలనియున్న ప్రవచనాల వల్ల చాలా ఉపయోగం ఉంది.

## బైబిల్ యొక్క సాక్ష్యం

ఇశ్రాయేలు యెడల ప్రాచీన ప్రవచనాల నెరవేర్పు ఒక బైబిల్ యొక్క సానుకూల ఋజువు మరియు మానవాతీతమైన మూలాలు కలది అని ఋజువు. దీనినింకా ఎలా వివరించాలి?

ప్రవచనాలు వాటి అర్థాలలో చాలా స్పష్టమైనవి. మరియు వాటి నెరవేర్పు కూడా స్పష్టమైనది. ఇది యాదృచ్ఛికం కాదు. ఈ ప్రవచనాల నెరవేర్పు భూ సంబంధం మీద నమ్మలేనివి.

బైబిల్‌లో మాత్రమే సంపూర్తి అయిన ప్రవచనాలు కనపడతాయి. వీటిలో నగరాల గూర్చి, దేశాల గూర్చి, రాజ్యాల గూర్చి, వ్యక్తుల గూర్చి, మెస్సయ్యను గూర్చిన నెరవేర్చబడిన వందలాది ప్రవచనాలు ఉన్నాయి. ఏ పుస్తకం కూడా దీనికి సరిపోదు. ఖురాన్‌లో నెరవేర్చబడిన ప్రవచనాలు లేవు. అలాగే మోర్మేన్ పుస్తకాలలో గాని, హిందూ పుస్తకాలలో గాని నెరవేరబడిన ప్రవచనాలు లేవు.

ప్రపంచం ప్రకారం మనిషి దేవునిని వెదికే పుస్తకమే బైబిల్ అని. అయితే దీనిలో అంతా కల్పితకథలు అని, పురాణములు అని, మరియు మూఢనమ్మకాలనియు అని అనుకుంటారు. కాని మెస్సయ్య మరియు ఇశ్రాయేలీయుల యెడల నెరవేర్చబడిన ప్రవచనాలు వేరేగా ఉన్నాయి. మరియు బైబిల్ అనేది మానవజాతి యెడల దేవుని ప్రత్యక్షత అనే నిజం మనకు తెలుస్తుంది.

## దేవుని రుజువు

బైబిల్‌లోని సత్యం మానవాతీతమైనది. మరియు దేవుడు రచన మీద అధికారం గలిగినవాడు.

నా జీవిత కాలమంతా చాలా మంది మనం దేవున్ని ఉనికిని నిరూపించలేము, విశ్వాసము ద్వారా ఆయనను నమ్మటమే అని చెప్తూ ఉంటారు. చాలామంది బలిపీఠం మీదనుంచి కూడా ఈ మాటలు చెప్పేవారిని చూస్తాము.

అది అర్థంలేనిది, దేవుడు ఉన్నాడు అనటానికి మన దగ్గర అన్ని రకాల ఆధారాలు ఉన్నాయి. వాటిలో ప్రాముఖ్యమైనది ఈ విశ్వంయొక్క సృష్టి, మరియు గ్రహాలు, మరియు శరీరాలు రూపకల్పనకు రూపకర్త కావాలి. అది యాదృచ్ఛికంగా జరిగిపోదు.

పరిణామ సిద్ధాంతకర్తలు, బిగ్‌బ్యాంగ్ వలననే మొత్తం జరిగిందని మరియు సృష్టిక్రమం అంతా కల్పితం. మరియు ఎన్ని విస్ఫోటనాలు ఒక క్రమంను తెచ్చాయి? లేక గందరగోళం సృష్టించాయి? ఈ పరిణామ సిద్ధాంతం బట్టి బోయింగ్ 747 విమాన వ్యర్థ క్షేత్రంలో వచ్చిన టోర్నడో వలన ఏర్పడినట్లు, మోంట్ రషమోల్‌లో చిక్కబడిన విగ్రహాలు, సహజకోత వలన హఠాత్తుగా ఏర్పడినవి అన్నట్లు ఉంటాయి.

అందుకే నెరవేరబడిన ప్రవచనాలు, దీనికి ఉనికిని తెలియజేస్తున్నాయి. యూదులలో విగ్రహారాధన వచ్చినప్పుడు ప్రవక్తయైన యెషయా ఇలా చెప్పుచున్నాడు (యెషయా 41:21-33).





21. మీ విగ్రహాలు ఇలాంటి వాదనలు చేయగలవా? అయితే వాజ్యమాడుడని యెహోవా అనుచున్నాడు మీ రుజువు చూపించమని యాకోబు రాజు చెప్పుచున్నాడు.
22. జరగబోవు వాటిని విశదపరచి తెలియచెప్పుడి, అప్పుడు మీరు దేవతలని మేము ఒప్పుకుందుము, మేము ఒకరినొకరము సాటిచేసుకొని కనుగొనునట్లు మేలైనను చేయుడి.

ఒకమాటలో చెప్పాలంటే మీరు పూజిస్తున్న స్థంభము నిజంగా దేవుడైతే, భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పమను.

ఒక నిజదేవుడైన యావే (యెహోవా) బైబిల్ ప్రవచనాలకు రచయిత అయిన ఆ నిజదేవుడే చేయగలడు.

## దేవునియొక్క నమ్మకత్వము

ఇశ్రాయేలు యెడల సంపూర్తి అయిన ప్రవచనాలు చర్చికి ఎందుకు ఉపయోగమో అనుటకు మూడవ కారణం, అవి ఆయన వాగ్దానాల యెడల ఆయన నమ్మకత్వాన్ని తెలుపుతాయి.

(1రాజులు 8:23)లో సొలోమోను మొదటి దేవాలయం ప్రతిష్ట సమయంలో ఈ సత్యాన్ని వివరిస్తూ “యెహోవా ఇశ్రాయేలు దేవా, పైనున్న ఆకాశమందైనను, క్రిందనున్న భూమియందైనను నీవంటి దేవుడు ఒకడును లేడు. పూర్ణమనస్సుతో నీ దృష్టికి అనుకూలముగా నడుచు నీ దాసుల విషయమై నీవు నిబంధను నెరవేర్చుచూ, కనికరము చూపుచూ ఉండువాడై యున్నావు.

అవును, ఈ నిజదేవుడు ఆయన ఈ ప్రపంచముతో నిబంధన చేసుకొని దేవుడు ఆయన మాట యెడల సత్యవంతుడై వాగ్దానాలను సంపూర్తి చేసే దేవుడు. ఇది వేల సంవత్సరాల నుండి దేవుడు పంపిన ప్రవక్తలద్వారా చెప్పబడిన ప్రవచనాలను దేవుడు యూదుల యెడల నెరవేర్చుట ద్వారా మనకు అర్థం అవుతుంది.

ఇదే క్రైస్తవులకున్న ఒక నిరీక్షణ, ఎందుకనగా దేవుడు క్రైస్తవుల యెడల చాలా వాగ్దానాలు ఇచ్చాడు. ఇశ్రాయేలు యెడల దేవుడు వాగ్దానాలు సంపూర్తి చేసిన విధంగా, ఆయన ఖచ్చితంగా చర్చి యెడల కూడా తన వాగ్దానాలు నెరవేర్చుతాడు.

ఆ వాగ్దానాలు అద్భుతమైనవి, దేవుడు వాగ్దానాన్ని బట్టి, ఆయన తన ప్రవక్తల ద్వారా చెప్పిన దానిబట్టి, ఒకరోజు మనకు ఆకాశంలో తన సంఘము కొరకు యేసు కనిపిస్తాడు. మరియు మహాశ్రమలకాలంలో ఆయన తన ఆగ్రహాన్ని చూసే నాటికి మనలను ఈ లోకంలో నుండి మనలను తీసుకెళ్ళారు. మనకు శాశ్వతమైన మహిమ శరీరాలు ఇవ్వబడతాయని దేవుడు వాగ్దానమిచ్చాడు.

మరల మనము వెయ్యేండ్ల పాలనలో యేసుతో పాటు ఈ భూమి మనకు శ్రమలకాలం తర్వాత వచ్చి పాలన చేస్తాం.

మరియు ఈ పాలన కాలం తరువాత మనం యేసు మనకొరకు సిద్ధపరచిన నూతన యెరూషలేమునకు ఈ భూమి నుండి తీసుకొని పోబడతాం. మరియు ఈ సాతానుచే పాడైన ఈ భూమి కాల్చివేయబడుతుంది. అప్పుడు నూతన భూమి ఏర్పడుతుంది. తరువాత ఈ నూతన యెరూషలేములో మనం శాశ్వతంగా జీవిస్తాం. దేవుడు భూమికి వచ్చే తన ప్రజలమధ్య నివాసముంటాడు (ప్రకటన 21:1-7).

# కృప అంటే అర్థము

దేవుడు ఇశ్రాయేలు యెడల సంపూర్తి చేసిన వాగ్దానాలు చర్చి ఉపయోగము అనేదానికి 4వ కారణము మరియు నేను నా పుస్తకంలో మొదటి నుంచి వ్రాస్తున్న విషయం దేవుని దివ్యమైన కృప.

మనిషి మనసుతో ఉన్న ఏ అబద్ధ దేవుడు యూదులను సహించలేదు. వారి చరిత్రను చూస్తే యూదులు ఎప్పుడూ దేవుని మీద సణుగుతూ ఉన్నారు. వారు ఐగుప్తు చెఱనుంచి విడిపించినప్పుడు వారు అద్భుతాలను చూచి కూడా వారు సణుగుతూ ఉన్నారు. వారు వాగ్దాన దేశానికి వచ్చిన తరువాత కూడా వారు దేవుని మీద తిరుగుబాటు చేస్తూ విగ్రహారాధులుగా మారారు.

మోషే వారిని లోబడని ప్రజలని, "తిరుగుబాటుదారులు" అని పిలిచాడు (ద్వితీయో 9:6-7). మరియు ఆసాపు ప్రవక్త అరణ్యంలో వారు ఐగుప్తులో నుంచి వచ్చేటప్పుడు వారి ప్రవర్తన గూర్చి కీర్తన 78లో వ్రాస్తూ...

- వారు దేవుని శోధించిరి (18వ వచనం)
- వారు దేవునియందు విశ్వాసముంచకపోయిరి (22వ వచనం)
- వారు ఆయన ఇచ్చే రక్షణయందు నమ్మికయుంచలేదు (22వ వచనం)





- ఆయన ఆశ్చర్యకార్యాలను బట్టి ఆయనను నమ్మికొనక పోయిరి (32వ వచనం)
- వారు దేవునికి సంతాపము కలిగించిరి(41వ వచనం)
- వారు బాహుబలమును స్మరణలో తెచ్చుకొనలేదు (42వ వచనం)

మరియు యిర్మీయా ప్రవక్త ఈ యూదా ప్రజలు దేవునియందు "మెడ వంచని ప్రజలు" అని పలుమార్లు చెప్పాడు. (యిర్మీయా 7:26; 17:23;మరియు 19:15). మరియు యూదా నుంచి మారిన స్తెపను, ప్రజలు ముందు మాట్లాడుతూ ఇశ్రాయేలు చరిత్రను గూర్చి చెప్పుచూ "ముష్కరులారా, హృదయమును చెవులను దేవునికి వాక్యమునకు లోబడనొల్లని వారలారా, హృదయమును చెవులను దేవునికి వాక్యమునకు లోబడనొల్లని వారలారా, మీ పితరుల వలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదురిస్తున్నారని పలికెను" (అపో.కా. 7:51). దీని పర్యవసానంగా స్తెఫను రాళ్ళతో కొట్టబడి చంపబడ్డాడు (అపో.కా. 7:57-60).

దేవుడే తనంతటతానే తాను ఏర్పరచుకున్న ప్రజలను సిగ్గుమాలిన వారు, 'కఠిన హృదయాలు' అని పిలిచాడు (యెహెజ్కేలు 2:4). కాని దేవుడు ఎల్లప్పుడు వారి మీద ప్రేమను చూపిస్తూనే ఉన్నాడు. మరియు (యిర్మీయా 31:36)లో యూదులు ఎల్లప్పుడు తన యెదుట జనముగా ఉందురనియు, మరియు వారు ప్రత్యేక జనముగా ఈ భూమి పునాదులు పరిశోధించుడి శక్యమయ్యేవరకు, ఆకాశ వైశాల్యములు కొలుచువరకు ఉందురని తెలియజేశాడు (యిర్మీయా 31:36-37). మరియు యెషయా దేవుడికి ఇశ్రాయేలు మీద ఉన్న ప్రేమను ఉపమాలంకారములో వివరిస్తున్నాడు (యెషయా 49:14-16). దేవుడు వారిని తన అరచేతిలో చెక్కుకున్నాను అని వ్రాశాడు. మరియు ఎవరైతే యూదులను ముట్టుకున్నారో వారు దేవుని కనుగుడ్డు ముట్టినట్టే అని కూడా (జెకర్యా 2:8)లో తెలిపాడు.

యూదుల యెడల ప్రేమ గూర్చి క్రొత్త నిబంధనలో మూడు ఆ అధ్యాయాలలో వ్రాయబడింది. ఈ మూడు అధ్యాయములను క్రైస్తవ చరిత్రలో క్రైస్తవులు అలక్ష్యం చేశారు మరియు నిర్లక్ష్యం చేశారు. ఆ అధ్యాయాలు రోమా 9:4లో వ్రాస్తూ యూదుల యెడల ఇంకా సంపూర్తి అవ్వవలసిన నిబంధనలు ఉన్నాయి అనియు అంత్యకాలములో శేషించిన ప్రజలు రక్షింపబడి దీవించబడతారని రోమా 9:27లో వ్రాయబడింది.

మరియు దేవుడు యూదులను విడిచిపెట్టాడా? లేదా? అనే ప్రశ్నకు ప్రత్యేకంగా సమాధానం చెప్పాడు. మరియు (రోమా 11:1)లో పౌలు ఇలా అడుగుచున్నాడు. "దేవుడు యూదులను విసర్జించెనా?" ఈ ప్రశ్నకు చర్చి గడిచిన 1600 సంవత్సరాల నుండి తగిన సమాధానం చెపుతూ వస్తుంది. కాని ఈ ప్రశ్నకి సమాధానంగా పౌలు గారు చెప్తూ "ఎప్పటికి విడువడు అని, తాను ముందెరిగిన తన ప్రజలను దేవుడు విసర్జింపలేదని సమాధానమిచ్చాడు" (రోమా 11:1-2).

మరి వారి అవిధేయత సంగతేంటి? మరియు యేసుక్రీస్తును దేవునిగా రాజుగా నిరాకరించుట సంగతేంటి? యేసుక్రీస్తును వారి హృదయము యొక్క రాజుగా నిరాకరించుట సంగతేంటి? వారి అవిధేయత వలన వారి దేవుని వాగ్దానాలు ఆగిపోలేదా. మరలా విషయం గూర్చి పౌలు వివరిస్తున్నాడు. మరియు ఇలా అడుగుచున్నాడా? "కొందరు అవిశ్వాసులు అయిననేమి? వారు అవిశ్వాసులు అయినందున దేవుడు నమ్మదగిన వాడు కాకపోవునా? అట్లనరాదు(రోమా 3:3). ఈ ప్రశ్నకు శతాబ్దంనుండి చర్చి 'అవును' అని సమాధానం చెప్తుంది. కాని పౌలు అలా అనటంలేదు. అయితే ఇలా చెప్పుచున్నాడు "ప్రతి మనుష్యుడు అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు (రోమా 3:4).

ఇక్కడ దేవుని హద్దులులేని ప్రేమను మన యెడల కృపగా ప్రదర్శించాడు. ఇప్పటికూడా చేస్తున్నాడు. వారిని ప్రపంచ నలుమూలలనుండి మరలా సమకూర్చినా, వారు ఇంకా అవిశ్వాసంలోను, తిరుగుబాటులో ఉన్నారు. అయినప్పటికి దేవుడు వారిని ప్రేమించి, కాపాడి, రక్షణ దినం కొరకు వారిని సిద్ధపరుస్తున్నాడు.

నేను మొదటిగా యూదుల యెడల గల దేవుని ప్రేమను గూర్చి బోధిస్తున్నప్పుడు, శేషించిన జనం వారి గర్వాందులు, మరియు తిరుగుబాటుదారులైన వారిని రక్షించాలనే దేవుని భావనను బోధించాను. అప్పుడు ఆ భార్య "నీవు నన్ను యూదురాలిగా ఉండాలనుకుంటున్నావా" అని అడిగింది. దాని సమాధానం కాదు నీవు యూదురాలిగా మారాలని అనుకోవటం లేదు. ఎందుకంటే వారికి ఉన్న 'ఆధ్యాత్మిక ముసుకును' బట్టి వారికి ఎన్ని పరిస్థితులు ఎదురైన వారు యేసును మెస్సయ్యగా గుర్తించలేకపోతున్నారు (2కొరింథీ 3:14-16).

మరియు నేను ఆమెకు చెప్పాను. దేవుడు లోకానికి ఏమి చేయకూడదు అనుకుంటాడో అది యూదుల యెడల కూడా దేవుడు చేయడు.





యూదులు కూడా దేవుని అశయైన "అందరు దేవుని దగ్గరకు వచ్చి పశ్చాత్తాపపడి రక్షణ పొందాలనే" ఆ ప్రకారం ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. (2పేతురు 3:9) ఆయన ఎవరిని వదిలివేయడు. ఆయన అందరిని మరల మరల ఆయన దగ్గరకు వచ్చే విధంగా పశ్చాత్తాపబడి మారేవిధంగా చేస్తాడు. శ్రమల కాలం చివరి అంకంలో యూదుల శేషించిన జనాంగం యెడల అదే జరుగుతుంది. దీనినే ప్రవక్తయైన మలాకీ (మలాకీ 3)తో వివరిస్తూ..

2. అయితే ఆయన వచ్చు దినమును ఎవరు సహించగలరు? ఆయన అగుపడగా ఎవరు ఓర్వగలరు? ఆయన కంసాలి అగ్నివంటివాడు, చాకలివాని సబ్బువంటి వాడు.
3. వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చొనియుండును. లేవీయులు నీతిని అనుసరించి, యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండిబంగారములును నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును.
4. అప్పుడు మునుపటి దినములలో ఉండినట్లును, పూర్వపు సంవత్సరములలో ఉండినట్లును యూదావారును యెరూషలేము నివాసులును చేయు నైవేద్యములు యెహోవాకు ఇంపుగా ఉండును.

దేవుడితో గల సంబంధానికి యూదులు సాక్షులుగా ఉన్నారు. వారి చరిత్ర ప్రకారం మీరు దేవునికి నమ్మకంగా ఉంటే ఆయన దీవిస్తాడు. మీరు ఎదురు తిరిగితే ఆయన సరిచేస్తాడు. మీరు పశ్చాత్తాపపడితే ఆయన క్షమించి, మరచి, మరలా దీవించటం ప్రారంభిస్తాడు. ఆయన ఎప్పటికి విడువడు ఆయన ఆత్మల రక్షకుడు ఇశ్రాయేలు యెడల ఆయనకు ఉన్న సంబంధమును దానికి రుజువు అయిఉన్నది. అదే కృపంటే..

## మెస్సయ్య రాకడ

ఇశ్రాయేలు యెడల బైబిల్ ప్రవచనము చర్చికి సంబంధించినది అని నేను చెప్పటానికి చివరికారణము. బైబిల్ ప్రకారముమనం మెస్సయ్య రాకడ సమయంలో ఉన్నామనుటయే. యూదులు సమకూర్చబడుట, వారి రాజ్యాన్ని ఏర్పరుచుకొనుట, యెరూషలేము నగరమును మరల స్వాధీనము చేసుకొనుట ఇవన్నీ అంత్యకాలపు ప్రవచనములే. వాటి నెరవేర్పునుబట్టి మనము శ్రమలకాలం ప్రారంభకాలములో

ఉన్నామని, యేసుక్రీస్తు తండ్రి ఆజ్ఞకొరకు పరలోక రాజ్య ద్వారాల వద్ద వేచియున్నాడని గ్రహించాలి.

ఈ ప్రవచనాల నెరవేర్పు చర్చికి ఒక మేలుకొలుపు లాంటిది. మనము చివరికాలంలో ఉన్నామని మనము మనల్ని పరిశుద్ధతకు మరియు సౌవార్తకు సమర్పించుకునే సమయమని తెలుసుకోవాలి.

ప్రవచించిన ప్రకారంగా, ప్రపంచమంతా ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా మారుతుంది (జెకర్యా 12:1-3). మరియు ప్రవచించిన విధంగా ప్రపంచమంతా గందరగోళముగా ఉండి (మత్తయి 24:37-39). జరుగుచున్న అంత్యకాలపు గుర్తులనుబట్టి మెస్సయ్య రాకడ సమయం ఆసన్నమైనదని అర్థం అవుతుంది.

యేసుక్రీస్తు యూదులు ప్రభువుపేరిట వచ్చువాడు స్తుతింపబడును అది జరిగే వరకు తాను ఈ లోకంలోకి రాడని చెప్పియున్నాడు (మత్తయి 23:39). ఆ సంఘటన బైబిల్ ప్రకారం యూదులు శేషించిన జనం శ్రమలకాలం తరువాత వారు దేవుని వైపు పశ్చాత్తాపపడి తిరిగిన తరువాత జరుగుతుంది.

# కీలకమైన ప్రశ్నలు

నీ పరిస్థితి ఏమిటి? దేవుని రాకడలో సిద్ధపడి యున్నావా? ఇప్పుడు ప్రభువు మేఘారూడుడై వస్తే, రాకడలో ఎత్తబడే వారిగా ఉన్నావా? లేక విడిచిపెట్టబడి క్రీస్తు విరోధిని ఎదుర్కొనే వాడిగా ఉన్నావా?

బైబిల్ ప్రకారం దేవుని రాకడకు సిద్ధపడియున్నవారు ఆయన రాకడలో క్రొవ్విన దూడలవలె గంతులేస్తారని (మలాకీ 4:2). ఎవరైతే సిద్ధపడి లేరో వారు ఆయన పాదముల క్రింద దూళివలె ఉంటారని (మలాకీ 4:3) తెలియజేస్తుంది.

మీ గర్వాన్ని విడవండి పాపాల్ని ఒప్పుకోండి, దేవునికి నమ్మకస్తులుగా మారండి మరియు ఆయన కుమారుడు ప్రభువు రక్షకుడిని స్వీకరించండి (యోహాను 3:16) మరియు ఆయనకు బహిరంగ విశ్వాసుల మధ్య ఒప్పుకొని బాప్తిస్మం పొందండి. తరువాత బైబిల్ వాక్యాన్ని జాగ్రత్తగా ధ్యానిస్తూ భక్తిలో ఎదగండి.

దేవుడు నీ యెడల ఎల్లప్పుడు నమ్మకంగా ప్రేమగా జాలి కలిగి ఉంటాడనే విషయం ఎప్పటికి మరువద్దు. ఆయన ఆ విధంగా యూదుల యెడల ఉన్నాడు.





# ముగింపు

యూదా ప్రజలు బబులోను చెరనుండి వారి స్వదేశానికి తిరగి వచ్చారో లేవీయులు అందరిని సమకూర్చి దేవుని వాక్యాన్ని చదివారు. మరియు పశ్చాత్తాపపడమని ప్రకటించారు. మరియు పెద్ద శబ్దముతో మీ పితరులు దేవునికి లోబడక ఆయన అద్భుతము జ్ఞాపకము చేసుకొలేదని" ప్రలాపించాడు.

వారు మరలా వారి స్వదేశానికి తిరిగి రావడానికి కారణం వారి దేవుడైన యెహోవా "ఆయన క్షమించే దేవుడు, దయగలిగిన వాడు, జాలికలిగినవాడు, కోపపడటానికి నిదానించువాడు, అద్భుతమైన ప్రేమ దయకలిగినవాడు".

హల్లెలూయా!

# References


## Prologue:

